సాహిత్య వారం గత వారం మీవారు ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

25-7-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 175, పేజీలు : 10+6 వెల : 6.50

**మద్యంతాగి కారు నడిపిన మహిళా మంత్రి.. రాజీనామా** 5లో

**జ్ఞానవాపి మసీదులో సర్వేపై 26 దాకా సుప్రీం స్టే**

# అమరావతి అందరిదీ..

- పేదల ఇళ్ల నిర్మాణం ప్రభుత్వం సాధించిన ఘనవిజయం
- ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సిఎం జగన్
- రూ. 1,829.57 కోట్లతో నిర్మాణం
- పేదలకు పక్కాగృహాకల్పనలో ఎపి దేశంలోనే ఫస్ట్


సోమవారం గుంటూరు జిల్లా కృష్ణాయపాలెం లేఅవుట్లకు భూమి పూజ చేస్తున్న సిఎం జగన్

**విజయవాడ,జులై24,ప్రభాతవార్తప్రతినిధి:** చరిత్ర ఉన్నంత వరకు అమరావతిలో 50.793 మంది పేదలకు ఇళ్ళ నిర్మాణ శంకుస్థాపన ఘట్టం నిలిచి ఉంటుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.పెత్తందారులపై సుదీర్ఘ పోరాటంలో పేదలు సాధించిన ఘన విజయమిద న్నారు. ప్రజలు, న్యాయం, దైవం మన పక్షాన నిలిచార న్నారు. ఎవ్వరెన్ని కుట్రులు,కుతంత్రాలు చేసినా, అనుకున్నట్లుగా అమరావతిలో పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ చేసామన్నారు. ఇప్పుడు గృహ నిర్మాణ పత్రాలు ఇస్తున్నామ న్నారు. అమరావతి పెత్తందారుల పరం చేయాలనే శక్తులకు అడ్డకట్టపడిందన్నారు.కేవలం చంద్రబాబు బినామీ,ఎక్కడో విదేశాల్లో ఉండే పెట్టుబడుదారులకు, పెత్తందారులకు మాత్రమే సొంతం చేయాలనే ప్రయత్నాలు చెల్లవన్నారు. అమరావతిలో ఆర్-5 జోన్‌లో 50,793మందికి పైగా ఇళ్ల స్థలాలతో పాటు, నిర్మాణ హక్కు కల్పించామన్నారు. రాజధాని నేటి నుంచి సామాజిక అమరావతిగా ఆవరించింద న్నారు.పెత్తందారులపై ప్రభుత్వం వెనుకంజ వేయక పోరాటం చేయడం ద్వారా అమరావతిలో పట్టాలు పంపిణి,ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సాధ్య మైందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. పెత్తందారులపై పేదల విజయానికి చిహ్నంగా సామాజిక అమరావతి ఏర్పడిందన్నారు. ఎపి రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ద్వారా ఈడబ్ల్యుఎస్ లేఅవుట్లలో రూ.1,829.57 కోట్ల వ్యయంతో ఇళ్లు నిర్మిస్తామన్నారు.45 సామాజిక మౌలిక వసతుల ప్రాజెక్టులకు గుంటూరు జిల్లాలో కృష్ణాయపాలెం లేఅవుట్లు వద్ద సోమవారం సిఎం జగన్ భూమి చేసారు.ఈ కార్యక్రమానికి ముందు సిఎం జగన్ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి భారీ పైలాన్‌ను ఆవిష్కరించారు.తరువాత గృహానిర్మాణానికి శంకుస్థాపన చేసారు.జగనన్న నమునా ఇంటిని పరిశీలించారు.ఇక్కడ కొంత మంది లబ్దిదారులకు ≫2



# రాష్ట్రమంతటా ముసురు

## పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు

**విజయవాడ,జులై24,ప్రభాతవార్తప్రతినిధి:** పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో ఉపతల ఆవర్తనం ఏర్పడినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.దీని ప్రభావంతో రాష్ట్రంలో కోస్తా, ఉత్తరాంధ్ర, రాయలసీమలో వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.దీని వలన సముద్రంలోను, నదుల్లోను వేటకు వెళ్లవద్దని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు.రాష్ట్రంలో సాధారణ స్థాయి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని చోట్ల భారీవర్షాలు పడ్డాయి. రాష్ట్రమంతటా ముసురు వాతావరణం నెలకుంది.పలు ప్రాంతాల్లో నిరవధికంగా ముసురు వాతావరణం ఉంది. సన్నటి జల్లులతో వానలు కురుస్తున్నాయి. మరో వారం పాటు ఈ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి. రానున్న 48గంటల్లో కోస్తాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి.రాయలసీమలో ≫2

# పోలవరం తొలిదశ పూర్తికి రూ.12,911 కోట్లు

## విడుదల చేస్తున్నట్లు రాజ్యసభలో వెల్లడించిన కేంద్రమంత్రి బశ్వేశ్వర్ తుడు

**విజయవాడ,జులై24,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు తొలి దశలో మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అదనంగా రూ.12,911 కోట్లు విడుదల చేస్తున్నట్లు కేంద్ర జలశక్తి సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు వెల్లడించారు.ఇందుకు ఆర్ధిక మంత్రిత్వ శాఖలోని వ్యయ విభాగం ఆమోదం తెలిపినట్లు తెలిపారు.

రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు రాతపూర్వకంగా జవాబు ఇచ్చారు.పోలవం ప్రాజెక్ట్ తొలిదశ కింద చేపట్టిన నిర్మాణాల్లో మిగిలిన పనులు పూర్తి చేసి 41.15 మీటర్ల వరకు నీటిని నిలువ చేసేందుకు రూ.10,911.15కోట్లు, వరదల కారణంగా దెబ్బతిన్న నిర్మాణాల మరమ్మత్తులు కోసం మరో రూ.రెండువేల కోట్లు విడుదల చేయడానికి తమకు అభ్యంతరం లేదని ఆర్ధిక మంత్రిత్వ శాఖలోని వ్యయ విభాగం గత జూన్ 5న తెలిపిందన్నారు.

పోలవరం నిధులకు సంబంధించి గతంలో తీసుకున్న నిర్ణయాన్ని సవరిస్తూ కేంద్రమంత్రివర్గం తాజా ప్రతిపాదనలను ఆమోదించాల్సి ఉందని మంత్రి వివరించారు,.పోలవరం తొలిదశలో నిర్మాణంలో మిగిలిన పనులు పూర్తి చేయడానికి సవరించిన అంచనాల ప్రకారం రూ.17,144 కోట్ల అవసరం ఉంటుందని ఏపీ ప్రభుత్వం గత జూన్ 5న తమకు ప్రతిపాదనలు సమర్పించిందని మంత్రి తెలిపారు. వీటిని త్వరితగతిన పరిశీలించి ప్రభుత్వం ఆమోదం పొందేందుకు తగిన చర్యలు తీసుకున్నట్లు ఆయన చెప్పారు.2024 జూన్ నాటికి ప్రాజెక్టు నిర్మించాలని తొలుత నిర ్ణయించామన్నారు.2020,2022లో వరదల వల్ల నిర్మాణ పనులు ఆలస్యమైనట్లు కేంద్రమంత్రి తెలిపారు.



# ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద వరద ఉధృతి

## 9 లక్షల 28వేల 218 క్యూసెక్కుల వరద సముద్రంలోకి

**ధవళేశ్వరం,జులై 24, (ప్రభాతవార్త):** ధవళేశ్వరం బ్యారేజీ వద్ద అఖండ గోదావరి వరద ఉధృతి గత నాలుగు రోజులుగా నిలకడగా కొనసాగుతోంది. ఎగువ ప్రాంతాలైన కాళేశ్వరం, దుమ్ముగూడెం, భద్రాచలంలో నది నీటి వర్షాలు ప్రస్తుతం నెమ్మదిగా తగ్గుతున్నట్లు ఇక్కడికి సమాచారం అందుతుంది. అయితే ప్రస్తుతం గోదావరి ఎగువ పరవాహక ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా గత రెండు రోజులుగా కుండపోత వర్షం కురుస్తోంది. రాబోయే 48 గంటల్లో కూడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న సమయంలో సెంట్రల్ వాటర్ కమిషన్ అధికారులు గోదావరికి మరల పెద్ద ఎత్తున వరద వచ్చే సూచనలు ఉన్నాయంటూ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. గోదావరి బేసిన్ ఏరియాలో కూడా ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తుండటంతో భద్రాచలంలో ప్రస్తుతం తగ్గుతూ వస్తున్న నది నీటిమట్టం మరో 12 గంటల్లో పెరిగే అవకాశం కనిస్తోంది. గోదావరి ప్రస్తుత వరదల సీజన్ మొదలైన తర్వాత గత 23న ఉదయం 10గంటల సమయంలో 43.60 అడుగులుకు చేరుకుని మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి పెరిగింది. ఈ సీజన్‌లో అత్యధిక నీటిమట్టం ఇదే. ఈ రోజు సోమవారం సాయంత్రం 6గంటలకు 36.8 అడుగులుగా నమోదైంది. సోమవారం ఉదయం ధవళేశ్వరం బ్యారేజీ వద్ద తొమ్మిది లక్షల 12వేల 324 క్యూసెక్కులు సముద్రంలోకి నేరుగా ప్రవహించింది. సాయంత్రం ఏడుగంటల సమయంలో పదివేలక్యూసెక్కులు పెరిగి 9,28, ≫2



# పార్లమెంటును కుదిపేస్తున్న మణిపూర్

## మళ్లీ ఉభయసభలు వాయిదా

**న్యూఢిల్లీ, జులై24:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్ అంశంపై ప్రధాని ప్రకటన చేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తుండటంతో ఈ వర్షాకాల సమావేశాల్లో ప్రతిష్టంభన కొనసాగుతోంది. దీనిపై చర్చకు తాము సిద్ధమేనని కేంద్రం ప్రకటించినప్పటికీ చర్చకు ముందే ప్రధాని ప్రకటన చేయాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి. సోమవారం పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే విపక్ష పార్టీలు లోక్‌సభలో ప్లకార్డులతో దర్శనమిచ్చాయి. ఇండియా ఫర్ మణిపుర్, మణిపుర్‌పై ప్రధాని ప్రకటన చేయాలి అంటూ వారు నిరసన వ్యక్తంచేశారు. ఈ ఆందోళనల మధ్యే ఉభయసభలు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. రూల్ 176 కింద చర్చ జరపాలని 11 నోటీసులు, రూల్ 267 కింద చర్చ జరపాలని 27 నోటీసులు అందాయని రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ వెల్లడించారు. అలాగే పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో చెలరేగిన ≫2

## ఇండొనేసియాలో ఘోర ప్రమాదం 5లో

## పడవ బోల్తాపడి 15మంది దుర్మరణం


భారీ వర్షానికి రోడ్డు అప్రోచ్ కొట్టుకుపోయిన దృశ్యం

# ప్రమాదపు అంచుల్లో కల్లేరు వద్ద ఎన్‌హెచ్ 326

## భారీ వర్షానికి కొట్టుకుపోయిన అప్రోచ్

**చింతూరు, జులై 24 ప్రభాతవార్త :** ఎపి-ఒడిశాను కలిపే ఎన్.హెచ్ 326 చింతూరు మండలం కల్లేరు సమీపంలో ప్రమాదపుటంచుల్లో ఉంది. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి ఎపి నుండి చింతూరు మండలం కల్లేరు మీదుగా ఒడిశాను కలిపే జాతీయ రహదారి ఎన్.హెచ్.326పై నుంచి వరద భారీగా పారడంతో రోడ్డు అప్రోచ్ కొట్టుకొని పోవటంతో పాటు రోడ్డు కిందభాగం సైతం కోతకు గురైంది. చింతూరు నుంచి 8 కిలోమీటర్లు ఉండే ఈ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రెండు రాష్ట్రాల మధ్య తిరుగుతుంటాయి. ఈ రహదారి నిర్మాణ సమయంలో చేసిన చిన్న పొరపాటుకు ప్రతి ఏడాది మూల్యం చెల్లించుకోవల్సి వస్తుంది. రోడ్డు దెబ్బతిన్న ప్రాంతంలో చిన్న కాలువ ఉంది. ఆ కాలువలోకి వచ్చే వరద నీరు పక్కనే ఉన్న శబరి నదిలోకి కలవాల్సి ఉండగా అక్కడ చిన్న కల్వర్టు మాత్రమే నిర్మించారు. వరద నీటి డిచార్జికి కల్వర్టు కెపాసిటి సరిపోక వరదనీరు రోడ్డును ముంచెత్తి మరి శబరి నదిలోకి పారుతుంది. దాంతో రోడ్డు అప్రోచ్‌తో పాటు రోడ్డు సైతం దిబ్బతింటుంది. 2012-13 మద్యలో ఆ రోడ్డు నిర్మాణ సమయంలోనే భారీ వర్షాలకు ≫2

# సిబిఐ కోర్టులో రహస్య సాక్షి వాంగ్మూలం

## వివేకా హత్యకేసు

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ విచారణ ఓవైపు సాగుతుండగానే మరో వైపు ఈ కేసుకు సంబంధించి గత జూన్ నెల 30వ తేదీన నాంపల్లి సిబిఐ కోర్టులో దాఖలు చేసిన ఛార్జిషీట్‌లోని వివరాలు బయటకు రావడం కొనసాగుతూనే వున్నాయి. ఇప్పటికే ఈ ఛార్జిషీట్‌లో వివేకా తనయ డాక్టర్ సునీత రెడ్డి, ఆమె సోదరి షర్మిల, సునీత రెడ్డి భర్త రాజశేఖర్ రెడ్డిల వాంగ్మూలం వెలుగు చూడడం తెలిసిందే. దీంతో పాటు వివేకా హత్యకు కడప ఎంపి అవినాష్ రెడ్డి ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిలు కుట్ర పన్నారని సిబిఐ వెల్లడించిన విషయం సైతం వెలుగు చూడడం విదితమే. ఇక తాజాగా సోమవారం నాడు వివేకా హత్య కేసులో రహస్య సాక్షి వాంగ్మూలం బయటకు వచ్చింది. అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ సందర్భంగా రహస్య సాక్షిగా వున్న పులివెందుల వైసిపి నేత కొమ్మ శివ చంద్రా రెడ్డి వాంగ్మూలాన్ని సిబిఐ అధికారులు రహస్య సాక్షిగా చెబుతూ కోర్టుకు సమర్పించారు. ఈఏడాది ఏప్రిల్ 26వతేదీన హైదరాబాద్‌లో సిబిఐ అధికారులకు శివచంద్రా రెడ్డి వాంగ్మూలం ఇచ్చారు. కడప ఎంపిగా అవినాష్‌రెడ్డి పోటీ చేయరని, విజయమ్మ లేదా షర్మిల పోటీ చేస్తారని వివేకా తనతో చెప్పారని శివచంద్రా రెడ్డి సి బిఐ అధికారులకు ఇచ్చి వాంగ్మూలంలోవుంది. 2018 అక్టోబర్ ఒకటవ తేదీన వివేకా తన ఇంటికి ≫2

# పెరిగిన పన్నుల బాదుడు

## జగన్ హయాంలో ఏ రంగంలోను ప్రజలు సుఖంగా లేరు..

## కలెక్షన్ కింగ్‌గా మారిన సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్ బాబు

## వర్షంలోనే పర్యటించిన లోకేష్


సోమవారం చీమకుర్తి బహిరంగ సభలో మాట్లాడుతున్న నారా లోకష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** రాబోయే ఎన్నికల్లో సైకో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని తరిమి కొట్టాలని మాజీ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి యువగళం పాదయాత్ర నేత నారా లోకేష్ కోరారు. ప్రకాశం జిల్లా చీమకుర్తి బస్టాండ్ సెంటర్లో సోమవారం సాయంత్రం జరిగిన పాదయాత్ర బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జి బీఎన్ విజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ పాలనలో అన్ని రంగాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని లోకేష్ ఆరోపించారు. ముఖ్యంగా విద్యుత్ ఛార్జీలను 9 సార్లు, ఆర్టీసీ ఛార్జీలను మూడుసార్లు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పలు పర్యాయాలు వైఎస్సార్సీ పాలనలో పెంచినట్లు లోకేష్ పేర్కొన్నారు. ఇంటి పన్ను, చెత్తపన్ను తదితర బాదుడే వైఎస్సార్సీ పాలనలో చోటు చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఎన్నికల ముందు సంపూర్ణ మద్య పాన నిషేధం అమలు చేస్తానని తెలిపి అధికారంలోకి వచ్చిన తరువాత విస్మరించారని అన్నారు. మహిళలకు మహాశక్తి పథకాన్ని రాబోవు ఎన్నికల అనంతరం టిడిపి అధికారంలోకి రాగానేఅమలు చేస్తామన్నారు.

18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500, ఒక కుటుంబంలో ఎంత మంది ఉన్నా విద్యబోధన చేసే వారికి ఒక్కొక్కరికి రూ.15వేలు, ప్రతి సంవత్సరం ఉచితంగా మూడు గ్యాస్‌సిలిండర్లు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం తదితరవి అమలు చేయనున్నట్లు నారా లోకేష్ తెలిపారు. అంతే కాకుండా టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత 20 లక్షలమందికి ఉద్యోగాలు, డీఎస్సీ ఏర్పాటు చేయను న్నట్లు తెలిపారు. నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వైఎస్సార్సీ పాలనలో హత్యలు, అత్యాచారాలు అధికమయ్యాయని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం శూన్యమన్నారు. ఎన్నికల ముందు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టేందుకు జగన్ ≫2

## మణిపూర్ పోలీసులకు కొత్త చిక్కులు 5లో



ఇళ్ల నిర్మాణ పత్రాలను లబ్దిదారులకు అందిస్తున్న సిఎం జగన్

# పెరిగిన పన్నుల బాదుడు

హామీలు ఇచ్చి వంద సంక్షేమ పథకాలను తుడుచి కట్ చేశారని అన్నారు. ముఖ్యంగా తాడేపల్లిలో దళిత సీఎం ఆనందరావు వైఎస్సార్సీ నేతల ఒత్తిళ్లకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ప్రతి నెల ఒకటో తేదీనే ఉద్యోగులకు వేతనాలు ఇస్తామన్నారు. అదే విధంగా ఫిట్‌నెస్‌ను కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. పోలీసు వేతనాలు పెండింగ్ వేతనాలు, వారి సమస్యలను కూడా సత్వరమే పరిష్కరిస్తామన్నారు. జిల్లాలో వెలిగొండ ప్రాజెక్ట్, రామతీర్థం, గుండ్లకమ్మ ప్రాజెక్టులను సత్వరమే పనులను చేపట్టి ప్రారంభిస్తామన్నారు. చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్ ప్రపంచంలోనే ఫేమస్ అని అన్నారు. ముఖ్యంగా ఆయా గ్రానైట్ సమస్యల వారు నేడు వైసీపీ పాలనలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తాము అధికారంలోకి రాగానే వారి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ప్రకాశం పంతులు జన్మించిన సంతనూతలపాడు నియోజకవర్గంలో తాను పాదయాత్ర చేపట్టడం ఒక వరంగా భావిస్తున్నానని అన్నారు. బాబాయిని హత్య చేసి, తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలను సీఎం దూరం పెట్టారని అన్నారు. రాష్ట్రంలో వైకాపాలో అవినీతి అధికంగా పెరిగిపోయిందన్నారు. క్యాష్ జగన్‌గా మారిపోయారని అన్నారు. తాను నేటి వరకు 2700 కిలో మీటర్ల పాదయాత్రను 164 రోజుల్లో చేపట్టానని, ఈ పాదయాత్రలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారంలోకి రాగానే సత్వరమే పరిష్కరిస్తానని అన్నారు. ఆగిపోయిన ఒంగోలు డెయిరిని పునరుద్దరిస్తామని అన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాకు జగన్ చేసిందేమి లేదని అన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో అభివృద్ధి కన్నా అవినీతి అధికంగా పెరిగిపోయిందన్నారు.

**కలెక్షన్ కింగ్‌గా మారిన ఎమ్మెల్యే సుధాకర్‌బాబు:**

సంతనూతలపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుధాకర్‌బాబు కలెక్షన్ కింగ్‌గా మారిపోయారని మాజీ మంత్రి నారా లోకేష్ ఆరోపించారు. అంతే కాకుండా ప్రతి పనికి డబ్బులు వసూళ్లు చేయడం మరింత దారుణమని అన్నారు. వైఎస్సార్సీపీ నాయకులే ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే సుధాకర్‌బాబు నాలుగేళ్ల కాలంలో రూ.50కోట్లకు పైగా దోచుకున్నారని వాపోయారు. గుండ్లకమ్మ, ఇసుక, తదితర వాటిల్లో దోపిడి పెరిగిపోయిందని అన్నారు. రాబోవు ఎన్నికల్లో తప్పక టిడిపి ఘన విజయం సాధించనున్నట్లు మాజీ మంత్రి నారా లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. వర్షంలో కూడా ప్రజలు లోకేష్ పాదయాత్రకు వేలాదిగా తరలివచ్చారు. పలు ప్రాంతాల్లో పాదయాత్రలో లోకేష్‌కు స్వాగతం పలికేందుకు మహిళలు, ప్రజలు పూలతో గజమాలతో స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి బీఎన్ విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం వెనుకబడినట్లు ఆరోపించారు. నియోజకవర్గంలో ఐదు రోజులపాటు నారా లోకేష్ పర్యటన చేపట్టడం ఎంతో అభినందనీయమని అన్నారు. సుబాబుల్, జామాయిల్ రైతులకు వైఎస్సార్సీ పాలనలో గిట్టుబాటు ధరలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. టిడిపి పాలనలో అభివృద్ధి, సంక్షేమం ముందంజలో ఉన్నట్లు తెలిపారు. రాబోవు ఎన్నికల్లో టిడిపి గెలుపు అనంతరం సుబాబుల్, జామాయిల్‌లకు గిట్టుబాటు ధరలు చేపట్టి, ప్రాజెక్టులకు మరమ్మత్తులు చేపట్టి తాగు, సాగునీటి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

# అమరావతి అందరిదీ..

గృహనిర్మాణానికి సంబంధించి అనుమతి పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ పేద అక్కచెల్లెమ్మలకు ఒక గూడు ఏర్పడాలని,వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలన్న కృత నిశ్చయంతో అడ్డంకులన్ని అధిగమించి పేదల పక్షాన నిలబడ్డామన్నారు.సిఆర్డీఏ పరిధిలోని 50,793 మంది పేద అక్కచెల్లెమ్మలకు మే నెలల్లోనే ఉచితంగా ఇళ్ల పట్టాలు అందించామన్నారు.వారికి ఈ రోజు ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. సిఆర్డీఏ పరిధిలో 1,402.58 ఎకరాల్లో 25 లేఅవుట్లలో ఇళ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు.50,793 పేద అక్క చెల్లెమ్మలకు ఒక్కొక్కటి కనీసంగా రూ.5లక్షల నుండి రూ.10లక్షల వరకు విలువ కలిగిన ఇళ్ల ఉచితంగా పంపిణీ చేసినట్లు అవుతుందన్నారు,స్థలం విలువతో కలుపు తన అక్కచెల్లెమ్మలకు మంచి ఆస్తిని ఇస్తున్నదన్నారు.అమరావతి లేఅవుట్లలో రూ.1,371.41 కోట్ల వ్యయంతో ఉచితంగా ఇళ్ల, మౌళిక వసతుల కల్పనకు మరో రూ.384.41 కోట్లు వ్యయం చేసే_మన్నారు. గజం స్థలం రూ.15వేల నుంచి రూ20వేల వరకు ఉండనున్నారు.ఈ ఖరీదైన ప్రాంతంలో పేదలకు సెంటు భూమి ఇస్తే రూ.10లక్షలకు పైడా ఆస్తినిచ్చినట్లు అవుతుందన్నారు.ఆర్థికంగా వారు కొంత పరిపుష్టమవుతారన్నారు.అందుకే ఇక్కడ పేదలకు ఇళ్లపట్టాలు ఇవ్వకూడదని రాక్షసులు లాంటి ప్రతిపక్షాలు అడ్డుపడ్డాయన్నారు.ప్రభుత్వం ఇప్పుడు పేదలకు నిర్మించి ఇస్తుంది సామాజిక న్యాయమేనన్నారు.ఇక్కడ వేసిన 25లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణం జరుగుతుందన్నారు.నవరత్నాల పథకం అమలుకు శ్రీకారంచుట్టిన ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17వేల జగనన్న లేఅవుట్లలో రూ.32,909 కోట్ల వ్యయంతో నీటి సరఫరా.విద్యుత్తు.ఇంటర్నెట్, డ్రైనేజీ, సీసీరోడ్ రోడ్లు వంటి మౌలిక వసతుల కల్పించడం జరుగుతుందన్నారు. అక్కచెల్లెమ్మలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా దేశంలో ఎక్కడాలేని 71,811 ఎకరాల్లో 30.65లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఉచితంగా రూ.76,625 కోట్ల మార్కెట్ విలువ కల్గిన ఇళ్ల పట్టాలు,రిజిస్ట్రేషను అందిస్తున్నామన్నారు.ఇప్పటికే రూ.57,376 కోట్ల వ్యయంతో 21.25లక్షల ఇళ్ళు నిర్మిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పేద అక్క చెల్లెమ్మల చేతుల్లో రూ.రెండు లక్ష కోట్లు నుంచి రూ.మూడు లక్షల కోట్ల సంపదను పెట్టామన్నారు.అడ్డంకులను అధిగమిస్తూ రాష్ట్రంలో శరవేగంగా ఇళ్ళ నిర్మాణాలు చేస్తున్నామన్నారు.అమరావతి లేఅవుట్లలో యూనిట్‌కు రూ.1.80లక్షల చొప్పున ఇంటి నిర్మాణానికి అందిస్తున్న, మరో వైపు పావలా వడ్డీకి రూ.35వేల చొప్పున బ్యాంకు రుణం అందిస్తున్నామన్నారు.అమరావతిలో లబ్ధిదారులు మూడవ ఆప్షన్ ఇళ్ళు నిర్మించి ఇవ్వమని కోరారన్నారు.ఇదే రీతిలో ఇళ్లకు నిర్మించి ఇస్తామన్నారు.అమరావతిలో పేదలకు ఇళ్ల ఇస్తే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని, మురికివాడలు ఏర్పడతాయని కొన్ని దుష్టశక్తులు వాదించాయన్నారు. కోర్టులను ఆశ్రయించి భంగపడ్డాయన్నారు.అమరావతి అందరిదన్నారు.పెత్తందారులపై ప్రజలు సాధించిన ఘన విజయానికి నిదర్శనమన్నారు.అమరావతిలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు.సామాజిక సమతుల్యత ఏర్పడుతుందన్నారు. చుట్టమన్నారు.పేదలకు పక్కా గృహాల కల్పనలో దేశంలోనే ఏపీ మొదటి స్థానంలో ఉందన్నారు.

ఎన్నికలు వస్తున్నాయి,ఇక చంద్రబాబు మోసపూరిత మాటలు చెప్తాడన్నారు.అమలు కానీ మేనిఫెస్టో ప్రచారంలోకి తెస్తాడంట ఆరోపించారు.నరకాసురుడినైనా నమ్మండి, చంద్రబాబును మాత్రం నమ్మొద్దన్నారు. తమ పార్టీ ఎన్నికల ప్రణాళికను ఒక పవిత్ర గ్రంథంగా భావించిందన్నారు.దేవుని దయ వలన, ప్రజల చల్లని దీవెన వలన ఎన్నికల మ్యానిఫెస్టోలో 98శాతం హామీలు అమలు చేసామన్నారు.పేదవాడికి స్కూళ్లలో ఇంగ్లీషు మీడియం చదవని గఱ్ఱడించిన ముఠా అడ్డుకోవాలని ప్రయత్నించిందన్నారు.సంక్షేమ పథకాల వల్ల పేదలు ఆర్థిక ప్రగతిని సాధిస్తున్నారన్నారు.ఇవి చంద్రబాబు,ఆయన దత్తపుత్రుడు ఇతర దుష్టులకు కంటగింపుగా మారి విష ప్రచారం చేస్తున్నారన్నారు. చంద్రబాబు నేతృత్వంలో ఆయన హయంలో పేదలకు సెంటు భూమి కూడా ఇవ్వలేదన్నారు. ఇళ్ల స్థలాల విషయంలోను ప్రజలను మోసం చేసారన్నారు. 2014-2019 వరకు ఒక్క పట్టా కూడా ఇవ్వలేదన్నారు.తన హయంలో చంద్రబాబు అన్ని వర్గాలను మోసం చేసారన్నారు. ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి మళ్లీ ప్రజలపై ప్రేమ చూపడానికి బాబు సిద్ధమవుతున్నాడన్నారు. ఇదేళ్ళ తన పాలనలో దోచుకో,పంచుకో,తినుకో అనే పాలసీని మాత్రమే చంద్రబాబు ముఠా అనుసరించిందన్నారు.ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,అగ్రవర్ణాల్లో పేదల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం ఆలోచన చేస్తోందన్నారు.పేదలు ఆర్థికంగా పరిపుష్టంకావాలని తమ ప్రభుత్వం భావిస్తోందన్నారు. అమరావతిలో పట్టాలు వచ్చిన పేదలందరికి ఇళ్ల స్థలాలు కట్టించి ఇస్తా_మన్నారు, ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్,వైద్యశాఖ మంత్రి విడుదల రజనీ, పురపాలక,పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, ఏపీ జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు,ఎంపీ నందిగం సురేష్, మంగళగిరి, ఎంఎల్ఏ ఆళ్లరామకృష్ణారెడ్డి,మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్.ఎంఎల్సీ పోతుల సునీత,ఎంఎల్సీ మొండితోక అరుణ్‌కుమార్ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను.ఎంఎల్ఏ మల్లాది విష్ణువర్దన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



సోమవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్మును గౌరవ సూచకంగా కలుసుకున్న ఐఎఫ్ఎస్ ప్రొబేషనర్లు

# తెలంగాణలో 2.10 లక్షల ఎకరాల్లో పంట నష్టం

## వరద ముంపులో పొలాలు, కొట్టుకు పోయిన వరి నాట్లు

**హైదరాబాద్, జూలై 24, ప్రభాతవార్త:** రుతుపవనాలు, ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో తెలంగాణలో గత ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు అన్నదాతలకు కన్నీటిని మిగుల్చుతున్నాయి. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2.10 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు వరద ముంపుకు గురయ్యాయని వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. తెలంగాణలో ఇప్పటి వరకు సుమారు 60 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు వేశారు. ప్రధానంగా మొక్కల దశలో ఉన్న పంటలు వర్షాలకు నీట మునగడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. కుండపోత వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లడం, రిజర్వాయర్ల నుండి నీటిని విడుదల చేయడం, చెరువులు అలుగుపారడం వంటి వాటితో పంట పొలాలను వరద నీరు చుట్టుముట్టింది. కొన్ని చోట్ల కాలువలకు గండ్లు పడ్డాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని సంగారెడ్డి, ఆదిలాబాద్, వికారాబాద్, నారాయణపేట్, కామారెడ్డి, ఆసిఫాబాద్, మెదక్, సిద్దిపేట్, నిర్మల్ తదిర జిల్లాలో వర్షాలు దంచి కొడుతున్నాయి. ఆయా జిల్లాలోని పలు లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. వరద నీటికి వివిధ ప్రాంతాల్లో వరి నాట్లు కూడా కొట్టుకుపోయాయి. చేలల్లో నీరు నిలిచి వరి, పత్తి, మిర్చి, సోయా, మొక్కజొన్న, కూరగాయలు తదితర మొక్కలు కుళ్లిపోతున్నాయి. కంది, సోయాచిక్కుడు చేలు నీటిపాలయ్యాయి. నదులు, వాగులు, వంకలు, చెరువులు, కుంటలకు ఆనుకుని ఉన్న వ్యవసాయ క్షేత్రాలు దెబ్బతిన్నాయి. అంతేకాకుండా వరద ప్రవాహానికి పంట పొలాల్లో ఇసుక మేటలు వేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏకథాటిగా కురిసిన వర్షాలతో పంటల పొలాల్లో విత్తన విత్తనాలు సైతం వర్షాలకు కొట్టుకుపోయాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా దాదాపు 70 వేల ఎకరాల్లో పత్తి, సోయా, పెసర, వరి, కూరగాయలు వంటి పంటలు వరద నీట పాలయ్యాయి. పత్తి, సోయా, పెసర చేలు మునిగిపోవడంతో రైతులు పంట నష్టాలను అంచనా వేయాలని కోరుతున్నారు. ఇదే జిల్లాలోని చాలా ప్రాంతాల్లో వరదలు పత్తి, సోయా మొక్కలను ప్రభావితం చేసేలా పంట పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. ప్రధానంగా జిల్లాలోని ఇంద్రవెల్లి, నేనూర్, గడిగూడ, ఆదిలాబాద్, కెరమెరి, జైనూర్, సిరికొండ, లింగాపూర్, సిర్పూర్, బోత్ మండలాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నాయి. ఉట్నూరు మండలం హీరాపూర్ పరిధిలో 200 ఎకరాల పత్తి, సోయా పంటలు నీట మునిగాయి. అలాగే భారీ వర్షాలతో కామారెడ్డి జిల్లాలో సుమారు 20 వేల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానతో వాగులు, వంకలు పొర్లడంతో పెసర, కంది, సోయా, పత్తి తదితర పంటలు నీట మునిగాయి.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:24/07/23

DAY - SINGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 143586
2nd Prize Rs.7000/- 31590
3rd Prize Rs.3500/-
17228 31640 33624 34520 42063
65540 68982 72677 92044 94397
4th Prize Rs.200/-
1504 1953 3164 3486 3757 4424 5563
6749 7940 7948
5th Prize Rs.100/-
0028 2092 3037 3828 4467 7383 7584
9493 9744 9921
6th Prize Rs.50/-
0023 1264 2716 4400 5501 7404 9329
0123 1354 2809 4451 5546 7915 9428
0262 1552 2844 4472 5756 8007 9522
0446 1609 2911 4614 5805 8064 9551
0593 1755 3041 4857 5872 8079 9585
0703 1977 3181 4925 5931 8370 9703
0780 2071 3191 4969 6226 8638 9735
0816 2121 3323 5046 6324 8798 9777
0821 2132 3349 5057 6453 8811 9799
0934 2312 3766 5225 6513 8839 9999
0945 2321 3797 5252 6531 8845
0962 2341 3812 5411 6832 8867
1135 2406 3863 5480 6915 8896
1203 2597 4119 5486 6975 8949
1218 2612 4287 5495 7287 9206

DAY - KUIL SERIES Dr No:197
1st Prize Rs.100000/- 149327
2nd Prize Rs.7000/- 18285
3rd Prize Rs.3500/-
05933 07403 18038 39486 39855
43777 45054 45779 83557 87226
4th Prize Rs.200/-
3839 3852 4000 4995 6062 6070 6525
8480 8497 9818
5th Prize Rs.100/-
2401 3390 6006 6471 6932 7694 7762
7770 8517 9796
6th Prize Rs.50/-
0012 1635 2891 4147 5767 7224 8546
0031 1725 2938 4264 5772 7227 8676
0100 1811 2957 4653 5817 7448 8841
0139 1961 3087 4687 6064 7665 8937
0231 2074 3269 4725 6182 7703 8968
0287 2156 3435 4750 6461 7715 9019
0342 2179 3538 4798 6721 7862 9045
0657 2269 3552 4818 6748 7880 9107
0664 2483 3656 4933 6820 7900 9207
0708 2569 3706 5180 6860 7908 9812
0710 2689 3759 5194 6880 8110
1303 2701 3781 5251 6912 8203
1357 2705 3834 5339 7001 8303
1367 2769 3949 5410 7154 8438
1430 2776 4049 5691 7209 8527

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:24/07/23

DAY - ROSA SERIES Dr No:197
1st Prize Rs.100000/- 825300
2nd Prize Rs.7000/- 56040
3rd Prize Rs.3500/-
08177 18694 22857 32799 52543
67949 69935 83289 95665 98507
4th Prize Rs.200/-
2145 2303 2604 2759 4870 5980 7741
7878 8786 9820
5th Prize Rs.100/-
1834 2839 3187 3663 3669 5847 8406
8444 8711 8896
6th Prize Rs.50/-
0022 1776 3157 4852 6210 7797 8551
0128 1861 3274 4897 6241 7845 8602
0322 2065 3383 5045 6333 7870 8631
0438 2164 3454 5216 6361 8083 8791
0480 2233 3564 5257 6420 8173 8809
0508 2300 3752 5340 6499 8242 8864
0545 2327 3765 5473 6562 8261 9035
0951 2396 4053 5494 6621 8275 9737
1175 2412 4212 5651 6859 8349 9793
1223 2462 4463 5747 6948 8390 9953
1463 2474 4529 5856 6985 8416
1490 2515 4650 6002 7196 8435
1541 2535 4659 6024 7509 8452
1561 2831 4743 6134 7535 8463
1580 2844 4798 6176 7664 8520

DAY - DEAR SERIES Dr No:197
1st Prize Rs.100000/- 279148
2nd Prize Rs.7000/- 39695
3rd Prize Rs.3500/-
02051 06738 15509 24134 47050
48896 59551 70835 79759 87512
4th Prize Rs.200/-
1836 2258 3099 3654 4822 4833 6579
7667 8635 8868
5th Prize Rs.100/-
0933 1668 3221 5280 5939 6052 6292
6322 6735 9927
6th Prize Rs.50/-
0031 1304 2602 4278 5674 7349 8971
0089 1363 2611 4299 5761 7509 9021
0109 1394 2865 4364 5819 7583 9032
0139 1498 2944 4370 5888 7721 9119
0156 1600 3136 4483 5904 7740 9261
0186 1664 3372 4527 5953 7842 9617
0291 1775 3374 4568 6063 7909 9663
0414 1816 3386 4977 6148 7929 9682
0452 1876 3564 5096 6559 7943 9768
0519 1905 3591 5307 6655 8074 9976
0522 2038 3660 5370 6687 8168
0661 2111 3771 5420 6720 8406
1034 2175 3992 5461 6854 8560
1041 2519 4018 5539 7094 8637
1118 2600 4175 5596 7330 8954

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:24/07/23

DAY - THANGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 782695
2nd Prize Rs.7000/- 39165
3rd Prize Rs.3500/-
12852 22097 34098 55606 61339
64170 65383 67158 69830 99429
4th Prize Rs.200/-
0358 1570 1750 2159 3428 3889 5307
6148 6620 8640
5th Prize Rs.100/-
1762 3218 3621 4146 4426 5114 5596
7020 7769 7982
6th Prize Rs.50/-
0189 1926 2905 4678 6591 7999 9449
0257 2011 2919 4692 6616 8199 9555
0604 2181 2971 4808 6687 8219 9617
0653 2211 2979 4830 6765 8225 9639
0694 2218 3333 4861 6807 8261 9659
0746 2257 3363 4942 7108 8317 9787
0839 2318 3485 4952 7220 8446 9811
1236 2346 3613 5058 7286 8574 9837
1506 2560 3634 5172 7392 8759 9904
1519 2567 3646 5218 7448 8901 9980
1532 2598 3873 5577 7525 9181
1667 2706 3892 5760 7661 9265
1668 2750 4114 6053 7791 9319
1683 2883 4481 6366 7963 9360
1687 2903 4659 6512 7993 9370

DAY - VAIRAM SERIES Dr No:56
1st Prize Rs.50000/- 612634
2nd Prize Rs.7000/- 70804
3rd Prize Rs.3500/-
02219 03063 38961 40912 58789
72525 77449 80021 81073 96330
4th Prize Rs.200/-
0339 1012 1984 2856 3447 4016 7126
7670 8829 9794
5th Prize Rs.100/-
0274 0287 0901 2948 2968 3540 3936
4244 6276 8035
6th Prize Rs.50/-
0182 1253 2379 3886 5230 7812 9031
0307 1263 2401 3890 5489 7872 9210
0361 1381 2498 3897 5681 7907 9423
0559 1470 2583 3955 5713 8025 9436
0583 1533 2635 4223 5735 8182 9686
0597 1594 2757 4301 5858 8300 9770
0622 1620 2922 4352 6002 8385 9778
0661 1704 2927 4450 6363 8417 9827
0693 1891 3244 4526 6464 8447 9862
0815 1892 3282 4548 7042 8531 9977
0834 1954 3369 4778 7219 8570
0847 2109 3378 4898 7403 8884
1054 2137 3506 4964 7464 8920
1161 2345 3674 5112 7606 8980
1236 2371 3782 5114 7713 9027

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:24/07/23

DAY - NALLANERAM SERIES Dr No:197
1st Prize Rs.50000/- 638937
2nd Prize Rs.7000/- 08654
3rd Prize Rs.3500/-
06500 07045 16477 20108 23977
55709 64475 73775 88587 98838
4th Prize Rs.200/-
0344 1945 4103 4761 6193 6637 7146
7296 9296 9705
5th Prize Rs.100/-
0856 1487 2920 5618 5839 7366 8014
8692 9008 9266
6th Prize Rs.50/-
0012 0879 2522 3699 5414 7500 8662
0050 0889 2558 3803 5773 7521 8764
0112 1068 2602 3852 5806 7534 8792
0147 1281 2687 4398 5869 7543 9011
0231 1342 2743 4493 5878 7548 9061
0287 1939 2971 4591 5950 7734 9228
0313 1947 2990 4723 6026 7827 9362
0318 2032 3094 4779 6123 8020 9514
0354 2062 3218 4911 6192 8064 9553
0406 2068 3373 4947 6221 8224 9801
0499 2121 3441 5019 6665 8233
0571 2186 3474 5065 6897 8426
0642 2228 3586 5220 7037 8435
0688 2376 3644 5240 7429 8489
0831 2436 3669 5347 7463 8562

DAY - MANI SERIES Dr No:56
1st Prize Rs.50000/- 136592
2nd Prize Rs.7000/- 70556
3rd Prize Rs.3500/-
09759 25793 27329 32274 34761
50053 53383 61728 77141 78284
4th Prize Rs.200/-
0887 0936 1661 3477 4012 4129 6803
7184 7837 8116
5th Prize Rs.100/-
0182 1333 2547 2565 2639 3438 4876
6808 8130 8313
6th Prize Rs.50/-
0149 1526 2979 3997 6160 7196 9123
0273 1604 2980 4213 6362 7299 9151
0280 1824 2990 4242 6590 7371 9251
0406 2022 3026 4258 6702 7408 9685
0423 2108 3225 4477 6710 7421 9830
0584 2112 3237 4800 6716 7532 9879
0724 2194 3322 4818 6783 7696 9889
0729 2225 3392 5012 6796 7757 9903
0773 2319 3488 5041 6893 7786 9955
0826 2390 3584 5060 6941 7960 9979
0881 2548 3673 5318 6977 8060
1030 2727 3750 5399 7132 8161
1165 2734 3918 5476 7170 8211
1401 2741 3925 6129 7177 8337
1478 2858 3973 6142 7194 8833

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:24/07/23

DAY - KUMARAN SERIES Dr No:197
1st Prize Rs.50000/- 838147
2nd Prize Rs.7000/- 24891
3rd Prize Rs.3500/-
01992 02894 10034 26973 44360
67256 79387 81551 85019 91126
4th Prize Rs.200/-
1509 2809 4057 4579 5875 6954 9047
9194 9200 9636
5th Prize Rs.100/-
2878 3851 6941 7467 7729 7900 8624
9407 9758 9775
6th Prize Rs.50/-
0009 1710 3099 4365 5665 7118 8117
0113 2063 3121 4378 5695 7123 8394
0410 2099 3361 4390 5700 7182 8618
0411 2168 3394 4474 5731 7232 8860
0426 2269 3507 4501 5881 7262 9430
0460 2381 3613 4520 5932 7348 9553
0801 2392 3793 4566 5968 7469 9588
0855 2417 3843 4751 6177 7572 9625
0882 2423 3900 4806 6284 7620 9683
0995 2437 4088 5054 6325 7625 9918
1065 2666 4142 5141 6328 7666
1094 2719 4156 5357 6530 7816
1140 2782 4188 5427 6737 7924
1205 2800 4258 5440 6873 8036
1390 2801 4266 5567 6903 8091

DAY - VISHNU SERIES Dr No:197
1st Prize Rs.50000/- 957613
2nd Prize Rs.7000/- 43347
3rd Prize Rs.3500/-
09683 12140 44947 46473 48090
60869 64371 85796 87210 96083
4th Prize Rs.200/-
0316 2472 2548 5762 6115 6371 8010
8516 8684 8823
5th Prize Rs.100/-
0403 2008 4129 4606 5553 6484 6533
7184 7219 8021
6th Prize Rs.50/-
0338 1429 2517 3843 5726 6701 8381
0386 1432 2571 3865 5730 6843 8563
0421 1519 2622 3981 5788 7024 8757
0486 1592 2700 4145 5791 7050 8952
0515 1636 2728 4209 6026 7202 8983
0580 1709 2751 4222 6077 7253 9306
0625 1720 2852 4577 6164 7309 9572
0697 1765 2887 4621 6224 7347 9688
0799 1832 3004 4681 6292 7396 9760
0843 1885 3191 4790 6460 7681 9871
0978 1932 3420 4988 6518 7783
1075 2035 3453 5132 6530 7838
1172 2298 3570 5278 6538 8056
1189 2439 3759 5305 6561 8212
1305 2467 3774 5515 6582 8303

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:24/07/23

DAY - SWARNALAXMI SERIES Dr No:197
1st Prize Rs.50000/- 913960
2nd Prize Rs.7000/- 79911
3rd Prize Rs.3500/-
13226 24441 35519 46313 57220
68135 68710 79416 81323 92612
4th Prize Rs.200/-
0235 0258 1698 1832 2276 4633 6430
7769 7801 8532
5th Prize Rs.100/-
0081 1087 1096 2553 4396 5355 6248
8777 8797 9756
6th Prize Rs.50/-
0052 1039 2751 4892 5957 7636 8987
0156 1193 3158 5089 6039 7688 9044
0211 1233 3177 5154 6074 7712 9181
0215 1433 3317 5159 6282 7843 9274
0348 1578 3343 5229 6383 7979 9344
0379 1594 3377 5244 6601 8042 9377
0406 1623 3520 5580 6629 8197 9389
0608 1694 3865 5593 6643 8317 9426
0813 1763 3934 5642 6681 8407 9723
0820 1786 4238 5647 6717 8418 9941
0838 1811 4316 5764 6744 8455
0899 1812 4330 5765 6899 8566
0996 1823 4403 5889 7121 8740
1003 1910 4476 5915 7307 8752
1014 1925 4582 5950 7328 8977

DAY - LION SERIES Dr No:56
1st Prize Rs.50000/- 256876
2nd Prize Rs.7000/- 45123
3rd Prize Rs.3500/-
12766 23321 23801 34595 45620
56367 67749 78558 89718 91514
4th Prize Rs.200/-
0312 2676 3017 3154 3170 4568 4761
6215 8568 9192
5th Prize Rs.100/-
0897 1048 2663 3499 6389 6677 8261
9115 9369 9711
6th Prize Rs.50/-
0057 0988 3102 5054 6719 7527 9547
0105 1136 3113 5081 6727 7571 9620
0161 1383 3503 5271 6809 7579 9629
0195 1701 3520 5511 6815 8238 9678
0228 1778 3616 5534 6842 8328 9736
0260 1854 3891 5879 6899 8684 9787
0395 1896 3928 5995 6950 8708 9844
0457 1918 4103 6006 6953 8727 9898
0468 2013 4441 6113 7010 8733 9936
0544 2110 4528 6203 7147 9083 9982
0676 2260 4611 6226 7148 9127
0690 2271 4763 6549 7169 9235
0697 2356 4788 6561 7234 9249
0836 2532 4909 6573 7274 9401
0847 2647 4986 6619 7387 9451

# రహస్య సాక్షి వాంగ్మూలం

వచ్చారని, వైకాపాను వీడవద్దని తనను కోరారని, అవినాష్ రెడ్డి, శివశంకర్ రెడ్డిలతో కలిసి పనిచేయలేనని వివేకా తనతో చెప్పారని శివచంద్ర రెడ్డి తన వాంగ్మూలంలో వెల్లడించారు. అవినాష్ రెడ్డికి జమ్మల మడుగు ఎంఎల్ఏ టికెట్ ఇ వ్వను న్నట్లు వివేకా తనకు చెప్పారని, దీనిపై జగన్‌తో మాట్లాడినట్లు ఆయన తనకు చెప్పినట్లు శివచంద్రా రెడ్డి తెలిపారు. తాను 2018 అక్టోబర్ ఒకటవ తేదీ వరకు వై కాపా సింహాద్రిపురం మండల కన్వీనర్‌గా వున్నానని, 2018 అక్టోబర్ రెండవ తేదీన తెలుగు దేశంలో చేరారని ఆయన తెలిపారు. తిరిగి 2020 జూన్ నెలలో తెలుగు దేశం పార్టీని వీడి వైకాపాలో చేరారని శివచంద్రా రెడ్డి తన వాంగ్మూలంలో తెలిపారు.

2019 డిసెంబర్ ఏడవ తేదీన శివచంద్రా రెడ్డి వాంగ్మూలాన్ని సిట్ అధికారులు అధికారికంగా రికార్డు చేయగా ఈ ఏడాది ఏప్రిల్ 26వ తేదీన మరోసారి శివచంద్రా రెడ్డిని విచారించి జూన్ 30వ తేదీన నాంపల్లిలోని సిబిఐ కోర్టుకు ఛార్జిషీట్ రూపంలో సమర్పించారు. కాగా తాను సిట్‌కు ఇచ్చిన వాంగ్మూలంపై కట్టుబడి వుంటానని శివచంద్రా రెడ్డి తెలిపారు.

# 29న హైదరాబాద్‌కు అమిత్‌షా రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై24:** కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఈనెల 29న హైదరాబాద్ రానున్నారు. పార్టీలోని వివిధ విభాగాల నేతలతో ఆయన సమావేశం కానున్నారు. సంస్థాగత అంశాలపై సమీక్షించనున్నారు. కిషన్‌రెడ్డి బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అమిత్‌షా మొదటిసారి తెలంగాణకు వస్తున్నారు. ఈ ఏడాది చివరలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఆయన పర్యటనను బిజెపి శ్రేణులు వినియోగించనున్నారు. మరోవైపు ఈనెల 29న జరిగే అమిత్ షా టూర్‌లో మార్పులు జరిగినట్లు తెలుస్తోంది.

# రాష్ట్రమంతటా ముసురు

మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. వాయవ్య బంగాళా ఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడి తరువాత అల్పపీడనంగా మారే అవకాశం ఉందని విజయవాడ (అమరావతి) వాతావరణ శాఖ పేర్కొంది.విజయనగరం,పార్వతీపురం మన్యం,విజయవాడనగర పరిసరాల్లో, శ్రీకాకుళం జిల్లా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసాయి.విజయవాడ నగరంలో అంతగా వాన ప్రభావం లేదు,అయితే మంగువాతావరణంలో జల్లులు పడుతున్నాయి.ఈ సాయంత్రానికి భారీ వానలు పడే అవకాశం ఉందంటున్నారు.అంబేద్కర్ కోనసీమ, ఏలూరు,కృష్ణా,ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు,ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు,అన్నమయ్య, వైఎస్ఆర్ కడప, శ్రీసత్యసాయి, అనంతరపురం జిలా్లల్లో వానలు కురుస్తున్నాయి.వానలు గోదావరికి వరద ఉదృతి ఉంది.కృష్ణా నదికి క్రమంగా వరద తీవ్రత ఉంది.ఈ పరిస్థితుల్లో మత్యకారులను అధికారులు నదుల్లో వేటకు అనుమతించడం లేదు,

# ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద వరద ఉధృతి

218 క్యూసెక్కులు వరద సముద్రంలోకి నేరుగా ప్రవహిస్తోంది. గోదావరి ఎగువ ప్రాంతాలైన కాళేశ్వరంలో సోమవారం ఉదయం నది నీటిమట్టం 9.750 మీటర్లు కాగా సాయంత్రానికి 10.730 మీటర్లుగా నమోదైంది. పేరూరులో 14.560 నుంచి 13.940కి తగ్గింది. అదేవిధంగా దుమ్ముగూడెంలో 11.750 నుంచి 10.460కి, భద్రాచలంలో 41.90 నుంచి 36.80 , కూనవరంలో 18పాయింట్ 00 నుంచి 17.40కి తగ్గుతోంది. ఇక పోలవరం కాఫర్ డ్యాం దగ్గర 33.060 నుంచి 32.930కి తగ్గింది. డౌన్ స్ట్రీమ్ డిశ్చార్జ్ 9లక్షల 32వేల సున్నా 44 నుంచి 9లక్షల 45వేల 079 క్యూసెక్కులకు తగ్గ్గింది. డెల్టా కాలువలకు 11,400 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఆయకట్టు ప్రాంతమంతా భారీగా వర్షాలు కురుస్తుండటంతో డెల్టా కాలువలను మూసివేయాలని రైతాంగం ఇరిగిషన్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కల్లేరు వద్ద ఎన్‌హెచ్ 326

ఒకసారి రోడ్డు కొట్టుకొని పోయింది. అయినా దానికి తాత్కలిక మరమ్మత్తులు చేసి మమ అనిపించారు. నేటికి ఆ పరిస్థితి అలనే కొనసాగుతుంది. ఆ ప్రాంతంలో పెద్ద కల్వర్టు నిర్మించడంతో పాటు తక్షణం మరమ్మత్తులు చేయకుంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. ఏదేని వాహనదారులు రోడ్డు బావుందని ఆదమరిచారా అంతే సంగతులు. సో అధికారులు స్పందించి తక్షణం చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

**ఒడిశా బస్సుకు తప్పిన ముప్పు, 40 మంది ప్రయాణికులు క్షేమం**

ఒడిశా నుంచి హైద్రాబాద్ వెళ్లే గుప్తా ట్రావెల్స్‌కు చెందిన బస్సు తెల్లవారుజామున ఒడిశా నుంచి హైద్రాబాద్‌కు వెళ్తుంది. చింతూరు మండలం కల్లేరు నుంచి ఎన్.హెచ్ 326పై ప్రయాణిస్తుండగా రెండు ప్రాంతాల్లో రోడ్డు నీటమునిగి ఉంది. అయినా డ్రైవర్ ధైర్యం చేసి వరదను దాటే ప్రయత్నం చేయగా కుయుగూరు వాగు వద్ద బస్సు పక్కకు ఒరిగింది. దాంతో ఆహాకారాలు చేసిన ప్రయాణికులు వెంటనే బస్సు దిగి సురక్షితంగా బయటపడ్డారు. తెల్లవారిన తరువాత జేసిబి సహాయంలో బస్సును బయటకు తీశారు.

## వారం - వర్జ్యం

25-7-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి
సప్తమి ఉ.09-44; చిత్త రా.07-54
వర్జ్యం రా.01-42 ల 03-21
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. విద్యార్థులకు పరీక్షల్లో విజయం లభిస్తుంది.

**వృషభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**మిథునం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**కర్కాటకం:** ఆర్థికంగా బాగుంటుంది. అనుకున్న పనులు సకాలంలో పూర్తి.

**సింహం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది.

**కన్య:** సామాన్య ధన లాభం. అన్ని వ్యవహారాల్లో విజయం లభిస్తుంది.

**తుల:** రుణాలు లభిస్తాయి. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**వృశ్చికం:** సమస్యలు తీరి మానసిక ప్రశాంతత లభిస్తుంది. ప్రయాణ సూచన.

**ధనుస్సు:** శ్రమ అధికం. ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది.

**మకరం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. ఉద్యోగులకు ఆర్థిక లాభం.

**కుంభం:** ధన యోగం. ఉద్యోగులకు పదోన్నతి/స్థాన చలన సూచనలున్నాయి.

**మీనం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

25-07Pg3exHMNWJQEP:Layout 1 1/1/02 6:28 AM Page 1



# ఇక కాషన్‌డిపాజిట్ సులభతరం!

## యుపిఐ విధానంలో డిపాజిట్‌కు గది ఖాళీచేసిన వెంటనే రిఫండ్

## క్రెడిట్, డెబిట్‌కార్డుతో చెల్లిస్తే 72గంటల్లో తిరిగి చెల్లింపు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులు వసతి పొందడానికి గదుల కు చెల్లించే కాషన్‌డిపాజిట్ నగదును తిరిగి భక్తులు పొందే విధానం తిరుమల తిరుపతి దేవస్థానం మరింత సులభతరం చేసింది. గతంలో గదుల కేటాయింపుకు అద్దె మాత్రమే వసూలుచేసిన టిటిడి వసతి కల్పన విభాగం ఆ తరువాత దాదాపు మూడేళ్ళుగా తిరుమలలో గదుల కేటాయింపు విచారణ కార్యాలయాల వద్ద భక్తులు తాము పొందిన గదికి అద్దెతోబాటు కాషన్‌డిపాజిట్ చెల్లించడాన్ని తిరిగి పునరుద్దరించారు. అప్పట్లో నగదును స్వీకరించి గది ఖాళీచేసిన వెంటనే డిపాజిట్ మొత్తాన్ని భక్తులకు తిరిగి ఇచ్చేవారు. అయితే ఇందులో కొంత సమస్యలు ఎదురవడంతో టిటిడి అధికారులు డిజిటల్ విధానంలో చెల్లింపులు లావాదేవీలు జరిపేలా చర్యలు తీసుకున్నారు.

భక్తులు తిరుమలకు వస్తే సిఆర్ఒ, ఎంబిసి, పద్మావతి విచారణ కార్యాలయాల వద్ద కౌంటర్లలో గది అద్దెతోబాటు కాషన్ డిపాజిట్‌ను క్రెడిట్, డెబిట్ కార్డులు ద్వారా చెల్లించాల్సి ఉంది. ఈ విధానం అమలుచేసిన తొలిరోజుల్లో భక్తులు గది ఖాళీ చేసిన తరువాత టిటిడితో అనుబంధమైన ఫెడరల్‌బ్యాంకు ద్వారా భక్తుల అకౌంట్ ఉన్న బ్యాంకుఖాతాకు జమఅవుతుంది. ఈ విధానంలో సాంకేతిక కారణాలతో చాలారోజులు సమయం పడుతుండటం, భక్తులనుంచి ఫిర్యాదులు ఎక్కువయ్యాయి. కాషన్ డిపాజిట్ రీఫండ్‌కోసం కొంతమంది భక్తులకు 20 రోజులుపైగానే సమయం పట్టేది. ఈ విధానం వల్ల భక్తులు అసహనానికి గురవుతున్నారు. గదిని ఖాళీ చేసిన తరువాత కాషన్‌డిపాజిట్ తిరిగి చెల్లించడాన్ని సులభతరం చేసే దిశగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒలు పి.హరీంద్ర నాథ్, భాస్కర్‌తో కలసి ఐటి విభాగంతో సమీక్షించారు.

**యుపిఐ విధానంలో చెల్లింపులకు అనుమతి:**

గదుల కాషన్‌డిపాజిట్ ఆలస్యమవుతోందనే ఫిర్యాదులు భక్తుల నుంచి వెల్లువెత్తడంతో టిటిడి అధికారులు నూతనవిధానం అమలుచేశారు. భక్తులు తమ తమ అకౌంట్లలో ఉన్న నగదును యుపిఐ విధానంలో ఫోన్‌పే, గూగుల్‌పే, పేటిఎం ద్వారా టిటిడి అకౌంట్‌కు స్కాన్‌చేసి గదుల కేటాయింపు కౌంటర్లవద్ద ఈవిధానంలో నగదుచెల్లించేలా మార్గం సుగమం చేశారు.

నూతన విధానంలో యుపిఐ ద్వారా భక్తులు తమ చరవాణుల నుంచి చెల్లింపులు చేసిన భక్తులు గదిని పొంది తిరిగి ఖాళీ చేసిన వెంటనే కాషన్‌డిపాజిట్ మొత్తం రీఫండ్ చేయడం జరుగుతోంది. ఈ విధానాన్ని దాదాపు 40శాతం మంది వరకు భక్తులు వినియోగించుకుంటున్నారు. మిగిలిన భక్తులు డిజిటల్ విధానం క్రెడిట్‌కార్డు, డెబిట్‌కార్డుల ద్వారానే గదులకు చెల్లింపులు చేసు _న్నారు. తిరుమలలో మొత్తం 7వేల పైచిలుకు గదులు ఉన్నాయి. ఇందులో ప్రముఖులు బసచేసే పద్మావతి విచారణ కార్యాలయం ప్రాంతంలోనే దాదాపు 700పైగా గదులు, ముఖ్యులతోబాటు సామాన్యభక్తులు బసచేసే కాటేజీ,విశ్రాంతి గదులు ఎంబిసి పరిధిలో 683గదులు, సిఆర్ఓ, టిబి కౌంటర్‌ల పరిధిలో 6వేల వరకు గదులు ఉన్నాయి. ఈ గదులన్నీ రోజువారీగా భక్తులకు కేటాయిస్తున్నారు. 50,100,500 రూపాయల లోపు అద్దె ఉన్న గదులకు 500 రూపాయలు కాషన్‌డిపాజిట్ వసూలుచేస్తున్నారు.

వెయ్యిరూపాయలు పైగా అద్దె ఉన్న మిగిలిన అన్ని గదులకు అంతే మొత్తంలో కాషన్ డిపాజిట్ చెల్లించాల్సి ఉంది. యుపిఐ విధానంలో చెల్లింపులకు గది ఖాళీఅయిన వెంటనే డిపాజిట్ రీఫండ్ జరుగుతుండగా క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా చెల్లింపులకు కాషన్ డిపాజిట్ 72గంటల్లోనే రీఫండ్ జరుగుతుంది. సాంకేతిక కారణాలు, బ్యాంకుల సెలవుల సమయంలో వారంరోజులు లోపు రీఫండ్ అవుతుందని టిటిడి అధికారుల వెల్లడి.



## వెంకన్న బ్రహ్మోత్సవాలకు ముందే.. ఆగస్టులో

# రెండు రోజులు గరుడసేవ

## భక్తులకు మహద్భాగ్యం

**తిరుమల, జులై 24ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వర స్వామిగా అవతరించి భక్తులను కటాక్షిస్తున్నట్లు కోట్లాదిమంది హిందూ భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఏడుకొండలవాడికి ఏడాదిలో జరిపించే ఉత్సవాల్లో బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ఈ వాహనసేవరోజు ఏకంగా 3లక్షలమంది పైగా భక్తులు దేశం నలుమూలల నుండి తిరుమలకుచేరుకుని వీక్షించి ఆనందపరవశులవుతారు. భక్తుల నుంచి వచ్చిన స్పందన, కోరిక మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం గత ఐదేళ్ల నుంచి ప్రతినెలా పౌర్ణమి రోజు ఘడియల్లో గరుడసేవ నిర్వహించి భక్తులకు మోక్షం కలిగిస్తున్నారు.

ఇప్పుడు రానున్న ఆగస్టునెలకు సంబంధించి రెండు గరుడసేవలు తిరుమలలో టిటిడి అధికారులు నిర్వహించనున్నారు. ఆగస్టు 1వతేదీ మంగళవారం పౌర్ణమిఘడియరోజు ఏడుకొండలవాడికి గరుడసేవ జరుగుతుంది. అలాగే అదేనెలలో 21వతేదీ సోమవారం గరుడపంచమి పురస్కరించుకుని ఆ రోజు కూడా తిరుమలలో గరుడవాహన సేవ నిర్వహిస్తారు. ఒకేనెలలో దేవదేవుడు వడ్డీకాసుల వేంకటేశ్వరుడు తనకెంతో ఇష్టమైన గరుడుని వాహనంగా చేసుకుని విశేషాభరణాల అలంకృతుడై ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నారు.

# సిఎం జగన్ సంకల్పం ముందు

# దుష్ట శక్తుల కుట్రలు నిలవలేదు

## మంత్రి ఆదిమూలపు సురేష్



**విజయవాడ,జులై 24,ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి జగన్ సంకల్పం ముందు దుష్టశక్తుల కుట్రలు నిలవలేదని పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ వ్యాఖ్యానించారు.అమరావతి ప్రాంతంలో పేదలకు సొంతింటి కల నేరవేరబోతుందని తెలిపారు. తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాలకు వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇళ్లను ఇస్తుంటే, రైతుల ముసుగులో వాటిని అడ్డుకోవడానికి ప్రతిపక్షాలు ప్రయత్నించారన్నారు.ఇది అత్యంత దుర్మార్గమన్నారు.రూ.రెండు నుంచి రూ.మూడు లక్షల ఆస్తిని ఇళ్ల స్థలాల రూపంలో పేదమహిళల చేతిలో ముఖ్యమంత్రి జగన్ పెట్టడం గొప్ప చరిత్ర అన్నారు.న్యాయస్థానాలు కుడా పేదల పక్షాన నిలిచి, ఇళ్ల పట్టాలు ఇవ్వటానికి ఆమోదం తెలిపిందన్నారు.సెంటు భూమిలో ఇల్లు కట్టి ఇస్తామంటే, చంద్రబాబు అవహేళన చేసారని విమర్శించారు.సెంటు భూమిలో సమాధులు కట్టుకోమని పేదలను చంద్రబాబు అవమానించారని విరుచుకునిపడ్డారు.పెత్తందార్లు ఉన్న చోట పేదలు ఉండకూడదని చంద్రబాబు నీచపు ఆలోచనన్నారు.ఆరు నెలల్లో పేదల ఇళ్ల నిర్మాణాలు పూర్తవుతాయని హామీని ఇచ్చారు,షీయర్‌వాల్ టెక్నాలజీ ద్వారా ఇళ్ళ నిర్మాణాలు వేగంగా పూర్తవుతాయని తెలిపారు.అన్ని వసతులతో జగనన్న ఊర్లు త్వరలోనే రానున్నాయన్నారు. రాజధానిలో పేదలకు ఇచ్చిన స్థలాల్లో నిర్మాణాలు పూర్తి చేసి తీరుతామని మంత్రి సురేష్ ఉద్ఘాటించారు.దీనిపై రైతులు సుప్రీం కోర్టు వెళ్తే, తాము కుడా వెళ్తామని సవాల్ చేసారు. హైకోర్టు తీర్పు ఎలా వచ్చినా, నిర్మాణాలకు అడ్డంకి ఉండదని ధీమా వ్యక్తం చేసారు. రాబోయే 5,6 నెలల్లో 50 వేల ఇళ్ళ నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు.అంతకు ముందు మంత్రి ఇదే అంశం కీలకంగా వెంకటాయపాలెంలో జగనన్న ఇళ్ల నిర్మాణ శంకుస్థాపన సందర్భంగా జరిగిన సభలోను ప్రసంగించారు.



## తిరుమల మొదటి ఘాట్‌లో

# ఆగని ప్రమాదాలు

### లోయలోకి దూసుకెళ్లిన కారు

**తిరుమల,జులై 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుంచి తిరుపతికి దిగివెళ్లే మొదటిఘాట్‌లో యాత్రికుల వాహనాలు ప్రమాదాలకు గురవుతూనే ఉన్నాయి. వాహనాల డ్రైవర్లు అవగాహన లేక ఘాట్‌లో దిగే సమయంలో వేగంగా వాహనాలు నడపడం, మలుపుల వద్ద అనుభవం లేక నియంత్రించలేకపోతుండటంతో వరుసగా వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. అదుపుతప్పి కొండ గోడను ఢీ కొట్టడమో, రోడ్డుపక్కన రైలింగ్‌లను ఢీకొని కాల్వలోకి ఒరిగిపోవడం, ఇంకా ఏకంగా ఘాట్‌లో రోడ్డుకు పక్కన చిన్నపాటి లోయల్లోకి వాహనాలు దూసుకెళ్లడం బోల్తాపడటం జరిగిపోతోంది. తాజాగా సోమవారం మధ్యాహ్నం ఓ యాత్రికుల కారు మొదటిఘాట్‌లో 6వ మలుపు వద్ద అదుపుతప్పి చిన్నపాటి లోయలోకి బోల్తాపడింది. అదృష్టం వశాత్తు పెద్దప్రమాదం తప్పింది. లేకుంటే ఇంకా కొంతముందుకు వచ్చిఉన్నా భారీ లోయలోకి దూసుకెళ్లేది. సమాచారం అందుకున్న అలిపిరి విజిలెన్స్ అధికారులు సంఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను రోడ్డుపైకి తీసుకువచ్చారు. లోయలోపడిన కారును క్రేన్ సాయంతో అలిపిరి తరలించారు. తిరుమల ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## కొండపై మోస్తరుగా భక్తులు

**తిరుమల,జులై 24 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులు ముగిసిన తరవాత తాజాగా సోమవారం తిరుమలలో భక్తులు మోస్తరుగా ఉన్నారు. ఉదయం 7గంటలకు వైకుంఠంలో 20కంపార్టుమెంట్లలో భక్తులు ఉండి సర్వదర్శనానికి 10 గంటలు సమయం కేటాయించారు. సాయంత్రానికి భక్తుల రద్దీ నామమాత్రంగా ఉంది. సర్వదర్శనానికి 8గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశదర్శనాలకు మూడుగంటలు సమయం పడుతుంది. సాయంత్రం వరకు 51వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. కాగా వరుసగా కురుస్తున్న వర్షాలకు తోడు వాతావరణంలో మార్పు రావడంతో కలియుగవైకుంఠం తిరుమలలో చలి తీవ్రత పెరిగింది. ఇటీవల వర్షాలు కురుస్తుండంతో చల్లటిగాలులు వీస్తున్నాయి. మూడురోజులుగా మోస్తరువాన కురుస్తుండటంతో సూర్యుని ప్రభావం కనిపించడంలేదు. దీంతో తిరుమలలో చలితీవ్రత పెరిగింది. భక్తులుచాలామంది మధ్యాహ్నం 3 గంటల తరువాత గదులనుంచి బయటకు రావాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవడం కనిపిస్తోంది.

## మంత్రి చెల్లుబోయిన, బోస్ వ్యాఖ్యలు వ్యక్తిగతం

### ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

**ఆలమూరు, జులై 24 ప్రభాతవార్త :** మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలక్రిష్ణ, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుబాష్ చంద్రబోస్‌ల మధ్య జరుగుతూన్న వివాదాన్ని త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురంలో గత కొన్ని రోజులుగా సీట్లు, పోటీచేసేస్థానాల్లో ఇరువురి మధ్య వివాదం జరుగుతూంది. ఈ వివాదంపై ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుమాట్లాడుతూ త్వరలో సమస్యకు ముగింపు పలుకుతామని జిల్లాల ఇన్‌చార్జులు మిధున్‌రెడ్డి, ధనుంజయ్‌రెడ్డిలతో సమావేశమైనానని ఈ విషయంపై చర్చించటం జరిగిందని అన్నారు. సిఎం జగన్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటనకు వచ్చినప్పుడు అయన ద్రుష్టికి తీసుకెళ్తామని ఇన్‌చార్జులు తెలిపారని తోట త్రిమూర్తులు తెలిపారు.

# భూగర్భ విద్యుత్ కేబుల్ సాంకేతిక పరీక్ష విజయవంతం

## పరిశీలించిన నాగార్జున్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,జులై 24 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రతిష్టాత్మకంగా రూ.15కోట్లతో చేపట్టిన భూగర్భ విద్యుత్ కేబుల్ పనులు మొదటి దశ పూర్తి అయ్యింది.ఈ పనుల పరిస్థితిని సోమవారం ఎపిఇఆర్‌సి చైర్మెన్ జస్టిస్ సివి నాగార్జున్‌రెడ్డి పరిశీలించారు. గత ఏడాది నవంబర్‌లో ప్రారంభమైన పనులు ఫిబ్రవరిలో జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకే పూర్తి చేసి ప్రారంభించాలనిశాసనసభ్యుడు మధుసూధనరెడ్డి విద్యుత్ అధికారులను కోరారు.అయితే పనుల నిర్వహణ ఆలస్యం జరుగుతుంది.మొదటి విడత పనులు 11కెవి లైన్‌కు సంబంధించినవి పూర్తి అయ్యాయి.

**పనులు,ప్రయోగం సక్సస్:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన సమయంలో రథోత్సవం సందర్భంగా రథానికి విద్యుత్ వైర్లు తగలటం ఉత్సవానికి అవాంతరం ఏర్పడింది. దాంతో 2020 బ్రహ్మోత్సవాల్లో ఓ చిన్న సంఘటన చోటు చేసుకోవటంతో శాసనసభ్యుడు ఇటు దేవస్థానం అటు విద్యుత్‌శాఖ అధికారులతో చర్చించారు. పైఅధికారులను ఒప్పించారు. రూ.15కోట్లతో నాలుగు మాడ వీధులతో పాటు అనుబంధ వీధుల్లో కూడా భూగర్భ విద్యుత్ లైన్లను ఏర్పాటు చేసారు.ఈ పనులను త్వరితంగా పూర్తి చేయాలని పలుమార్లు ఎంఎల్ఏ అభ్యర్థించారు. సోమవారంసాంకేతిక పరీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్తగా ఏర్పాటుచేసిన నియంత్రికలు, భూగర్భ కేబుల్‌ల సామర్థ్యాలను సాంకేతికలను నాగార్జున్‌రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. కేబుల్ పనులను త్వరగాపూర్తి చేయాలని కాంట్రాక్టర్లను కోరారు.

**వైర్లు,స్థంభాల తొలగింపు:**

ఈ సందర్భంగా నాగార్జున్‌రెడ్డి పలుసూచనలు చేస్తూ ప్రస్తుతం విద్యుత్ దీపాలు రోడ్డుకు ఇరువైపుల ఉన్నాయని వాటిని తొలగించాల్సిఉందని స్థానిక పర్యవేక్షకులు నాగార్జున్‌రెడ్డికి వివరించారు. ఇక స్థంభాలు తొలగించి కొత్తగా విద్యుత్ దీపాలను అమర్చాల్సి ఉందన్నారు.శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి అభ్యర్థనతో ప్రయోగాత్మకంగా పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో ఈకేబుల్ వ్యవస్థను అత్యాధునిక పద్దతిలోచేపట్టినట్లు వివరించారు.దీని వలను ప్రజలకు ఎలాంటి అంతరాయం లేదన్నారు. రాబోవు రోజుల్లో నాలుగుమాడావీధుల్లో విద్యుత్ లైన్లు పైన కనబడవన్నారు.పట్టణంలోని ప్రదాన వీధుల్లోకూడా ఏర్పాటు చేయటానికి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని నాగార్జున్‌రెడ్డి వివరించారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయం నిత్యకళ్యాణం, పచ్చతోరణం



**శ్రీకాళహస్తి,జులై 24 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం నిత్యకళ్యాణం పచ్చతోరణంలా మారింది. ఓ వైపు వరుణుడు కరుణించి వర్షం కురిపిస్తుండగా అదేరీతిలో భక్తులు కూడా హాజరయ్యారు. ఉదయం నుంచి ఆలయంలో అభిషేకాలకు భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ఓ వైపు నిత్యకళ్యాణం, మరో వైపు మృత్యుంజయ అభిషేకాలతో కళ కళ లాడింది. సోమవారం పలువురు విఐపిలు రావటంతో పాలకులు బిజీగా కనబడ్డారు. శ్రీకాళహస్తి పైపుల పరిశ్రమకు చెందిన చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సురేష్ కండేవాల, రిటైర్డ్ హైకోర్టు జడ్జి ఎపి ఎలక్ట్రికల్ రెగ్యూలేటరీ కమిషనర్ నాగార్జున్ రెడ్డి, బళ్లారి మాజీ శాసనసభ్యుడు గాలి సోమశేఖర్‌రెడ్డి తదిరులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.అందరికి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రోటోకాల్‌మేరకు ఏర్పాటు చేసారు.

**ఎనలేని అనుభూతి:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచు గడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకల్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకల్యాణోత్సవానికి విశేష స్పందనవచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవీతపూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

**మృత్యుంజయునికి ప్రత్యేకాలంకారాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలునిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుం జయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడశాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలురకాల సుగంధ పరిమళపుష్పాలు,గజమాలలు, వెండి నాగాభరణాలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులుఅధికసంఖ్యలోపాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

**రికార్డు స్థాయంలో పూజలు: అభిషేకాలు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం రికార్డు స్థాయిలో పూజలు,అభిషేకాలు జరిగాయి. సుమారు 25వేల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఒ సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. ఆలయంలో రికార్డు స్థాయిలో పూజలు జరిపించుకున్నారు. సోమవారం కావటంతో స్వామి అమ్మవార్ల అభిషేకాలకు 170 మందిని అనుమతించారు. దాంతో అభిషేకాన్ని రన్నింగ్ దర్శనం చేసుకున్నారు. మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 58 జరిగాయి. శనీశ్వరాభిషేకాలు 6 జరిగినట్లు తెలిపారు. అర్చనలు 103, గోపూజలు 72 కాగా రాహుకేతుదోష నివారణ పూజలు 4390 జరిగినట్లు తెలిపారు. కాగా కట్టడి చేయటంతో ప్రత్యేక దర్శన టిక్కెట్లు 1815 మంది కొనుగోలు చేసి దర్శించుకున్నారు.

# పవన్ కల్యాణ్‌పై విజయవాడ సివిల్ కోర్టులో కేసు

**విజయవాడ,జులై24,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ఓ మహిళా వలంటీర్ క్రిమినల్ డిఫమేషన్ కేసును వేసారు.ఆయన తన వ్యాఖ్యలతో తమను మానసికంగా వేధించారంటూ విజయవాడ నగరానికి చెందిన మహిళా వలంటీరు స్థానిక సివిల్ కోర్టును ఆశ్రయించారు.న్యాయస్దానం ఆమె పిటిషన్‌ను విచారణకు స్వీకరించింది. వలంటీర్లుగా తాము ఆడవారి డేటాను సేకరించామని, డేటాను చోరీ చేసామని పవన్ వ్యాఖ్యానించారన్నారని ఇవి పూర్తిగా ఆధార రహితమే కాకుండా తమ మనోభావాలను దెబ్బతీసే రీతిలో ఉన్నాయని మహిళా వలంటీర్ తన పిటిషన్‌లో స్పష్టం చేసారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు వ్యక్తిగతంగా తనను బాధించాయన్నారు. ఉమెన్ ట్రాఫికింగ్ అంటూ తప్పుడు ఆరోపణలు చేసారన్నారు.సేవ చేస్తోన్న తమపై నిందలు వేసిన పవన్‌ను చట్టపరంగా శిక్షించాలని పిటిషనర్ డిమాండ్ చేసారు.ఇదే అంశంపై పిటిషనర్ మీడియాతో మాట్లాడుతూ పస్తుతానికి తాను మాత్రమే పరువు నష్టం పిటిషన్ కోర్టులో దాఖలు చేసినట్లు తెలిపారు.తనను చూసి మిగతా వారు ముందుకు వస్తారన్నారు.

వలంటీర్ వ్యవస్థపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగాను బార్ అసోసియేషన్ ఆమెకు అండగా ఉంటుందని పవన్‌పై పరువు నష్టం దావా వేసిన న్యాయవాది తెలిపారు.వారాహి యాత్ర సందర్భంగా ఏలూరులో పవన్ కల్యాణ్ చేసిన వలంటీరు వ్యవస్దపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదస్పదంగా మారాయి.ఆయనకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా వలంటీర్లు ఆందోళన చేసారు.కొందరు ఆయనపై ఆయా పోలీసు స్టేషన్‌ల్లో ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కేసులు నమోదయ్యాయి.ఈ క్రమంలో ఆయనపై పరువు నష్టం కేసు దాఖలైంది.

# జమాల్‌ఖాన్‌కు రాష్ట్రీయ వైద్య సమ్మాన్ అవార్డు



అవార్డు అందుకుంటున్న డా॥జమాల్‌ఖాన్

**చింతూరు జులై 24 ప్రభాతవార్త :** చింతూరుకు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు డా॥జమాల్ ఖాన్‌కు ఢిల్లీ వేదికమీద అరుదైన గౌరవం దక్కింది. ఢిల్లీ కేంద్రంగా నిర్వహిస్తున్న 3వ ప్రపంచస్దాయి మహాసభలో డా॥జమాల్‌ఖాన్‌కు రాష్ట్రీయ వైద్య సన్మాన్ అవార్డు అందజేశారు.పాలిస్టిక్ మెడిసిన్ రిసెర్చ్ ఫౌండేషన ఆధ్వర్యంలో వరల్డ్ కాంగ్రేస్ ట్రెడిషనల్ మెడిసిన్ మహాసభలో ఢీల్లీలో డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో జరిగాయి.ఈ సభకు ప్రపంచ నలుమూలల నుండి సాంప్రదాయ వైద్యులు పెద్ద ఎత్తున హాజరైనారు. హెచ్‌యంఆర్‌ఎఫ్ డైరెక్టర్ ఆఫ్ జనరల్ దీపక్ రౌత్ ,వరల్డ్ వైస్ చైర్మెన్ డా॥సుభాని ,పిహెచ్‌సిసి ఫౌండర్ ,డైరెక్టర్ ఆఫ్ జనరల్ ప్రొఫేసర్ డా॥పియస్ సాగర్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ సాంప్రదాయ వైద్య మహాసభలకు ముఖ్య అతిధులుగా నేపాల్ దేశానికి చెందిన డా॥రామ్ ఆధర్ యాదవ్ (హెల్త్‌మినిస్ట్రీ), అనంత వీరధర్ మినిస్ట్రీ ఆఫ్ ఆయుషి, సిబిలోహియా, టెక్నికల్ అడ్వయిజర్ వ్యవహరించారు.

ఈ సభలకు యూకె, బంగ్లాదేశ్, నేపాల్, ఆస్ట్రేలియా, మలేషియా, సింగపూర్, శ్రీలంక, ఫిలిపియన్స్,కెనడా,ఇండోనేషియా తదితర దేశాల నుండి 600 మంది హాజరైనారు.ఇంత పెద్ద వేదికపై చింతూరుకు చెందిన ఆఫ్రిన్ ఆయుర్వేద క్లినిక్ వైద్యుడు డా॥జమాల్‌ఖాన్‌కు అవార్డు అందజేసిన సన్మానించటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ఎన్‌యులో అల్లూరి విగ్రహం ఏర్పాటు

## ఆయనను ఆదర్శంగా తీసుకోవాలి: విసి రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జులై24, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజుకు వర్సిటీ ఘన నివాళులు అర్పించింది. ప్రత్యేక వస్తువులతో ఏర్పాటు చేసిన అల్లూరి విగ్రహాన్ని సోమవారం వీసి ఆచార్య పి.రాజశేఖర్, రాష్ట్ర అధికార భాషాసంఘం అధ్యక్షులు పి.విజయ బాబు, అల్లూరి వారసులు అల్లూరి శ్రీరామరాజులు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి ఆర్కిటెక్చర్ కళాశాలప్రిన్సిపాల్ ఆచార్య ఇ.శ్రీనివాస రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ యువతరానికి స్ఫూర్తి అల్లూరి సీతారామరాజు అని అన్నారు. నేటి వర్తమాన కాలంలో విద్యార్థులు స్వాతంత్ర్య సంగ్రామంలో అగ్నికణంగా ఉన్న అల్లూరిని ఆదర్శంగా తీసుకుని దేశంకోసం సేవ చేయాలన్నారు. ఏఎన్‌యును విద్యావిషయక,సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, ఇటువంటి దేశ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుల జీవిత విశేషాలను నేటితరానికి తెలియజెప్పేలా విగ్రహాలు ఏర్పాటుచేయడం హర్షించదగ్గ విషయమన్నారు. అల్లూరి సీతారామ రాజు వారసులు అల్లూరి శ్రీరామరాజు గౌరవ అతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అల్లూరి దేశం కోసం చేసిన సేవలు అజరామరం అని, ఆయన వారసులుగా ఉన్న తమ జీవితాలు ఎంతో పుణ్యం చేసుకున్నాయని పేర్కొన్నారు. వీసిఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బోధన,పరిశోధన, క్రీడారంగాలతో పాటుగా వివిధ సేవా రంగాలలో కూడా భాగస్వాములుగా నిలుస్తుందన్నారు. అలాగే సామాజిక వేత్తలు, దేశ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు విగ్రహాల ఏర్పాటుతో వారిని స్మరించుకుని వారి అడుగుజాడల్లో విద్యార్థులు నడిచేలా, వారిని ఆదర్శంగా తీసుకునేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.



అల్లూరి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న విసి రాజశేఖర్, విజయబాబు

సామాన్యులకు కష్టమైన దానిని సులువుగా చేయడం సామర్థ్యం. సమర్థులకు అసాధ్యమైన దానినిచేయడం మేధ.

- అమిఎల్

# అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టి!

కాలం ఎవరికీ ఎప్పుడూ ఒకేతీరుగా ఉండదు. మిట్టపల్లాలు, చీకటివెలుగు, కష్టసుఖాలు ఎన్నో ఉంటాయి. అందుకే అన్నారు ఓ కవి 'ఇంతేరా ఈ జీవితం తిరిగే రంగుల రాట్నం కలిమి నిలువదు, లేమి నిలువదు కలకాలం ఒక రీతి గడవదు'. దేశంలో కరవుకాటకాలు కొత్తకాదు. ఎన్నో కరవులను దేశరైతాంగం ఎదుర్కొన్నది. మరెన్నో వరద బీభత్సాలను చవిచూసింది. ఇలాంటి ఆటుపోట్లు ఎన్నో ఎదుర్కొంటూ జీవనయానాన్ని రైతాంగం నెట్టుకుంటూ వస్తున్నది. ఎందుకోఏమోకానీ ప్రకృతి రైతులపై పగబట్టి వ్యవహరిస్తున్నదేమోననిపిస్తున్నది. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టి అన్నట్లుగా ఉంది. ఈ పరిస్థితులను రైతులు తట్టుకోలేకపోతున్నారు. ఎప్పుడు వర్షాలు వస్తాయో, ఎప్పుడు ఆగిపోతాయో, ఎక్కడ కుంభవృష్టి కురుస్తుందో తెలియని పరిస్థితి. ఈసారి ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు సకాలంలో కురుస్తాయని వాతావరణశాఖ అధికారుల అంచనాలు తలకిందులయ్యాయనే చెప్పొచ్చు. రోహిణికార్తె మేనెలలో ఆరంభంకావాల్సిన వర్షాలు జులై మధ్యనాటికి కానీ జాడకన్పించలేదు. కానీ గత వారం రోజులుగా వర్షాలు ఒక్కసారిగా విడవకుండా కురుస్తున్నాయి. ఈ వర్షాలతో పంటలకు కొంతమేలు చేకూర్చిందని రైతులు ఆనందపడినా అలాగే కొనసాగుతుండడం మరో ఐదారు రోజులపాటు వర్షాలు విజృంభించే అవకాశాలున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞుల అంచనాలతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. ఎడతెరిపిలేని వర్షాలతో పంటలను ఎలా కాపాడుకోవాలో రైతులకు అర్థంకావడం లేదు. ఇటు తెలంగాణాలోకానీ, అటు ఆంధ్రప్రదేశ్‌తోపాటు పొరుగునున్న మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా భారీ ఎత్తున పత్తిసాగు చేశారు. ఈ అధిక వర్షాలతో పత్తిపంట పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతున్నది. మొలకెత్తిన చేలల్లో అవసరానికి మించి నీరు నిలిచి పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో పత్తేకాదు కంది, సోయా వంటి మెట్టపంటలు చేతికి వచ్చే పరిస్థితుల్లో లేవని మరొకసారి విత్తుకోవాల్సిన అవసరం ఉందని శాస్త్రజ్ఞులు సలహాలిస్తున్నారు. తెలంగాణా వరకు తీసుకున్నా ఈ ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటివరకు దాదాపు అరవైలక్షల ఎకరాల వరకు పంటలు సాగు అయ్యాయి. వాస్తవంగా ఈ సీజన్‌లో మొత్తం సాగు విస్తీర్ణం కోటి ఇరవైఐదు లక్షల ఎకరాలు కాగా అందులో నలభైఆరు శాతం పంటలు మాత్రమే సాగు అయ్యాయి. పత్తిసాగు దాదాపు యాభై లక్షలకుపైగా సాగు చేయాలనే లక్ష్యంకాగా ఇప్పటి వరకు సుమారు నలభైలక్షల ఎకరాలుసాగు అయినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఇక వరి సాగు యాభై లక్షల ఎకరాలకుపైగా లక్ష్యంగా నిర్ణయిస్తే ఇప్పటివరకు కేవలం ఎనిమిది లక్షల ఎకరాల వరకే నాట్లుపడ్డాయి. ఇక పప్పుధాన్యాల లక్ష్యం తొమ్మిదిన్నర లక్షల ఎకరాలు కాగా అందులో ఇప్పటికీ సగంవరకు కూడా సాగు కాలేదు. వేసిన పంటలు కూడా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ఈ వర్షాలతో మురిగిపోయే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. ఇంకొకపక్క వానల వల్ల రకరకాల తెగుళ్లు సోకే అవకాశాలున్నాయి. పొరుగు రాష్ట్రాల పరిస్థితి కూడా ఇందుకు విరుద్ధంగా లేదనే చెప్పొచ్చు. సాంకేతిక పరంగా ఎంత అభివృద్ధిచెందినా, మరెన్నో కొత్త విషయాలు కనుగొంటున్నా ప్రకృతి ముందు మానవుడు తలవంచని పరిస్థితుల నుంచి బయటపడలేకపోతున్నాడు. వానరాకడ ప్రాణం పోకడ తెలియదనేవారు పెద్దలు. ఈ పరిస్థితి నుంచి కొంత ముందుకు వెళ్లినా వర్షాలు, తుఫాన్‌లు, వరదలకు సంబంధించి నిర్దిష్టమైన, స్పష్టమైన సమాచారం అందించలేకపోతున్నారు. అమెరికా లాంటి పాశ్చాత్యదేశాల్లో కొంతమేరకైనా వానరాకడ, పోకడ గురించి ముందస్తుగా సమాచారం అందించడం, మనదేశంలో మాత్రం వాతావరణశాఖ అందించే సమాచారం కొన్ని సందర్భాల్లో వారిని నవ్వులపాలు చేస్తున్నది. వరదల కారణంగా ముఖ్యంగా నష్టపోయేది రైతాంగమే. మిగిలిన వర్గాలపై ఈ వదలని వానలు, తుఫాన్‌లు ప్రభావం చూపినా ప్రత్యక్షంగా కోలుకోలేని దెబ్బతగిలేది మాత్రం వ్యవసాయరంగానికే. ఇలా వ్యవసాయరంగంపై పడిన ప్రకృతి సహాయనిరాకరణ వల్ల పరోక్షంగా భారమంతా ప్రజలపై పడకతప్పదు. ప్రస్తుతం అటు ఉత్తర భారతదేశంలో వరదలు అతలాకుతలం చేస్తుండగా ఇక్కడ తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగాణాలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో రైతాంగం ఆందోళన చెందుతున్నది. వ్యవసాయరంగానికి అదునుపదును అనేది ముఖ్యం. ఇప్పుడు వానాకాలానికి సంబంధించినంత వరకు అదును దాటిపోయిందనే చెప్పొచ్చు. ఆలస్యమయ్యే కొద్దీ ఎరువులు, క్రిమిసంహారక మందుల వినియోగం ఎక్కువ అవుతుంది. అవసరం మేరకు ఎరువులు, క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉంచినట్లు అధికారగణం పేర్కొంటున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ఈసారి కూడా నకిలీ, నాసిరకం విత్తనాలు రైతులను దగాచేశాయి. వీటివల్ల రైతులకు కోలుకోలేని దెబ్బతగులుతుంది. కొన్ని ప్రాంతాల్లో ఏపుగా పెరుగుతున్నా పంట పండే సమయానికి పూత, కాయ రాకుండా పోతుందనే అనుమానం రైతులకు నిద్రలేకుండా చేస్తున్నది. నకిలీ, నాసిరకం అమ్మేవారిపై పాలకులు కూడా అంతకఠినంగా వ్యవహరించలేకపోతున్నారేమోననిపిస్తున్నది. చట్టం కూడా లోపభూయిష్టంగా ఉంది. కొత్త చట్టానికి రూపకల్పన చేసినా, దాన్ని కేంద్ర పెద్దలు అటకెక్కించారు. సమస్యల వలయంలో కూరుకొని నష్టాల ఊబిలో కూరుకుపోతున్న రైతుల్లో ఆత్మవిశ్వాసం కల్పించాలి. రైతు కన్నీరు దేశానికి ఏమాత్రం క్షేమంకాదు.



నిజమైన స్నేహితుడు చక్కటి ఆరోగ్యం వంటివాడు. ఆరోగ్యాన్ని కోల్పోతే కాని, దాని విలువ మనకు తెలిసిరాదు.

**చార్లెస్ కాలెబ్ కాల్టన్**



అతిగా జాగ్రత్తపడడం దౌర్భాగ్యుని లక్షణమైతే, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం అవివేకి లక్షణం.

**సెసిల్**

# ప్రజావాక్కు

## పెరిగిన బియ్యం ధరలు

బియ్యం రేటు వింటేనే గుండె గుబేల్మంటోంది. గుండెల్లో దడ పుట్టించేలా తెలుగురాష్ట్రాల్లో బియ్యంధరలు పెరిగిపోయాయి. పదులుకాదు, వందలు కాదు ఏకంగా వేలల్లో ధరలు పెరగడంతో ప్రజలు హాహాకారాలు చేసే పరిస్థితి ఏర్పడింది. ఇవే పరిస్థితి ఇంకొంతకాలం కొనసాగితే బియ్యం కొనలేని పేద, మధ్య తరగతి ప్రజలు పస్తులతో కాలం గడపాల్సిన దుస్థితి వచ్చినా రావచ్చు. ఏరోజుకారోజు బియ్యం ధరలు పెరుగుతుండడంతో బియ్యం వ్యాపారస్తులు చెలరేగిపోతున్నారు. కృత్రిమ కొరతను సృష్టించి ప్రజలపై అధికధరలభారాన్ని నెట్టేస్తున్నారు. డిమాండ్ కంటే తక్కువ బియ్యం సరఫరా చేయడం ద్వారా కృత్రిమ కొరతను చూపిస్తున్నారు. అధికారులు తక్షణంస్పందించి మిల్లర్లు, వ్యాపారస్తులపై కొరడా ఝుళిపించాలని ప్రజలు కోరుతున్నారు. ఇక ప్రభుత్వం కూడా నిర్లక్ష్య పూరిత వైఖరి అవలంబిస్తోంది. ఎంతో ఆర్భాటంగా ధరల స్థిరీకరణ కోసం రూ.వేల కోట్ల నిధులు కేటాయించామని చెప్పిన ప్రభుత్వం బియ్యం ధరను స్థిరీకరించడానికి ఇప్పటివరకూ ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదు. ధరల మోతతో ప్రజలు అల్లాడుతున్నా పట్టించుకునేవారు లేకుండాపోయారు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

## యువతకు ఉపాధి కల్పించాలి

మనదేశంలో యువతీయువకులు ఉన్నత చదువులు చదివి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా మొదలైన దేశాలకు వెళ్లి ఉద్యోగాలుచేస్తూ అక్కడే ఉంటున్నారు. మనదేశంలో పుట్టి విదేశాలకు సేవ చేయడం సబబేనా? ఆరోజు స్వాతంత్ర్య పోరాట యోధులు బ్రిటిష్ వారిని వెళ్లగొట్టడానికి స్వాతంత్ర్య పోరాటం చేసి దేశం కోసం తన ధన, మానప్రాణాలు పోగొట్టుకున్నారు. మరి నేడు విదేశాలకు వెళ్లి తెల్లదొరలకు సలామ్ చేస్తూ వారికి సేవ చేయడం మంచిదేనా? పాలకులు ఈ విషయాన్ని గుర్తించి విచ్చలవిడిగా వీసాలు, పాస్‌పోర్టులు మంజూరు ఆపివేయాలి.

-ఎస్. రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

## కఠిన చర్యలు తీసుకోవాలి

ఓటర్ల జాబితా తనిఖీల్లో పలువురు బిఎల్‌ఓలు, వలంటీర్లు, నిబంధనలకు వ్యతిరేకంగా విధులునిర్వహిస్తున్న వార్తలు పత్రికల్లో వస్తున్నాయి. ఆయా జిల్లాల కలెక్టర్లు, అలా నిబంధనలకు వ్యతిరేకంగా విధులు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వలంటీర్లను విధుల నుంచి తొలగించాలి. ప్రజల ఓటుహక్కు, ప్రజాస్వామ్య విలువలను అధికారులు కాపాడాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## మాతృభాషలకు ప్రోత్సాహం

సిబిఎస్‌ఈ అనుబంధ పాఠశాలలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో పూర్వ ప్రాథమిక స్థాయి నుంచి 12వ తరగతి వరకు మాతృభాషలో విద్యాబోధనను ప్రోత్సహించాలని కేంద్రం నిర్ణయించడం హర్షణీయం. మాతృభాషను బోధనా మాధ్యమంగా చేసుకుని బహుభాషా విద్యను ప్రోత్సహించే దిశగా కేంద్రం అడుగులు వేసింది. బహుభాషా విధానం చిన్నారుల ఆలోచన పరిధిని విస్తృతం చేస్తుందని కనీసం 5వ తరగతి వరకు ఈ విధానం అనుసరించాలని, 8వ తరగతి ఆ తర్వాత కూడా ఇదే విధానం మేలని జాతీయ విద్యావిధానం 2020కూడా బలంగా చెబుతుంది. నాణ్యమైన బహుభాషా పాఠ్యపుస్తకాలు లభ్యత కష్టమవుతున్న నేపథ్యంలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి పిల్లలకు 22 భారతీయ భాషల్లో కొత్త పాఠ్యపుస్తకాలు అందుబాటులోకి రానున్నాయి. కేంద్రం తాజా నిర్ణయంతో అన్ని భాషలకు మంచి గుర్తింపు ప్రోత్సాహం లభించడమే కాక భిన్నత్వంలో ఏకత్వానికి మరింత సహాయపడుతుంది.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

## సమస్యకు పరిష్కారమెప్పుడు?

అన్యాయానికి గురైనప్పుడు న్యాయంకోసం అభ్యర్థిస్తుంటే ఆ సమస్యను పట్టించుకునే నాధుడే కరవయ్యాడు. డియస్సీ అభ్యర్థులు ఫలితాలొచ్చినా రాజకీయంగా ఆలస్యమై నియామకాలు రెండు సంవత్సరాలు ఆలస్యంగా ఇవ్వడం వలన పాత పెన్షన్ కోల్పోయి అన్యాయంగా నూతన పెన్షన్‌లోకి నెట్టేయడం జరిగింది. ఇట్టి విషయమై సుప్రీంకోర్టు ఈ మధ్య రాజకీయ కారణాలతో ఫలితాలొచ్చినా నియామకాలు ఆలస్యమైనవారికి పాతపెన్షన్ వర్తింపచేయాలని చాలా స్పష్టమైన తీర్పునిచ్చింది సుప్రీంకోర్టుఈవిషయం తెలిపినా తెలియనట్టుప్రభుత్వం ఉంది. ఇదిన్యాయపరమైన అంశం. ఈ సమస్యకు పరిష్కారమెప్పుడు.

-సి.శేఖర్, పాలమూరు

## కఠినంగా శిక్షించాలి

మణిపూర్‌లో మహిళలపై జరిగిన దారుణ సంఘటనలు దేశ వ్యాప్తంగా ప్రతిరోజు ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. చట్టాల్లోని లొసుగులు, కేసుల దీర్ఘకాలిక విచారణ వలన నిందితులు సులువుగా తప్పించుకుంటున్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలుసైతం ఉపన్యాసాలు ఇవ్వడంతప్ప బాధితులకు ఎలాంటిన్యాయం చేయడంలేదు. నిందితులకు తక్షణం ఉరిశిక్ష లాంటి కఠిన శిక్షలు విధిస్తేనే ఇలాంటి దారుణాలు తగ్గుముఖం పడతాయి. శిక్షలు లేని చట్టాలు ఎన్ని ఉన్నా ప్రయోజనం ఉండదు.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతుపక్షపాతి ప్రభుత్వం అంటే ఇదేనా?

**వ్యవసాయంలో కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేయడంలో కూడా వ్యవసాయ అధికారులు కీలకపాత్ర పోషిస్తారు. రైతుబంధు ద్వారా కొంత పెట్టుబడి సహాయం అందుతున్నప్పటికీ సరైన మద్దతు ధర లభించకపోవడం, ఆధునిక వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థ తయారు చేయకపోవడం, వ్యవసాయరంగంలో సాంకేతిక తను జోడించడంలో విఫలమవడం, నియంత్రిత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంలో పూర్తిగా వెనుకంజవేయడం, బ్యాంకుల్లో ఉన్న రుణాలు చెల్లించకపోవడం, లాభదాయకమైన ధరలను రైతులకు అందీయడంలో విజయం సాధించలేకపోయారు. రైతు వేసిన ప్రతి పంటకు ఇన్సూరెన్స్ అవకాశం ఉన్నట్లయితే నష్టభారాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుంది.**

**చిట్టెడి కృష్ణారెడ్డి**

ఆకలి తీర్చే అన్నదాతకు ఆకాశం కేసి చూడడం ఆగలేదు, పండించిన పంటలకు సరైన గిట్టుబాటు రావడం లేదు. పంటల భూములు సారం ఎంతుంది? ఏ పంట వేస్తే దిగుబడి వస్తుంది అని సూచనలు ఇచ్చే అధికార యంత్రాంగం అందుబాటులో లేకపోయింది. విత్తనాల ధరలు ఆకాశాన్ని అంటిపాయే. పంటలకు పట్టిన తెగుళ్ళ, చీడపురుగు నివారణకు ఏ క్రిమిసంహారక మందులు వాడితే తగ్గిపోతాయో సూచనలు చేసే వ్యవసాయ నిపుణులు గ్రామగ్రామాన అందుబాటులో లేకపాయే. పండిన పంటలకు సరైన మార్కెటింగ్ వ్యవస్థ అందుబాటులోకి తీసుకురాలేదు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో ఆన్‌లైన్‌లో పండిన పంటలను అమ్మడానికి వ్యవసాయ హబ్బులు రాలేదు. అమ్మకానికి పంటల మార్పిడి ద్వారా వచ్చే ప్రయోజనాలను విడమర్చి చెప్పే వ్యవసాయ అధికారం అందుబాటులో లేకపాయే. పెట్టుబడి సాయం కోసం ఎదురుచూసుడు తప్పులేదు. పెట్టుబడి కోసం రైతు భరోసా ఇచ్చినా అది సరిపోక ప్రైవేట్ వ్యక్తులపై ఆధారపడవలసిన అవసరం భారీగా పెరిగింది. ప్రతి సంవత్సరం బ్యాంకుల్లో తక్కువ వడ్డీ రేటుకు అప్పుతెచ్చుకొని, పంట పండిన వెంటనే ఆ రుణాన్ని తీర్చి మిగిలిన ఆ చిన్న ఆదాయంతో ఎంతో సంబరపడే రైతుకు, అప్పుల కుప్ప నిండుగా ఎప్పుడూ ఉండేటట్టు ప్రభుత్వమే చేసింది. రుణమాఫీల పేరుతో ఆశ కల్పించి, అవి సకాలంలో మాఫీ చేయకపోవడంతో తీసుకున్న అప్పులు కొండంతైపోయాయి. చక్రవడ్డీ, బారువడ్డీలు కలిపి రైతులకు ఆర్థిక భారం తడిసి మోపడయింది. రైతులను రుణ ఎగవేతదారులుగా ప్రభుత్వం చేసింది. రైతుబంధు బ్యాంకులకు బాకీలను తీర్చే బంధువైపోయింది. బ్యాంకులు రుణాలకు సంబంధించిన అకౌంట్‌లో ఏ ఇతర మార్గాల ద్వారా అకౌంట్‌లో డబ్బులు జమ అయినప్పుడు, వడ్డీ కింద వాటిని తీసుకోవడం జరుగుతుంది. దానితో రైతులు బ్యాంకింగ్ సదుపాయానికి మరింత దూరంగా వెళ్తున్నారు. ఈ పరిస్థితి కూడా రైతులను మరింత సమస్యల సుడిగుండంలో నెట్టివేస్తుంది. సాగునీటి ప్రాజెక్టు పుణ్యమో లేక క్రమం తప్పకుండా వచ్చిన రుతువులతో సమృద్ధిగా వర్షాలు పడడంతోనో, సాగు విస్తీర్ణం పెరిగి ఉత్పత్తి పెరిగినా, ఉత్పత్తి పెరిగిన స్థాయిలో రైతుల ఆదాయాలు పెరగకపాయే. సమస్యలు తీరకపాయే. మరి రైతు రాజ్యం ఎలా అవుతుంది. రైతులు పండించిన ధాన్యాన్ని మార్కెట్లో అమ్మినప్పుడు నేరుగా డబ్బులు వారి బ్యాంకు ఖాతాలో వేస్తున్నారు. కానీ పంట అమ్మిన తర్వాత దాదాపుగా నెల నుంచి రెండు నెలలు సమయం తీసుకోవడంతో రైతులు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కాబట్టి పంట అమ్మిన ఒకటి, రెండు రోజుల్లోనే వారి ఖాతాల్లో నగదు జమ చేసినట్లయితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. రైతులు పండిన ధాన్యాన్ని తూకం వేసే సమయంలో ఆ ధాన్యంలో తేమ ఉంది అని లేదా తాలు ఎక్కువగా ఉందని అనే నెపంతో రెండు నుంచి మూడు కేజీలు తరుగు కింద తీసివేస్తున్నారు. అంతేకాకుండా ఖాళీబస్తా బరువు పేరుతో మరొక కేజీని తీసి వేస్తున్నారు. ప్రభుత్వ నిర్వహణలో జరుగుతున్న మార్కెట్లను సైతం ఇలాంటివి యధేచ్ఛగా జరగడంతో సరైన మద్దతు ధర రాక ఇబ్బందులు పడుతున్న రైతుకు ఈ తరుగు పేరుతో నిరంతరం దోపిడీ జరుగుతూనే ఉంది. చాలా మార్కెట్లో తూకం కొలతల్లో కూడా హెచ్చుతగ్గుల వల్ల రైతులు నష్టపోతున్నారు. గంటెడు భూమి కూడా సాగు చేయని భూస్వా



ములకి రైతుబంధు నిర్విఘ్నంగా ఇస్తున్న ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించేందుకు ఎటువంటి ప్రయత్నం చేయడంలేదు. రాష్ట్రంలో ఎక్కువ శాతం భూములు కౌలు రైతుల చేతనే సాగు చేయబడుతున్నాయనేది అందరికి తెలిసిన అంశమే. కానీ కౌలు రైతుల సమస్యలను పరిష్కారంకోసం ఒక ఉన్నతస్థాయి నిపుణుల కమిటీ వేసి, వారిని గుర్తించే విధివిధానాలు రూపొందించి, కౌలు రైతులకు ఆర్థిక సాయం చేయవలసిన అవసరంఉంది. భూస్వాములకు భూయాజమాన్య హక్కులపై ఎటువంటి ఇబ్బంది ఉండదనేభరోసా కల్పించిన రోజు కౌలు వీలునామాలు భూస్వాములు, కౌలురైతుల మధ్య స్వచ్ఛందంగా జరగడానికి అవకాశం ఉంటుంది. రాష్ట్రంలోని రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు, ఎరువుల పంపిణీ ప్రభుత్వం చేస్తుందని ప్రకటించినప్పటికీ, ఆ హామీ నేటికీ కార్యాచరణ దాల్చలేదు. ఆ దిశగా ఎటువంటి ప్రయత్నం సాగడం లేదు. నేడు నాణ్యమైన విత్తనాల పేరుతో రైతులు అధిక ధరలకు విత్తనాలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఒకప్పుడు వారు పండించిన పంటల్లోనే మేలు రకమైన గింజలను విత్తనాలుగా వాడేటువంటి పరిస్థితి ఉండేది. తద్వారా విత్తనాలకు అయ్యే ఖర్చు వారి మొత్తం ఉత్పత్తి వ్యయం లేకుండా ఉండేది. గొర్రెలు, మేకలు, పశుపోషణను లాభదాయకంగా చేయడానికి అవసరమైన ప్రోత్సాహకాలను ఇచ్చినట్లయితే మాంసం, పాల ఉత్పత్తులకు ఎటువంటి డోకా ఉండదు. దానితోపాటు వీటి ద్వారా సహజమైన ఎరువుల లభ్యం అవుతాయి కాబట్టి నేల సారవంతమైనదిగా ఉండటానికి అవకాశం ఉంటుంది. కావున ఇటువంటి అంశాలపైన అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాల్సిన అవసరం ఉంది. తద్వారా పంట ఖర్చు తగ్గి, దిగుబడి పెరగడంతోపాటు ఆదాయం పెరుగుతుంది. గత కొన్ని దశాబ్దాలుగా భారీ సాంకేతిక అభివృద్ధి, అవకాశాలు ప్రజల జీవితాలను మార్చేశాయి. అయితే ఈ అవకాశాలు వ్యవసాయరంగానికి గణనీయమైన ప్రయోజనం చేకూర్చలేదు. ప్రధానంగా వ్యవసాయంలో ఉత్పత్తి కేంద్రీకృత కార్యక్రమాల కోసం ఏర్పాటు చేయబడ్డాయి. ఉత్పత్తి- కేంద్రీకృత మౌలిక సదుపాయాల నుండి మార్కెట్ కేంద్రీకృత మౌలికసదుపాయాలకు మారడం, చిన్న, సన్నకారు రైతులకు మార్కెట్ యాక్సెస్ కల్పించడం అవసరం. ఇది సరైన సమయంలో సరైన మార్పు, రైతులు దీనికోసం ఎదురు చూస్తున్నారు. నేల ఆమ్లత్వం, పోషకస్థాయి, చారిత్రక దిగుబడి, ఒక క్షేత్రంలోని వాతావరణ వైవిధ్యాలను మెరుగ్గా విశ్లేషించడానికి కొత్త సాంకేతికతలను ఉపయోగిస్తున్నారు. అలాగే రైతులు వేసిన పంటలు అనివార్య కారణాల వల్ల నష్టపోయినట్లయితే వారికి పంట బీమా సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లయితే రైతులు ఇబ్బందుల నుంచి బయటపడవచ్చు. కేంద్ర ప్రభుత్వంప్రవేశపెట్టిన ఫసల్‌బీమా యోజనా లాంటి కార్యక్రమాన్ని అన్నిరాష్ట్రాలు కూడా తీసుకురావాల్సిన అవసరం ఉంది. వర్షాలపై ఆధారపడి ఎక్కువగా పంటలు వేసే తెలంగాణ ప్రాంతంలో పంటబీమా రైతుకు ఆర్థికంగా వెన్నుదన్నుగా ఉంటుంది. రైతుల అందరి పంట బీమాలను రాష్ట్రప్రభుత్వం చెల్లించి, పంట బీమాపై పూర్తిస్థాయి అవగాహనను ప్రతి రైతుకు వచ్చే విధంగా వివిధ కార్యక్రమాలు చేయాలి. వ్యవసాయంలో కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేయడంలో కూడా వ్యవసాయ అధికారులు కీలకపాత్ర పోషిస్తారు. రైతుబంధు ద్వారా కొంత పెట్టుబడి సహాయం అందుతున్నప్పటికీ సరైన మద్దతు ధర లభించకపోవడం, ఆధునిక వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థ తయారు చేయకపోవడం, వ్యవసాయరంగంలో సాంకేతికతను జోడించడంలో విఫలమవడం, నియంత్రిత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంలో పూర్తిగా వెనుకంజవేయడం, బ్యాంకుల్లో ఉన్న రుణాలు చెల్లించకపోవడం, లాభదాయకమైన ధరలను రైతులకు అందీయడంలో విజయం సాధించలేకపోయారు. రైతు వేసిన ప్రతి పంటకు ఇన్సూరెన్స్ అవకాశం ఉన్నట్లయితే నష్టభారాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుంది. ●

# దేశ ఆర్థిక పరిపుష్టికి మధ్యతరగతి బాసట!

**బి. మధుపాళీ**

భారతావనికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తికానున్న తరుణాన దేశ జనాభాలో 2047 నాటికి మధ్య తరగతి వర్గాల జనాభా 102 కోట్లకు చేరుతుందని, నాటి దేశ జనాభా 166 కోట్లలో 61శాతం మిడిల్ క్లాస్ వర్గాలు ఉంటారని 'పీపుల్స్ రిసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ క్లాస్ (ప్రైస్)' అనే సంస్థ విడుదల చేసిన 'ది రైజ్ ఆఫ్ ఇండియాస్ మిడిల్ క్లాస్' అనబడే నివేదిక స్పష్టం చేస్తున్నది. ప్రపంచ బ్యాంకు అంచనాల ప్రకారం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతావని ఆర్థిక వ్యవస్థ సన్మార్గంలో రూపాంతరం చెందుతున్నదని, 2047 వరకు సాలీనా సగటున 6-7 శాతం అభివృద్ధి రేటు నమోదు అవుతుందని వివరించారు. ప్రైస్ సంస్థ 2014, 2016, 2021లో నిర్వహించిన సర్వేలో రెండు లక్షల కుటుంబాల వివరాలను పరిగణనలోకి తీసుకొని శాస్త్రీయ అధ్యయనం చేశారు. సాలీనా ఐదునుంచి 30లక్షల ఆదాయం నమోదు చేసిన కుటుంబాలను మధ్యతరగతి (మిడిల్ క్లాస్)గా వర్గీకరించారు. మధ్యతరగతిలో 5-15 లక్షల వార్షిక ఆదాయ కుటుంబాలను 'సీకర్స్'గా, 15-30 లక్షల ఆదాయ కుటుంబాలను 'స్ట్రైవర్స్'గా విభజించారు. ధనవంతుల్లో 30-50 లక్షల వార్షిక కుటుంబ ఆదాయం పొందే వర్గాన్ని 'నియర్ రిచ్' అని 1-2 కోట్ల ఆదాయం పొందే కుటుంబాలను 'షీర్ రిచ్' అని, 2 కోట్లకుపైగా ఆదాయం పొందుతున్న కుటుంబాలను 'సూపర్‌రిచ్' అంటూ వర్గీకరించారు. అత్యల్ప ఆదాయం పొందుతున్నవర్గాల్లో సాలీనా 1.25 లక్షల కన్న తక్కువ ఆదాయ కుటుంబాలను 'డెస్టి ట్యూట్స్' గా 1.25-5 లక్షల వార్షిక ఆదాయం కలిగిన కుటుంబాలను 'ఆస్పైరర్స్'గా విభజించారు. దేశ ఆర్థిక రాజకీయ సంస్కరణలు ఫలిస్తే 2047 నాటికి అల్పాదాయ డెస్టిట్యూట్స్, ఆస్పైరర్స్ వర్గాల కుటుంబాలు గణనీయంగా తగ్గుతూ మధ్య తరగతి /సంపన్న కుటుంబాలు పెరుగుతాయని విశ్లేషించారు. 2047 నాటికి భారత కుటుంబ సగటు వార్షిక ఆదాయం 20 లక్షల వరకు చేరవచ్చనే శుభవార్తను వెల్లడించింది. 2016-21 మధ్యకాలంలో సంపన్నుల అభివృద్ధి రేటు 10 శాతం, మధ్య తరగతి వృద్ధిరేటు 4-7.5శాతం, పేదల్లో అభివృద్ధి రేటు 0.6 శాతం ఉంటుందని తేల్చింది. దేశవ్యాప్తంగా ఆర్థిక అసమానతలు క్రమంగా పెరగడం తప్పదని గ్రామీణ కుటుంబాలు ఉన్నత ఆదాయ వర్గాలకు చేరడం, పేదలు మధ్య తరగతి వర్గంలోకి, మధ్య తరగతి వర్గాలు ధనవంతుల వర్గంలోకి మారుతారని వివరించింది. 2016-21 మధ్యకాలంలో పట్టణాల్లో పేద కుటుంబాలు 7.6 శాతం పెరగనున్నట్లు అంచనా వేసింది. సంపన్న వర్గాలు పట్టణాల్లో, పేదలు గ్రామీణ భారతంలో విస్తరించారని తెలుస్తున్నది. ధనవంతుల కుటుంబాల్లో డిగ్రీ పొందిన యువత, నిరుపేదల్లో నిరక్షరాస్యులు అధికంగా ఉన్నారని నివేదిక స్పష్టం చేస్తున్నది. పేదల్లో 15శాతం పూర్తి నిరక్ష రాస్యులు, 37శాతం మంది ప్రాథమిక పాఠశాల విద్య పొందిన బడుగులు ఉన్నట్లు తెలుస్తున్నది. విద్యార్హతలు పెరిగిన కొద్దీ ఆదాయం కూడా పెరుగుతున్నట్లు అధ్యయనం స్పష్టం చేసింది. ప్రైవేట్ ఉద్యోగాలు, స్వయం ఉపాధి పొందుతున్నవారిలో మధ్య తరగతి, సంపన్నవర్గాల యువత, అధికంగా ఉన్నట్లు విదితం అవుతున్నది. 2021లో పేదలు యేడాదికి సగటున 82,300 రూపాయలు ఖర్చు చేస్తున్నారని, సంపన్నుల 25రెట్లు అధికంగా రూ. 20.47 లక్షల వరకు వెచ్చిస్తున్నారని తెలుస్తున్నది. పేద వర్గాలు తమ ఆదాయంలో 67 శాతం కనీస అవసరాలకు, ముఖ్యంగా ఆహార పదార్థాల కొనుగోలుకు, మధ్యతరగతి వర్గాలు 51 శాతం, సంపన్నులు 44 శాతం ఖర్చు చేస్తున్నారని తెలిపింది. సంపన్నుల అధికంగా విలాసవంతమైన జీవన విధానాలకు (విహార యాత్రలు, ఆధునిక ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, ఉన్నత విద్య లాంటి) తమ ఆదాయంలో 50 శాతం ఖర్చు చేస్తున్నారని అర్థం అవుతున్నది. దేశంలో మధ్యతరగతి వర్గాల ద్వారా ఆదాయం, వ్యయం, పొదుపు లాంటివి అధికంగా జరుగుతూ దేశ ఆర్థిక గమనానికి దోహదపడుతున్నట్లు వివరించారు. దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల కుటుంబాలకు విద్యుత్ అందుబాటు క్రమంగా పెరుగుతున్నదని, సురక్షిత తాగునీటి లభ్యతలో మధ్యతరగతి/ సంపన్నులకు మాత్రమే లభిస్తున్నదని, పేదలు వెనుకబడి ఉన్నారని తెలుస్తున్నది. 2021లో 30 శాతంపేద కుటుంబాలకు కుళాయి నీరు లభ్యం అవుతున్నదని, 50 శాతం కుటుంబాలు టాయిలెట్స్‌కు నల్లా నీటి సౌకర్యానికి దూరంగా ఉన్నాయని తేల్చింది. డిజిటల్ అనుసంధానంలో అసమానతలు గణనీయంగా తగ్గుతున్నాయని, 85 శాతం పేదలకు సెల్‌ఫోన్ సౌకర్యం అందుతున్నట్లు, 39 శాతం పేదలు ఇంటర్నెట్ కూడా వినియోగిస్తున్నారని, 90 శాతానికిపైగా పేద కుటుంబాలు సీలింగ్ ఫ్యాన్లను వాడుతున్నారని తెలుస్తున్నది. ●

# హద్దుల్లేని హామీలతో ఖజానాపై పెనుభారం

**ఎం. ముకేశ్ వీరంటి**

రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నిధుల కొరత ఏర్పడినట్లు కనిపిస్తుంది. ఒకపక్క పాత పథకాలకు నిధులు లేమి, మరోపక్క కొత్త పథకాలకి నిధుల కూర్పు ఉద్యోగులకు జీతాలు, కొత్త ఉద్యోగులకు వేతనాల సర్దుబాటు, పెన్షనర్లకు పెన్షన్లు వెరసి ఒకేసారి ఖజానాపై భారం పడటంతో ప్రభుత్వ ఖజానా ఖాళీగా కనిపిస్తుండడంతో ప్రభుత్వపెద్దలకు మింగుడుపడటం లేదు. మొన్నటివరకు వర్షాలు లేక ఇబ్బందులను ఎదుర్కొన్న రైతులు పుష్కలంగా పడిన వర్షాలకు ఏరువాక సిద్ధం చేసుకుంటున్నారు. ముందస్తుగానే రైతుబంధు అందించినా గత సంవత్సరం నుంచి రైతులకు మాదిరిగా ఈయేడాది రైతుబంధు ఇవ్వలేదని రైతులు వాపోతున్నారు. సన్న, చిన్నకారు రైతులకు ఉపయోగపడేలా ఐదు ఎకరాల వరకుసాగుకు సహాయం చేస్తే బాగుండేది కానీ పథకం ప్రారంభంలో 50 ఎకరాల వరకు ఉన్న ఏమి పర్వాలేదని ధరణిలో భూస్వాములకు వ్యవసాయం చేయని వారికీ అధిక భూమిని కౌలుకు ఇచ్చిన వారికి అధికార పార్టీ నాయకులకు ఈ పథకం లబ్ధి చూకూరడంతో అసలు రైతులు సంధికాలంలో సందిగ్ధంలో పడ్డారు. ఇప్పటి వరకు కౌలు రైతులకు అందించలేదు. పోడు రైతులకు రైతుబంధు ఇస్తామన్న హామీ నేటికీ కొన్ని జిల్లాల్లో అమలు కాలేదు. ఈ పథకం కింద 2023 జూన్ 26న పదకొండో విడత రైతుబంధు పెట్టుబడిసాయం రైతుల ఖాతాల్లోకి పంపిణీ ప్రారంభమయింది. రైతులు, భూ విస్తీర్ణం పెరగడంతో ఈ సీజన్‌లో రైతుబంధు కోసం రూ. 7,720.90 కోట్లు ఖర్చు చేసి 1.54 కోట్ల ఎకరాలకు గానూ 70 లక్షల మంది రైతులకు రైతుబంధు అందించింది. అలాగే 1.5 లక్షల మంది పోడురైతులకు చెందిన నాలుగు లక్షల ఎకరాలకు కూడా రైతుబంధు సాయం అందించామని లెక్కలు చెపుతున్నా ఇంకా బ్యాంక్‌లో జమ కానీ రైతులు చాలా మందే కనిపిస్తున్నారు. అదే విధంగా ఈ సంవత్సరం ఇప్పటివరకు కేవలం ఐదు ఎకరాల లోపల ఉన్నవారికి జమ అయ్యాయని మిగిలిన వారికి జమ కాలేదని ఇదేనిర్ణయం మొదలు తీసుకుంటే ఖజానాకు కొంచెం వెసులుబాటు దొరికేది. దీనితో ఈ పథకాన్ని వచ్చే యేడాది నుంచి కొంచెం కఠినతరం చేస్తారా అనే అనుమానాలు రాకమానడం లేదు. ఎన్నికలకోసమే ప్రారంభమైన ఈ పథకం నిజంగా దళిత సంక్షేమానికి పనికి వస్తుందనుకుంటే నిజం పొరపాటే. ఈ పథకం హుజురాబాద్ ఎన్నికలవేళ ప్రారంభించి ప్రభుత్వం ప్రెస్టేజ్‌గా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి దళిత కుటుంబానికి పదిలక్షల ఆర్థిక సహాయం అందిస్తూ వారి ఆర్థిక సాధికారతకు పరిపుష్టికి దోహదపడుతున్నమని చెప్పుకుంటున్న ఈ పథకంలో లోపభూయిష్టత కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. నిజంగా ఈపథకం దళిత ఉన్నతికిఇస్తే దళితబంధు కంటే ముందు దళితులకుమూడు ఎకరాల భూమి ఇవ్వాలి. దీనివల్ల దళిత కుటుంబాలకు శాశ్వత



స్థిర ఆస్తి కలిపించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. అవేవీ పట్టించుకోని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించి ఇప్పుడు ఉన్న పళంగా ఖజానాపై ఈ పథకంలో భారం మోపాయి. రాష్ట్రంలో 2023 మార్చి 9 ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగినతెలంగాణ మంత్రివర్గం సమావేశంతో రెండవ విడత కింద 1,30,000 కుటుంబాలకు దళితబంధు పంపిణీకార్యక్రమాన్ని ప్రారంభించాలని, ప్రతి సంవత్సరం ఆగస్టు మాసంలో దళితబంధు వేడుకలను ఘనంగా జరపాలని నిర్ణయం జరిగింది. 1,30,000 వేల కుటుంబాలకు 10 లక్షల చొప్పున 13వేల కోట్లుఉన్న పళంగా కావాలి. దీనితో ఎన్నికల వేళ ఈ పథకానికి ప్రభుత్వం నిధులు కొరత కనిపిస్తుంది. సమాజంలో ఓట్ల శాతంలో అధిక మొత్తంలో ఉన్నా బిసిలలలో ఇతర కులవృత్తుల వారి ఓట్లను ఆకర్షించడానికి ముఖ్యమంత్రి బిసి బంధు ప్రవేశపెట్టారు. ప్రతి బిసి కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించగానే జూన్ 20వ తేదీ కటాఫ్ డేట్ నిర్ణయించడంతో రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షలపై చిలుకు అప్లికేషన్లు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకున్నారు. కానీ ఒక బిసి మంత్రి గంగుల కమలాకర్ నియోజకవర్గం అయిన కరీంనగర్‌లో మాత్రమే ఈపథకం కేవలం ఒక 15మందికి ఇచ్చి మిగిలిన వారికీ నిధుల లేమి కొరతను చూపిస్తున్నారు. ఎన్నికలవేళ వరకు ఎలాగైనా పూర్తిస్థాయిలో అందరికి ఇవ్వాలని ప్రభుత్వం ఇతర మార్గాలు అన్వేషిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నా గొల్ల కుర్మలను ఆదుకోవడం లక్ష్యంగా ఏర్పడిన రెండవ విడత గొర్రెల పంపిణీలో కేంద్ర రంగ సంస్థ ఎన్ జాతీయ సహకార సంస్థ రుణసహాయం నిలిపివేయడంతో గొర్రెల పంపిణీ ఆగిపోయింది. రెండో విడతలో రూ.6085 కోట్లతో లబ్ధిదారులకు 75 లక్షల గొర్రెల యూనిట్లను పంపిణీ చేయాలనేది లక్ష్యం కానీ ఎన్సీడీసీ నుంచి 4,500 కోట్ల రుణం కోరింది. మిగిలిన రూపాయలు 1585 కోట్లకు లబ్ధిదారులకు జమచేస్తూ కొనుగోలుకు వెచ్చించాలని ప్రణాళిక. కానీ ఎన్సీడీసీ మొదట్లో హామీఇచ్చి ప్రస్తుతం చేతులు ఎత్తివేయడంతో గొర్రెల పంపిణీలో జాప్యం జరుగుతుంది. సెప్టెంబర్ నెలాఖరులోగా ఏదోవిధంగా పంపిణీచేసి ఎన్నికలకు వెళ్లాలని అనుకుంటున్నారు. ఇవేకాకుండా నెలవారీగా ఇవ్వాల్సిన నిధులు కార్యాలయాల భత్యాలు రెండు పడకగదులు ఇండ్ల నిర్మాణం, ఆసరా పెన్షన్లు ఉపకారవేతనాలు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, పల్లె ప్రగతి, పంచాయతీ, ఉద్యోగుల సమ్మె, నివారణ రానున్న ఎన్నికల్లో రైతులు ఎదురు చూసే రుణమాఫీ లాంటి పథకాలకు నిధులు సేకరించడం ప్రభుత్వం వద్ద ఉన్నా ప్రధాన కర్తవ్యం. ఇది ఇలా ఉండగా ప్రభుత్వం అసలే లోటు బడ్జెట్లో ఉండి ఎన్నికల సమీపిస్తున్న కొలది ప్రతిపక్ష పార్టీలు ఇస్తున్న హామీలకు దీటుగా మరిన్ని హామీలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో మిగులు బడ్జెట్‌గా ఉన్న ఖజానా నేడు మూడు లక్షల కోట్ల అప్పుగా ఉందని దేశ ఆర్థిక విత్తమంత్రి సెలవిచ్చారు. ముందు ముందు ఈ అప్పు మరింత పెరిగి ప్రజలు రుణగ్రస్తులుగా మారడంతోపాటు ఖజానా లోటును పూడ్చడం దుస్సాహసంగా మారనుంది. రాష్ట్ర ప్రభుత్వం ముందు గా ఆలోచించకుండా అలవికాని హామీలను ఇచ్చి నేడు ఖజానాపై పెనుభారం మోపుతోంది. దీనితో ప్రజలకు అటు ప్రభుత్వానికి అప్పుల కుప్పగా మారుతుంది. ●

25-07Pg5:Layout 1 1/1/02 6:24 AM Page 1



# జీరో ఎఫ్ఐఆర్‌తో మణిపూర్ పోలీసులకు కొత్త చిక్కులు

## దర్యాప్తు చేయాలంటే భయం భయం



**న్యూఢిల్లీ, జులై24:** గత కొన్ని నెలలుగా ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో అల్లర్ల కుంపటి మండుతూనే ఉంది. ఈ క్రమంలో మహిళలపై జరిగిన అఘాయిత్యాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించడం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దేశ అత్యున్నత న్యాయస్థానమే దీనిని సుమోటోగా తీసుకుని విచారించింది. మరోవైపు ఇప్పటివరకు మొత్తం 7గురు మహిళలపై లైంగికదాడి జరిగినట్లు అక్కడి వర్గాలు చెబుతున్నాయి.కాగా వివిధ నేరాలపై ఆ రాష్ట్రంలో నమోదైన జీరో ఎఫ్ఐఆర్‌లు అక్కడి పోలీసులకు కొత్త చిక్కులు తెచ్చిపెడుతున్నాయి. ఇప్పటి వరకు దాదాపు 6000కు పైగా జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు అక్కడి పోలీసు అధికారులు చెబుతున్నారు. వీటిని దర్యాప్తు చేసేందుకు సంబంధిత పోలీస్ స్టేషన్‌కు పంపాల్సి ఉండగా రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులతో తీవ్ర జాప్యం ఏర్పడుతోందని అంటున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే నమోదు చేసుకుంటారు. దాన్ని ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ అంటారు. ఇది నేరం ఎక్కడ జరిగితే ఆ ప్రాంతానికి సంబంధించిన పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేస్తే జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారు. ఆ తరువాత ఆ స్టేషన్ అధికారులే ఆ కేసును సంబంధిత పోలీస్ స్టేషన్‌కి బదలీ చేస్తారు. నిర్భయ కేసు తరువాత వచ్చిన అనేక చట్టపరమైన మార్పుల్లో ఇదొకటి. జస్టిస్ వర్మ కమిటీ నివేదిక ఆధారంగా క్రిమినల్ లా సవరణ చట్టం 2013లో ఈ జీరో ఎఫ్ఐఆర్ ప్రక్రియను ప్రవేశపెట్టారు. మణిపూర్ అల్లర్లలో దాదాపు 50 వేల మంది నిరాశ్రయులైనట్లు అంచనా. దీంతో తమకు జరిగిన అన్యాయంపై వారంతా వివిధ పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేస్తున్నారు. వాటిని పరిశీలించిన అధికారులు సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు కేసును బదలీ చేయాల్సి ఉంటుంది. ఇటీవల కుకీ తెగకు చెందిన ముగ్గురు మహిళలను మైతేయ్ వర్గానికి చెందిన కొందరు లైంగికంగా వేధించారు. ఈ ఘటన మైతేయ్ తెగ ప్రాబల్యం ఎక్కువగా ఉన్న తౌబాల్ జిల్లాలో చోటు చేసుకుంది. దీంతో అక్కడ కేసు నమోదు చేసేందుకు భయపడిన కుకీ తెగకు చెందిన బాధితులు సైకుల్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాదాపు నెల రోజుల తర్వాత కేసును సంబంధిత పోలీస్ స్టేషన్‌కు బదలీ చేశారు. ఇదే తరహా ఘటన ఇంఫాల్‌లోను చోటు చేసుకోగా సైకుల్ పోలీస్‌స్టేషన్‌లోనే ఎఫ్ఐఆర్ నమోదైంది. కేవలం ఈ ఒక్క పోలీస్ స్టేషన్‌లోనే 202 జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు పోలీసులు చెబుతున్నారు. తమకు అనుకూలంగా ఉన్న పోలీస్‌స్టేషన్‌లో ఆయా తెగల ప్రజలు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నారు. స్థానికంగా ఫిర్యాదు చేసేందుకు వెళితే అక్కడ ప్రాబల్యం ఎక్కువగా ఉన్న తెగవారు అడ్డుకోవడమే దీనికి కారణమని తెలుస్తోంది. దీంతో తమ తెగ ఎక్కువగా నివసిస్తున్న ప్రాంతం పరిధిలోని పోలీస్‌స్టేషన్‌లో జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదవుతున్నాయి. చురాచంద్‌పుర్ పోలీస్‌స్టేషన్‌లో 1,700 జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రాజధాని ఇంఫాల్ పరిసర ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్లలోనే అత్యధికంగా జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు సమాచారం. వీటిలో ఎక్కువ ఎఫ్ఐఆర్‌లు మైతేయ్ తెగకు చెందిన వారే దాఖలు చేసినట్లు తెలుస్తోంది. ఈ కేసులపై దర్యాప్తు చేయడం పోలీసులకు ఓ సవాలుగా మారుతోంది. ఈ రెండు తెగలకు చెందిన వారిపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను విచారించేందుకు పోలీసులు కూడా వెనకడుగు వేస్తున్నారు. దర్యాప్తు కోసం వారి ఇళ్లకు వెళ్లేందుకు భయపడుతున్నారు. ఒక తెగకు చెందిన పోలీసులు వస్తేనే వాళ్లు కూడా అనుమతిస్తున్నారు. లేదంటే దాడికి దిగుతున్నారు. దీంతో ఎఫ్ఐఆర్‌లో పేరు ఉన్న వారిని ఫోన్ ద్వారా కాంటాక్ట్ చేసి స్టేషన్‌కు రప్పించి మాట్లాడుతున్నారు. దీంతో దర్యాప్తులో తీవ్ర జాప్యం ఏర్పడుతోందని పోలీసు అధికారులు చెబుతున్నారు. మరోవైపు నెలలు గడుస్తున్నా రాష్ట్రంలోని పరిస్థితుల్లో ఏ మాత్రం మార్పు రావడం లేదు. ఎక్కడోఒకచోట ధర్నాలు, ఆందోళనలు జరుగుతూనే ఉన్నాయి. దీంతో వారిని అదుపు చేసి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా చూసేందుకే సమయం సరిపోతోందని, జీరో ఎఫ్ఐఆర్‌లపై దర్యాప్తు చేసేందుకు సమయం సరిపోవడం లేదని పోలీసులు చెబుతున్నారు.

# సూడాన్ విమానాశ్రయం వద్ద కూలిన విమానం

## నలుగురు సైనిక సిబ్బంది సహా 9 మంది మృత్యువాత



**ఖర్టోమ్(సూడాన్), జులై 24:** పోర్టు సూడాన్ విమానాశ్రయం వద్ద విమానం కూలిపోయింది. ఈ ప్రమాదంలో నలుగురు సైనిక సిబ్బందిసహా తొమ్మిది మంది మరణించినట్లు సైన్యం తెలిపింది. ఆదివారం నాటికి సూడాన్ సైన్యానికి, పారా మిలిటరీకి మధ్య కొనసాగుతున్న యుద్ధం 100వ రోజుకు చేరుకుంది. విమానంలో తలెత్తిన సాంకేతిక కారణంగా వల్ల పోర్టు సూడాన్ విమా నాశ్రయంలో ప్రయాణికులతో వెళుతోన్న అంటోనోవ్ విమానం సోమవారం కూలిపోయిన ప్రమాదంలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని, వీరిలో నలుగురు సైనిక సిబ్బంది కూడా ఉన్నారని సూడానీస్ సైన్యం ఆన్‌లైన్‌లో పోస్టు చేసింది. ఈ ప్రమాదంలో ఒక శిశువు మాత్రం ప్రాణాలతో బయటపడ్డాడని సైన్యం తెలిపింది. సూడాన్ సైన్యం, పారా మిలిటరీకి చెందిన రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య గత ఏప్రిల్ 15న యుద్ధం మొదలైందని, ఆ రోజు డార్‌ఫుర్ ప్రాంతంలో రాకెట్ల దాడిలో కనీసం 16 మంది మృత్యువాత పడ్డారని అల్‌జజీరా పేర్కొన్నది. ఈ యుద్ధం దక్షిణ దార్‌ఫుర్‌లోని న్యాలా రాజధాని వద్ద మొదలైందని స్థానిక లాయర్ల సంఘం తెలిపింది. అంతేకాకుండా.. ఈ యుద్ధంలో స్నిపర్స్ పశ్చిమ దార్‌ఫుర్ ప్రజలను, చాద్‌కు సమీపంలోని రాజధాని ఎల్-జెనెయినాను లక్ష్యంగా చేసుకున్నారు. దాంతో భీతావహులైన వేలాది మంది ప్రజలు సరిహద్దుల గుండా పారిపోతున్నారని అల్‌జజీరా తెలిపింది. పశ్చిమ డార్‌ఫుర్ ప్రాంతం నుంచి వేలాది మంది ప్రజలు సరిహద్దులకు సమీపంలో ఉన్న చాద్‌లోకి పారిపోతూనే ఉన్నారు. అయితే చాద్‌కు చేరుకున్న శరణార్థులతో ఘర్షణ చోటుచేసుకుని పెద్ద ఎత్తున హింస పెరగడాన్ని తాము గమనించామని డార్‌ఫుర్ బార్ అసోసియేషన్ పేర్కొన్నది. సూడానీస్ నగరమైన ఓమ్‌దుర్మాన్‌లో నివాస ప్రాంతంలో జరిగిన వైమానిక దాడుల్లో డజన్ల కొద్దీ మరణించారని, దాంతో సూడాన్ యుద్ధం అంచున ఉన్నట్లయింది దని రెండు వారాల క్రితం ఐక్యరాజ్య సమితి హెచ్చరించిందని సిఎన్ఎన్ తెలిపింది. అలాగే ఈ నెల 8న జరిగిన వైమానిక దాడిలో 22 మంది ప్రాణాలు కోల్పోగా చాలా మంది గాయపడ్డారని దేశ ఆరోగ్యమంత్రిత్వ శాఖ తెలిపారు. దేశంలో సూడాన్ సైన్యానికి ప్రత్యర్థి సైనిక దళాలకు మధ్య అంతర్గత పోరు నెలల తరబడి కొనసాగుతున్నది. రాజధాని నగరం ఖర్టోమ్ తర్వాత ఉన్న ఓమ్‌దూర్మాన్‌లోని నివాస ప్రాంతాలపై చోటుచేసుకున్న దాడి కారణంగా లెక్కలేనంత మంది గాయపడ్డారని దేశ ఆరోగ్యమంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో తెలియజేసింది. సౌదీ అరేబియాలో బుర్హాన్, దాగ్లో ప్రతినిధుల మధ్య సంధి విషయమై చర్చలు కొనసాగుతున్నాయి. అయితే సంధి విషయమై తమకు ఎటువంటి సమాచారం లేదని సూడాన్ ప్రభుత్వం తోసిపుచ్చింది.

# జ్ఞానవాపి మసీదులో సర్వేపై 26 దాకా 'సుప్రీం'స్టే



**న్యూఢిల్లీ, జులై 24:** కాశీ విశ్వనాథ ఆలయ సమీపంలోని జ్ఞానవాపి మసీదులో శాస్త్రీయ సర్వే వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు వెలువరించింది. వారణాసి కోర్టు ఇచ్చిన ఈ సర్వే ఆదేశాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. రెండు రోజుల పాటు అంటే జులై 26 సాయంత్రం 5 గంటల వరకు మసీదు ప్రాంగణంలో ఎలాంటి సర్వే చేపట్టరాదని ఆదేశించింది. జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని వారణాసి కోర్టు గత వారం కీలక తీర్పు వెలువరించింది. కోర్టు ఆదేశాల మేరకు భారత పురావస్తు విభాగ అధికారుల బృందం సోమవారం సర్వే ప్రారంభించింది. అయితే దీన్ని వ్యతిరేకిస్తూ మసీదు కమిటీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. వారణాసి కోర్టు సర్వే ఆదేశాలపై స్టే విధించాలని కోరింది. ఈ పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం విచారణ జరుపుతూ సర్వే సమయంలో మసీదు ప్రాంగణంలో పురావస్తు అధికారులు తవ్వకాలు చేపడతారా? అని కేంద్రాన్ని ప్రశ్నించింది. దీనికి కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ, ఒక్క ఇటుకనూ తొలగించట్లేదు. అలాంటి ప్రణాళిక కూడా లేదు. ప్రస్తుతానికి అక్కడకేవలం కొలతలు, ఫొటోగ్రఫీ, రాడార్ ప్రక్రియ మాత్రమే కొనసాగుతోంది. ఇది మసీదు నిర్మాణాలపై ఎలాంటి ప్రభావం చూపించదు' అని కోర్టుకు తెలిపారు. మసీదు ప్రాంగణంలో నిర్మాణాల తొలగింపు లేదా తవ్వకాలు చేపట్టట్లేదని ఎస్‌జి పేర్కొన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న సిజెఐ ధర్మాసనం, సర్వేపై స్టే విధించింది. జులై 26 వరకు మసీదు ప్రాంగణంలో ఎలాంటి శాస్త్రీయ సర్వే చేపట్టరాదని స్పష్టం చేసింది. వారణాసి కోర్టు ఆదేశాలపై మసీదు కమిటీ అలహాబాద్ హైకోర్టుకు వెళ్లేందుకు అనుమతినిచ్చింది. మొగల్ కాలంలో హిందూ ఆలయ స్థానంలో ఈ మసీదు నిర్మితమైందని, ఈ విషయాన్ని సర్వే నిర్వహించి నిర్ధారించాలని కోరుతూ నలుగురు హిందూ మహిళలు పిటిషన్ వేశారు. దీనిపై విచారణ జరిపిన వారణాసి కోర్టు, మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని కీలక తీర్పు వెలువరించింది. అయితే సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సీల్ చేసిన వజూఖానా ప్రాంతాన్ని మినహాయించి మసీదు ప్రాంగణమంతా కార్బన్ డేటింగ్, ఇతరపద్ధతుల ద్వారా శాస్త్రీయ సర్వే నిర్వహించాలని భారత పురావస్తు విభాగాన్ని ఆదేశించింది.

# అమెరికా నౌకాదళానికి మొదటి మహిళా చీఫ్

**వాషింగ్టన్, జులై 24:** అమెరికా నావికా దళానికి నూతన అధిపతిగా అధ్యక్షుడు జో బైడెన్ లీసా ఫ్రాంచెట్టి పేరును ప్రతిపాదించారు. ఒకవేళ యుఎస్ సెనేట్ గనుక బైడెన్ ప్రతిపాదనను సమర్థిస్తే, అడ్మిరల్ లీసా ఫ్రాంచెట్టి అమెరికా నావికా దళాధిపతిగా బాధ్యతలు స్వీకరించిన మొట్టమొదటి మహిళగా చరిత్ర సృష్టిస్తారు. జో బైడెన్ ప్రతిపాదన అయితే చేశారు కానీ అందుకు యుఎస్ సెనేట్ ఆమోదించాల్సిన అవసరముంది. అధికార యంత్రాంగాన్ని నియమించడంలో అమెరికా కాంగ్రెస్‌కు భారత పార్లమెంటు కంటే విశేష అధికారాలుంటాయి. కాకపోతే ఈ ప్రతిపాదనకు రిపబ్లికన్లు కూడా మద్దతు తెలపాల్సి ఉంటుంది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మాట్లాడుతూ, లీసా ఫ్రాంచెట్టి గత 38సంవత్సరాలుగా ఆమె స్వీకరించిన ప్రతి పదవికి వన్నె తీసుకొస్తూ అమెరికా నావికా దళానికి విశేష సేవలందించారు. ప్రస్తుతం ఆమె అమెరికా నావికా దళానికి వైస్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. లీసా అమెరికా నౌకాదళంలో ఫోర్‌స్టార్ అడ్మిరల్‌గా నియమించబడిన రెండో అధికారి.



లీసా ఫ్రాంచెట్టి

ఒకవేళ ఆమె నియామకంపై సెనెట్లో గ్రీన్ సిగ్నల్ వస్తే అమెరికా నావీకి చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన తొట్టతొలి మహిళగా నిలు స్తారన్నారు. రిపబ్లికన్లకు అమెరికా నౌకాదళం పేరు ప్రఖ్యాతలు గురించి, దాని సామర్థ్యం గురించి పరిజ్ఞానం ఉందనే అనుకుంటున్నాను. దేశఖ్యాతిని మరింతగా ఇనుమడింపజేసే విధంగా తొలి మహిళా అడ్మిరల్ నిర్ణయాన్ని వారు ఆమోదిస్తారని అనుకుంటున్నానని అన్నారు.

# కిమ్‌ను అదుపు చేసేందుకు మరో అణు జలాంతర్గామి రాక!

**సియోల్, జులై 24:** రోజుల వ్యవధిలోనే అమెరికాకు చెందిన రెండో అణుశక్తి జలాంతర్గామి దక్షిణ కొరియాలో లంగరేసింది. లాస్ ఏంజెల్స్ శ్రేణికి చెందిన యుఎస్ఎస్ అన్నాపోలిస్ జలాంతర్గామి జిజు ద్వీపంలో ఆగింది. ఉత్తరకొరియా క్రూయిజ్ క్షిపణి ప్రయోగాలు నిర్వహించిన కొన్ని గంటల్లోనే అమెరికా అణు జలాంతర్గామి ప్రత్యక్షం కావడం విశేషం. శత్రువుల నౌకలు, జలాంతర్గాములను ధ్వంసం చేయడానికి అమెరికా ఈ సబ్‌మెరైన్‌ను వాడుతుంది. యుఎస్ఎస్ అన్నాపోలీస్‌లో ఓ న్యూక్లియర్ రియాక్టర్ కూడా ఉంది. తాజాగా జిజు ద్వీపం నుంచి ఈ సబ్‌మెరైన్‌కు అవసరమైన నిత్యావసరాలను సేకరిస్తోంది. కానీ ఉత్తరకొరియా మాత్రం అమెరికా నౌకాదళం దక్షిణి కొరియాకు శిక్షణ ఇస్తోందని, అందుకే ఈ జలాంతర్గామి వచ్చిందని అనుమానిస్తోంది. వారం క్రితం అమెరికా అణు క్షిపణులను ప్రయోగించే సామర్థ్యమున్న జలాంతర్గామి యుఎస్ఎస్ కెంటకీ, బుసాన్ రేవుకు వచ్చిన విషయం విదితమే. ఈ పరిణామం ఇక్కడ ఉద్రిక్తతను మరింత పెంచింది. ఈ అంశమే తాము దక్షిణ కొరియాపై అణుదాడి చేయడానికి కారణం కావచ్చని ఉత్తరకొరియా రక్షణ మంత్రి హెచ్చరికలు జారీచేశారు. 1980ల తర్వాత ఒక ఎస్ఎస్‌బిఎన్ ఆ ప్రాంతానికి రావడం ఇదే తొలిసారి. ఓ అమెరికా సబ్ మెరైన్ దక్షిణ కొరియా జాలాల్లోకి గత వారం వచ్చింది. ఇది జరిగిన వారంలోపే మరో అణుశక్తి జలాంతర్గామి రావడం విశేషం. ఉత్తరకొరియాలోకి చొరబడి అక్కడి దళాలకు దొరికిపోయిన అమెరికా సైనికుడు ట్రావిస్ కింగ్ అప్పగింతపై చర్చలు మొదలయ్యాయి. యునైటెడ్‌నేషన్స్ కమాండ్, ఉత్తరకొరియా ఈ చర్చలు చేపట్టాయి. ఈ విషయాన్ని అమెరికా నేతృత్వంలోని మల్టీనేషనల్ కమాండ్ వెల్లడించింది. కొరియా యుద్ధం సందర్భంగా ఏర్పాటుచేసిన వ్యవస్థ ద్వారా ఈ చర్చలు జరుపుతున్నట్లు పేర్కొంది. తాము సైనికుడి భద్రతపై ఆందోళన చెందుతున్నట్లు అమెరికా పేర్కొంది.




# అర్ధరాత్రి భార్య, మేనల్లుడిని చంపి.. గన్‌తో కాల్చుకున్న ఎసిపి



**పుణె, జులై 24:** మహారాష్ట్రలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. ఓ పోలీస్ అధికారి తన భార్య, మేనల్లుడిని సర్వీస్ రివాల్వర్‌తో కాల్చి, అనంతరం తనను తాను కాల్చుకుని చనిపో యాడు. ఈ ఘటన పుణెలో చోటు చేసుకుంది. ఈ ఘటన స్థానికంగా సంచలనంగా మారింది. వివరాల్లో వెళితే, అమరావతి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ భరత్ గైక్వాడ్ తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకున్నారు. అంతకంటే ముందు తన భార్య మోని(44), మేనల్లుడు దీపక్(35)లను తుపాకీతో కాల్చి చంపాడు.

సోమవారం తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. అయితే గైక్వాడ్ భార్య తన ఇద్దరు పిల్లలతో కలిసి పుణెలో ఉంటున్నారు. గైక్వాడ్ అమరావతి ఎసిపిగా విధులు నిర్వహించి ఇంటికి వచ్చిన తర్వాతే ఇలా జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. మరోవైపు ఈ ఘటనపై కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించి, ఆ ముగ్గురినీ జూపిటర్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వారు చనిపోయి నట్లు వైద్యులు తెలిపారు. కాగా కాల్పులపై కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# కెనడాలో భారతీయ విద్యార్థిపై దాడి..చికిత్స పొందుతూ మృతి



**టొరంటో, జులై 24:** కెనడాలో గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడంతో ఓ భారతీయ విద్యార్థి మృతి చెందాడు. గుర్‌విందర్ నాథ్ (24) ఒంటారియో ప్రావిన్స్‌లో పిజ్జా డెలివరీబాయ్‌గా పని చేస్తున్నాడు. జులై 9న మిస్సిసాగా ప్రాంత్రంలో పిజ్జా డెలివరీ చేసేందుకు వెళ్లిన గుర్‌విందర్‌పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి, అతడి వాహనాన్ని దొంగిలించారని పలు సంస్థలు తెలిపాయి. ఈ దాడిలో గుర్‌విందర్ తల, శరీర భాగాల్లో తీవ్ర గాయాలు కావడంతో అతడిని స్థానిక ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ జులై 14న మృతి చెందినట్లు టొరంటోలోని భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయం తెలిపింది.' గుర్‌విందర్ మృతి ఎంతో బాధాకరం. అతడి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాం' అని టొరంటోలోని భారత కాన్సులేట్ జనరల్ సిద్ధార్థ్ నాథ్ ప్రకటించారు. గుర్‌విందర్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు స్థానిక పోలీస్ అధికారి ఫిల్ కింగ్ తెలిపారు.' గుర్‌విందర్ నుంచి వాహనాన్ని దొంగిలిం చాలనే ప్రణాళికతోనే నిందితులు పిజ్జా ఆర్డర్ చేసి నట్లు విచారణలో వెల్లడైంది. దాడి అనంతరం నింది తుల్లో ఒక వ్యక్తి గుర్‌విందర్ వాహనాన్ని తీసుకుని అక్కడినుంచి పరారైనట్లు గుర్తించాం. దాడి జరిగిన ప్రాంతానికి ఐదు కిలోమీటర్ల దూరంలో నిందితుడు వాహనాన్ని విడిచి వెళ్లాడు. ప్రస్తుతం వాహనాన్ని ఫోరెన్సిక్ పరీక్షల కోసం పంపించాం. నిందితుల్ని త్వరలోనే పట్టుకుంటాం' అని ఫిల్ కింగ్ తెలిపారు. జులై 27న గుర్‌విందర్ మృతదేహాన్ని భారత్‌కు తరలించనున్నారు. ప్రస్తుతం చివరి సెమిస్టర్ పరీక్షల కోసం గుర్‌విందర్ కెనడాలో ఉన్నాడని, చదువు పూర్తి కాగానే సొంతంగా పిజ్జా ఔట్‌లెట్ ఓపెన్ చేయాలని కలలు ఉన్నాడని, అంతలోనే ఇలా జరగడం ఎంతో బాధాకరమని అతడి స్నేహితులు తెలిపారు. గుర్‌విందర్‌పై దాడిని ఖండిస్తూ, అతడికి నివాళిగా సుమారు 200 మంది భారతీయ విద్యార్థులు మిస్సిసాగాలో క్యాండిల్ లైట్ మార్చ్ నిర్వహించారు.

# ఇండోనేసియాలో ఘోర ప్రమాదం

## పడవ బోల్తా పడి 15 మంది దుర్మరణం



**జకార్తా, జులై24:** ఇండోనేషియాలోని సులవెసి ద్వీపంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. సామర్థ్యాన్ని మించి ప్రయాణికులను ఎక్కించడంతో ఓ పడవ బోల్తా పడింది. ఈ ఘటనలో 15 మంది దుర్మరణం చెందారు. ఈ బోటు ఆగ్నేయ సులవెసి ప్రావిన్స్‌లో లాంటో గ్రామం నుంచి మరో గ్రామానికి వెళుతుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. చెక్కతో చేసిన ఈ బోటులో కేవలం 20 మంది ప్రయాణికులు మాత్రమే వెళ్లగలరు. కానీ బోటు నిర్వాహకులు దాదాపు 50 మంది వరకు ప్రయాణికులను ఎక్కించినట్లు అధికారులు తెలిపారు. దీంతో బయల్దేరిన కాసేపటికే పడవ బోల్తా పడింది. సమాచారమందుకున్న రెస్క్యూ సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో 15 మంది మృతదేహాలను గుర్తించారు. నీటిలో పడిపోయిన ఆరుగురిని సహాయక సిబ్బంది కాపాడగా మరో 27 మంది ఈదుకుంటూ బయటకు రాగలిగారు. ఇండోనేషియా 17 వేలకు పైగా దీవుల సముదాయం. ఇక్కడ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లడానికి ఫెర్రీలు, పడవలనే ఎక్కువగా ఉపయోగిస్తారు. అయితే భద్రతా ప్రమాణాలు సరిగా పాటించకపోవడం, సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడం వంటి కారణాలతో తరచూ ఇక్కడ ప్రమాదాలు జరుగుతుంటాయి. 2018లోసామర్థ్యానికి మించి ఓ పడవలో 200 మంది ప్రయాణించడంతో అది బోల్తా పడింది. ఆ ఘటనలో 167 మంది ప్రాణాలు కోల్పోయారు.

# రష్యా ఆక్రమణ నుంచి సగం భూభాగానికి విముక్తి: అమెరికా విదేశాంగ మంత్రి

**వాషింగ్టన్, జులై 24:** యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఉక్రెయిన్‌లోని చాలా భూభాగాన్ని రష్యా ఆక్రమించుకొంది. అయితే రష్యా ఆధీనంలో ఉన్న సగం భూభాగాన్ని ఉక్రెయిన్ తిరిగి సొంతం చేసుకున్నట్లు అమెరికా విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ వెల్లడించారు. ఓ సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు.' ఉక్రెయిన్ నుంచి రష్యా ఇప్పటి వరకు ఆక్రమించిన సగం భూభాగాన్ని విడిపించుకోగలిగింది. ఆ భూభాగాన్ని తిరిగి దక్కించుకునేందుకు ఉక్రెయిన్ ఎంతో శ్రమించింది. ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఈ ఎదురుదాడి ఇలానే కొనసాగుతుంది. ఇది రోజులు, వారాల్లో ముగిసేది కాదు. చాలా నెలల పాటు కొనసాగవచ్చు. ఉక్రెయిన్ దక్షిణాన ఉన్న కొన్ని గ్రామాలతో పాటు తూర్పున శిథిలమైన బఖ్ముత్ నగరం చుట్టూ ఉన్న భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంది' అని అన్నారు. అమెరికా తయారు చేసిన ఎఫ్-16 యుద్ధ విమానాలను ఉక్రెయిన్ పొందుతుందా? అని అడిగిన ప్రశ్నకు ఆంటోనీ స్పందిస్తూ ఎఫ్-16 యుద్ధ విమానాలు ఉక్రెయిన్‌కు అందుతాయని నమ్ముతున్నాను.



కానీ అవి చేరే లోపు వారి పైలట్లు సరైన శిక్షణ పొంది, వాటిని సమర్థంగా వినియోగించుకోవడానికి సిద్ధంకావడం ముఖ్యం' అని తెలిపారు. ఆగస్టులో 11 దేశాల సంకీర్ణ కూటమి ఉక్రెయిన్ పైలట్‌లకు డెన్మార్క్‌లో ఎఫ్-16 యుద్ధ విమానాలను నడిపేందుకు శిక్షణ ఇవ్వనుంది. రొమేనియాలో కూడా ఈ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఎఫ్-16 యుద్ధ విమానాల కోసం ఉక్రెయిన్ చాలా కాలం గా అమెరికాకు విజ్ఞప్తి చేస్తోంది. అయితే గత నెలలో అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవన్ తుది నిర్ణయం తీసుకోలేదు. యుద్ధ విమానాల పంపిణీ, శిక్షణకు కనీసం 18 నెలల సమయం పడుతుందని అమెరికా అధికారులు అంచనా వేశారు.

# ఆర్ఆర్‌టిఎస్‌కు రూ.415 కోట్లు ఇవ్వాల్సిందే: ఢిల్లీ సర్కార్‌కు సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ, జులై 24:** రీజనల్ రాపిడ్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ (ఆర్ఆర్‌టిఎస్)కు రెండు నెలల్లో రూ. 415 కోట్లు చెల్లించాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. ఆమ్ ఆద్మీ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం గత మూడేళ్లలో ప్రకటనల కోసం రూ.1000 కోట్లు ఖర్చు చేయగలిగినప్పుడు తప్పనిసరిగా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సైతం నిధులు సమకూర్చవచ్చు అంటూ జస్టిస్ ఎస్‌కె కౌల్, జస్టిస్ సుధాన్షు ధులియా ధర్మాసనం మందలించింది. గత విచారణలో అయితే ఆర్ఆర్‌టిఎస్ ప్రాజెక్టు కోసం నిధులను ఖర్చుచేయలేమని ఢిల్లీ ప్రభుత్వం గతంలో సుప్రీంకోర్టుకు తెలిపింది. దీంతో ధర్మాసనం గత మూడేళ్లలో చేసిన ప్రకటనల జారీ కోసం చేసిన ఖర్చులకు సంబంధించిన వివరాలను రెండువారాల్లోగా ఇవ్వాలని గతంలో ఆప్ సర్కార్‌ను సుప్రీం కోర్టు ఆదేశించింది. రీజనల్ రాపిడ్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ అనేది ఢిల్లీ, ఘజియాబాద్, మీరట్ నగరాలను కలుపుతూ నిర్మిస్తున్న రైలు కారిడార్. దీని పొడవు 82 కిలోమీటర్లు, ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.31,632 కోట్లు, ఈ మార్గంలో సెమీ హైస్పీడ్ రైళ్లు నడవనున్నాయి. ఇందుకు సంబంధించిన నిర్మాణ పనులు సాగుతున్నాయి. ర్యాపిడ్ ఎక్స్ ప్రాజెక్ట్ ఫేజ్ 1 కింద ఉన్న మూడు ర్యాపిడ్ రెడ్‌కారిడార్లలో ఇదీ ఒకటి. అయితే ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించేందుకు ససేమిరా అనడంతో సుప్రీంకోర్టు మందలించింది.

# మద్యం తాగి కారు నడిపిన న్యూజిలాండ్ మహిళా మంత్రి రాజీనామా



**వెల్లింగ్టన్, జులై 24:** ఆమె ఓ దేశ న్యాయశాఖ మంత్రి. మద్యం తాగి కారు డ్రైవింగ్ చేస్తూ ప్రమాదానికి కారణం అయ్యారు. అక్కడికి చేరుకున్న పోలీసులు బ్రీతింగ్ పరీక్ష నిర్వహించగా ఆమె మోతాదుకు మించి మద్యం తాగినట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఆమెను అరెస్టు చేయబోగా తీవ్రంగా ప్రతిఘటించారు. కానీ పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. విషయం గుప్పుమనడంతో చివరికి పదవికి రాజీనామా చేశారు. ఈ ఘటన న్యూజిలాండ్‌లో చోటు చేసుకుంది. న్యూజిలాండ్ న్యాయశాఖ మంత్రి కిరి అలెన్‌ను తాజాగా పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఆమె పదవికి రాజీనామా చేశారు. మద్యం తాగి కారును అతివేగంగా నడిపారు. దీంతో ఓ పార్కింగ్‌లోని వాహనాలను ఆమె కారు ఢీకొంది. వెంటనే పోలీ సులు అక్కడకు చేరుకుని పరీక్షించగా ఆమె మద్యం తాగినట్లు తేలింది. దీనికి తోడు ఆమె అరెస్టుకు సహకరించ లేదు.చివరికి ఆమెను పోలీస్‌స్టేషన్‌కు తరలించి నాలుగుగంటలపాటు ఉంచారు. తాజాగా ఆమె కోర్టులో కేసును ఎదు ర్కోవాల్సి ఉంది. ఈ కారణంగా మంత్రి సోమ వారం పదవికి రాజీనామా చేశారు.

## జోరు వానలో ఆగని గడపగడపకు చేరే ప్రయాణం

### అవినీతి రహిత పాలనతో అందరికీ ఆదర్శంగా వైసిపి ప్రభుత్వం -గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



గూడెంకొత్తవీధి, జూలై 24, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవినీతి రహితంగా పాలన అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం జీకేవీధి మండలంలో జర్రెల గ్రామ సచివాలయం పరిధి లోని కొంద్రుపల్లి, రాళ్లగడ్డ, రాసకోట, జేకొత్తూరు గ్రామాలలో జోరు వానలకు సైతం లెక్కచేయకుండా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 180 గడపలను సందర్శించారు. ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వ అందించిన సాయ పలాల వివరాలు తెలియజేసి కరపత్రాలను అందిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నవరత్నాలతో పేదల తలరాతలు మారుతున్నాయన్నారు. గడపగడపకు కార్యక్రమంలో ఇంటింటా ప్రజల నుంచి అపూర్వ ఆదరణ, ఆప్యాయతలు దక్కుతున్నాయని చెప్పారు. సంక్షేమ పథకాల అమలులో కుల, మత, రాజకీయాలకతీతంగా నిరుపేదలందరికీ ఆర్థికంగా బాసటగా నడుస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మరోసారి అందరి దీవెనలు అందజేయాలని కోరారు. వర్షానికి సైతం లెక్కచేయకుండా సాగిన ఈ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు సాదర స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో ఎమ్మెల్యేను ఘనంగా ఆహ్వానించి స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలు తెలియజేసి పరిష్కరించాలని కోరారు. వాటికి శాసనసభ్యులు స్పందించి పరిష్కారాన్ని కృషి చేస్తున్న హామీ ఇచ్చారు. స్థానిక సర్పంచ్ విరోజి నాగరాజు, వైస్ సర్పంచు చిలకల చిన్నతల్లి, ఎంపిటిసి అడపా లోవకుమారి, గ్రామ పెద్ద విష్ణుమూర్తి, జడ్పిటిసి కిముడు శివరత్నం, ఎంపీపీ బోయిన కుమారి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, దేముడు, పిఎసిఎస్ చైర్మన్ ప్రసాద్, నాయకులు కంకిపాటి గిరిప్రసాద్, రాజేష్, సత్తిబాబు, అరికట్ల అంజి, రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రైతుల ముఖాల్లో చిరునవ్వులు చూడాలన్నదే జగనన్న తపన

### జీకేవీధిలో రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



గూడెంకొత్తవీధి, జూలై 24 ప్రభాతవార్త

నాడు మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఏదైతే అన్నదాతల కోసం తపనపడ్డారో నేడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆ మాదిరిగానే రైతుల ముఖాల్లో సంతోషాలు చూడాలని తపన పడుతున్నారని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జీకేవీధి లోని సోమవారం వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నదాతలకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్తు అందించి ఎలా ఆదుకున్నారో నేడు రైతులకు అన్ని విధాలుగా ఉపయోగపడాలని వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జగనన్న సారాథ్యం లోనే జరిగిందన్నారు. ఈ రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులు ఏ సమయానికి ఏ పంటలు వేయాలి? పంటలకు సోకిన తెగుళ్ల నివారణకు ఎటువంటి మందులు వాడాలి? ఎటువంటి ఆధునిక పద్ధతులను చేపట్టాలనే విషయాలపై రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పిస్తున్నారన్నారు. రైతులు తమ ఉత్పత్తులను అధిక దిగుబడులు వచ్చే విధంగానే కృషి చేస్తూనే రైతులు పంటలు వేసే సమయంలో రెండు సార్లు వైఎస్సార్ రైతు భరోసా కింద రూ.13వేలను ఈ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇదివరకు టిడిపి ప్రభుత్వం అన్నదాతలకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి మోసగించిన విషయాన్ని సందర్భంగా గుర్తు చేశారు. చంద్రబాబు గతంలో 600 హామీ ఇస్తే అందులో 60 హామీలను కూడా నెరవేర్చిన పరిస్థితి లేదన్నారు. ఈరోజు కూడా చంద్రబాబు నాయుడు తప్పుడు హామీలు ఇచ్చి అధికారులకు రావాలని చూస్తున్నారన్నారు. ప్రజలు తెలుగుదేశం పార్టీ ఇటీవల మహానాడులో ప్రవేశపెట్టిన హామీలను ఒకసారి పరిశీలించాలని అమలు సాధ్యం కానటువంటి హామీలు ఇచ్చి తప్పుడు దారిలో అధికారం చేపట్టాలని చూస్తున్నారన్నారు. చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర, వైస్ సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీ రాజులమ్మ, జడ్పిటిసి కిముడు శివరత్నం, ఎంపీపీ బోయిన కుమారి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, వైస్ ఎంపీపీలు ఆనంద్, దేముడు పిఎసిఎస్ చైర్మన్ ప్రసాద్,కో ఆప్షన్ సభ్యులు దావుద్, ఎంపీపీలు వైసీపీ సీనియర్ నాయకులు కంకిపాడు గిరిప్రసాద్, అరికట్ల అంజి, రామకృష్ణ, అరుణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో అమానవీయ ఘటన బాధ్యులను కఠినంగా శిక్షించాలి : ఆదివాసి జెఏసి



గూడెంకొత్తవీధి, జూలై 24, ప్రభాతవార్త

మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై అమానవీయ ఘటనకు పాల్పడిన బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి నాయకులు డిమాండ్ చేశారు. మణిపూర్ ఆదివాసి మహిళలను వివస్త్రాలను చేసి ఊరేగించి అత్యాచారం చేసి వారి కుటుంబికులను హత్య చేసిన ఘటనను నిరసనగా మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి ఆధ్వర్యంలో మండల కన్వీనర్ కొర్ర బలరాం అధ్యక్షతన పెద్ద ఎత్తున ఆదివాసీలతో నిరసన తెలిపారు. మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసి మహిళలను సభ్య సమాజం తలదించుకొనేట్లు పట్టపగలు ఊరేగించి హత్యాచారం చేసి దారుణంగా హతమార్చడాన్ని ఆదివాసేలే కాకుండా దేశంలో ఉన్న ప్రతి ఒక్కరు ఖండించాలని, ఈ ఘటనకు బాధ్యులైన మానవ మృగాలను బహిరంగంగా ఉరిశిక్ష తీయాలని వారు డిమాండ్ చేసారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఆదివాసి జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు, అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లోచెల రామకృష్ణ, మండల అధ్యక్షులు కొర్ర మల్లేశ్వరరావు, గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బొజ్జిబాబు, ఆదివాసి జెఏసి సోషల్ మీడియా రాష్ట్ర సభ్యులు కొర్ర ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సిద్ధార్థమార్క్, కో-కన్వీనర్ కొర్ర నీలకంఠం, తెదేపా జిల్లా నాయకుడు ముక్కలి మహేష్, వైఎస్సార్ సిపి నాయకుడు తలారి అరుణ్ కుమార్, వైస్ సర్పంచ్ కొర్ర రాంబాబు ఆదివాసీలు పాల్గొన్నారు.

## రుణ మాఫీని అన్ని గ్రూపులకు వర్తింపజేయాలి : ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు వివి జయ



అరుకులోయ, జూలై 24, ప్రభాతవార్త

అరుకులోయ మండలంలో ఉన్న 12 వందల గ్రూప్‌లకు రుణమాఫీని వర్తింప చేయాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు వివి జయ డిమాండ్ చేశారు. సోమవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ అరుకులోయ మండలంలో సుమారుగా 12 వందల డ్వాక్రా గ్రూపులు ఉన్నాయన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం అన్ని గ్రూప్‌లకు రుణ మాఫీని చేస్తామని ప్రకటించారని, అయితే వాస్తవానికి అన్ని గ్రూపులకు రుణమాఫీ జరగలేదని చెప్పారు. మండలంలో 12 వందల గ్రూపులకు గాను కేవలం 250 గ్రూపులకు మాత్రమే రుణమాఫీ అయ్యిందని ఆమె తెలిపారు. ఎన్నికల ముందు అక్క, చెల్లెళ్లకు ఎంతో మేలు చేస్తున్నట్లు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆమాటని నిలబెట్టుకోలేదన్నారు. ఈ విషయమై సంబంధిత ఏపిఎంను అడగగా ఎన్నికల ముందు లోన్ తీసుకున్న గ్రూపులకు మాత్రమే రుణ మాఫీ వర్తిస్తుందని, ఆ తర్వాత లోన్ తీసుకున్న గ్రూపులకు రుణ మాఫీ రాదని చెప్పినట్లు ఆమె చెప్పారు. కేవలం ఎన్నికల ముందు అప్పు ఉన్న వాళ్లకే రుణ మాఫీ చెయడం ఏమాత్రం సమంజసం కాదని అన్నారు. అన్ని గ్రూపులకు రుణమాఫీ చేస్తున్నట్లు గొప్పలు చెప్పి, నేడు ఇలా చేయడం దారుణమన్నారు. డ్వాక్రా మహిళలు పొదుపులు కోట్లల్లో బ్యాంక్ ఉన్నాయని, ఇప్పటికీ మహిళలు గ్రూపుల్లో ఉన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అన్ని డ్వాక్రా గ్రూపులకు రుణమాఫీని వర్తింప జేయాలని ఆమె డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందించారు. అన్ని గ్రూపులకు రుణమాఫీ వర్తింప చేయకపోతే భవిష్యత్‌లో అన్ని గ్రూపులను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా గ్రూపు సభ్యులు వరలక్ష్మి, సుర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.

## టీడీపితోనే మహిళాభివృద్ధి సాధ్యం

### మహాశక్తి రథయాత్రను ప్రారంభించిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



అరకులోయ, జూలై 24, ప్రభాతవార్త

రాష్ట్రంలోని మహిళల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్‌చార్జి, మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పెదలబుడు పంచాయితీ పరిధిలోని వచ్చే పాడేరు గిరి గ్రామంలోని రావుల యంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికా యలు కొట్టి మహాశక్తి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ గతంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని, ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించిన చరిత్ర తెలుగుదేశం పార్టీదేనన్నారు. రాబోయే 2024వ ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని, దీపం పథకం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామని, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం ఉంటుందని, తల్లికి వందనం కింద ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉన్నా వారికి రూ.15 వేలు అందిస్తామని, ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి నెలకి రూ.1500 అందిస్తామని, భవిష్యత్తులో మహిళల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు టీడీపీ చేస్తుందని చెప్పారు. టీడీపీకి మహిళలందరూ అండగా ఉండాలని, తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని మహాశక్తి కార్యక్రమంలో మాజీ కిడారి శ్రావణ్ కుమార్ మహిళలకు పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు శెట్టి బాబూరావు, టీడిపి పాడేరు పార్లమెంటు కిల్లో శ్యామ్, పిట్ట గుండన్న, పెదలబుడు పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ విజయ నిర్మల, టీడీపీ మహిళా సీనియర్ నాయకురాలు బుర్ర లక్ష్మి, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ కిల్లో సాయిరాం, మాజీ వైస్ ఎంపీపీ పాండు అప్పన్న, సీవేరి పద్మావతి, మాజీ ఎంపీటీసీ బొరి బొరి లక్ష్మి, అరకు పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి ఎల్ బి కళావతి, మండల మహిళా అధ్యక్షురాలు ద్రౌపతి, డి.రమేష్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## వరద నీటిలో నడిచివెళ్ళి బాధితులకు ధైర్యం చెప్పిన ఎఎస్‌పి రాహుల్ మీనా



వి.ఆర్.పురం, జూలై 24, ప్రభాతవార్త

గోదావరి నది ఉప్పొంగి గడిచిన అయిదు రోజులుగా మండలంలోని చాలా గ్రామాలు జలదిగ్బంధనంలో చిక్కుకున్నాయి. దీంతో మండలంలోని లోతట్టు గ్రామాలైన కొల్లూరు, గొందూరు, తుమ్మిలేరు, పోచవరం, ఇప్పూరు, కొటారిగొమ్ము, ఒడ్డిగూడెం, శ్రీరామగిరి, చింతరేవుపల్లి, గుండుగూడెం, ప్రత్తిపాక, తృష్టివారిగూడెం, అడవి వెంకన్నగూడెం గ్రామాలను వరద నీరు చుట్టు ముట్టింది. రోడ్లు నీట మునగటంతో, సంభందిత గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో పై గ్రామాల్లోని చాలా మంది ప్రజలు కొండలు, గుట్టలు, మెరక ప్రాంతాలకు తరలివెళ్ళి గుడారాలు వేసుకొని తలదాచుకుంటున్నారు. వరద చుట్టు ముట్టినప్పటికి వడ్డిగూడెం వాసులు చాలా మంది తమ విలువైన సామాగ్రిని తరలించి, వారు గ్రామంలోనే ఉండిపోయారు. ఈ నేపద్యంలోనే వరదల పరిస్తితిని సమీక్షించెందుకు జిల్లా ఎస్‌పి కుహీన్‌సిన్‌హా, ఒఎస్‌డి కృష్ణ కాంత్, ఎఎస్‌పి రాహూల్ మీన ముంపు మండలాల్లో పర్యటించారు. ఎఎస్‌పి రాహూల్ మీనా, జోరు వానలో నడుముల లోతు నీళ్ళలో నడుచుకుంటూ తన సిబ్బందితో కలిసి ఒడ్డిగూడెం గ్రామాన్ని సందర్శించారు. అక్కడున్న వి.ఆర్.పురం మాజీ జడ్‌పిటిసి సభ్యులు ముత్యాల రామారావుతో ఎఎస్‌పి మాట్లాడారు. వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు. జల దిగ్భంధనంలో ఉన్న తమ గ్రామానికి నడుములోతు నీళ్ళలో నడుచుకుంటూ ఎఎస్‌పి రాహూల్ మీనా రావటం పట్ల ఒడ్డిగూడెం వాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఎఎస్‌పి వెంట వి.ఆర్.పురం, కూనవరం ఎస్ఐలు దుర్గాప్రసాద్, వెంకటేష్ తదితర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## అసైన్డ్ భూములు అన్నింటికీ పట్టాలు ఇస్తాము : పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



చింతపల్లి, జూలై 24, ప్రభాతవార్త

అసైన్డ్ భూములు సాగు చేసుకునే వారందరికీ త్వరలోనే పట్టాలిస్తామని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. ప్రభుత్వ అసైన్డ్ భూములలో ఇప్పటికే సాగు చేస్తున్న వారికి సంబంధించి అసైన్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో విచారణ నిర్వహించి సాగుదారులకు పట్టాలు ఇచ్చే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. భూములేని నిరుపేద ఈ రాష్ట్రంలో ఉండకూడదనే లక్ష్యం తోనే జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గతంలో అనేక ప్రభుత్వాలు రెవెన్యూపరమైన సమస్యల పరిష్కరించాలని రిసర్వే చేయాలని ప్రయత్నించినా ఆ విషయంలో పూర్తిగా వైఫల్యం చెందాయని అన్నారు. రెవెన్యూ వ్యవస్థ ఆ సమస్య పరిష్కారంలో నిర్దిష్టంగా దృష్టి సారించకపోవడం, సరిపడే సిబ్బంది లేకపోవడం, అనేక సమస్యలు ఎదురవడం తదితర కారణాల వలన చేయలేకపోయారని కానీ వాటిని అధిగమించి సర్వేను విజయవంతంగా చేయగలుగుతున్నారన్నారు. ఎక్కడెక్కడ రిసర్వే జరుగుతుందన్న దానిపై కలెక్టర్ రెగ్యులర్‌గా సమీక్షిస్తూ దీన్ని విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నారన్నారు. గతంలో రెవెన్యూలో భూమికి సంబంధించిన రికార్డ్స్ సరిగ్గా లేకపోవడం వల్ల అనేక అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఆఫ్ లైన్లో ఉన్న భూమిని వెబ్ ల్యాండ్‌లో ఎక్కించేటప్పుడు ఎకరమును ఎకరాలుగా చూపించడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా పొందనటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. అటువంటి పొరపాట్లు అనేకం జరిగాయని చెప్పారు. ఆ విషయాలను తాము గడపగడపకు తిరుగుతున్న సందర్భంలో ప్రజలు నేరుగా తమకు తెలియజేస్తున్నారన్నారు. ప్రజలు సాగు చేసుకుంటున్న భూమి గ్రామకంతమైన, ఇతర అసైన్డ్ ల్యాండ్ అయిన వాటికి సరైన డాక్యుమెంట్స్ లేకపోవడం వల్ల వారు తదనంతరం వారి పిల్లలకి ఇవ్వడానికి గాని, ఆ భూమ్మీద రుణాలు పొందేందుకు గాని అవకాశాలు లేకుండా ఉందని వాటన్నింటినీ రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేసి వారి పేరుని ఇచ్చేందుకే రీ సర్వే చేస్తున్నారన్నారు. అనంతరము ఆమె రీ సర్వే చేయించుకొన్న వారికి ధృవీకరణ పట్టాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, వైస్ సర్పంచ్ నూరుబాబు, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, ఎంపీపీ కోరాబు అనుషాదేవి, మండల అధ్యక్షులు మోరి రవి, ఎంపీటీసీ జయలక్ష్మి, నాయకులు జల్లి రవి, తిరుపతి, డిప్యూటీ తహశీల్దార్, రాజ్ కుమార్, విఆర్ఓ, కృష్ణా రావు ఎంపీడీవో, ఆశాజ్యోతి పాల్గొన్నారు.

## సభ్య సమాజం తలదించుకునేలా చేసిన ఘటన మణిపూర్ సంఘటన

### సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ



చింతపల్లి, జూలై 24, ప్రభాతవార్త

మణిపూర్ సంఘటన మహిళా లోకాన్నే గాక సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేసిందని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ అన్నారు. ఆ పార్టీ అల్లూరి జిల్లా సమితి సమావేశం స్థానిక గిరిజన ఉద్యోగ భవన్లో సోమవారం ఆ పార్టీ మండల కార్య దర్శి పేట్ల పోతురాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొట్టిక సత్యనారాయణతో విచ్చేసిన బాలేపల్లి మాట్లాడుతూ రెండు మతాల మధ్య, రెండు ఆదివాసి గిరిజనుల తెగల మధ్య తగాదాలు సృష్టించి ఆ రాష్ట్రవ్యాప్తంగా మతోన్మాదాన్ని రేకర్తించి ఘర్షణ వాతావరణం కల్పించడం బాధాకరమన్నారు. దేశంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం మణిపూర్ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం కొనసాగడం వలన జరిగిన సంఘటనపై ప్రతిపక్షాలు గల మెచ్చుతున్న కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. పార్లమెంట్లో ప్రతిపక్షాలు సమస్యను లేవనెత్తినా సమాధానం ఇచ్చేందుకు కేంద్రంలోని అధికార పక్షం కేవలం 36 సెకండ్లు కేటాయించడం ప్రతిపక్షాలను కించపరచడమే అన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న ఘటనలకు నిరసనగా 25న నిరసన కార్యక్రమాలు నిర్వహించ తలపెట్టామన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో మణి పూరి ఘటనపై చర్చ చేపట్టాలని సిపిఐ సహా బిజెపి యేతర పక్షాలు నిలదీస్తున్నాయన్నారు. వేరే పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఇటువంటి ఘటనలు సంభవిస్తే కేంద్ర ప్రభుత్వం ఆ రాష్ట్ర ప్రభుత్వాలను వెంటనే భర్తరఫ్ చేసి ఉండేదని, మణిపూర్‌లో బిజెపి ప్రభుత్వం కావడం వలన కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మణిపూర్ ఘటనపై ఘాటుగా స్పందించలేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుంకరి విష్ణుమూర్తి, మహిళా నాయకురాలు డి.బీమలమ్మ షేక్ రెహమాన్, గంజారి రమణ, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జగనన్న సురక్ష ముగింపు కార్యక్రమం

### చింతపల్లి మండలంలో ముగిసిన జగనన్న సురక్ష -మండలంలో 14 వేలపై చిలుకు ధృవీకరణ పత్రాలు అందజేసినట్లు ప్రకటించిన తహాశీల్దార్ లచ్చా పాత్రుడు



చింతపల్లి, జూలై 24, ప్రభాతవార్త

వైకాపా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించి అమలుపరిచిన జగనన్న సురక్ష కార్యక్రమం చింతపల్లి మండలంలో 22 సచివాలయాల పరిధిలో దిగ్విజయంగా పూర్తిచేసుకుని నేడు స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత ఆధ్వర్యంలో ఈవోపీఆర్డి శ్రీనివాస్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం ముగింపు సమావేశం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్యలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 22 సచివాలయాల పరిధిలో ఈ జగనన్న సురక్ష కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి కావడానికి కారకులైన గ్రామ వాలంటీర్లు మొదలు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అన్ని గ్రామాలకు గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి ఆయా కుటుంబాలకు అవసరమైన 11 రకాల ధృవీకరణ పత్రాల కోసం సర్వే చేయడం అభినందనీయమన్నారు. వారు చేసిన సర్వీసు వలన గతంలో ఎన్నడూ, ఏ ప్రభుత్వము చేయని విధంగా కేవలం 24 రోజుల వ్యవధిలో 14వేల 500 రకాల ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా మంజూరు చేయడమే గాక ప్రతి ఒక్కరికి వాలంటీర్ల ద్వారా ఇంటింటికి అందించడం జరిగిందన్నారు. తహాశీల్దార్ లచ్చా పాత్రుడు, ఎంపీడీవో ఆశాజ్యోతి ప్రసంగించారు. అనంతరం లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన వాలంటీర్లు, అధికారులను ఎంపీపీ, జడ్పిటిసి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు జయలక్ష్మి, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, డిప్యూటీ తహశీల్దార్ రాజ్ కుమార్, స్వచ్ఛ మండల కో-ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, మండల కన్వీనర్ గుణబాబు, తిరుపతి, వాలంటీర్ల సంఘం మండల అధ్యక్షుడు పరమేశ్వర రావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వరద బాధితులందరికి రెండు నెలలు నిత్యావసరాలు బియ్యం సరఫరా చేయాలి



కూనవరం, జూలై 24, ప్రభాతవార్త

భారీ వర్షాలతో గోదావరి వరదలతో గత పది రోజులుగా జనజీవనం పూర్తిగా స్తంభించిపోయినదని ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం నిత్యావసర వస్తువులు రెండు నెలలకు సరుపడా సరుకులు సరఫరా చెయ్యాలని మాజీ పార్లమెంటు సబ్యుడు సోడే రామయ్య, కూనవరం మండలం తెలుగుదేశం పార్టీ సభ్యులు బారపాటి ప్రకాష్ సోమవారం కోతులగుట్ట వద్ద వున్న వరద బాధితుల పునరావాస కేంద్రాన్ని వారు సందర్శించి సందర్భంలో తెలిపారు. అక్కడ వున్న బాధితులందరిని వారు పరమర్శించి వారికి అన్ని రకాల సౌకర్యాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. నేటి వరకు ఎలాంటి సదుపా యాలు కల్పించలేదని నిత్యావసర సరుకులు ఇవ్వలేదని కేవలం ఆగష్టు నెలకు సంబంధించిన సబ్సిడీ బియ్యం మాత్రమే ఇచ్చారని వారు తెలిపారన్నారు. ఈ సందర్భాలలో వారు మాట్లాడుతూ ఈ కష్ట సమ యంలో ఉపయోగపడేలా ఉండే బొదునురు నుండి ఏడుగురాళ్ళ పల్లి వరకు రహదారి సౌకర్యం కల్పిం చమని గత నాలుగు సంవత్సరాల నుండి ప్రభుత్వానికి తెలియ చేయుచున్నా పట్టించుకోవటం లేదని విమర్శించారు. రోడ్డు నిర్మాణం జరిగియుంటే ఈ వరదల కష్ట సమయంలో వారికెంతో ఉపయోగ పడే దని వారన్నారు. ఈ ప్రభుత్వం పోలవరం నిర్వాసితులను పట్టించుకునే పరిస్థితులు లేవని విమర్శించారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు దాటుతున్న ఇంత వరకు పరిహారం ఒక్కరికైనా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కేవలం సర్వేలతో కాలం గడుపుతుందని విమర్శించారు. గత ఏడాది వరదలతో నష్టపోయిన కుటుంబాలకు నష్టపరిహారం కొద్దిమందికి మాత్రమే ఇచ్చారని ఇంకా అనేక మంది బాధితులకు ఇవ్వకుండా ఏదో ఇచ్చాము అన్నట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని వారున్నారు. అరకు పార్లమెంటు తెలుగుయువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్ షరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ నిధులు పంచాయితీ ఖాతాలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకుకోవాలి

### జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన పాడేరు డివిజన్ సర్పంచులు



పాడేరు, జూలై24, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరామారాజు జిల్లా కేంద్రంలో పాడేరు డివిజన్‌లో ఉన్న సర్పంచులు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కలిసి కేంద్ర ప్రభుత్వం పంచాయితీలకు కేటాయించిన నిధులను రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం దొంగిలించ్చిందని చట్టబద్ధంగా పంచాయితీలో కేటాయించిన నిధులు పంచాయితీ ఖాతాలో జమ అయ్యి పంచాయితీ అభివృద్ధికి ఖర్చు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను సోమవారం కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పంచాయితీ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు మాట్లాడుతూ చట్టానికి వ్యతిరేకంగా పంచాయితీ నిధులు రాష్ట్ర ప్రభుత్వం దారిమళ్లీస్తుందని ఇది రాజ్యంగా వ్యతిరేకమని రాజ్యంగం ప్రకారం పంచాయితీల అభివృద్ధికి నిధులు కేటాయించాల్సి పోయి పంచాయితీ ఖాతాలో ఉన్న సొమ్మును పంచాయితీ సర్పంచ్ అనుమతి లేకుండా దొంగిలించడం చట్టానికే తూట్లు పొడవటమేనని మైనర్ గ్రామ పంచాయితీలకు గత ముఖ్యమంత్రులు ఎన్‌టీఆర్, వైఎస్సార్, చంద్రబాబు నాయుడు ఉచితంగా విద్యుత్ ఇచ్చేవారని నేడు జగన్ ప్రభుత్వంలో అది లేదని జగన్ వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల గ్రామాలలో అభివృద్ధి శూన్యంగా తయారైయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంచాయతీ ఖాతాలో తక్షణమే నిధులు జమ అయేలా చర్యలు తీసుకోవాలని సర్పంచులు ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర పంచాయితీ ఛాంబర్ ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అండిభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, కొంతిలి సర్పంచ్ రేగం రమేష్, బి.బొద్దాపుట్టు సర్పంచ్ పాడి అచ్చులమ్మ, తాడేపుట్టు సర్పంచ్ సోమేలి సత్యవతి, మట్టం సర్పంచ్ సోమేలి శాంతికుమారి, టీడీపీ సీనియర్ నాయకులు పాడి బాలన్న, సోమేలి లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ఓటరు సర్వే పక్కాగా నిర్వహించండి : జేసి శివ శ్రీనివాసు



పాడేరు, జూలై 24, ప్రభాతవార్త

ఓటరు సర్వేను పక్కాగా నిర్వహించాలని సంయుక్త కలక్టర్ జె.శివ శ్రీనివాసు ఆదేశించారు. సోమవారం సొలభం-2 (గొందిపాడు)లో జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జేసి తిరుగు ప్రయాణంలో కొత్తూరు గ్రామంలో జరుగుతున్న ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బిఎల్‌ఓలకు పలు సూచనలు జారీ చేశారు. ఓటరు వెరిఫికేషన్‌లో తప్పని సరిగా పేరు, తండ్రి/భర్త పేరు, ఫోటో, పుట్టిన తేది, చిరునామా, మొబైల్, ఆధార్ నంబర్లు తదితర వివరాలు పరిశీలించాలని ఆదేశించారు. బిఎల్‌ఓ యాప్‌లో సరి చేయాలని, అదేవిధంగా ఆధార నంబర్ సవరణకు ఫారం-6బి, మిగిలిన సవరణలకు ఫారం-8 వినియోగించాలని, కొత్తగా ఓటరు నమోదుకు ఫారం-6, మరణించిన వారి పేర్లు తొలగింపుకు ఫారం-7 వినియోగించి మాత్రమే చేర్పులు, తొలగింపులు చేయాలని ఆదేశించారు. నెట్ సౌకర్యం లేక యాప్ పని చేయని సందర్భాలలో ఇంటింటి సర్వే చేసినప్పుడే ఆయా ఓటర్ల వివరాలు ఒక ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసుకుని కార్యాలయంకు వచ్చిన తదుపరి వాటిని ఆన్లైన్‌లో సవరించాలని జేసి సూచించారు. ఈ తనిఖీలో మండల తహసిల్దార్ అప్పల స్వామి, మండల ప్రత్యేకాధికారి డిపిఆర్‌ఓ గోవింద రాజులు, విఆర్‌ఓ కుమారి, బిఎల్‌ఓలు జీవన్, తరుణ్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ధృవపత్రాలు మంజూరు-7,818, పంపిణీ 4,050 : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూలై 24, ప్రభాతవార్త

సోమవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 4,050 ధృవపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 07 మండలాల పరిధిలోని 10 సచివాలయాల్లో జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. 10,264 గృహల నుంచి వాలంటీర్ల యాప్‌లో వివిధ సర్టిఫికెట్ల కోసం 7,780 వినతులు రాగా, 8,816 టోకెన్లు నమోదు చేయడం జరిగింది. 7,818 దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం జరిగిందని, అందులో 4,050 సర్టిఫికెట్లు పంపిణీ చేశామని, 41 దరఖాస్తులు తిరస్కరణకు గురి కాగా మిగిలిన సర్టిఫికెట్లు రానున్న రెండు, మూడు రోజుల్లో వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయటం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

## మణిపూర్ ఆదివాసీ మహిళలపై పైశాచిక దాడులను ఖండించండి

### రాష్ట్రపతి మౌనం వెనుక బి.జె.పి -సి.ఎం రాజీనామా చేయాలి -ఆదివాసీ మహిళలకు రక్షణ -మణిపూర్‌లో శాంతి భద్రతలు పరిరక్షించాలి : ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్



పాడేరు, జూలై 24, ప్రభాతవార్త

మణిపూర్ ఆదివాసీ మహిళలపై పైశాచిత్వాన్ని, మారణహోమం నివారణకు రాష్ట్రపతి వెంటనే జోక్యం చేసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పలనర్స డిమాండ్ చేశారు. పాడేరు సి.ఐ.టి.యు కార్యాలయంలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించగా ఆదివాసీ గిరిజన, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పల నర్స మాట్లాడుతూ మణిపూర్ లో మైతే వారిని ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి రాజకీయ ప్రయోజనం పొందడానికి ప్రణాళిక బద్ధంగా మణిపూర్‌లో శాంతి భద్రతకు విఘాతం కలిగించే విధంగా చిచ్చుపెట్టరని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతుతోనే ఆదివాసీలపై దాడులు జరుగుతుందని బాధిత మహిళలు ప్రకటించారన్నారు. మణిపూర్ ఘటనకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని, మోడీ తలుచుకుంటే అరాచక శక్తులను కట్టడి చేసే అవకాశం ఉన్న బాధ్యతగా బావిచకుండ నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుపై తీవ్రంగా ఖండించాలని ప్రజలకు కోరారు. రాష్ట్రపతి మౌనం వెనుక బి.జె.పి ఉందని, తన మత కలహాల ఎజెండ అమలుకు ముందుకు సాగుతు న్నారని అన్నారు. రాష్ట్రపతి జోక్యం చేసుకుని మణిపూర్‌లో శాంతి భద్రత పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితులు పరిహారం, నష్టపరిహారం ఇవ్వకుండా వరదల్లో ముంపుకు గురిచేస్తున్నారని, వరద ప్రాంతాల్లో ప్రజలకు భరోసా ఇవ్వాలని, పునరావాస కేంద్రాలకు తరలించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. 5వ, 6వ షెడ్యూల్డ్ ఏరియాలో ఉన్న హక్కులు, రిజర్వేషన్ ఉల్లంఘన జరుగుతున్న నేపథ్యలో ఆదివాసీలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సురేంద్ర మాట్లాడుతూ అటవీ సంరక్షణ చట్టని సవరణ బిల్లు ద్వారా గ్రామ సభకు ఉన్న అది కరాని రద్దు చేస్తున్నారని, ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు ఆమోదం పొందుతుందని బి.జె.పి. చేస్తున్న ప్రయత్నాలను అధికార, ప్రతి పక్ష పార్టీలు వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు. జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ ప్రాంతాల్లో కూడ మత కల్లోలాలు సృష్టించి ప్రజలను హింసించే పక్రియకు ప్లాన్‌లో బాగానే పాడేరులో ఆదివాసీ క్రిస్టియన్లును ఎస్టీ రిజర్వేషన్ రద్దు చేయాలని ర్యాలీ నిర్వహించాలని ఆరోపించారు. మణిపూర్ ఆదివాసీ మహిళలపై సామూహిక అత్యాచారం పాల్పడిన వారిపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టాలని, బాధితులకు న్యాయం చేయాలని మణిపూర్ ఆదివాసీలకు వారి ఆస్తులు రక్షణ కల్పించాలని, తక్షణమే మణిపూర్ ఆదివాసీ మహిళలపై సామూహికంగా అత్యాచారం దోషులకు శిక్ష వెయ్యాలని ఆదివాసీలకు రక్షణ కల్పించాలని, వెంటనే శాంతి నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షడు ఎల్.సుందర్‌రావు అధ్యక్షత వహించారు. యుటిఎఫ్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ చీకటి నాగేశ్వరావు, సి.ఐ.టి.యు జిల్లా కార్యదర్శి కె.భాగ్యలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షుడు శెట్టి నాగరాజు, మెడికల్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకుడు కె.లక్ష్మణ, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దాసమ్మ, ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రభు దాస్, నరేష్, చిన్నారావు, మాతృభాష విద్య వాలంటరీ సంఘం రాష్ట్ర నాయకులు సర్బు నాయుడు, సత్యబాబు, సత్యనారాయణ, గిరిజన సమాఖ్య జిల్లా కమిటీ నాయకులు లక్ష్మణ, నిరుద్యోగ సంఘ నాయకులు వై.కుమార్ పాల్గొన్నారు.

## పక్కాగా ఇంటింటి ఓటర్లు సర్వే చేయండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, జూలై 24, ప్రభాతవార్త

బూత్ స్థాయి అధికారులు ఇంటింటి ఓటరు సర్వే పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. ఈనెల 21వ తేదీ నుండి బూత్ స్థాయి అధికారులు సర్వే చేస్తున్నారని, పారదర్శకంగా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. పాడేరు, రంపచోడవరం డివిజన్ల రెవెన్యూ అధికారులతో ఓటరు సర్వే, భూముల రీసర్వే ప్రక్రియపై సోమవారం కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారులతో మాట్లాడుతూ ఫారం 6, ఫారం 7, ఫారం 8 సేకరణ సక్రమంగా చేయాలన్నారు. తహశీల్దారు కార్యాలయంలో పెండింగ్‌లో కుల ధృవీకరణ, కుటుంబ ధృవపత్రాలు జారీ చేయడంలో జాప్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. భూముల రీసర్వేకు నిర్దేశించిన లక్ష్యాలను ఆగస్టు నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఆగస్టు నెలాఖరు నాటికి 3383 గ్రామాల్లో తుది భూహక్కు పత్రాలు రూపొందించాలని స్పష్టం చేశారు. రంపచోడవరం పరిధిలో భూ సర్వే జాప్యం చేస్తున్నారని, వేగం పెంచాలని ఆదేశించారు. పాడేరు మండలంలో సర్వే త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. విలేజ్ సర్వేయర్లు, విఆర్‌ఓలు సర్వే డేటా వేగంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, పాడేరు ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్, పాడేరు రంపచోడవరం డివిజన్ల తహశీల్ధార్లు, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.



## మహిళ మృతి

యలమంచిలి, జూలై 24, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణం రాంనగర్ చెందిన సేలం దీపిక(18) ఆదివారం రాత్రి ఇంటిలో సూసైడ్ చేసుకుందని వారి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు టౌన్ ఎస్సై పాపి నాయుడు తెలియజేశారు. ఎస్సై పాపి నాయుడు తెలియజేసిన వివరాలు ప్రకారం దీపిక ఆదివారం రాత్రి ఇంట్లో జరిగిన చిన్న గొడవ కారణంగా సూసైడ్‌కి పాల్పడగా వెంటనే స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్‌కి తరలించారని ఆసుపత్రిలోని వైద్యులు పరిశీలించగా అప్పటికే మృతి చెందిందని తెలిపారని వారి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతురాలు డిప్లమా సెకండియర్ చదువుతున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# పోలవరం తొలిదశ పూర్తికి 12,911 కోట్లు

## -ఆర్థిక శాఖ గ్రీన్ సిగ్నల్... కెబినెట్ ఆమోదమే తరువాయి

## : రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు జలశక్తి మంత్రి జవాబు

విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ చేయడానికి అదనంగా 12,911 కోట్ల రూపాయలు విడుదల చేయడానికి ఆర్థిక మంత్రిత్వ శాఖలోని వ్యయ విభాగం ఆమోదం తెలిసినట్టు కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు వెల్లడించారు. రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబు చెబుతూ పోలవరం ప్రాజెక్టు తొలిదశ కింద చేపట్టిన నిర్మాణాల్లో మిగిలిన పనులు పూర్తి చేసి 41.15 మీటర్ల వరకు నీటిని నిలువ చేసేందుకు 10వేల 911.15 కోట్ల రూపాయలు వరదల కారణంగా దెబ్బతిన్న నిర్మాణా ల్లో మిగిలిన పనులు పూర్తి చేసి 41.15 మీటర్ల వరకు నీటిని నిలువ చేసేందుకు 10వేల 911.15 కోట్ల రూపాయలు వరదల కారణంగా దెబ్బతిన్న నిర్మాణాల మరమ్మత్తుల కోసం మరో 2వేల కోట్ల రూపాయలు విడుదల చేయడానికి తమకు అభ్యంతరం లేదని ఆర్థిక మంత్రిత్వ శాఖలోని వ్యయ విభాగం గత జూన్ 5న తెలిపిందని పేర్కొన్నారు. పోలవరం నిధులకు సంబంధించి గతంలో మిగతా 11లో

## దెబ్బపాలెం 1, 2 సచివాలయాల్లో

# జగనన్న సురక్ష కార్యక్రమం

## యలమంచిలి ఎమ్మెల్యే యువి కన్నబాబురాజు



11లో

# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు



10లో

# ఎస్.కోట ఏరియా ఆసుపత్రిని 50 పడకల నుంచి 100 పడకలుగా అభివృద్ధి



## నవజాత శిశు సంరక్షణ కేంద్రం ప్రారంభోత్సవం

విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త

శృంగవరపు కోట మండల కేంద్రంలో గల ఏరియా ఆసుప త్రిని 50 పడకల నుంచి 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి, ఆధునీకరణలో భాగంగా నూతన భవనం మెదటి అంతస్థులో రక్తనిల్వ కేంద్రం ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ కేంద్రం ప్రారంభోత్సవంలో విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, యలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, ఎంపీపీ సండి సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీలు పినిశెట్టి వెంకటరమణ, ఇందుకూరి సుధారాణి స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, షేక్ రెహమాన్, ఎస్ కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ జి.సంతోషికుమారి వీరనారయనం మములూరి సోంబాబు, వెంకటరమణపేట మంచిన శివకోటి చామలాపల్లి సూర్యారావు వేములపల్లి సూర్యనారాయణ, మామిడిపల్లి రమణ, గోపాల్‌పల్లి రమణ ఎస్ కోట సభ్యులు చింతల నారాయణమూర్తి గనివాడ శ్రీను, పొడుగుసంతోష యలమంచిలి అప్పారావు, వేమలి జగదీష్, ఎంపీటీసీలు కడారి అప్పయ్య మజ్జిదేవి, గంగరాజు, దరగిరి, శివకోటి, సారిపల్లి గణేష్, మండలంలోని సర్పంచ్లు ఎంపీటీసీలు పలువురు వార్డు మెంబర్లు ముఖ్య నాయకులు కార్యకర్తలు ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 1న ముఖ్యమంత్రిచే ఇనార్బిట్‌మాల్ శంకుస్థాపన

## జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయి శ్రీకాంత్‌వర్మ



11లో

## జగనన్నకు చెబుదాం

# అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి

## కాలపరిమితి లోగా ఆర్జీల పరిష్కారం : జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాధన్



11లో

# విశాఖ జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ కోలా గురువులకు అభినందనలు



విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడిగా జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్‌గా నూతనంగా నియమితుడైన కోలా గురువులును పార్టీ నాయకులు అభిమానులు మిగతా 11లో

# అనంతలక్ష్మి నీకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి లేదు

## -నోరు అదుపులో పెట్టుకుంటే మంచిది

## : వైసీపీ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కృపా జ్యోతి



విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త

ఒకరిని విమర్శించేటప్పుడు మనస్థాయి ఏంటో మనం తెలుసుకోవాలి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి అనంతలక్ష్మికి లేదని హెచ్చరించారు. నీది కాకపోయినా నీ పదవిని కాపాడుకోవడానికి నువ్వు పడే తపన చూస్తే నవ్వొస్తుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా మహిళా అధ్యక్షురాలు కృపా జ్యోతి అనా న్నరు. సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో ఆమె తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత నూటికి నూరు శాతం మహిళలకు లబ్ధి చేకూరుతున్న విషయం నీవు తెలుసుకోలేకపోవడం శోచనీయం అన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేనటువంటి కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందించడం టీడీపీ నాయకులకు జీర్ణించుకోలేకపోతున్నారని వైసీపీ నగర అధ్యక్షురాలు కృపా జ్యోతి తెలియజేశారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిత్యం ప్రజల మనిషిగా మన్ననను పొందుతున్న జగన్మోహన్‌రెడ్డిపై టీడీపీ నాయకులు అవాక్కులు చెవాక్కులు మాట్లాడటం విడ్డూరంగా ఉందని టిడిపి వారి మాట తీరు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా వుందని ఆమె తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీకి ప్రజలు పట్టం కడతారనే ఉద్దేశంతో ఇలాంటి మాటలు మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. మందబుద్ధి గల టిడిపి నాయకులు గెలవలేని నిస్సాహాయి స్థితిలో ఇటువంటి మాటలు మాట్లాడుతున్నారని తెలిపారు. టీడీపీ హాయంలో వనజాక్షి అనే మహిళపై ఎమ్మెల్యే దాడి చూస్తే ఆ ప్రజాప్రతినిధికి వత్తాసు పలికిన మహిళ నాయకురాలు అనిత ఈ రోజు రాష్ట్రంలో మహిళలపై దాడులు జరుగుతున్నాయని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. దేశవ్యాప్తంగా ఎక్కడా లేనటువంటి దిశ యాప్‌ను మొట్టమొందటిసారిగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారంటే తమ పార్టీ మహిళా పక్షపాతిని ఆమె తెలియజేశారు. టిడిపి నాయకురాలు అనంతలక్ష్మి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై మాట్లాడిన మాటలు ఆమె స్థాయి కాదని ఆమె తెలిపారు. ఇటువంటి మాటలు మరల రీపీట్ చేస్తే ఊరుకోమని తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మహిళా విభాగం జోనల్ ఇంచార్జి పీలా వెంకటలక్ష్మీ సింహాచలం ట్రస్ట్‌బోర్డు మెంబర్ శ్రీదేవి వర్మ, రోజారాణి తదితరులు పాల్గొన్నారు.



సోమవారం అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జి పరుచూరి భాస్కరరావు చేతుల మీదుగా ప్రతీ గ్రామ కమిటీ అధ్యక్షులకు ఓటర్ లిస్టులను అందజేశారు. రేపటి నుంచి గ్రామ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వారి గ్రామాల్లో ఓటర్ తనిఖీ చేపట్టనున్నారు. (విశాఖపట్నం, ప్రభాతవార్త)

# ప్రమాదపు అంచుల్లో ఏపి- ఒడిశాను కలిపే ఎన్.హెచ్ 326

## భారీ వర్షానికి కొట్టుకొనిపోయిన అప్రోచ్

చింతూరు జూలై 24 ప్రభాతవార్త

ఎపి-ఒడిశాను కలిపే ఎన్.హెచ్ 326 చింతూరు మండలం కల్లేరు సమీపంలో ప్రమాదపుటంచుల్లో ఉంది. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి ఎపి నుండి చింతూరు మండలం కల్లేరు మీదుగా ఒడిశాను కలిపే జాతీయ రహదారి ఎన్.హెచ్.326పై నుంచి వరద భారీగా పారడంతో రోడ్డు అప్రోచ్ కొట్టుకొని పోవటంతో పాటు రోడ్డు కిందభాగం సైతం కోతకు గురైంది. చింతూరు నుంచి 8 కిలోమీటర్లు ఉండే ఈ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రెండు రాష్ట్రాల మధ్య తిరుగుతుంటాయి. ఈ రహదారి నిర్మాణ సమయంలో చేసిన చిన్న పొరపాటుకు ప్రతి ఏడాది మూల్యం చెల్లించుకోవల్సి వస్తుంది. రోడ్డు దెబ్బతిన్న ప్రాంతంలో చిన్న కాలువ ఉంది. ఆ కాలువలోకి వచ్చే వరద నీరు పక్కనే ఉన్న శబరి నదిలోకి కలవాల్సి ఉండగా అక్కడ చిన్న కల్వర్టు మాత్రమే నిర్మించారు. వరద నీటి డిచార్జికి కల్వర్టు కెపాసిటి సరిపోక వరదనీరు రోడ్డును ముంచెత్తి మరి శబరి నదిలోకి పారుతుంది. దాంతో రోడ్డు అప్రోచ్‌తో పాటు రోడ్డు సైతం దిబ్బతింటుంది. 2012-13 మధ్యలో ఆ రోడ్డు నిర్మాణ సమయంలోనే భారీ వర్షాలకు ఒకసారి రోడ్డు కొట్టుకొని పోయింది. అయినా దానికి తాత్కలిక మరమ్మత్తులు చేసి మమ అనిపించారు. నేటికి ఆ పరిస్థితి అలనే కొనసాగుతుంది. ఆ ప్రాంతంలో పెద్ద కల్వర్టు నిర్మించడంతో పాటు తక్షణం మరమ్మత్తులు చేయకుంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. ఏదేని వాహనదారులు రోడ్డు బావుందని ఆదమరిచారా అంతే సంగతులు. సో అధికారులు స్పందించి తక్షణం చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



# ఒడిశా బస్సుకు తప్పిన ముంపు

## 40 మంది ప్రయాణికులు క్షేమం



చింతూరు జూలై 24 ప్రభాతవార్త

ఒడిశా నుంచి హైద్రాబాద్ వెళ్ళే గుప్తా ట్రావెల్స్‌కు చెందిన బస్సు తెల్లవారుజామున ఒడిశా నుంచి హైద్రాబాద్‌కు వెళ్తుంది. చింతూరు మండలం కల్లేరు నుంచి ఎన్.హెచ్ 326పై ప్రయాణి స్తుండగా రెండు ప్రాంతాల్లో రోడ్డు నీటమునిగి ఉంది. అయినా డ్రైవర్ ధైర్యం చేసి వరదను దాటే ప్రయత్నం చేయగా కుయుగూరు వాగు వద్ద బస్సు పక్కకు ఒరిగింది. దాంతో ఆహాకారాలు చేసిన ప్రయాణికులు వెంటనే బస్సు దిగి సురక్షితంగా బయటపడ్డారు. తెల్లవారిన తరువాత జేసిబి సహాయంలో బస్సును బయటకు తీశారు.

## గ్రంథాలయ వికాశానికి అలుపెరగని కృషి చేసిన అయ్యంకి



పాయకరావుపేట, జూలై 24 ప్రభాతవార్త

గ్రంధాలయ పితామహుడుగా స్వాతంత్ర సమరయోధుడిగా పేరు గడించిన శ్రీఅయ్యంకి వెంకట రమణయ్యచిరస్మరణీయులని పాయకరావు పేట పట్టణ గ్రంధాలయ ఇంచార్జి వామాలశ్రీను తెలియ చేసారు. సోమవారం మినీఏసి గ్రంధాల యం లో అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటం వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు. చిత్ర పటానికి పూలమాలవేసని వందన సమర్పణగా వించారు. గ్రంధాలయ వికాశానికి అలుపెరగని కృషిచేసిన అయ్యకివెంకటరమణయ్య 1890జూలై 24తేదీన తూర్పుగోదావరి జిల్లా కుంకుదురు గ్రామంలో తండ్రి వెంకటరత్న తల్లి వెంకటయ్యమ్మలకు అయ్యంకి జన్మించినట్లు తెలిపారు. అయ్యంకి 17ఏట గాంధీజీ ప్రభావంతో చదువులు మానేసి వందేమాతరం ఉద్యమంలో చేరినట్లు చెప్పారు.1889సంవత్సరంలో మచిలీపట్నం వచ్చి ఎం కృష్ణారావు అలాగే పట్టాభిసీతారామయ్య వంటి వారితో గ్రంధాలయ ఉద్యమశంఖారావం పూరించినట్లు తెలిపారు. 1911లో విజయవాడరామ్మోహన్ ధర్మపుస్తకభాండాగారవ్యవస్థాపక కార్యదర్శిగా సేవలు అందించా రన్నారు. 1914లో ఏపి గ్రంధాలయసంఘాన్ని గ్రంధాలయ సర్వస్వం పత్రికను నెలకొల్పార న్నారు. 1919లో అఖిలభారత గ్రంధాలయమహాసభలను నిర్వహించినట్లు తెలియచేసారు.ఈకార్యక్రమంలో గ్రంధాలయ నిర్వాహకులు. పాఠకులు పలువురు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు శ్రీప్రకాష్ విద్యార్థులు ఎంపిక



పాయకరావుపేట రూరల్, జూలై 24 ప్రభాతవార్త

నేషనల్‌యోగా ఫెడరేషన్ ఆఫ్‌ఇండియా వారిచే కాకినాడ జెఎన్‌టియు నందు జూలై 23వతేదీన నిర్వహించిన అండర్-14 యోగా పోటీలలో 6వతరగతి విద్యార్ది జి సోమసూర్యచరణ్, 8వ తరగతి విద్యార్థిని హర్షవర్ధిని చక్కని ప్రతిభకనపరచిరాష్ట్రస్థాయి యోగా పోటీలకు అర్హత సాధించారని విద్యాసంస్థల ప్రిన్సిపాల్‌ఎంవివిఎస్ మూర్తి తెలియచేసారు. జి.సోమసూర్యచరణ్ సాంప్రదాయ యోగా విభాగంలో ప్రధమస్థానాన్ని రిధమిక్‌యోగా మొదటిస్థానాన్ని విభాగంలో కైవసం చేసుకోగాజిహర్షవర్ధిని సాంప్రదాయ యోగా విభాగంలో మొదటిస్థానాన్ని చేసుకున్నట్లుతెలిపారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులను సంస్థకరస్పాండెంట్ సిహెచ్‌వికెనరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, ప్రధానోపాధ్యాయులుఅపర్ణ, నీలాదేవి, యోగాగురువు సురేష్ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## నేడు లబ్బర్తి పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

### మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ



రాజవొమ్మంగి, జూలై 24, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లబ్బర్తి గ్రామంలో 25 తేదీ మంగళవారం లబ్బర్తి సర్పంచ్ మిరియాల సత్యవతి అధ్యక్షతన జరిగే గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ బాస్కర్, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొంటారని మండల వైసిపి కన్వీనర్, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. ప్రజాప్రతినిధులు, పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని రామకృష్ణ కోరుతున్నారు. లబ్బర్తి పంచాయతీలో లబ్బర్తి, నెల్లిమెట్ల, నెల్లిమెట్లకాలనీ, సీతారామపురం, మొల్లిమెట్ల గ్రామాల్లో 539 గృహాల్లో 808 కుటుంబాల వారు నివశిస్తున్నారు. 10 రకాల ప్రభుత్వ పథకాలు ద్వారా రూ.5 కోట్ల 90 లక్షల 44 వేల 518లు లబ్ధిని పొందారు. నెల్లిమెట్ల, నెల్లిమెట్లకాలనీ, మొల్లిమెట్ల, సీతారామపురం గ్రామాల్లో జలజీవన్ మిషన్ ద్వారా 286 గృహాలకు ఇంటింటికీ కొళాయిలు ద్వారా రూ.15.3 లక్షల నిధులను వెచ్చించడం జరిగింది. ప్రతీ నెలా పంచాయితీలో అన్ని గ్రామాలు కలిపి 606 మందికి రూ.17 లక్షలు పింఛన్ల సొమ్ములను వలంటీర్లు ఇంటింటా అందిస్తున్నారు. లబ్బర్తి గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కొళాయిలు ద్వారా త్రాగునీటిని అందించడానికి రూ.69 లక్షలు ఎస్టిమేట్లకు టెండర్ ఖరారు కావాల్సి ఉంది. లబ్బర్తి పంచాయితీలో ప్రధానంగా రహదారి సమస్యలు ఉంది. నెల్లిమెట్ల..నెల్లిమెట్ల కాలనీ మధ్యలో కాలువపై వంతెన నిర్మాణం, లబ్బర్తి నుండి మొల్లిమెట్ల మీదుగా రాజవొమ్మంగి మండల కేంద్రానికి వెళ్ళే బిటి రహదారి సమస్యలు ఉన్నాయి. ఈరెండు సమస్యలు తీరినట్లయితే కిర్రాబు, కింద్ర, లాగరాయి, లబ్బర్తి, గడుఓకుర్తి పంచాయతీలకు చెందినవారు సకాలంలో మండల కేంద్రానికి వెళ్లడానికి ఉపయోగకరంగా ఉంటుంది.

## 108 వాహనంలో మగశిశువు జననం



రాజవొమ్మంగి, జూలై 24, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పిహెచ్‌సి నుండి వాతంగి గ్రామానికి చెందిన చింతల జ్యోతి (22) అనే గర్భిణీని ఈనెల 23 తేదీ రాత్రి వైద్యసేవలను అందించి ఏలేశ్వరం సిహెచ్‌సికి రిఫర్ చేసారు. ఏలేశ్వరం వెళ్తుండగా మార్గమధ్యంలో 108 వాహనంలో మొదటికాన్పుగా మగశిశువుకి జ్యోతి జన్మనివ్వడం జరిగిందని 108 సిబ్బంది వెల్లడించారు. తల్లిబిడ్డలను ఏలేశ్వరం సిహెచ్‌సికి తరలించినట్లు 108 ఇయంటి చిట్టిబాబు, పైలెట్ మరిణిరాజు తెలిపారు. గర్భిణీతో బాటు వాతంగి సచివాలయ ఏఎన్ఎమ్ లీలావతి, ఆశవర్కరు చంద్రకళలు ప్రసవ సమయంలో సేవలను అందించారు.

## చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో అయ్యంకి జయంతి



నక్కపల్లి, జూలై 24 ప్రభాతవార్త

గ్రంధాలయపితామహుడు స్వాతంత్ర సమరయోదుడు గ్రంధాలయ ఉద్యమాన్నినడిపించిన వ్యక్తి అయ్యంకి వెంకట రమణయ్య ఒకరని గ్రంధాలయాధికారి కెజనార్ధన్ అన్నారు. నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖాగ్రంధాలయంలో సోమవారం గ్రంధాలయాధికారి కెజనార్ధన్ ఆధ్వర్యంలో అయ్యంకి వెంకటరమణయ్య 133వ జయంతికార్యక్రమం నిర్వహించారు. ముందుగా అయ్యంకి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించి నివాళులు అర్పించారు. ఈసందర్బంగా గ్రంధాలయాధికారి జనార్ధన్ మాట్లాడుతూఅయ్యంకి వెంకటరమణయ్య 1934నుండి 1948 మధ్యకాలంలో కోస్తా ఆంధ్రాలో అనేక గ్రంధాలయాలు స్థాపించినట్లు చెప్పారు. 1992లో అయ్యంకి పద్మశ్రీ అవార్డుగ్రంధాలయ విశ్వశారద అనే బిరుదులు పొందారన్నారు. గ్రంధాలయాలద్వారా జ్ఞాన సముపార్జనచేసి ఎంతోమంది ఉన్నతస్థాయిలో ఉన్నారని అన్నితరగతులవారికి గ్రంధాలయాలే మార్గదర్శకంగాఉండేవని కనుక వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అభివృద్ది కమిటీచైర్మన్ ఎఅప్పలరాజు, గ్రంధాలయయూత్ సభ్యులు సిబ్బంది రమణమ్మ, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ పితామహుడు శ్రీఅయ్యంకి జయంతి



గొలుగొండ జూలై 24, ప్రభాతవార్త

గ్రందాలయాల పితామమహుడిగా స్వాతంత్ర సమరయెదుడుగా కీర్తిగాంచిన శ్రీఅయ్యంకి వెంకట రమణయ్య జయంతి ఉత్సవం గొలుగొండ శాఖ గ్రందాలయంలో ఘనంగా నిర్వహించారు. గ్రందాలయ అధికారి రాజుబాబు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వక్తలు పాల్గొని శ్రీఅయ్యంకి సేవలు కోనియాడారు. విద్యార్థులు అయన చూపిన భాటలో నడవాలని ప్రాఖ్యతను గర్తించి చరిత్రను తెలుసుకోవాలన్నారు. సిఆర్‌పి రామకృష్ణ,కస్తూరిభా విద్యాలయం ఉపాధ్యాయరాలు రమణమ్మ మాట్లాడుతూ ఇంతటి ఉద్యమస్పూర్తి,విద్యా వేత్తల గూర్చి తెలుసుకోని పలువురు విద్యార్థులు తెలియజేయాలని,గ్రందాలయాలు తెలకొలపడంతో అయన సూపిన చొరవతో నేతటి తరకాలకు విధ్యాభాదాలుగా నిలివాయన్నారు. ఈ కార్యక్రమంలో కెజిబివి పాఠశాల విధ్యార్థులు పాల్గోని శ్రీఅయ్యంకి చిత్రపటానికి నివాళులు అర్పించారు

## టీఎస్ఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద గుర్రం జాషువా వర్ధంతి వేడుకలు



గాజువాక, జూలై 24, ప్రభాతవార్త

బీసీ రోడ్డు టీఎస్ఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద వైసీపీ రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి మార్పుపూడి పరదేశి ఆధ్వర్యంలో మహాకవి గుర్రం జాషువా 52వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి విచ్చేసి జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్రం జాషువా అనేకమైన కవితలు, పద్యాలు, కండకావ్యాలు రాయడం జరిగిందని అందులో ముఖ్యంగా గిబ్బిలం, సత్యహరిచంద్ర, తిరదోసి, క్రీస్తు చరిత్ర, అనేవి పద్యాలు ప్రముఖంగా సమాజాన్ని మేలు కొల్పోయాయని అన్నారు. ఆయనకు కవిత విశారద, కవికోకిల, కవిద్గజ, నవయుగ కవి చక్రవర్తి, విశ్వకవి సామ్రాట్ ప్రసిద్ధుడు అయ్యాడని అన్నారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, నాయకులు పల్లా చినతల్లి, గంట్యాడ గురుమూర్తి, దేవులపల్లి సంపూర్ణం, గంగులూరి రోజారాణి, నక్క వెంకటరమణ, వెంపాడ అప్పారావు, యువశ్రీ, అండిబోయిన లక్ష్మీ, ములకలపల్లి వెంకటేశ్, పిట్టారెడ్డి, సంపంగి ఈశ్వరరావు, చిత్రాడ వెంకటరమణ, బొడ్డ గోవింద్, వంశీ, పల్లా పెంటారావు, పామురామశాస్త్రీ తదితరులు పాల్గొన్నారు.


## పురుగులు మందు తాగిన గిరిజనుడు వైద్యసేవలు పొందుతూ మృతి

### ఖాళీగా తిరిగితే కుటుంబ పోషణ ఎలా ... అని భార్య అడిగిందని ...

రాజవొమ్మంగి, జూలై 24, ప్రభాతవార్త

ఈనెల 7తేదీన తల్లి సన్యాసమ్మ చనిపోయిందని బాధతో మద్యం తాగి ఖాళీగా తిరుగుతున్న భర్తను కుటుంబ పోషణ ఎలా అంటూ భార్య మందలించినందుకు మనస్తాపం చెందిన ఈనెల 22 తేదీన గడ్డి మందు తాగిన గిరిజనుడు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ 23 తేదీన మరణించినట్టు జెడ్డంగి పోలీస్‌స్టేషన్ అడిషినల్ ఎస్ఐ ఎం.ఎస్.ఎన్ రాజు తెలిపారు. మృతుని భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుపై అడిషినల్ ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయతీ మిరియాలవీధి గ్రామానికి చెందిన కుంజం రామారావు (55) తల్లి సన్యాసమ్మ చనిపోవడంతో బాధ పడుతూ మద్యం సేవించి ఖాళీగా తిరుగుతున్న భర్తను చూసి కుటుంబపోషణ ఎలా అంటూ భార్య అన్నపూర్ణ మందలించడంతో మనస్తాపం చెందిన రామారావు ఈనెల 22 తేదీ ఉదయం ఏడు గంటలకు గడ్డిమందు త్రాగి వాంతులు చేసుకొనుచుండగా, భార్య అడిగి తెలుసుకుని ఆశవర్కరు కుమారి సహాయంతో 108 వాహనంలో ఏలేశ్వరం సిహెచ్‌సికి తీసుకుని వెళ్ళారన్నారు. ఏలేశ్వరంలో వైద్యసేవలు చేసి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేసారు. కాకినాడ ఆసుపత్రిలో 23 తేదీన సాయంత్రం వైద్యసేవలు పొందుతూ రామారావు మరణించినట్టు భార్య అన్నపూర్ణ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అడిషినల్ ఎస్ఐ తెలిపారు. పోస్ట్‌మార్టమ్ అనంతరం రామారావు మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించామని అడిషినల్ ఎస్ఐ తెలిపారు. రామారావు మృతి పట్ల స్థానిక సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, తోలాటి దుర్గాప్రసాద్, చోడి శ్రీనివాస్‌లు కుటుంబీకులను పరామర్శించి సంతాపం తెలిపారు.

## మొల్లిమెట్ల గ్రామంలో ప్రభుత్వ వైద్యశిబిరం



రాజవొమ్మంగి, జూలై 24, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం లాగరాయి పిహెచ్‌సి పరిధిలో గల మొల్లిమెట్ల గ్రామంలో డా.సుష్మ ఆద్వర్యంలో ప్రభుత్వ వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 37 మందికి డా.సుష్మ వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. కళ్ళకలకలు, జ్వరపీడితులను గుర్తించారు. కళ్ళకలకలు వచ్చిన వారు పాటించాల్సిన జాగ్రత్తలుపై డా.సుష్మ అవగాహన కల్పించారు. జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయవద్దని, పిహెచ్‌సికి వచ్చి వైద్యసేవలు పొందాలన్నారు. ప్రతీ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పడుకునే సమయంలో దోమతెరలు వినియోగించాలని డా.సుష్మ సూచించారు. ఈ కార్యక్రమంలో డా.సుష్మ, సిహెచ్‌ఓ దైవకృపాచార్యులు, హెచ్‌వి డి.చిన్నయ్యమ్మ, ఎఎన్ఎమ్ మంగరాజు, ఆశవర్కర్లు సత్యవతి, సూర్యకుమారి, నాగమణి పాల్గొన్నారు.

## మహిళా సంఘ నిర్వహణ రికార్డుల ఆడిట్ : ఏపిఎం ఆదినారాయణ



రాజవొమ్మంగి, జూలై 24, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య కార్యాలయంలో సోమవారం మండలంలో గల 59 గ్రామ సమైఖ్యలు, మండల మహిళా సమైఖ్య, రైతు ఉత్పాదక సంస్థకు చెందిన రికార్డులను గుంటూరు నుండి వచ్చిన ఆడిటర్లు ఆడిట్ చేయడం జరిగిందని మండల వెలుగు ఏపియం ఆదినారాయణ తెలిపారు. 2022.. 23సం. సంబందించిన విఓ మినిట్స్, రశీదులు, వోచర్లు, లోన్‌లెజ్జర్, పిఆర్‌యస్, చెక్‌బుక్స్ అన్నీ క్షుణ్ణంగా తనిఖీలను చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమైఖ్య అద్యక్షులు కొనకం వరలక్ష్మి, సెక్రటరీ పూసం లింగమ్మ, ఏపియం ఆదినారాయణ, సిసిలు పూర్ణిమ, గౌరమ్మ, నిర్మల, సింహాచలం, నానిబాబు, సూర్యనారాయణ, సిబ్బంది రాజశేఖర్, అనూష, విఓలీదర్లు, విఓఏలు పాల్గొన్నారు.

## 98వ వార్డులో ఓటరు నమోదు, ఓటరు పరిశీలన కార్యక్రమం



సింహాచలం, ప్రభాతవార్త

98వ వార్డు 229, పోస్టు ఆఫీస్ వీధిలో ఓటరు నమోదు కార్యక్రమం విశాఖ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా 98వ వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం ఆధ్వర్యంలో 220 బూత్ వాటర్ నమోదు, పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ పి.వి.నరసింహం మాట్లాడుతూ ఓటరు జాబితలో డబల్ ఎంట్రీలు, నకిలి ఓట్లు గుర్తింపు, చనిపోయిన వారి ఓట్లు తొలగింపు, ఒకే డోర్ నెంబరుపై పదులు సంఖ్యలో ఉన్న ఓట్లు పరిశీలన, వందేళ్ల వయస్సుపై బడిన వారిని గుర్తించడం వంటివి బూత్ లెవల్ ఏజెంట్లు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 229 బూత్ లెవల్ ఏజెంట్ మజ్జి శ్రీనివాసరావు, 220 బూత్ లెవల్ ఏజెంట్ల రౌతు. రాంబాబు, వార్డు అధ్యక్షులు పంచదార్ల. శ్రీనివాసరావు, యువత అధ్యక్షులు గుసిడి అవినాష్, తెలుగు యువత అధికారి ప్రతినిధి సతివాడ శంకరరావు, బంటుపల్లి రవి, బూత్ లెవల్ ఆఫీసర్ కార్తిక్ పాల్గొన్నారు.

## అయ్యంకి వెంకట రమణయ్య జయంతి వేడుకలు



సింహాచలం, ప్రభాతవార్త

స్వాతంత్ర్యోద్యమానికే సూర్ఫిగా గ్రంధాలయ ఉద్యమాన్ని నడిపించి గ్రంధాలయ పితామహుడు పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య అడవివరం శాఖ గ్రంధాలయాధికారి ఎన్.వి.నరసింహం ఆధ్వర్యంలో నిర్వహించబడినది. తొలుత అయ్యంకి చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన గావించి నివాళుర్పించడమైనది. గ్రంధాలయాల ద్వారా జ్ఞానం సముపార్జన చేసి ఎంతోమంది ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్ని తరగతుల వారికి గ్రంధాలయాలే మార్గదర్శకంగా ఉండేవని, కనుక వాటిని సద్వినియోగం చేసుకోవాలని కార్మిక నాయకులు సి.హెచ్ సూర్యనారాయణ రాజు అన్నారు. గురుకుల పాఠశాల గ్రంధపాలకుల రఘు అయ్యంకి వెంకటరమణయ్య జీవిత విశేషాలను వివరించారు. గురుకుల పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయులు, రచయిత పి.వి.రమణ మాష్టారు, అయ్యంకి సేవలను కోనియాడుతూ గ్రంధాలయ అవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా విధ్యార్థులుకు వకృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది యల్లమ్మ, పాఠకులు మాత్రాజు, పుష్ప, వర భానుమూర్తి, అజయ్, హరిష్, రవి తదితరలు పాల్గొన్నారు.

## అడిగితేనే దేవుడు వరాలు.. అడక్కుండానే జగన్ పథకాలు

### అతిమారుమూల ఎం.భీమవరం జగనన్న సురక్షలో ఎంపిపి రమేష్



కొయ్యూరు, జూలై24, ప్రభాతవార్త

అడిగితేనే దేవుడు వరాలిస్తాడనీ, కాని సిఎంజగన్ ప్రజలు అడక్కుండానే, ముందుగా ప్రజావసరాలు తెలుసుకునిమరీ సంక్షేమపథకాలు అమలుచేస్తున్నారంటూ ఎంపిపి బడుగురమేష్ అభివర్ణించారు. సోమవారం మండలంలోని అతిమారుమూల ఎం. భీమవరం గ్రామసచివాలయం పరిధిలో జగనన్నసురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా పంచాయితీపరిధిలోని వివిధ గ్రామాల్లో ముందుగా జనరేట్‌చేసిన వారికి వివిధరకాల దృవపత్రాలు అందజేసారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపిపి రమేష్ మాట్లాడుతూ ప్రజావసరాలు ప్రభుత్వయంత్రాంగమైన సచివాలయసిబ్బంది, గ్రామవాలంటీర్ల ద్వారా తనకుతానే తెలుసుకుని వాటిని పరిష్కరించే ముఖ్యమంత్రి దేశంలో మరొకరు లేరన్నారు. ఈ జగనన్నసురక్ష ఎంతో ఉన్నతలక్ష్యంతో ప్రారంభించడం జరిగిందని, ఈ కార్యక్రమంవలన ఎంతోమందికి ఎన్నోరోజులుగా వివిధ సాంకేతిక కారణాలతో పెండింగ్‌లో ఉన్న వివిధ దృవపత్రాలు చేతికిరావడం ఎంతో ఆనందదాయకమన్నారు. వైసిపిప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ఎన్నో అభివృద్ధిపనులు చేయడంతోపాటు, మరెన్నో సంక్షేమపథకాలను అమలుచేస్తోందన్నారు. మారుమూల ఎం.భీమవరం, యు.చీడిపాలెం, అంతాడ, బూదరాళ్ల పంచాయితీల్లోని పలుగ్రామాలకు అవసరమైన రోడ్ల నిర్మాణాలకు చర్యలు సాగుతున్నాయన్నారు. గ్రామాల్లో మౌళికవసతుల కల్పనకు ప్రభుత్వం అధికప్రాధాన్యతనిస్తోందని, గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు దేశానికే ఆదర్శమన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ తిరుమల రావు, ఇఒపిఆర్డీ ఆర్‌పినాయుడు, మండలవైసిపి అధ్యక్షుడు జల్లిబాబులు, సీనియర్‌వైసిపినేత గాడిసత్యనారాయణ, మండలసచివాలయకన్వీనర్ బండిసుధాకర్, స్థానికసర్పంచ్ తాంగుల సువర్ణకుమారి, యు.చీడిపాలెం సర్పంచ్ దడాలరమేష్, విఆర్వోపండయ్య, రెవెన్యూసిబ్బంది లోవరాజు పాల్గొన్నారు.

## 22 నాడు.. నేడు పాఠశాలలకు బల్లలు : ఎంఇఓ కె.తాతబ్బాయిదొర



రాజవొమ్మంగి, జూలై 24, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లో రెడంఓ విడత నాడు..నేడు పథకంలో పనులు జరిగిన 22 పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులు కోసం 386 ఏట వాలు బల్లలు సోమవారం వచ్చినట్లు మండల విద్యాధికారి కె.తాతబ్బాయిదొర తెలిపారు. ఇద్దరు విద్యార్థులు ఒక బల్లపై కూర్చొని వ్రాయడానికి ఈ డ్యూయెల్ డస్కులు ఉపయోగంగా ఉంటాయని యంఇఓ సూరయ్యరెడ్డి అన్నారు. 22 స్కూల్స్‌కు బల్లలను చేర్చడం జరిగిందన్నారు, ఈకార్యక్రమంలో యంఇఓ కె.తాతబ్బాయిదొర, యంఇఓ.2 సూరయ్యరెడ్డి, సిఆర్పీలు విష్ణు, ఆది నారాయణరెడ్డి, శ్రీనివాస్, సతీష్, మంగరాజు, సిబ్బంది సుజాత, ఉష, అటెండర్ ఏసుబాబు పాల్గొన్నారు.

## సమస్యలపై అధికారులు, పాలకులు స్పందించాలి



కోటవురట్ల, జూలై 24, ప్రభాతవార్త

సమస్యలపై పాలకులు, అధికారులు ఇప్పటికైనా స్పందించాలని కోటవురట్ల మండలం గొట్టివాడ శివారు అణుకు గ్రామానికి చెందిన గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. సమస్యల పరిష్కారం కోసం వారు గొట్టి వాడ వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 18 రోజుకు చేరాయి. ఈ సందర్భంగా అణుకు గ్రామానికి చెందిన గిరిజనులు మాట్లాడుతూ ఇప్పటికైనా మా సమస్యలకు స్పందించి రహదారి సౌకర్యం కల్పించి, పాఠశాలలను ఏర్పాటు చేయాలని అణుకు గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించకపోతే రిలే నిరాహార దీక్షలు ఉధ్రిక్తం చేస్తామని పాలకులను హెచ్చరించారు.

## మత్స్యకారుల వెతలు పట్టని మత్స్య శాఖామంత్రి : టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, జూలై 24, ప్రభాతవార్త

మత్స్యకారుల కుటుంబంలో పుట్టి వైకాపా ప్రభుత్వంలో మత్స్య శాఖామంత్రిగా బాధ్యతలు చేపట్టిన శీదిరి అప్పలరాజు మత్స్యకారుల సంక్షేమం కోసం ఏమి చేశారో చెప్పాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మత్స్యకారుల నాయకుడు గంటా నూకరాజు డిమాండ్ చేశారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గంటా నూకరాజు మాట్లాడారు. వైసిపీ అధికారంలోకి వస్తే మత్స్యకారుల కుటుంబాలను ఆదుకుంటామని చెప్పి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత మత్స్యకారులను నిలువునా ముంచారని అన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత మత్స్యకారుల కుటుంబంలో వలసలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేసారు. మత్స్యశాఖ మంత్రిగా ఉన్న శీదిరి అప్పలరాజు మంత్రి అయిన తరువాత ఎన్ని నిధులు మత్స్యకారుల కోసం కేటాయించారో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు వారు పండించే పంటకు గిట్టుబాటు ధరలు ఉంటాయని కానీ మత్స్యకారులు వారు వేటాడి తెచ్చిన మత్స్య సంపదకు మాత్రం గిట్టుబాటు ధరలు ఉండవని అన్నారు. కనీసం మత్స్య సంపదకు సంబంధించి గిట్టుబాటు ధరల నిర్ణయం కోసం సంబంధిత శాఖకు చెందిన మంత్రి ప్రయత్నం చేయకపోవడం దారుణమని అన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చమురు ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు. డీజిల్ ధర లీటరుకి వంద రూపాయలు అయిందని దానికి తగ్గట్టుగా మత్స్యకారులకు డిజిల్ సబ్సిడీ మార్పులు చేయలేదని అన్నారు. తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉండగా సాంప్రదాయ మత్స్యకారుల కోసం ఫైబర్ తెప్పలు, వలలు, ఇంజన్లు 50 శాతం సబ్సిడీతో ఇచ్చి ఆదుకొనేవారని కానీ నేడు ఇటువంటి పథకం ఏమయిందో తెలియదని అన్నారు. మత్స్యకారులను నిట్టనిలువునా ముంచిందే కాకుండా మత్స్యకారులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని అబద్ధాలు చెప్తున్నారని విమర్శించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మత్స్యకారుల బ్రతుకులు అగమ్యగోచరంగా తయారయ్యాయని అన్నారు. వలసలను అరికట్టడంలో పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు. అబద్ధాలు చెప్పి మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల కోసం ఎటువంటి అభివృద్ధికి శ్రీకారం చుట్టారో వైట్ పేపర్ రిలీజ్ చేయాలని గంటా నూకరాజు డిమాండ్ చేశారు.

## స్పందనలో రెండు అర్జీలు

భీమునిపట్నం, జూలై 24, ప్రభాతవార్త

భీమిలి జోన్-1, జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 02 అర్జీలు వచ్చాయని జోనల్ కమీషనర్ బి.రాము తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి-1, రెవెన్యూ విభాగం -1 అర్జీలు వచ్చాయని తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందని కమీషనర్ తెలిపారు.

## ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం



పీఎం పాలెం, జూలై 24, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు ఆదేశాల మేరకు, 7వ వార్డు కార్పొరేటర్ పిల్ల మంగమ్మ, మధురవాడ, స్వతంత్ నగర్, యూనిట్ ఇన్‌చార్జ్ నాగోతి సూర్యప్రకాష్ 312 బూత్ కన్వీనర్ శ్రీను, ఉడాకాలనీ తారకరామ నగర్‌లో పోతిన సోంపాత్రుడు యూనిట్ ఇన్‌చార్జి ఆధ్వర్యంలో 273, 275, 276, 291 ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం జరిగింది. బూత్ కన్వీనర్లు బండా రమేష్, భాస్కరరావు, దాసరి గురుమూర్తి, పులపర్తి నాగేశ్వరరావు, బిఎల్ఓలు సమక్షంలో వెరిఫికేషన్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా (టిఎన్‌టియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ, 7వ వార్డు ప్రధాన కార్యదర్శి కానూరు అచ్యుతరావు, భీమిలి నియోజకవర్గం ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి జేపీ రాజు పాల్గొన్నారు.

## సర్వసభ సమావేశంలో సమస్యలపై నిరసన వ్యక్తం



హుకుంపేట, జూలై 24, ప్రభాతవార్త

మండల సమస్యలు పరిష్కారం కానప్పుడు సర్వసభ సమావేశాలు నిర్వహించడం ఎందుకని మొట్టజోర సర్పంచ్ సిథరి సాంబ, సోకిలి కృష్ణారావులు ఆరోపించారు. సోమవారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్వసభ సమావేశంలో పలువురు సర్పంచులు సమస్యలపై నిరసన వ్యక్తం చేశారు. తమ గ్రామాలలో సిసి రోడ్లు, మంచినీటి సౌకర్యం, కరెంటు డ్రైనేజ్, తదితర సమస్యలపై సర్వసర సమావేశం జరిగినప్పుడల్లా తమ సమస్యలను అధికారులకు విన్నవిస్తున్నామని ఎళ్ళ తరబడుతున్న తమ సమస్యలు పరిష్కారం కాకుండా సర్పంచ్ పదవులు ముగుస్తాయేమోనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు మేము ఏవో చేస్తారని ఎన్నో అసలు పెట్టుకుని మమ్మల్ని ఎన్నుకుంటే వారి సమస్యలను తీర్చలేక పోతే మాకు ఈ పదవులు ఎందు కన్నారు. అధికారుల సైతం మా సమస్యలపై సీత కన్ను పెట్టడం మాకు ఎంతో బాధకరంగా ఉందని అలాంటప్పుడు అభివృద్ధి చర్చల కోసం సర్వసభ సమావేశాలు ఎందుకని ప్రశ్నించారు. చర్చ సమావేశం నిర్వహించేటప్పుడు అధికారులు కూడా దుమ్మా కొడితే ఎవరిని ప్రశ్నించాలని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పివీటీజీ పిల్లలకు సక్రమంగా విద్య అందేటట్టు అధికారులు చర్య చేపట్టాలని గతంలో మన రాష్ట్రపతి వారితో జరిగిన సమావేశాలలో పీవిటిజి పిల్లలకు ప్రత్యేక పథకాలు కల్పించాలని తెలిపారన్నారు. అలాగే పదవ తరగతి మరి ఎనిమిదవ తరగతి ఆరో తరగతిలలో, ఏకలవ్య పాఠశాలలో తమ పిల్లలకు సక్రమంగా సీట్ల అందేటట్టు చర్యలు అధికారులు చేపట్టాలని వారు కోరారు. అనంతరం ఈ కార్యక్రమం సందర్భంగా ఎంపీపీ కూడా రాజు బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అన్ని గ్రామాలకు అందే విధంగా ప్రభుత్వం చేపట్టిందని అయితే అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా జరుగుతుందో లేదో చూసే బాధ్యత అధికారుల పై ఉందన్నారు. ప్రస్తుతం మన ప్రభుత్వం నిదులిచ్చే పరిస్థితులలోలేదని, నిధులు మంజూరు అయితే తప్పక సిసి రోడ్లు మంచినీటి సౌకర్యాలు డ్రైనేజీలు చేద్దామన్నారు. అదే విధంగా గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుందా లేదా అనే వాటిపై చర్చ కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు అధికారుల సైతం సర్వసభ సమావేశాలకు దుమ్మా కొడితే ఎవరితో ఈ సమావేశాలు నిర్వహించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సర్వసభ సమావేశానికి రాని అధికారుల సైతం కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని ఆయన తెలిపారు. ఏళ్ల తరబడి పరిష్కారం కానీ సమస్యల సైతం ప్రజల వద్దకు వెళ్లి పరిష్కారం చేస్తున్న మన ప్రభుత్వం ఇంకేమైనా సమస్యలు ఉందా అంటే ఈ వేదిక పైన మాత్రమే తెలుస్తుంది అని ఆయన పేర్కొన్నారు. మండల సమస్యలు పరిష్కారానికి మనమందరం ఒకరికొకరు సహకరించుకుంటూ మన మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు ముందుకు దూసుకుపోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రేగం మత్స్యలింగం, ఎంపీడీవో వెంకట్రావు, వైస్ ఎంపిపిలు సూడుపల్లి కొండలరావు, ఒంటూబు ప్రియాంక పలువురు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాల్లోని వరద బాధితులకు నిత్యావసరాలు అందించాలి : సిపిఎం



వి.ఆర్.పురం, జూలై 24, ప్రభాతవార్త

మండల కేంద్రం రేఖపల్లిలోని పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న గోదావరి వరద బాధితులకు ప్రభుత్వం వెంటనే బియ్యం, పప్పులు, కిరోసిన్, బరకాలు లాంటి నిత్యావసరాలను పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పూనెం సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం నాయకులు పునరావాస కేంద్రాల వైపు పర్యటించారు. గుడారాల్లోని వరద బాధితు లను వారు పరామర్శించారు. దీంతో వరద బాదితులు సిపిఎం నాయకుల ఎదుట తమ గోడు వెళ్ళబోసు కున్నారు. సిపిఎం నాయకులు సత్యనారాయణ, ఆ పార్టీ మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు, మండల నాయకులు గూటాల శ్రీనివాస్ రావులు మాట్లాడారు. అధికారులు హడావిడిచేసి ముంపు గ్రామాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి, ఐదు రోజులు కావస్తున్న ఎటువంటి సౌకర్యాలు కల్పించకపోవడం విచారకరమన్నారు. దీంతో బాదితులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఈ ప్రభుత్వం వరద బాధితులకు కనీసం తిండిపెట్టే పరిస్థితిలో లేదని విమర్శించారు. పునరావాస కేంద్రాలకు తరలివచ్చి, మళ్ళీ తిరిగి ఇళ్ళకు వెళ్ళాలంటే, ఒక్కొక్క కుటుంబానికి రూ.10వేలు ఖర్చు అవుతుందన్నారు. ప్రభుత్వం తక్షణమే కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక చేయూత అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సీరపు తాతబాబు, నిర్వాసితులు పాల్గొన్నారు.

## వర్షపు నీటి ప్రాధాన్యతపై పాటల ద్వారా అవగాహన

### వర్షపు నీటిని ఒడిసి పట్టండి



అరకులోయ, జూలై 24, ప్రభాతవార్త

వర్షపు నీటి ప్రాధాన్యతపై భారత ప్రభుత్వం, విశాఖ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఎన్‌వైకే జిల్లా అధికారి జి.మహేశ్వరావు ఆదేశాల మేరకు సోమవారం అరకులోయ మండలంలో వర్షపు నీటిని ఒడిసి పట్టడంపై పాటల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా మండలంలోని లిట్టిగూడ గ్రామంలో కె.సీమాన్ బృందం పాట ద్వారా వర్షపు నీటిని ఎలా కాపాడుకోవాలో సులభంగా అర్థమయ్యేలా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ పివోలు పి నాగబాబు, వై.విజయలక్ష్మిలు మాట్లాడుతూ వర్షపు నీరు వృధా కాకుండా ఒడిసి పట్టుకోవడం అందరి బాధ్యత అని చెప్పారు. ఈ నీటి వలన ఎన్నో రకాల ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. కాగా గ్రామస్తులు మాట్లాడుతూ అవగాహన సదస్సు ద్వారా వర్షపు నీటిని ఏ విధంగా ఒడిసి పట్టుకోవాలో తెలుసుకున్నామన్నారు.

# ఇంటర్ హోటల్స్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

## శారీరక దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి క్రీడలు కీలకపాత్ర వహిస్తాయి

విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త





వాల్తేర్ రైల్వే గ్రౌండ్స్‌లో సూర్యకళ భారత్ గ్యాస్ ఏజెన్సీ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. గాలిలో బెల్లూను వదిలి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి ఎంతో అవసరం అని అన్నారు. నిరంతరం అనేక పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ వ్యాయామం తప్పనిసరి అని మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా ఏదో క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యాన్ని సంరక్షించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య కళా గ్యాస్ ఏజెన్సీ పెద్దలు శ్రీనివాస్‌రెడ్డి కార్తీక, సందీప్ రెడ్డి, ప్రశాంత్, నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ

అనకాపల్లి, జూలై 24, ప్రభాతవార్త




సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. స్పందన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించిన జిల్లా ఎస్పీ నేటి పోలీసు స్పందన కార్యక్రమానికి 37 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. సోమవారం నిర్వహించే ప్రజా సమస్యలను పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా ఎస్పీ నేరుగా ఫిర్యాదు దారులు నుంచి అర్జీలను స్వీకరించి ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని వారి సమస్యలను క్షుణంగా పరిశీలించారు. ఫిర్యాదు దారులు సమస్యలను ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో అదనపు ఎస్పీ బి విజయభాస్కర్, ఎస్‌బి ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఎస్సై చక్రధర్ పాల్గొన్నారు.

# ఇల్లపు వరలక్ష్మిని అభినందించిన కొండయ్యవలస గ్రామ పెద్దలు

అగనంపూడి, జూలై 24, ప్రభాతవార్త



జీవీఎంసీ 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి స్టాండింగ్ కమిటీ సభ్యులుగా సంవత్సరంకాలం పాటు పనిచేసే ఇటీవల జరిగిన ఎన్నికల్లో నూతన కమిటీ ఎన్నుకోవడానికి మాజీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు ఇల్లపు వరలక్ష్మికి వీడ్కోలు అభినంద కార్యక్రమం కొండయ్యవలస వలస గ్రామ పెద్దలు ఘనంగా చేసితిరి ఇల్లపు వరలక్ష్మి మాట్లాడుతూ నన్ను ఆదరించిన వార్డు పుర ప్రజలకు ధన్యవాదాలు స్టాండింగ్ కమిటీ సభ్యురాలుగా సంవత్సర కాలంలో జి 20 ద్వారా విశాఖ నగరం దేశంలో ప్రముఖ నగరాలకు ఆదర్శంగా బ్యూటిఫికేషన్ చేయడం జరిగిందని శ్మశానాల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందని చాలా పార్కుల్లో ఓపెన్ జిమ్స్ ఏర్పాటు చేశామని ప్రయాణికులకు సౌలభ్యంగా ఆర్టీసీ బస్ స్టాప్‌లో నిర్మాణం జరుగుతున్నాయని 85వార్డులో 3కోట్ల 50 లక్షల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని అన్నారు. విద్యుత్ దీపాలు కొరకు కొత్త టెండర్‌స ని పిలవడం జరిగిందని మిగిలిన అపరిష్కృత సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. స్థానికులకు టాటా హోమీ ఇచ్చారు. స్థానికులకు టాటా హోమీ బాబా క్యాన్సర్ ఆసుపత్రిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణకు చెప్పడం జరిగిందని సీఎం జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన వార్డు ప్రజలకు అందజేయడం జరుగుతుందని సచివాలయంలో ఖాళీ అయిన పోస్ట్ లో త్వరలో నోటిఫికేషన్ ఇచ్చి నూతన వారిని నియమకాలు జరుగుతాయని అన్నారు. ప్రజల సంక్షేమ ం కొరకే సచివాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని వారికి రావలసిన సంక్షేమ కార్యక్రమంలో ఏర్పాటు చేయడం జరిగిందని వారికి రావలసిన సంక్షేమ కార్యక్రమాల్లో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన సచివాలయం సిబ్బందిపై వాలంటీర్లపై చర్యలు తీసికుంటామని హెచ్చరించారు. ఏడిసి చైర్మన్ బల్లెడ్డి సత్యనారాయణ వైఎస్సార్సీపీ సీనియర్ నాయకలు, ఐఆర్సీ హెచ్ అప్పారావు మాట్లాడుతూ కొండయ్యవలస గ్రామంలో మల్టీవర్పస్ ఫంక్షన్ హాల మరిడిమాంబ ఆలయం వద్ద డ్రైనేజ్ స్థానిక సిఎస్ఆర్ పార్కులో ఓపెన్ జిమ్, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరడమైనది. కొండయ్యవలస గ్రామ సచివాలయం కన్వీనర్ పిల్లా సురేష్ సభదాక్షిత జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిల్లా కొండలరావు మరిడిమాంబ ఆలయ కమిటీ అధ్యక్షులు బలిరెడ్డి శ్రీను వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లా రవి ఈపీఎస్ కన్వీనర్ విందులు వరహాలు దాసరి సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద ఆశ్రమ వాసికి పెద్ద దినకార్యం

## పేద మహిళలకు వస్త్రదానం

జగదాంబ, జూలై 24,ప్రభాతవార్త



శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవాసంస్థ లోకొన్ని సంవత్సరాలుగా ఆశ్రయం పొందుతున్న మజ్జి కాంతమ్మ ఇటీవల మరణించిన సంగతి విదితమే. వివేకానంద సంస్థ చిన్నదినం, పెద్దదినం కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. దీనికి ముఖ్యఅతిధిగా యువనాయకులు ద్రోణంరాజు శ్రీవత్సవ మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. అనంతరం పేదమహిళలకు చీరలు పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు కాశ్మ గంగానదిలో కాంతం అస్తికలను కలిపి ఆమె ఆత్మకు శాంతిని చేకూర్చారు. వివేకానంద సంస్థ మాత్రం ఇంత ఘనంగా తహన సంస్కారాలు, కాశీ గంగానదిలో అస్తికలు కలపడం, దినాలుచేయడం, అన్నదానాలు చేయడం,వస్త్రదానాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, సంస్థ సభ్యులు పైడ్రాజు, ముత్యాలరావు, లక్ష్మణరావు ఈశ్వర్‌రావ్, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# నేడు యూని ఎక్స్పెర్ట్స్ గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్

జగదాంబ, జూలై 24, ప్రభాతవార్త



విదేశీ విద్యను అభ్యసించాలని అనుకునే వారికి యూని ఎక్స్పెర్ట్స్ సంస్థ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు. దీనికి సంబంధించి గ్లోబల్ ఎడు్యకేషన్ ఫెయిర్ 25వ తేదీన ద్వారకానగర్ ఫార్చ్యూన్‌హోటల్లో నిర్వహిస్తు న్నామని వైజాగ్ బ్రాంచ్ మేనేజర్ అనిత కొమ్మరాజు తెలిపారు. సోమవారం వైజాగ్‌లోని యూనిఎక్స్పర్ట్స్ సంస్థ కార్యాలయంలో మీడియా సమావేశం సమావేశంలో ఆమె మాట్లాడుతూ మంగళవారం ఉదయం 11 గంటల నుంచి గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫశ్రీయిర్ ప్రారంభం అవుతుందన్నారు. ఇందులో 30కి పైగా అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు యెఎస్ఎ, యుకె, కనడా, ఆస్ట్రేలియా, దుబాయ్, జెర్మనీ దేశాలు పాల్గొంటున్నాయన్నారు. ఇది విద్యార్థులకు సువర్ణావకాశంగా పేర్కొన్నారు. ఈ ఫెయిర్‌కి హాజరుకావడం ద్వారా అప్లికేషన్ ప్రోసెస్, వీసా సర్వీస్‌మాక్ ఇంటర్వ్యూ 60 శాతం స్కాలర్షిప్ పొందవచ్చని తెలిపారు. విద్యార్థులు పూర్తిచేసిన చదువు పని అనుభవాలు ప్రకారం ఆన్ స్పాట్ ప్రొఫైల్ అసెస్మెంట్ పొందుతారన్నారు. ఈ ఫెయిర్‌కి మాజరయ్యే విద్యార్థులునేరుగా విశ్వవిద్యాలయ ప్రతినిధులతో మాట్లాడవచ్చన్నారు.అలాగే హాజరైన విద్యార్థులకు లక్కీడ్రా తీసిఫ్రీఎయిర్ టికెట్ గెలుపొందే అవకాశం కల్పిస్తున్నామన్నారు. పూర్తి వివరాలకు 7785968968లో సంప్రదించవచ్చన్నాఉ. ఈ సమావేశంలో బిజినెస్‌డెవలప్మెంట్ ఆఫీసర్ రావాడ నాయుడు, శారన్, సైదా, రేఖ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రి అమర్నాథ్ ఆదేశాలు

అనకాపల్లి, జూలై 24, ప్రభాతవార్త



గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధిత అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆదేశించారు. అనకాపల్లి మండలం కొండుపాలెం చేనుల అగ్రహారం గ్రామాలలో ఎంపీపీ గొర్లె సూరిబాబు ఆధ్వర్యంలో సోమవారం జరిగిన గడప గడపకు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గడప గడపకు వెళ్లి లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను సంబంధించిన బ్రోచర్లను ఆందజేశారు. ఈ గ్రామాలలో స్థానికులు మంత్రిని కలిసి వ్యక్తిగత సమస్యలు తెలియజేసుకున్నారు. ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు కొన్ని సాంకేతిక కారణాల వల్ల అందలేదని ఒకరిద్దరు మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత అధికారులను పిలిచి వీలైనంత త్వరగా ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. మంత్రి అమర్నాథ్ అక్కడ ఉండగానే సిబ్బంది దీనికి సంబందించిన కార్యాచరణకు దిగటం గమనార్హం అలాగే ఈ గ్రామంలోని పెద్ద కాలువ పూడిక తీయించేందుకు 30వేల రూపాయలు కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. కొండుపాలెం గ్రామంలో 15లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్లను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. అలాగే 10 లక్షల రూపాయలతో నిర్మించిన కాలువలను ఆయన ప్రారంభించారు. ఇదే గ్రామంలో 13.8 లక్షల రూపాయల వ్యయంతో నాడు నేడు పథకం కింద అభివృద్ధి చేసినమండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంత్రి ప్రారంభించారు అదేవిధంగా 10.30 లక్షల రూపాయలతో నిర్మించిన 20 కిలో లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంకును కూడా మంత్రి ఈ సందర్భంగా ప్రారంబించారు.

# ఎన్టీఆర్ విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేస్తాం

## మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్

అనకాపల్లి, జూలై 24, ప్రభాతవార్త



82వ వార్డు విజయ రామరాజుపేట జంక్షన్‌లో కీర్తిశేషులు నందమూరి తారక రామారావు భారీ విగ్రహాన్ని గుర్తు తెలియని లారీ అర్ధరాత్రి సమయంలో గుద్దించి వెళ్ళిపోవడంతో విగ్రహం కింద పడి రెండు భాగాలుగా విడిపోయింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు లారీ సమాచార విషయాన్ని విచారిస్తున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్, విజయరామరాజుపేటకి వెళ్లి టీడీపీ నాయకులుతో విగ్రహాన్ని పరిశీలించి జరిగిన విషయం వారిని అడిగి తెలుసుకుని తగిన చర్యలు తీసుకుంటామని పార్టీ నాయకులకు తెలియజేశారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని 15 రోజుల్లోపు ఏర్పాట్లు చేయడానికి చర్యలు చేస్తామని జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దాడి జగన్‌పిట్ల రాజు పోలవరపు త్రినాధరావు ఆళ్ల రామచంద్రరావు అండిబోయిన శేషు బోడి వెంకటరావు, మల్ల శివన్నారాయణ పల్లా సత్య అప్పారావు, బర్నికాన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 53వ వార్డులో పర్యటించిన కెకె రాజు

విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త



ఉత్తర నియోజక వర్గం 53 వార్డు నరేంద్ర నగర్ ఏరియాలో ఇటీవల కురిసిన వర్షానికి ఎఫ్‌సిఐ ప్రహారీ గోడ కూలడంతో సమీపంలో



గల పలు వాహనాలు డామేజ్ అయినవి ఈ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు సందర్శించారు. అధికారులకు త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ ఆలీ, గుజ్జు వెంకటరెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ అమర్‌రెడ్డి హనుమంతు, నబీ సుశీల, ఝూన్సి సుజాత, భాను, సత్యవేణి బాలాజీ చిన్న తదితరులు పాల్గొన్నారు.

# 50వ వార్డులో జగనన్న సురక్ష క్యాంపు

## ప్రజల వద్దకే పరిపాలన కె కె రాజు

విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న సురక్ష క్యాంపు కార్యాలయంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 53వ వార్డు మాధవదార మాధవస్వామి కళ్యాణమండపంలో జగనన్న సురక్ష క్యాంపు జరిగింది. ఈకార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజుపాల్గొని లబ్ధిదారులకు సంబందిత సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ ఏపిడి పద్మావతి ఈఈ శ్రీనివాస్ సీనియర్ నాయకులు భరనికాన రామారావు 50వ వార్డు అధ్యక్షురాలు పప్పుల సునీత, డైరెక్టర్లు దిడ్డి రమేష్ ప్రసన్న రెడ్డి జెసిఎస్ మండల కన్వీనర్లు అమర్‌రెడ్డి సీనియర్ నాయకులు, భగాతి విజయ్, కృష్ణారావు, రాజం రాజు, ఏవిఎన్ రాజు సబ్బవరపు శ్రీను , పొన్నాడ అప్పారావు, రాము సరస రాంబాబు, సిహెచ్ శ్రీనునారాయణ స్వామి రఘు రమేష్, సోని, ఎంవి రెడ్డి టిఎన్ రెడ్డి శివరాం, వేణు, రామారావు, త్రినాథ్ సురేష్ లోవరాజు, మురళీధర చిరంజీవి, హరి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# పెహ్లే జైసీ బాత్ నహీ పాటను

# వయాకామ్ 18 భాగస్వామ్యంతో విడుదల

విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త

వయాకామ్ 18 సహాకారంతో బాలీవుడ్ మెలోడీని హిప్-హాప్ గల్లితో సమ్మిళితం చేస్తూ పూర్తి సరికొత్త జోనర్‌కు శ్రీకారం చుడుతూ చేపట్టిన మొట్టమొదటి సంగీత ప్రయోగం రాయల్‌స్టాగ్ బూమ్‌బాక్స్ సంగీతం అనేది అనిన వయస్సుల వారిలో భావోద్వేగాలను రేకెత్తిసుంది. లివింగ్ ఇట్ లార్జ్ స్ఫూర్తిని అందిపుచ్చుకొని మణిపాల్ భువనేశ్వర్ పుణే, ఇండోర్ లోని వేలాది మంది సంగీత ప్రియులను తనదైన ప్రత్యేకంగా అకట్టుకున్న రాయల్‌స్టాగ్ బూమ్‌బాక్స్ 4 ఒరిజినల్ మ్యూజిక్ వీడియోలతో బాలీవుడ్ వైబ్ హిప్ హాప్ బీట్స్ కలబోతతో రూపొందించి అద్భుతమైన బీట్స్ ప్రతిధ్వనించే కలయితో సరికొత్త పాట సంగీతం నేటి యువతను అకట్టుకుంది. ఈసందర్భంగా ర్యాపర్ డినో జేమ్స్ మాట్లాడుతూ వినూత్న సంగీత ప్రయోగంలో నేను భాగం కావడం ఎంతో సంతోషంగా ఉంది సంగీతంపై కానున్న విభిన్నమైన ఆలోచనను ఆశిస్తున్నాను అని అన్నారు. గాయిని జస్లీన రాయల్ మాట్లాడుతూ ఏదైన ప్రత్యేకమైనది సృష్టించాలనే ఆలోచన గాయినిగా బాగా ఇష్టపడతాను అని అన్నారు.

# 8వ టెరిబెర్కా ఆర్కిటిక్ ఫెస్టివల్‌కు 15 వందల మంది హాజరు

విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త

టెరిబెర్కా ఆర్కిటిక్ ఫిస్టివల్ 2023లో 15 వందల మంది అతిధులను ఆహ్వానించింది. ఇది మునుపటి సంవత్సరం కంటే 150 శాతం ఎక్కువ 16 మంది కళాకారులు, 50 మంది మాస్టర్ క్లాస్‌లు సంబందిత కార్యకలాపాలు ఏడు ప్రొఫెసనల్ గైడెడ్ ఫెస్టివల్ వాకింగ్ టూర్‌లు రెండు ట్రయిల్ రన్‌లు ఉన్నాయి. ఆర్కిటిక్ కౌన్సిల్ అధ్యక్ష పదవికి రష్యా ప్రణాళికలో భాగంగా ముర్మాన్స్క్ ఒబ్లాస్ట్‌లోని అదే పేరుగల గ్రామంలో ఈ ఉత్సవం జరిగింది. ఆర్కిటిక్ మన వర్తమానం ఇది మొత్తం గ్రహం భవిష్యత్తు ఇది బలమైన ఉత్సాహావంతులైన ఔత్సాహిక ప్రజల భూమి శక్తివంతమైన ప్రభుత్వ ప్రాజెక్టులు ఫలించే ప్రదేశం దాని సంస్కృతిని జాగ్రత్తగా పరిరక్షించే భూమి.

# ప్రజలకు చేసే మంచి వేగంగా చేయాలి

## : జిల్లా ఇన్‌చార్జి మంత్రి పీడిక రాజన్న దొర

## -పరిశ్రమల ఐటీ మంత్రి అమర్నాథ్‌తో కలిసి అనకాపల్లి అభివృద్ధిపై సమీక్ష

## -అన్ని రంగాలలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

అనకాపల్లి జూలై 24, ప్రభాతవార్త



ప్రభుత్వ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన పరిశ్రమల ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టిలతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం అభివృద్ధి పనుల తీరును క్షుణ్ణంగా సమీక్షించారు. పది మందికి మంచి జరిగే పనులను వేగంగా పూర్తి చేసినట్టయితే ప్రజలకు న్యాయం చేసినట్టు అవుతుందని చెప్పారు. ఇన్‌చార్జి మంత్రి రాజన్న దొర మాట్లాడుతూ దీర్ఘకాలంగా అపరిష్కృతంగా సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్‌తో కలిసి అవసరమైతే సంబంధిత శాఖామంత్రిని సంప్రదించాలన్నారు. ముఖ్యమంత్రి ఆశయం మేరకు ప్రతి ఒక్కరికి సత్వర న్యాయం చేయాలన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అనకాపల్లి నియోజకవర్గంలోని అనకాపల్లి కశింకోట మండలాల్లో అమలు జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. అనకాపల్లి ఎంపీపీ గొర్లె సూరిబాబు వివిధ సమస్యలను మంత్రులకు తెలియజేశారు. సంబంధిత అధికారులతో అమర్నాథ్ మాట్లాడుతూ అవసరమైతే ముఖ్యమంత్రితో మాట్లాడి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని చెప్పారు. అనకాపల్లి జిల్లా కేంద్రం అయిన దగ్గర నుంచి పారిశ్రామికంగా పరుగులు తీస్తోందన్నారు. దానికి అనుగుణంగా మౌలిక వసతులు అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ముఖ్యమంగా పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతుంది అన్నారు. అనంతరం గ్రామసచివాలయాల నిర్మాణం, గడప గడపకు ప్రభుత్వంలో వచ్చిన ఫిర్యాదులు హామీల పరిష్కారం ఇంటింటికి కొళాయి వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు నాడు నేడు పనులు ఉపాధి హామీ పనులపై అధికారులకు మంత్రులు కలెక్టర్ సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, సిపిఓ జి రామారావు, జోనల్ కమిషనర్ వెంకటరమణ, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, డిఎంహెచ్వో డా.హేమంత్, డి పి ఓ శిరీషరాణి, హౌసింగ్ పిడి రమామని, పిఆర్‌ఈఈ వీరన్న నాయుడు, డీఈవో వెంకటలక్ష్మమ్మ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉత్తర నియోజకవర్గం 53వ వార్డులో జగనన్న సురక్ష క్యాంప్

## ప్రజల వద్దకే పరిపాలన కె కె రాజు

విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 53వ వార్డు మర్రిపాలెం అంబేద్కర్ భవనంలో జగనన్న సురక్ష క్యాంపు జరిగింది. ఈకార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్‌కె కె రాజు పాల్గొని లబ్ధిదారులకు సంబందిత సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ ఆలీ 53వ వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి ఏపిడి పద్మావతి, ఈఈ శ్రీనివాస్, ఏఈ అర్చన జెసిఎస్ మండల కన్వీనర్ అమర్‌రెడ్డి, నాయకులు షేఖ్ బాబ్జి భాస్కర్ హనుమంతు నబీ సుశీల ఝూన్సి,సంపత్ ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

# పునర్వినియోగ వస్తువుల కేంద్రాలను సందర్శించిన జివిఎంసి కమిషనర్

జగదాంబ, జూలై 24,ప్రభాతవార్త



అభివృద్ధి, పర్యావరణ నియంత్రణ కోసం రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ సెంటర్‌లు ఎంతో ఉపయోగపడతాయని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. గురువారం ఆయన నగరంలోని 4వ జోన్ 31వ వార్డు పరిధిలోని ఎస్‌బిఐ కాలనీ, 6వ జోన్, 72వ వార్డుపరిధిలోని చిన్న గంట్యాడ, ఆర్కేహాస్పిటల్ వద్ద ఏర్పాటుచేసిన త్రిబుల్ ఆర్ సెంటర్లను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రెడూ్యస్, రీయూజ్, రీసైకిల్ సెంటర్‌ల ద్వారా ఎంతో ఉపయోగముందని, తక్కువ వినియోగం, పునర్వినియోగం, శుద్దిచేసి వినియోగం (త్రిబుల్ ఆర్)పై ప్రజల్లో అవగాహన కల్పించామన్నారు. అభివృద్ధి,పర్యావరణ నియంత్రణ కోసం ఎంతో ఈ సెంటర్ ఉపయోగపడాలని, వ్యర్థాల నిర్వహణకు స్థిరమైన అభివృద్ధికి బాటలువేస్తాయని కమిషనర్ పేర్కొన్నారు. 31వ వార్డులోని ఏర్పాటు చేసిన త్రిబుల్ ఆర్ సెంటర్ మహిళలకోసం ప్రత్యేకంగా ఆకర్షణీయంగా పాత వస్తువులు టైర్లను ఉపయోగించి రెస్ట్‌రూమ్, కాఫీ సెంటర్‌గా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. పదార్థాల్లో అనేక రకాల గాజు, కాగితం, మెటల్, ప్లాస్టిక్, టైర్లు, దుస్తులు, పుస్తకాలు, బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాల్ని ఈ త్రిబుల్ ఆర్ సెంటర్ ద్వారా సేకరించి తద్వారా రీసైకిల్ పిల్లలకు పనికొచ్చే ఆట వస్తువులతో పాటు వినియోగించుకోగలిగే అనేక వస్తువులు తయారుచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పర్యటనలో జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధానవైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్, జోనల్‌కమిషనర్లు శివప్రసాద్, సింహాచలం, ఎఎంఒహెచ్‌లు చుక్కా సత్యనారాయణ, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

ఎం.వి.పి.కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం-530017

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎంవిపి కాలనీ బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: (1) శ్రీ రామకృష్ణ గండి,** తండ్రి : లేటు జి. రామచంద్రుడు, **(2) శ్రీమతి గండి లక్ష్మి ,** భర్త : శ్రీ రామకృష్ణ గండి, సమీప నెం.1-1-49/2, ఎస్.నెం.165, ప్లాట్ నెం.10 భాగం, చిన్నముషిడివాడ గ్రామం, ప్రశాంతి నగర్ ఏరియా, డివిజన్ నెం.70, జోన్-6, పెందుర్తి మండలం, జివిఎంసి, విశాఖపట్నం - 530047. వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.22,60,086.40 పై** (అక్షరాల ఇరవై రెండు లక్షల అరవై వేల ఎనభై ఆరు రూపాయల నలభై పైసలు మాత్రమే) + **తేది.31-12-2022** నుండి వర్తించని వడ్డీ, ఛార్జీలు మొ॥నవి, నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.07-03-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్సు 2002 నందలి రూలు 8 ప్రకారము **తేది.21-07-2023న** దిగువ పేర్కొన్న ఆస్తి **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం **రూ.22,60,086.40 పై** (అక్షరాల ఇరవై రెండు లక్షల అరవై వేల ఎనభై ఆరు రూపాయల నలభై పైసలు మాత్రమే) + **తేది.31-12-2022** నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఖర్చులు సంభవనీయ ఖర్చులకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి యొక్క ఛార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం, జివిఎంసి, ప్రశాంతి నగర్ ఏరియా, జోన్-6, డివిజన్ నెం.70, చినముషిడివాడ గ్రామం, ప్లాట్ నెం.10, ఎస్.నెం.165, నెం.1-1-R9/2 వద్ద 144.40 ల పడమర భాగంలో 1552.56 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో వాటా 288.88 చ॥గ॥ల విస్తీర్ణం గల ఇంటి యావత్తు ఆస్తి (1) శ్రీమతి గండి లక్ష్మి, భర్త : గండి రామకృష్ణ మరియు (2) గండి రామకృష్ణ, తండ్రి : గండి రామచంద్రుడు గార్ల పేరున కలదు. **హద్దులు: తూర్పు** : ఇతరుల ఆస్తి, **దక్షిణం** : 40 అ॥ల రోడ్డు, **పడమర** : ప్లాట్ నెం.9, **ఉత్తరం** : 20 అ॥ల రోడ్డు.

తేది: 21-07-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా



వార్త

**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

పెందుర్తి, గాజువాక, సబ్బవరం, అనకాపల్లి రూరల్, దేవరాపల్లి, కోటపాడు, బుచ్చియ్యపేట

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 26-07-2023 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్‌ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ : 8500297996

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దృష్టికి మన్యం సమస్యలు

### బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు



పాడేరు, జూలై24, ప్రభాతవార్త

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దృష్టికి మన్యం సమస్యలు తీసుకెళ్లినట్లు బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో గిరిజన మోర్చా జాతీయ నాయకులతో కలిసి అయన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్యంలో నెలకొన్న పలు సమస్యలతో పాటు, జిఓ నెం.3 పునరుద్దరణ, పిసా చట్టం పటిష్టంగా అమలు చెయ్యాలని కోరామన్నారు. అలాగే పోలవరం ముంపు మండలాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. అలాగే బోయ, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన ప్రజలు తీవ్రంగా నష్ట పోతారని ఆమెకు వివరించారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను సైతం రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించటంతో గిరిజన ప్రాంతంలో మౌళిక సదుపాయల కల్పన లో జాప్యం కలుగుతుందని, అలాగే పంచాయితీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 14,15వ ఆర్థిక సంఘం నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించటం మూలాన గిరిజన గ్రామాల్లో సమస్యలు రాజ్య మేలుతున్నాయని ఆమెకు రాష్ట్ర ప్రభుత్వంపై ఫిర్యాదు చేశారు. గిరిజన ప్రాంతంలో పర్యటన చెయ్యాలని ఆమెను కోరామన్నారు. ఈ సమస్యలు విన్న రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము సానుకూలంగా స్పందించారాని అన్నారు. పివీటీజి గ్రామాల్లో సమస్యలు తెలుసుకునేం దుకు ఇప్పటికే పలు దపాలుగా కేంద్ర అధికార బృందాలను అల్లూరి జిల్లాలోని పలు పివీటీజి గిరిజన గ్రామాలకు పంపించామని ఆమె తెలిపారన్నారు. వీలైనంత మేరకు గిరిజన ప్రాంతంలో పర్యటన కొరకు ప్రయత్నం చేస్తామని ఆమె హామీ ఇచ్చారాని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు వీవీవీ సత్యనారాయణ రెడ్డి, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి వంతల రామ్ చందర్ పాల్గొన్నారు.

## నేడు రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్

పాడేరు, జూలై 24, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో విద్య రంగ సమస్యలు పరిష్కారం చేయలని ఏఐఎస్ఎఫ్, టిఎన్ఎస్ఎఫ్, జిఎస్‌యు ఆధ్వర్యంలో బంద్ ప్రకటిస్తూ సహకరించాలని ప్రిన్సిపాల్స్ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కె.రాజశేఖర్ టిఎన్ఎస్ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు తామర్ల సత్యనారయణ, జిఎస్‌యు నాయకులు నాని విలేకరులతో మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికై రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్, టిఎన్ఎస్ఎఫ్, జిఎస్‌యు ఆధ్వర్యంలో ఈ నెల 25న బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న గిరిజన, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు నాణ్యమైన భోజనం లేక, సరైన మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని అనేక రూపాలలో ఆందోళన నిర్వహించిన ఈ ప్రభుత్వానికి చలనం లేదని వాపోయారు. అధికారంలోకి రాక ముందు జగన్మోహన్ రెడ్డి అనేక హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన తర్వాత విద్యార్థుల్ని మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేద ఇంటర్మీడియట్ విద్యార్థులకు గతంలో ప్రభుత్వం ఉచితంగా పాఠ్య, నోట్ పుస్తకాలు మెటీరియల్ ఇచ్చేవారన్నారు. కానీ ఈ విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. డిగ్రీలో విద్యా విధానంలో ప్రవేశపెడుతున్న మేజర్, మైనర్ సబ్జెక్ట్ విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు చదువు చెప్పటానికి గురువులు లేరన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 53వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెం:77 వలన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేద పీజీ విద్యార్థులు చదువుకోలేకపోతున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. నూతన జాతీయ విద్యా విధానం వలన రాష్ట్రంలో వేల సంఖ్యలో స్కూల్స్ మూతపడ్డాయని 3,4,5 తరగతుల విలీనం వలన విద్యార్థులకు విద్య దూరమవుతుందన్నారు. విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, నాన్ టీచింగ్ పోస్టులను కూడా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈ నెల 25న తేదీన జరుగుతున్న బంద్‌కు ప్రైవేట్ విద్యా సంస్థ యాజమాన్యాలు, తల్లిదండ్రులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నాగరాజు, రాజశేఖర్ ఆజాద్, అనిల్, దేవదాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతోనే జగనన్న సురక్ష విజయవంతం

### సకాలంలో ధృవపత్రాలు తీసుకోవడం ద్వారా పథకాల లబ్ది : జేసి శివ శ్రీనివాసు

పాడేరు, జూలై 24, ప్రభాతవార్త



వాలంటీర్లు ఇంటింటి సర్వే చేస్తూ ప్రజలకు అవసరమైన ధృవపత్రాలకోసం అవసరమైన డాక్యుమెంట్లు పొంది సచివాలయ సిబ్బందికి అందించటం, సచివాలయ సిబ్బంది అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ ధృవపత్రాలు జారీకి సహకరించటం, ప్రజలు అవగాహనతో సహకరించటం తదితర కారణాలవల్ల అందరి సహకారంతో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా జరుగుతోందని సంయుక్త కలెక్టర్ జె.శివ శ్రీనివాసు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సొలభం-2 (గొందిపాడు), బొయితిలి సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. సొలభం-2 సచివాలయ పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేసీ మాట్లాడుతూ, అవసరమైన ధృవపత్రాలు పొందడం ద్వారా అర్హత కలిగిన పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని, పథకాల లబ్ధిని పొందాలని సూచించారు. లబ్ధిదారులకు అవసరమైన ధృవపత్రాలు గురించి వాలంటీర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అటవీభూముల ప్రస్తుత రీసర్వే జరుగుతున్నందున రిసర్వే వరకు ఆగకుండా అవసరమైన వారు మ్యుటేషన్ చేయించుకోవాలని జేసి సూచించారు. ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు మాట్లాడుతూ, జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజా మన్ననలు పొందుతూ విజయవంతంగా జరుగుతోందని పేర్కొన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా ధృవపత్రాలు జారీ చేయటం జరుగుతోందని వివరించారు. కనివిని ఎరుగని రీతిలో సమస్యలు పరిష్కరించి లబ్ధిని అందించటంలో వాలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ పని చేస్తున్నాయన్నారు. సొలభం-2 (గొందివానిపాలెం)లో 537, బొయితిలి లో 1119 ధృవపత్రాలు జారీ చేయటం జరిగిందని, అందుబాటులో ఉన్నవారికి పంపిణీ చేసామని, మిగిలిన వారికి వాలంటీర్ల ద్వారా ఇంటింటికి పంపిణీ చేయటం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి డిఐఈఓ పి.గోవింద రాజులు, తహశీల్దార్ అప్పలస్వామి, ఎంపిడిఓ చంద్రశేఖర్, సర్పంచ్లు హనుమంత రావు, మాలమ్మ, ఎంపిటిసిలు చిన్నారావు, మాజీ ఎంపిపి బుజ్జి, పిఏసిఎస్ చైర్మన్ నాయుడు, సూరిబాబు, రత్నకుమారి, ఇతర పంచాయితీల సర్పంచ్ కె.రాంబాబు, కొండబాబు, వైస్ ఎంపిపి సత్యనారాయణ, ఎంపిటిసిలు, సన్యాసి దొర, జేఏసీఎస్ ఇన్‌ఛార్జ్ లెంకల కళ్యాణ్, ఐసిడిఎస్, వెలుగు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



యలమంచిలి, జూలై 24, ప్రభాతవార్త

యలమంచిలి మండలం కొకిరపల్లి హైవే జంక్షన్ దగ్గరలో కారు షెడ్డు వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్టు అక్కడ ఉన్న వారు ఇచ్చిన సమాచారం మేరకు రూరల్ ఎస్సై సన్నిబాబు కేసు నమోదు చేశారు. మృతుని పేరు వివరాలు తెలియలేదని కారు షెడ్ ఓనర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుగుతుందని మృతదేహం అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరచడమైందని తెలిపారు. మృతుని కుడి చేతి మీద వి.శ్రీనివాసరావు అని పచ్చబొట్టు ఉన్నదని మృతుని సమాచారం తెలిసినవారు యలమంచిలి రూరల్ ఎస్సై సన్నిబాబును సంప్రదించాలని తెలిపారు.



## జలంపల్లిలో జగనన్న సురక్ష

మాడుగుల, జూలై 24, ప్రభాతవార్త

మాడుగుల మండలం జాలంపల్లి గ్రామంలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దార మల్లేశ్వరి చిన్ని అధ్యక్షతన జరిగిన తహశీల్దార్ పీవీ రత్నం పలు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో సుమారు 780 మందికి వివిధ రకాల సురక్ష పత్రాలను అందజేసి సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేష్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## భూములు ఆన్లైన్ చేయాలంటూ గిరిజనుల ఆందోళన

మాడుగుల, జూలై 24, ప్రభాతవార్త



మాడుగుల మండలం ఉరలోవ కొండచుట్టూ గతంలో పట్టాలు ఇచ్చిన వారిఅందరికీ ఆన్లైన్ చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద దళితులు, గిరిజనులు, పేదలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు కె.గోవిందరావు, మండల నాయకులు ఇ.నరసింహమూర్తి, కె.భవాని మాట్లాడుతూ పది సంవత్సరాలు క్రితం రావికమతం మండలం కోమిరి మాడుగుల మండలం వమ్మలి, జగన్నాధపురం గ్రామాల్లో ఐదువందలు మందికి తప్పులు సర్వే నెంబర్లు ఇచ్చి పాస్ పుస్తకాలు అందించారన్నారు. అయితే ఈపది సంవత్సరాల నుండి పేదలు తహశీల్దార్ కార్యాలయం చుట్టు తిరుగుతున్న ఎంతో మంది తహశీల్దార్లు మారిన పేదలు భూములకు ఇచ్చిన సర్వే నెంబర్లు సరి చేసి ఆన్లైన్ చేయడం లేదని వాపోయారు. ఈ నేపధ్యంలో తప్పనిసరి పరిస్థితుల్లో వందలాది మంది పేదలు తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టడం జరిగిందన్నారు. చేయడం జరుగుతుందని తెలిపారు. వర్షం రావడంతో తహశీల్దార్ కార్యాలయంలో కూర్చోని నిరసన తెలియజేస్తున్నారు. ఈ సమస్యపై స్పష్టమైన హామీ ఇవ్వాలంటూ వారు అధికారులను కోరుతున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

## ఈ క్రాప్ నమోదుకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం



యలమంచిలి, జూలై 24, ప్రభాతవార్త

యలమంచిలి సబ్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులకు ఈ క్రాప్ నమోదుకి సంబంధించి ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం యలమంచిలి సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్.రవి ప్రకాష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ డివిజన్లలో పనిచేస్తున్న విఏఏ,. వీహెచ్ఏలు ప్రతి ఆర్.బి.కె పరిధిలో ఉన్న రైతు పంటలను ఈ కర్షక్ యాప్ నమోదు చెయ్యాలని సూచించారు. ఈ కర్షక్ యాప్‌లో ఏవిధంగా నమ్మేదు చెయ్యాలి టీవీ ద్వారా డెమో క్లాస్ నిర్వహించారు. విఏఏ వీహెచ్ఏలు అడిగిన వివిధ ప్రశ్నలకు ఏడిఏ సమాధానం చెప్పారు. ఈ కర్షక్ యాప్‌లో పంటలు నమోదు చెయ్యడం వలన ఉపయోగాలు వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం కోసం ఉపయోగపడుతుంది. బ్యాంకు నందు పంటలలోను తీసుకోవడానికి ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు పంట నష్టం పరిహారం పొందడానికి ప్రభుత్వం నిర్దేశించిన ధాన్యం కొనుగోలుకు రైతు అమ్మకాలు చెయ్యడానికి ఉపయోగపడుతుంది. అందువలన ప్రతి రైతు ఈ పంట యాప్‌లో వారు పండించే పంటలను రైతు భరోసా కేంద్రాల్లో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహయకులను సంప్రదించి నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు మోహన్ రావు, సుమంత, సౌజన్య, శంకర్ గోవిందు విఏఏ, విహెచ్ఏలు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి బూడి

మాడుగుల, జూలై 24, ప్రభాతవార్త

అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బూడి ముత్యాలనాయుడు చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన మాడుగుల మండలం ఎల్.పొన్నవోలు సచివాలయం పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో గల ఆరు గ్రామాలలో గడప గడపకు పర్యటించే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఈ నాలుగేళ్ల కాలంలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా లభించిన సాయాన్ని వివరించారు. అలాగే ఎల్.పొన్నవొలు సచివాలయం పరిధిలో ఆరు గ్రామాలలో జలజీవన్ మిషన్ ద్వారా 1.25 కోట్లతో నిర్మించిన ఇంటింటి కుళాయిలునీ మంత్రి ముత్యాలనాయుడు ప్రారంభించారు. అనంతరం సచివాలయం పరిధిలో ఆరు గ్రామాలకు 113 జగనన్న గృహాలు చేస్తున్నట్టు ప్రకటించారు. గ్రామంలో 40లక్షలతో నిర్మించిన సచివాలయం భవనాన్ని ఆయన ప్రారంభిం చారు. గ్రామంలో నాడునేడులో భాగంగా 16లక్షలతో నిర్మించిన పాఠశాల పునర్నిర్మాణం పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అంగన్వాడి కేంద్రాన్ని పాఠశాలను సందర్శించి అక్కడ అమలు జరుగు తున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు మంత్రి ముత్యాల నాయుడుకు గ్రామ స్తులు వివిధ రకాల కోలాటాలు డాన్సులతో స్వాగతం పలికారు. జడ్పిటిసి కె రమణమ్మ, మండల ఉపాధ్యక్షుడు టీవీ రాజారాం, సచివాలయం కన్వీనర్ బి శ్రీనివాసరావు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎస్ రమేష్, గ్రామ సర్పంచ్‌తో పాటు పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన దేశం పార్టీ కుటుంబాలు

మాడుగుల, జూలై 24, ప్రభాతవార్త



మాడుగుల మండలం ఎల్.పొన్నవోలు పంచాయితీలో తెలుగుదేశం పార్టీకి చెందిన 16 కుటుంబాలు సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు సమక్షంలో వైసీపీలో చేరారు. వీరు మాడుగుల మండలం ఎల్.పొన్నవొలు సచివాలయం పరిధి గదబవీధి గ్రామానికి చెందినవారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి అభినందిస్తూ, పార్టీ అభివృద్ధికి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు టీవీ రాజారావు, జడ్పిటిసి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మూగ చెవిటి విద్యార్థులకు యంత్రాలు పంపిణీ



మాడుగుల, జూలై 24, ప్రభాతవార్త

మాడుగుల మండలం ఎల్.పొన్నవొలు గ్రామానికి చెందిన ఇద్దరు మూగ చెవిటి విద్యార్థులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఒక లక్ష పనెండు వేల రూపాయల సొంత నిధులతో చెవిటి యంత్రాలను అందచేశారు. గడపగడపకు కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి తిరుగుతున్న సమయంలో ఈ విద్యార్థిలకు పరికరాలు అందజేసి ప్రోత్సహించారు.

## సురక్ష కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోండి : విప్ ధర్మశ్రీ

చోడవరం, జూలై 24, ప్రభాతవార్త



వాడవాడలో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ విజ్ఞప్తి చేశారు. సురక్ష కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన చోడవరం మండలం గజపతి నగరం, రావికమైన మండలం మరుపాక గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ధృవపత్రాలు అందజేశారు. దీనిలో భాగంగా గజపతినగరంలో 669, మరుపాక లో 497 దరఖాస్తులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఒక ధృవపత్రం పొందాలంటే ఎన్నో వ్యయ ప్రయాసలకు గురికావాల్సి వచ్చేదని కానీ నేడు ముఖ్యమంత్రి జగనన్న త్వరలో ఎటువంటి ఖర్చు శ్రమ లేకుండా అడిగిన వెంటనే ఇంటి వద్దకే ధృవపత్రాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి దేననీ అన్నారు. మరి అలాంటి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పొందాలన్న స్వచ్ఛమైన పాలన అందాలన్నా జగనన్న ముఖ్యమంత్రి కావాలని అందుకు మీరందరూ ఆశీస్సులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ముక్క మహాలక్ష్మి నాయుడు, ఏడువాక సత్యారావు స్థానిక సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

## రెండు నెలల్లో సమస్య పరిష్కారం చేస్తాం



మాడుగుల, జూలై 24, ప్రభాతవార్త

ఉర్లోవకొండలో సాగులో ఉన్న రైతుల సమస్య రెండు నెలల్లో పరిష్కారం చేస్తామని స్థానిక తహశీల్దార్ పీవీ రత్నం చెప్పారు. త్వరలో సాగు రైతులకు పట్టాలు ఇచ్చినప్పటికీ ఆన్లైన్ చేయలేదని వెంటనే ఆన్లైన్ చేయాలని బాధిత రైతులు సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సాయంత్రం తహశీల్దార్ కార్యాలయానికి చేరుకోవడంతో తమ సమస్యను వివరించారు. దీంతో స్పందించిన తహశీల్దార్ రెండు నెలల్లో ఆన్లైన్ ప్రక్రియ పూర్తి పరిష్కారం చేస్తామని చెప్పడంతో సంతృప్తి చెందిన రైతులు ఆందోళన విరమించి తహశీల్దార్‌కు ధన్యవాదాలు తెలిపారు. సిపిఎం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

## జన సైనికుడి కుటుంబానికి అండగా...



మాడుగుల, జూలై 24, ప్రభాతవార్త

మాడుగుల నియోజవర్గం చీడికాడ మండలం చుక్కపల్లి గ్రామంలో ఇటీవల గుండుపోటుతో మరణించిన క్రియాశీలక జన సైనికుడి కుటుంబానికి మాడుగుల నియోజవర్గంలో ఉన్న తోటి జనసైనికులు అందరూ కలిసి రూ.45 వేల ఆర్థిక సాయాన్ని వారి కుటుంబ సభ్యులకి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా జనసైనికులు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నట్లయితే సహజ మరణం పొందిన సరే నియోజవర్గంలో ఉన్న జనసైనికులు అందరూ కలిసి తలో చేయి వేసి వారి కుటుంబానికి అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మజ్జి కృష్ణ, ముర్రు ఈశ్వర్, రాయపరెడ్డి కృష్ణ, జివి మూర్తి, గట్టా రామారావు, గుమ్మడి సంతోష్, కుంచె అంజిబాబు, సుంకర అప్పారావుతో పాటు చీడికాడ మండల చుక్కపల్లి గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

## ఆగస్టు 4 నుంచి నేషనల్ యోగా పోటీలు : రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు సతీష్

నక్కపల్లి, జూలై 24, ప్రభాతవార్త



ఆగస్టు 4 నుంచి 6వ తేదీ వరకూ బీకేఎస్ అయ్యంగార్ మెమోరియల్ నేషనల్ లెవల్ ఓపెన్ యోగా ఛాంపియన్షిప్ పోటీలు జరుగుతాయని ఏపీ స్టేట్ యోగా అసోసియేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు పుల్లేటి సతీశ్ చెప్పారు. సోమవారం ఆయన నక్కపల్లిలో స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. ఆన్‌లైన్‌లో నిర్వహించే ఈ పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, పోటీల్లో గెలుపొందిన వారికి ప్రశంసాపత్రాలు, మెడల్స్ బహూకరిస్తామని చెప్పారు. 8సం.ల నుంచి 20సం.ల వయ స్సున్న బాల, బాలికలు, 20 సం.ల నుంచి 60సం.ల వయస్సున్న వారంతా ఈ పోటీల్లో పాల్గొన వచ్చునని చెప్పారు. యోగా చేయడం వల్ల పూర్తి ఆరోగ్యంగా ఉంటారని, అనేక దీర్ఘకాలిక రోగాలను తరిమే శక్తి యోగా, ప్రాణాయామం వంటి వాటికి వున్నాయని చెప్పారు. భవిష్యత్లో గ్రామీణ స్థాయిలో ఈ యోగా సనాలకు మరింత ఆదరణ పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో చురుకుతం, ఏకాగ్రత యోగాసనాల వల్ల కలుగుతాయని చెప్పారు. యోగా అనేది మన దేశ వారసత్వసంపదని సతీశ్ అన్నారు. ఆయన వెంట యోగా ఆయుష్ యోగా టీచర్ దవరసింగి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా రక్షణకై జగనన్న సురక్ష : ఎమ్మెల్యే గొల్ల బాబురావు




ఎస్.రాయవరం, జూలై 24, ప్రభాతవార్త

ప్రజల రక్షణకొరకు రూపొందించిన అమూల్యమైన పథకమే జగనన్న సురక్ష పథకమని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు అన్నారు. సోమవారం మండలంలోని వొమ్మవరం, పెద గుమ్ములూరు గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి కూడా సంక్షేమ పథకాలు అందని వారికి పథకాలు అందేలా చేయడమే ఈ పథకం ముఖ్యోద్దేశమని ఈ పథకం అమలు కోసం మండలంలో రెండు జగనన్న కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతీ ఒక్కరికి పత్రాలు అందేలా చర్యలు తీసుకున్నామని ఈ కార్యక్రమంలో సుమారు 11 రకాల సేవలకు సంబంధించిన పత్రాలను ప్రజలకు చేరువ చేసేలా ప్రణాళికలు రూపొందించి అందచేస్తున్నామని, ఈ జగనన్న సురక్ష కార్యక్రమం లో స్థానిక అధికారులతో పాటుగా జెడ్పిటిసిలు, ఎంపిపి, ఎంపిటిసిలు, మండల కన్వీనర్లు, సర్పంచులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారదులు, ఇతర సిబ్బంది ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నారని, ఇవే పత్రాలను ఒకప్పుడు పొందాలంటే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగేవారని కానీ గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యద్భుత ఆలోచనకు ప్రతి రూపమే ఈ జగనన్న సురక్ష అని, గ్రామస్తులకు కావాల్సిన ధృవపత్రాలన్నీ సచివాలయ కార్యాలయంలో పొందవచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ్ కుమార్, ఎంపిడివో రామచంద్రమూర్తి, ఈవోఆర్డీ సత్యనారాయణ, జెడ్పిటిసి కాకర దేవి, ఎంపిపి కోన లోవలక్ష్మి, కొణతాల శ్రీనివాస్, పెదగుమ్ములూరు ఎంపిటిసి వెంకటలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, శ్రీపతిరాజు, మాజీ జడ్పీటీసీ నీలేంద్రరావు, సచివాలయం కన్వీనర్ వెలగా శ్రీనివాసరావు, చింతలపాటి మణిరాజు, యేజర్ల సీతారామరాజు, పులగల తలుపులు, పలు గ్రామాల సర్పంచులు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేర్వేరు ఘటనల్లో ఇద్దరు ఆత్మహత్య

ఎస్.రాయవరం, జూలై 24, ప్రభాతవార్త



ఎస్.రాయవరం మండలంలో వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతిచెందారు. వివరాల్లోకి వెళ్తే కొత్త పోలవరం గ్రామానికి చెందిన బత్తిన సత్యవతి అనే మహిళ సోమవారం ఉదయం 7గం.ల సమయంలో ఉరివేసు కుని ఆత్మహత్య చేసుకుంది. మూడు నెలల క్రితం మృతురాలి కుమార్తె దుర్గ కుటుంబ సమస్యలవల్ల చనిపోవడంతో అప్పటినుండి కుమార్తెపై బెంగ పెట్టుకుని ఎవరితో సరిగా మాట్లాడకుండా, భోజనం చేయకుండా ముభావంగా ఉండేదని ఎన్నిసార్లు నచ్చచెప్పినా కూతురిపై బెంగ పెట్టుకుని బాధపడుతూ ఉండేదని ఈ క్రమంలో సోమవారం ఉదయం తన ఇంట్లో గల సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నదని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించారు. మరొక ఘటనలో గుడివాడ పంచాయితీ లక్ష్మీపతిరాజు పేట గ్రామానికి చెందిన ఒమ్మి బాలరాజు అనే యువకుడు చెట్టుకి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తల్లి తెలిపిన వివరాలు ప్రకారం మృతుడు అవంతి హేచరీలో పనిచేస్తున్నాడని ఆదివారం తన 10వ తరగతి విద్యార్థులతో గెట్ టు గెదర్ కార్యక్రమంలో పాల్గొని నవ్వుతూ ఇంటికి వచ్చిన తన కుమారుడు తన స్నేహితుడు ఇంటివద్ద పడుకుంటానని వెళ్లాడని, సోమవారం ఉదయం తన కుమారుడికి ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో తనకోసం వెతుకుతూ వస్తుండగా ఇంటి పక్కన గల మామిడి తోటలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని పోరిగింటి వాక్కు చెప్పడంతో వెళ్లి చూడగా చెట్టుకు వేలాడి ఉన్నాడని, తన కుమారునికి ఎవరితో ఎటువంటి తగాదాలు లేవని తెలిపింది. కేసు నమోదు చేసిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## మాట తప్పే వాడిని కాదు.. మత్స్యకారులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు

నక్కపల్లి, జూలై 24, ప్రభాతవార్త



ఎవరు ఎన్ని చేసినా అప్పుడు ఇప్పుడు ఒకే విధంగా నడుస్తానే తప్ప మాట తప్పని వాడిని కాదని, ఏదైతే ఫిష్ ల్యాండింగ్ సెంటర్ రాజయ్యపేటలో ఏర్పాటు చేస్తానని చెప్పానో నూటికి నూరు శాతం జరిగి తీరుతుందని శాసన సభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే గొల్ల బాబురావును జడ్పిటిసి గోసలకాసులమ్మ, మత్స్యకార నాయకుడు ఎరుపల్లి నగేష్ లతోపాటు పలువురు మత్స్యకార నాయకులు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ విషయమై జరుగుతున్న పరిణామాలు మత్స్యకారుల్లో ఏర్పడిన నిరాశపై ఆయనకు వివరించారు. స్పందించిన ఆయన జిల్లా అధికారులు వస్తున్నారు.. చూస్తు న్నారు. మీకు అనవసరం అని ఎట్టి పరిస్థితిలో రాజయ్యపేట రెవెన్యూ పరిధిలోని ఈ ఫిష్ ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తానని అవసరమైతే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతానని మత్స్యకారుల హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్‌ను జడ్పిటిసి గోసల కాసులమ్మ మత్స్య కార నాయకుడు ఎరుపల్లి నగేష్ లతో కలిసి ఈ ఫిష్ ల్యాండింగ్ సెంటర్ విషయమై మాట్లాడారు. ఎమ్మెల్యేతో పాటు మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, మైలపల్లి సూరిబాబు, పిక్కి కాశి, చేపల సోమేశ, ముడి సోమేశు, మైలుపల్లి మహేష్, బొంది నూకరాజు, పిక్కి పైడితల్లి తదితరులు ఉన్నారు.

## సీఐ అప్పన్న బాబును కలిసిన టిడిపి నాయకులు...

నక్కపల్లి, జూలై 24, ప్రభాతవార్త

నక్కపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన అప్పన్న బాబును మర్యాద పూర్వకంగా మండలంలోని వేంపాడుకు చెందిన టిడిపి నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఆయనను కలసిన వారిలో వేంపాడు ఎంపీటీసీ కుంచే మధు, ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, తెలుగుదేశం పార్టీ, అధ్యక్షులు కమ్మేళ శివరామకృష్ణన్ రాజు, ఉపాధ్యక్షుడు పల్లా రాంబాబు, గ్రామ యువత ధారబాల నరసింహమూర్తి(బుజ్జి), పల్లా నాగరాజు, పిట్టా నాగేశ్వరరావు, ఇసరపు పాపారావు, కమిడి వెంకట రమణ(శ్రీను), గుడాల దావీదు తదితరులు ఉన్నారు.

## జగనన్నను ఆశీర్వదించండి : ఎమ్మెల్యే గొల్ల బాబురావు



నక్కపల్లి, జూలై 24, ప్రభాతవార్త

ప్రతిష్టాత్మంగా జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాజయ్యపేట సచివాలయం పరిధిలో శుక్రవారం ఎండిఓ శ్రీనివాసరావు ఏవో దెందుకూరు సీతారామరాజు, ఆధ్వర్యం లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల కోసం సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి గుమ్మం వద్దకే సేవలందిస్తున్నారని అటువంటి సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ఇంత అద్భుతంగా దేశంలో ఎవరు ఊహించినట్లు ఉత్తమమైన పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ అన్నను ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఉచితంగా మీ ఇంటి వద్దకే ఈ సురక్ష ద్వారా మీ కుటుంబ సభ్యులకు అవసరమైన ధృవపత్రాలను అందజేస్తున్న వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది మన జగనన్న మాత్రమేనని అన్నారు. నక్కపల్లి మండలం ఒక్కటిలోనే సుమారు 22,000 దరఖాస్తులు వచ్చాయని, వాటన్నిటిని ఆధారం చేసుకుని అవసరమైన ధృవపత్రాలను అందజేయగలిగామని దీనిని బట్టి ఈ కార్యక్రమం ఎంత ఉపయోగపడిందో మీరే చెప్పాలని అన్నారు. మత్స్యకారులకు ఈ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటాదని అన్నారు. అనంతరం జగనన్న సురక్ష ద్వారా దరఖాస్తు చేసుకున్న ధృవపత్రాల లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దెందుకూరి సీతారామరాజు, కార్యదర్శి పీవీపీ రాజశేఖర్‌లు కలసి జగనన్న సురక్ష ప్రాముఖ్యతను వివరించారు. కార్యదర్శిల ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షరాలు ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మలు కలసి మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు కార్యాలయం చుట్టూ తిరగకుండా ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అన్ని రకాల ధృవపత్రాలను ఉచితంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించడం ఎంతో గొప్ప కార్యక్రమం అన్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, సర్పంచ్ పిక్క అప్పల నరస ఎంపీటీసీ సత్తిబాబు, మత్స్యకార నాయకులు ఎరుపల్లి నగేష్, పిక్కి పైడితల్లి, ఎజ్జల అప్పలరాజు పలువురు మండల స్థాయి అధికారులు కృష్ణ, రాజు, నరేష్ సచివాల సిబ్బంది ఉన్నారు.

## అమలాపురం పాఠశాల ఉపాధ్యాయుడు సస్పెన్షన్

నక్కపల్లి, జూలై 24, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం అమలాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జీటీగా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు అప్పలనాయుడును సస్పెండ్ చేస్తూ డీఈవో వెంకటలక్ష్మమ్మ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయాన్ని ఎంఈవో కె.నరేష్ స్థానిక విలేఖర్లకు తెలిపారు. శనివారం విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్ అమలాపురం పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సమయంలో ఆరో తరగతి గదిలోకి వెళ్లిన ఆయన విద్యార్థుల నోటుబుక్స్ పరిశీలించారు. పలు ప్రశ్నలకు విద్యార్థులు తప్పుడు ఎ సమాధానాలు రాసినప్పటికీ అవి కరెక్ట్ రాసినట్టు టిక్ పెట్టడాన్ని ప్రవీణ్ ప్రకాశ్ గుర్తించారు. దీంతో ఎస్టీటీ ఉపాధ్యాయుడు అప్పలనాయుడిపైన, విద్యాశాఖాధికారులపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల రోజుల్లో పరిస్థితిని చక్కదిద్దాలని డీఈవోను ఆదేశించారు. దీంతో సోమవారం ఉపాధ్యాయుడు అప్పలనాయుడిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా విద్యాశాఖలో ఈ సస్పెన్షన్ వ్యవహారం కలకలం రేపుతోంది.

# పోలవరం తొలిదశ పూర్తికి 12,911 కోట్లు

7వ పేజీ తరువాయి

తీసుకున్న నిర్ణయాన్ని సవరిస్తూ కేంద్ర మంత్రివర్గం తాజా ప్రతిపాదనలను ఆమోదించాల్సి ఉందని మంత్రి వివరించారు. పోలవరం తొలిదశ నిర్మాణంలో మిగిలిన పనులు పూర్తి చేయడానికి సవరించిన అంచనాల ప్రకారం 17,144 కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత జూన్ 5న తమకు ప్రతిపాదనలు సమర్పించిందని మంత్రి తెలిపారు. వీటిని త్వరితగతిన పరిశీలించి ప్రభుత్వ ఆమోదం పొందేందుకు తగిన చర్యలు తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ ప్రక్రియ నిర్దిష్ట కాలపరిమితిలోగా పూర్తి చేయాలని కోరడం సబబు కాదని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ సవరించిన అంచనా వ్యయంకు సంబంధించి మార్చి 15, 2022న రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలు ప్రాతిపదికన తక్షణం 10వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి జూలై 15,2022న రాసిన లేఖను కూడా ఆర్థిక శాఖ వ్యయ విభాగం పరిగనలోకి తీసుకున్న పిమ్మటే మొత్తం 12, 911 కోట్ల రూపాయల నిధుల విడుదలకు ఆమోదం తెలిపిందని మంత్రి పేర్కొన్నారు.

**విజయవాడ, తిరుపతి ఎయిర్ పోర్టుల్లో కార్గో ఆపరేషన్స్ నిలిపివేత**

విజయవాడ తిరుపతి విమానాశ్రయాల్లో డొమెస్టిక్ ఎయిర్ కార్గో కార్యకలాపాలను నిలిపివేసినట్టు పౌరవిమానయాన శాఖ సహాయ మంత్రి వికె సింగ్ స్పష్టం చేశారు. రాజ్యసభలో సోమవారం విజయసాయిరెడ్డి ప్రశ్నకు ఆయన రాతపూర్వకంగా జవాబు ఇస్తూ తిరుపతి ఎయిర్‌పోర్ట్‌లో ఎయిర్ కార్గో రెగ్యులేటెడ్ ఏజెంట్ అభ్యర్ధన మేరకు అవుట్‌బౌండ్ డొమెస్టిక్ ఎయిర్ కార్గో కార్యకలాపాలను నిలిపివేసినట్లు చెప్పారు. అన్ని ఎయిర్‌పోర్టులలో కామన్ యూజర్ డొమెస్టిక్ ఎయిర్ కార్గో టెరి మ్నల్ (సీయూడిసీటీ) కార్యకలాపాలను నిలిపివేయాలని బ్యూరో ఆఫ్‌సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బీసీఏఎస్) తీసుకున్న నిర్ణయం కారణంగా విజయవాడ విమానాశ్రమంలో సైతం డొమెస్టిక్ ఎయిర్ కార్గో కార్యకలాపాలను నిలిపివేసినట్టు మంత్రి వివరించారు. విశాఖ విమానాశ్రయం నుంచి మంరతం అన్ని కారర్గో కార్యకలాపాలు యాధావిధిగా కొనసాగుతున్నట్లు మంత్రి తెలిపారు. డొమెస్టిక్ ఎయిర్‌కార్గోను స్వయంగా హాండిల్ చేస్తామంటూ ఇండిగో ఎయిర్‌లైన్స్‌ను నిర్వహిస్తున్న ఇంటర్గ్లబ్ ఏవియేషన్ సంస్థ ముందుకు వచ్చినందున దీనిపై ప్రతిపాదనలను సమర్పించవలసిందిగా బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ విజయవాడ తిరుపతి ఎయిర్‌పోర్టు అధికారులను కోరినట్టు మంత్రి తెలిపారు.

# దెబ్బపాలెం 1, 2 సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం

**యలమంచిలి ఎమ్మెల్యే యువి కన్నబాబురాజు**

విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త

అచ్చుతాపురం మండలం దెబ్బపాలెం 1, 2, సచివాలయంలలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్హులైన వారందరికీ 11రకాలైన క్యాస్ట్, రెసిడెన్సి, ఇన్కమ్, బర్త్, డెత్, మ్యారేజ్, ముటేషన్ ఫ్యామిలి మెంబర్స్, ఆధార్ మొబైల్ ఫోన్ నెంబర్ లింక్ సిసిఆర్‌సి పంట సాగు హక్కు నూతన రైస్ కార్డులు, హోస్ హోల్డ్స్ ఫ్యామిలి మెంబర్స్ స్ప్లిట్ మొత్తం 11 రకాల సుమారు 3020 ధ్రువీకరణ పత్రాలను అర్హులైన వారికి ఈకార్యక్రమంలో సర్టిఫికేట్లను యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్‌వర్మ (తేజ) చేతుల మీదుగా అందజేయమైంది. ఇంకా ఎవరైనా అప్లయ్ చేసుకోవాని అనుకుంటే వాలంటీర్ సచివాలయం సిబ్బందిని సంప్రదించి ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తేపజ సమావేశంలో సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ కోలా గురువులకు అభినందనలు

7వ పేజీ తరువాయి

అభినందనలతో ముంచేత్తారు. అభినందనలు తెలిపిన వారిలో జిల్లా అనుబంధ సంఘాల అభినందనలు తెలిపిన వారిలో మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకటరామయ్య జోనల్ ఇంచార్జి అల్లంపల్లి రాజబాబు జిల్లా నాయకులు దామ సుబ్బారావు, కాశీ విశ్వనాధ, వైసీపీ నాయకులు ఫరూకీ, కార్పొరేటర్లు ఇల్లురి భాస్కరావు జైన్, రాష్ట్ర అదనపు కార్యదర్శి మొల్లి అప్పారావు నడింపల్లి కృష్ణంరాజు అనుబంధ విభాగాల అధ్యక్షులు కృపాజ్యోతి బోని శివరామకృష్ణ, బొండా ఉమామహేశ్వరరావు, పెద్ద అప్పన్న కెవి బాబా, జిల్లా నాయకులు రోజారాణి, పీలా వెంటకలక్ష్మి, శ్రీదేవి వర్మ, కారి శ్రీలక్ష్మి పాల శ్రీహరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 1న ముఖ్యమంత్రిచే ఇనార్బిట్‌మాల్ శంకుస్థాపన

జగదాంబ, జూలై 24,ప్రభాతవార్త

నగరంలో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన నగర ప్రజల జీవన విధానానికి తగ్గట్టు ఉపయోగపడే ఇనార్బిట్‌మాల్‌ను ఆగస్టు 1వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిచే శంకుస్థాపనకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ పేర్కొన్నారు. సోమవారం ఆయన 5వ జోన్ 45వ వార్డు పరిధిలోని కైలాసపురం రోడ్డు ఏర్పాటు చేయనున్న ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన, పార్కింగ్, స్టేజ్, రెస్టరూమ్ తదితర ఏర్పాట్లను గురించి అధికారులతో సమీక్షించి వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, ప్రధాన ఇంజనీరు రవికృష్ణరాజు, పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నకు చెబుదాం అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి

విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కారం కొరకు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయాల సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం ద్వారా అందే అర్జీలను నాణ్యతతో పరిష్కారం కొరకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా దరఖాస్తులను కాలపరిమితి లోగా పూర్తి చేసేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. గృహనిర్మాణ శాఖ సంబంధిత జీవీఎంసీ ప్రణాళిక అనుమతులు టీడీఆర్, డ్రైనేజ్ సమస్యలపై అధిక ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ప్రైవేట్ సమస్యలు కూడా వస్తున్నాయని జిల్లాలోనే సర్వీసెస్ ద్వారా గైడెన్స్ ఇస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రస్థాయి జగనన్నకు చెబుదాం కాల్ సెంటర్ విశాఖలో ఉన్నట్లు చెప్పారు. దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించేందుకు ఆడిట్ టీం పని చేస్తున్నట్లున్నారు. అర్జీదారునికి కాలేనిస్ పరిష్కారం పట్ల సంతృప్తి చెందని యెడల రీ ఓపెన్ చేయడం జరుగుతున్నారు. అనంతరం ప్రజల వద్ద నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో డిఆర్ఓ ఎస్ శ్రీనివాసమూర్తి, ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్ పోలీస్ అధికారులు మున్సిపల్ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వెరికోస్ వీన్స్ కోసం మినిమల్లీ ఇన్వాసివ్ చికిత్స అవకాశాలు

**సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సిబశంకర్ దలై**

విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త

కాళ్ళలో సాధారణంగా పెద్దగా కనిపించే వంకరలు తిరిగినట్లుగా వుండే ఆకుపచ్చ సిరలు వెరికోస్ వీన్స్ అని మెడికోవర్ హాస్పిటల్స్‌లో వాస్కులర్ ఇంటర్వెన్షనల్ సీనియర్ కన్సల్టెంట్ డా. సిబశంకర్‌దలై చెప్పారు. జీవనశైలి పరంగా గమనించదగిన ప్రమాదాన్ని కలిగిస్తున్నారు. ఈసమస్య లక్షణాలలో అందం పరంగా ఆందోళనలు మాత్రమే కాకుండా వాపు బాధాకరమైన కాళ్ళు పిగ్మెంటేషన్ చికిత్స లేకపోతే చర్మసంబంధమైన గాయాలు అల్సర్లు రక్తస్రావం వంటి తీవ్రమైన పరిస్థితుల వరకూ ఉంటాయన్నారు. గణాంకాల వెల్లడించే దాని ప్రకారం దాదాపు 40 శాతం మంది పెద్దలు వెరికోస్ వీన్స్‌తో బాధపడుతున్నారని ప్రపంచ వ్యాప్తంగా ఈ కేసుల సంఖ్య పెరుగుతున్నట్లు కనిపిస్తోందన్నారు. దానితో పాటుగా జీవన నాణ్యత పై ప్రతికూల ప్రభావమూ చూపుతుంది. ముందుగానే సమస్యను గుర్తించటం తగిన చికిత్స అందించడం తగిన చికితస అందించటం ద్వారా వెరికోస్ వీన్స్ పురోగతిని తగ్గించుకోవచ్చునని తెలిపారు.

# అర్హులందరికీ ధృవపత్రాల మంజూరే ఏకైక ఉద్దేశ్యం

**చీడిపాలెంలో ఆడంబరంగా జగనన్న సురక్ష కార్యక్రమం**

కొయ్యూరు, జూలై 24, ప్రభాతవార్త



అర్హులందరికీ అవసరమైన వివిధ ధృవపత్రాలను ఇంటి ముంగిటకే తెచ్చి ఇవ్వడమే జగనన్నసురక్ష ఏకైక ఉద్ధేశ్యమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. సోమవారం మండలంలోని చీడిపాలెం గ్రామ సచివాలయం పరిధిలో సర్పంచ్ నత్తూరు సోమన్నదొర నేతృత్వంలో జగనన్నసురక్ష టీంలీడర్ ఎంపిడిఒ లాలంసీతయ్య సమక్షంలో జగనన్నసురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జనరేట్‌చేసిన వారికి కార్యక్రమంలో వివిధ ధృవపత్రాలను పంపిణీచేసారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ గతంలో మాదిరిగా కాళ్ల అరిగేలా అధికారుల చుట్టూ తిరగకుండా ఇంటికేవచ్చి అడిగిమరీ వివిధ ధృవ పత్రాలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సిఎంజగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి పిల్లా భవాని, పంచాయితీకార్యదర్శి శ్రీను, ఉపసర్పంచ్ లోతామల్లమ్మ, వార్డు మెంబర్లు కోనాపార్వతి, మద్దికొండరామలక్ష్మి పాల్గొనగా అతిథులుగా జెడ్పీటిసి వారా నూకరాజు, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, డౌనూరుఎంపిటిసి బిడిజన అప్పారావు, వైసిపినేత పొట్టికపోతురాజు, కొప్పురమేష్, పిల్లామహేష్, రెవెన్యూశాఖ నుండి రాజన్నదొర, ఆర్ఐ సత్యనారాయణ, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ సచివాలయ పరిధి ప్రజలు పాల్గొన్నారు.

# రామాలయం భవనం మంజూరు పట్ల హర్షం

రాజవొమ్మంగి, జూలై 24, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి వాల్మీకినగర్‌లో గల రామాలయం శిథిలావస్థస్థితికి చేరుకుంది. ఈవిషయాన్ని మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ దృష్టికి సమస్యను వాల్మీకి సంఘ పెద్ధలు తెచ్చారు. ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్ బాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిలకు రామాలయం పరిస్థితి రామకృష్ణ, మురళీకృష్ణలు తెలుపడంతో నూతన రామాలయ భవనం మంజూరు చేయించడంపై వాల్మీకినగర్ పెద్ధలు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపీ తెలంగాణలలో 2 కొత్త శాఖలను ప్రారంభించిన కేవీబీ

విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త

కరూర్ వైశ్యా బ్యాంక్ తమిళనాడులో రెండు ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో ఒక్కొక్కటి చొప్పున నాలుగ కొత్త శాఖలను ప్రారంభించింది. దీంతో బ్యాంకు మొత్తం బ్రాంచ్ నెట్‌వర్క్ 812కి పెరిగింది. వెల్లియనై కరూర్, తమిళనాడుని కరూర్‌సిటీ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్ రవిచంద్రన్ ప్రారంభించారు. పుంగనూరు, చిత్తూరు ఆంధ్రప్రదేశ్ పుంగనూరు మున్సిపల్ కమీషనర్ పి నరసింహప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. సతువాచారి, నెల్లూరి తమిళనాడు నెల్లూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వైస్ ప్రెసిడెంట్ చైర్మన్ వెల్లూర్ ఇంటర్నేషనల్ స్కూల్ డాక్టర్ జివి సెల్వం ప్రారంభించారు. ఇబ్రమీంపట్నం రంగారెడ్డి టిఎస్ ఉమా మహేశ్వరరావు ప్రారంభించారు. ఈ శాఖల ప్రారంభంతో బ్యాంకు ఏటీఎం నెట్‌వర్కక 1643కి క్యాష్ రీసైక్లర్ల సంఖ్య 604కి పెరగనుందని ప్రతనిధి చెప్పారు.

# కంబాల కొండ వన్యప్రాణి సంరక్షణ కేంద్రం ప్రకృతి వరం...

విశాఖపట్నం, ప్రభాతవార్త

కంబాల కొండ విశాఖపట్నం సమీపంలో ఉన్న ఒక వన్యప్రాణి సంరక్షణ కేంద్రం. ఇది ప్రకృతి ప్రేమికులకు నిలయం... 1970 నుంచి ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ ఆధ్వర్యంలో నడుస్తుంది. అంతకు మునుపు ఇది విజయనగరం రాజుల ఆధీనంలో ఉండేది. ఇక్కడ చిరుత పులులు ఎక్కువగా కనిపిస్తాయి. ప్రకృతి ప్రేమికులు ఎక్కువగా ఈ ప్రాంతాన్ని సందర్శించడానికి వస్తూఉంటారు. దీని భౌగోళికం విశాఖపట్నానికి ఉత్తర దిక్కు 17.34 డిగ్రీల నుంచి 17.47 ఉత్తర అక్షాంశాల మధ్యన, 93.04 నుంచి 83.20 తూర్పు రేఖాంశాల మధ్యన, ఐదవ జాతీయ రహదారికి పడమర వైపున నెలకొని ఉన్నది. విశాఖపట్నానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఈ ప్రాంతం ఎక్కువగా ఉష్ణమండల సతత హరితారణ్యాలు, పచ్చికబయళ్ళు, కొండలు, లోయలతో కూడుకుని ఉంటుంది. ఈ ప్రాంతంలో ఉన్న పచ్చికబయళ్ళు, చుక్కల జింకలు, అడవి, ప్రతిబింబాలు, నెమళ్లు, ఎర్రటిపండ్లు, వన్యప్రాణి సంరక్షణ కేంద్రం ఎంతోమందిని ఆకర్షిస్తోంది. ప్రకృతి తల్లి ఒడిలో సేద తీరాలనుకునే ప్రతీ ఒక్కరూ కంబాల కొండ అందాలకు ముగ్ధులవుతూనే ఉంటున్నారు.

# తీర ప్రాంతాలకు ఉప్పు నీటితో ముప్పు

ప్రభాతవార్త, విశాఖపట్నం

సాగరనగరంగా, స్మార్టుసిటీగా పిలవబడే విశాఖకు అదే సాగరం(సముద్రం)తో ముప్పు తప్పేటట్టులేదని పలువురు అందోళన వ్యక్తంచేస్తున్నారు. తాగునీరు లభ్యంకాని పరిస్థితేనని వీరు వివరిస్తున్నారు. ఈ పరిస్థితికి ప్రత్యక్షంగా ప్రకృతే కారణమైనా, పరోక్షంగా ప్రజలేనని, వీరు చేసే మానవ తప్పిదాలే ఎక్కువగా ఈ పరిస్థితికి దారితీస్తుందని వీరు హెచ్చరిస్తున్నారు. అభివృద్ధి పేరిట ప్రభుత్వాలు చేసే పనులు, అవిచేసే చట్టాలను తమ చుట్టాలుగా చేసుకుని అ క్రమణలకు, అత్యుత్సాహాలకు పోయి నాయకగణం చేసే పనులు ప్రజలకు త్రాగునీరు లేకుండా, ఉప్పునీరే దొరికేలా చేస్తున్నాయని వీరు అక్షేపిస్తున్నారు. ఈ ప్రమాద పరిస్థితికి గల మూలకారణాలను ఒక్కసారి పరిశీలిద్దాం. ప్రకృతిసిద్ధంగా ఎండ,గాలి,వర్షం,నేల ఏర్పడిన విషయం అందరికి తెలిసిందే. వీటికి కొన్ని సమయాలలో ప్రకృతి సిద్ధంగాను, ఎక్కువశాతం మానవచర్యలవలన ఏర్పడే ముప్పు చేరడంతో పంచభూతాలుగా మారిన విషయం తెలిసిందే. ఇవన్నీ ఒక చక్రీయ పద్దతిలో తిరుగుతూ, మన జీవనానికి ఉపయోగపడుతున్నాయి. నేలపై ఉన్న తేమ ఎండవేడిమికి అవిరిగా మారుతుంది.అవి మేఘాలుగా ఏర్పడి, వాటిపై గాలిప్రభావం పడడంతో వర్షపు చినుకులుగా కురుస్తుంది. అచినుకులుతో, నేల తడిసి ప్రకృతిసిద్ధంగా చెట్లు మొలసి మనకు చల్లదనాన్ని, పచ్చదనాన్ని పంచుతున్నాయి. అవి నేల కోతకు గురికాకుండా కాపాడుతున్నాయి. వర్షపు నీరు పల్లపు ప్రాంతాలలోకి చేరి అవి వాగులుగా, చెరువులుగా మారి, అనీరు భూమిపొరలలోకి ఇంకి, అవసరమైన సమయంలో మనకు దాహాన్ని తీరుస్తున్నాయి. అయితే ఈ ప్రకృతి సంపద జనాలు పెరిగి, వారు స్వార్ధాలు మరిగి ప్రకృతిని నాశనం చేసేపరిస్థితిని కల్పిస్తున్నాయి.

భూగర్బ పొరలలో మంచినీరు ఎందుకు లభ్యంకావడంలేదు.: పది సంవత్సరాల క్రితంవరకు విశాఖ నగరంలోకూడా అక్కడక్కడా చిన్నచిన్న చెరువులు, కొండవాగులు ఉండేవి. దీనితో ఏమాత్రం వారకురిసినా ఎంతోకొంత నీరు వాటిలోకి చేరి, భూగర్బపొరలలోకి ఇంకేది. అదేవిధంగా నగరం చుట్టూ విస్తరంగా చెట్లు ఉండడంతో వర్షాలు విస్తరంగా కురిసేవి. ఏమాత్రం వర్షం కురిసినా, కొండవాగులుద్వారా నీరు మేఘాద్రిగెడ్డ, ముడసర్లోవ గంభీరం రిజర్వాయర్లలోకి చేరేది. అయితే 2005లో హుదూద్ మహమ్మారి పచ్చదనాన్ని తుడిచిపెట్టివేయడంతో పచ్చదనం పూర్తిగా పోయి నగరప్రాంతం కొంతవరకు బోసిపోయింది. అదేవిధంగా భూఅక్రమణదారులు, విద్యాసంస్థల అధినేతలు కొండప్రాంతానే ఎంచుకోవడంతో కొండవాగులు పూర్తిగా కప్పివేయబడ్డాయి. దీనితో నగరానికి నీటివనరులుగా ఉన్న ముడసర్లోవ , గంభీరం, మేఘాద్రిగెడ్డ వంటివి నామమాత్రంగా మారి, వాటి గర్భాలలోనే తడికి నోచుకోని దుస్థితికి చేరుకున్నాయి. అదేవిధంగా రియల్ ఎస్టేట్లు పేరిట ఎక్కడపడితే అక్కడ వెంచర్లువేసి, మొక్కలను నరికివేస్తుండడంతో పచ్చదనం పోయి, తద్వారా వర్షాలకు చోటులేకుండా పోయింది. అదేవిధంగా అభివృద్ధి పేరిట ఎక్కడబడితే అక్కడ సిమ్మెంటు రోడ్లు , సిసి డ్రయినేజీలు నిర్మించివేస్తుండడంతో వర్షపునీరు భూమిలోకి ఇంకేందుకు అవకాశం లేకుండా పోతోంది. కనీసం అనీటినైనా భూమిలోకి ఇంకేలా ఎటువంటి చర్యలు తీసుకున్న చర్యలు కానరాలేదు. దీంతో ప్రజలకు నోరుతడపాల్సిన భూదేవత, తానే గుక్కెడు నీటికోసం ఎదురుచూస్తుంది.

సముద్రపునీరు భూపొరలలోకి ఎలాచేరుతుంది: సాధారణంగా భూగర్బపొరలలో మంచినీటి సంపద ఉన్నన్నాళ్ళూ సముద్రజలాలలు రాకుండా అడ్డుకుంటుంది.ఈపరిస్థితుల్లో ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లేక, వాల్టాచట్టం అమలుకాక, ఎక్కడపడితే అక్కడ వందల అడుగుల లోతు బోరింగులు తవ్వివేస్తుండడంతో భూగర్బంలోని నీటిఛాయలు మరీపాతాళానికి జారిపోతున్నాయి. అసలే వర్షాలు పడని పరిస్థితిలో వందలాది బోర్లను తవ్వి మోటార్లతో తోడివేస్తే నీటినిల్వలు ఎన్నాళ్ళు సరిపోతాయో అలోచించాలి. ఈ రకంగా ఎపుడైతే అమంచినీటి ఛాయలు తగ్గిపోతాయో, సమద్రజలాలలు చాపకిందనీరులా అభూగర్బ పొరలలోకి చేరి శ్వాశ్వత స్థావరాన్ని ఏర్పరుచుకుంటాయి. ఉప్పునీటిలో ఉన్న క్లోరైడ్, సుద్ధ భూపొరలను కప్పివేయడంతో అప్రాంతంలో వర్షాలు పడినపుడు అనీరు భూపొరలలోకి చేరకుండా అడ్డుతగులుతాయి. దీంతో వర్షపునీరు భూమి పైపొరలలోనే ఉండిపోయి, మరలా ఏమాత్రం ఎండకాసినా భూమివేడెక్కి అరిపోతోంది. ఒకవేళ భూపొరలలోకి చేరినా ఉప్పునీటిశాతం ఎక్కువుగా ఉండడంతో, ఈనీరుకూడా ఉప్పునీటిగా మారిపోతోంది. ఈరకంగా భూపొరలు ఉప్పునీటితో నిండిపోవడంతో అభూమి నిస్సారంగా మారిపోయి, భవనాలు కూడా చాలా త్వరగా శిధిలావస్థకు చేరుకుంటాయి. నగరంలో ఒక్కొక్క ప్రాంతంలో ఒకలా నీరు ఎందుకు ఉంటుంది: దాదాపుగా భీమిలి నుంచి విశాఖ పాతనగరంవరకు 70శాతం సముద్రతీరానికి 5కిలోమీటర్ల వరకు ఉప్పునీటి బోర్లే పడుతున్నాయని పరిశోధకులు చెబుతున్నారు. దీనికి ప్రధానకారణం అయా ప్రాంతాలలో భూగర్బపొరలలో మంచినీరు పూర్తిగా అరిపోయి ఖాళీ ఏర్పడడంతో సముద్రపు నీరు అప్రాంతంలోకి చేరుకుందని వీరు అభిప్రాయపడుతున్నారు. గృహస్తులు తమ ఇళ్ళలోని అవసరాలకు నీరుతోడివేయడంలో చూపిన అసక్తి, వృధాగా ఉన్న నీరును తిరిగి భూగరంబ పొరలలోకి చేర్చేందుకు ప్రయత్నించకపోవడమే ఈగడ్డుపరిస్థితికి కారణమని వీరు అరోపిస్తున్నారు. అయితే కైలాసగిరి, పాండురంగాపురం, దసపల్లాహిల్స్,మరికొన్ని కొడలతోకూడిన ప్రాంతాలలో కొండరాయిపొర నగరంవైపునుంచి సముద్రతీరంవైపు ఏటవాలుగా ఉండడంతో ఒకవేళ సముద్రపునీరు నగరంవైపు వచ్చినా, అది భూపొరలలోకి ఇంకేందుకు అవకాశం లేకపోవడంతో ఇంకా అప్రాంతాలలో సమృద్ధిగా మంచినీరు లభ్యమవుతుందని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇప్పుడిప్పుడు అప్రాంతాలలో కూడా తరచూ ఎవరోఒకరు బోరుభావుల పేరిట రిగ్గర్లతో తవ్వడానికి ప్రయత్నిస్తున్నారని, దానివలన వరంగా ఉన్న రాతిపొరకు పగుళ్ళ ఏర్పడుతున్నాయని, సముద్రపునీరు భూగర్బపొరలలోకి చేరేందుకు అవకాశం కల్పిస్తున్నారని అందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇదే జరిగితే ఈప్రాంతానికి కూడా ఉప్పునీరే గతవుతుందని వీరు హెచ్చరిస్తున్నారు. ఉప్పు నీటికి, మంచి నీటికి తేడా ఏమిటి: మంచినీటిలో ఎలక్ట్రికల్ కనక్టివిటీ 6వందల నుంచి 7వందల మైక్రాన్లువరకు ఎటువంటి తేడా లేకుండా మంచినీటిగానే ఉంటుంది. అది ప్రస్తుతం 4వేల మైక్రాన్లుకు చేరుకుంటుందని, ఇది ఒకరకంగా ప్రమాదకర ఘటికగానే చెప్పుకోవచ్చని హెచ్చరిస్తున్నారు.మెగ్నిషియం, క్లోరైడ్ నిష్పత్తి 5శాతానికి మించితే అది తాగేందుకు ఉపయోగపడదని వీరు చెబుతున్నారు.

# నేడు ఉత్తరాంధ్ర శివ నవ చైతన్య కళా నాట్య సంక్షేమ సంఘం వార్షికోత్సవం




భీమునిపట్నం, జూలై 24, ప్రభాతవార్త

చిట్టివలస లక్ష్మి శ్రీనివాస కళ్యాణ మండపంలో మంగళవారం ఉత్తరాంధ్ర శివ నవ చైతన్య కళ నాట్య సంక్షేమ సంఘం 19వ వార్షికోత్సవం సందర్భంగా ఉత్తరాంధ్ర కళాకారులు సమ్మేళనం నిర్వహిస్తున్నామని సంస్థ వ్యవస్థాపకులు సరగడ చిన్నారెడ్డి చెప్పారు. కళా నాట్య సంక్షేమ సంఘం స్థాపించి 19సం.లు సందర్భంగా నాలుగు గంటలు నృత్యాలు, కళా రూపాలు, ప్రదర్శనలు ఏర్పాటు చేశామన్నారు. ఉత్తరాంధ్రకు చెందిన 500 మంది కళాకారులు పాల్గొని సాంప్రదాయ కళారూపాలు ప్రదర్శిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా సాంప్రదాయ కళాకారులను సత్కరించడం జరుగుతుందని చెప్పారు. గతంలో అనేకసార్లు కళాజాతర్లు నిర్వహించమని చెప్పారు. మంగళవారం మూడు గంటలకు కళాకారులతో ప్రదర్శన, నాలుగు గంటలకు నుంచి శ్రీనివాస కళ్యాణ మండపంలో సంస్కృత కార్యక్రమాలు, ప్రదర్శనలు జరుగుతాయి అన్నారు. సంస్థ గౌరవ అధ్యక్షుడు ఆదిమూలం నాగరాజు వేదిక, కళాకారుల సత్కారం ఏర్పాట్లు చేశారన్నారు. సంస్థ సభ్యులు జగుపల్లి ప్రసాద్ మాట్లాడుతూ తగరపు వలసలో కళాకారులు సమ్మేళనం జరగడం ఈ ప్రాంతానికి గుర్తింపుగా చెప్పారు. బడి గంట నీలకంఠ మాట్లాడుతూ కళాకారుల సమ్మేళనాకి ప్రచారం అవసరమన్నారు. కోసూరి రాంబాబు, తమ్మిన రామ లక్ష్మణ, తమ్మిన సూరిబాబు, సూర్యనారాయణ పాల్గొన్నారు. కళానాట్య సంక్షేమ సంఘం ఉత్తరాంధ్రలో 52 మందితో ఏర్పాటు చేశామని చిన్న రెడ్డి చెప్పారు. తగరపువలస సంఘం రంగూరి సీతారామ దొర, సుంకరి రామ్ ప్రసాద్, అల్లు బాబురావు, వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని చెప్పారు.

# చిట్టివలస జ్యూట్ కార్మికుల సమస్యలపై స్పందనలో ఫిర్యాదు

భీమునిపట్నం, జూలై 24, ప్రభాతవార్త



చిట్టివలస జ్యూట్ కార్మికులు ఒప్పందం ప్రకారం చెల్లింపులు జరపక పోవడం, మారు పేర్లుతో పని చేసిన కార్మికులు చెల్లింపులు యాజమాన్యం చెల్లించకపోవడంపై కార్మిక సంఘాలు సోమవారం జిల్లా కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేశారు. భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు, కార్మిక శాఖ అధికారుల సమక్షంలో జరిగిన ఒప్పందం యాజమాన్యం అమలు చేయకపోవడంపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ కార్మిక సంఘం నాయకులు జె.కైలాస్ రెడ్డి, దల్లి అప్పల రెడ్డి, ఏఐటియుసి నాయకులు కొండపు ఈశ్వరరావు, మారుపేరు కార్మికులు స్పందనలో కలెక్టరుకు ఫిర్యాదు చేశారు.

# బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించడం నేరం



భీమునిపట్నం, జూలై 24, ప్రభాతవార్త

బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించడం నేరమని, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించడం నేరమని అది చట్టపరంగా నేరమని, దానిలోని భాగంగానే సోమవారం తగరపువలస ఆల్ వైన్ షాప్స్ దగ్గర బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించడం నేరం అని ఫ్లెక్సీ బోర్డులు పెట్టడం జరిగిందని, దానిలో భాగంగానే కొంతమందికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన వారిపై కేసులు పెట్టడం జరిగింది. ఇకపై భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తే వాళ్లపై చట్టపరమైన కేసులు పెడతామని, సిఐ డి.రమేష్ తెలియ పరచారు.

# బంగారమ్మ పేటలో జగనన్న సురక్ష కార్యక్రమం

నక్కపల్లి, జూలై 24, ప్రభాతవార్త



మండలంలోని బంగారమ్మ పేట గ్రామంలో సోమవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంనకు సంబంధించి తహశీల్దార్ అంబేద్కర్, ఈవోపీఆర్డి వెంకట్ నారాయణలు ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. పలువురికి సర్పంచులు (గునుపూడి) అయినంపూడి చిన్న పేర్రాజు (బాబు) గోసల నరసమ్మల చేతుల మీదుగా ధృవపత్రాలు పంపిణీ చేశారు. ఈ మండలంలోని బంగారమ్మపేట గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లల చలపతిరావు, మత్స్యకార సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు కొవ్వూరి రమణ, మాజీ ఎంపిటిసి కొండబాబు, మాజీ సర్పంచ్ గంగాధర్‌లతోపాటు కార్యదర్శి నర్సింగరావు, సచివాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విజయవంతంగా ముగిసిన జగనన్న సురక్ష కార్యక్రమాలు



నక్కపల్లి, జూలై 24, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నెలరోజుల పాటు జరిగిన ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు విజయవంతంగా నిర్వహించారు. జూలై ఒకటో తారీఖున ప్రారంభమైన ఈ కార్యక్రమం సోమవారంతో ముగిసింది. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఉపతహశీల్దార్ ఎంవిఎస్ నీరజ, తహశీల్దార్ అంబేద్కర్, ఈవో ఆర్‌డి వెంకట్ నారాయణలు కలిసి మండల స్థాయి అధికారులతో ఈ కార్యక్రమాలను గ్రామ సచివాలయాల వారీగా నిర్వహించారు. ఎక్కడ కూడా ఎటువంటి ఒడిదుడుకులు జరగకుండా ప్రజాప్రతినిధులు సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. మండలంలోని ఒకటి రెండు మినహా అన్ని కార్యక్రమాలకు శాసనసభ్యులు గొల్ల బాబురావుతోపాటు ఎంపీపీ, జడ్పిటిసి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు, పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్‌లతోపాటు సంబంధిత అధికారులందరూ అన్నిచోట్ల పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతం అయింది. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రత్యేక అధికారి త్రినాధరావు సారధ్యంలో ఎండిఓ శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు సీతారామరాజు, తహశీల్దార్ అంబేద్కర్, ఉప తహశీల్దార్ నీరజలో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండల ప్రజలందరూ సహకారంతో ప్రజాప్రతినిధులు ప్రోత్సాహంతో ఈ జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన మండల స్థాయి అధికారులు అందరికీ, ప్రజాప్రతినిధులకు, ప్రోత్సహించిన శాసనసభ్యులు గొల్ల బాబురావులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బండి 'మొండిదాయె'.. కాన్పు 'గండమాయె'..

**బురదరోడ్డులో చిక్కుకున్న జీపు- రెట్టింపైన గర్భిణీస్త్రీ ప్రసవ వేదన**

కొయ్యూరు, జూలై 24, ప్రభాతవార్త



ముందే ప్రసవ వేదనతో బాధపడుతున్న ఆ గర్భిణీస్త్రీకి బురదమయమైన రోడ్డులో జీపు చిక్కుకోవడంతో మనోవేదన తోడైంది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని అతిమారుమూల మఠంభీమవరం పంచాయితీ కాకులమామిడి గ్రామానికి చెందిన నిండుగర్భిణీ కిల్లో లలిత సోమవారం ప్రసవవేదనతో బాధపడుతుండటంతో ఆశావర్కరు మహలక్ష్మి, అలాగే కుటుంబసభ్యులు కలిసి గర్భిణీని వై.రామవరం ఆసుపత్రికి తరలించేందుకుగాను ఓ ప్రైవేటుజీపు ఎక్కించి వెళ్తుండగా ముందే అస్తవ్యస్థంగా ఉండే కాకులమామిడి-వై.రామవరం మట్టిరోడ్డు ఇటీవల కురుస్తున్న వర్షాలకు మరింత బురదమయమై ఉండటంతో జీపు మార్గమధ్యలోనే బురదలో చిక్కుకుపోవడంతో జీపును ఎలాగైనా ముందుకు పోనిచ్చేందుకు డ్రైవర్ శతవిధాలా ప్రయత్నించినప్పటికీ బురదలో కూరుకుపోయిన జీపు మొండికేసింది. ఈలోగా గర్భిణీ కిల్లోలలిత ప్రసవవేదన మరింత ఎక్కువవడంతో తల్లి,బిడ్డకు కూడా ప్రాణాపాయం కలుగుతుందేమోనని ఆందోళనచెందిన బంధువులు చేసేదిలేక మరొక ఆటోను రప్పించి అతికష్టంమీద వై.రామవరం ఆసుపత్రికి తరలించారు. అటుపై గర్భిణీకి సుఖకాన్పు జరిగింది.

**సరైన రోడ్డులేకనే ఎం.భీమవరం గిరిజనులకు కష్టాలు**



మండలంలోని అతిమారుమూల ఎం.భీమవరం నుండి వై.రామవరం వరకుగల 14కి.మీ.లమేర రోడ్డు నిర్మించాలని, ఈ రోడ్డుపైనే సుమారు 25గ్రామాల గిరిజనులు ఆధారపడి ఉన్నారని, రోడ్డు నిర్మించాలని పలుమార్లు ఈ ప్రాంత గిరిజనులు ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నపాలు చేసారు. అయినా ఇప్పటికీ ఈ రోడ్డు నిర్మాణానికి నోచుకోలేదు. ఈ ప్రాంతగిరిజనుల కష్టాలు తప్పలేదు.

# సెల్లర్ ఫ్రెండ్లీ పాలసీలను మెరుగుపరిచిన ఫ్లిప్‌కార్డు

విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త

భారతదేశంలోని స్వదేశీ ఇకామర్స్ మార్కెట్‌ప్లేస్ ఫ్లిప్‌కార్డు దేశవ్యాప్తంగా ఎంఎస్ఎం ఈ వృద్ధిని బలోపేతం చేసే లక్ష్యంతో విక్రేత పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచినట్లు ప్రతినిధి వెల్లడించారు ఫ్లిప్‌కార్డు ఎడ్జ్ కార్యక్రమం కింద ఈ పాలసీలు 2022లో వేసి పునాదిపై ఆధారిపడి ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగిం చుకోవడంలో ఫ్లిప్‌కార్డు ప్లాట్‌ఫారమ్ లో వ్యాపారాన్ని సులభతరం చేయడంలో వ్యాపారాలకు సహాయం చేయడంపై గట్టిగా దృష్టి పెడుతుందన్నారు. ఈ విధానాల అమలుతో ఆన్‌లైన్ విక్రేత పర్యావరణ వ్యవస్థ ఇ కామర్స్ అందించే ఆపారమైన సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడం ద్వారా దాని తదుపరి దశ వృద్ధిని ప్రారంభిస్తోందని ధరల సిఫార్సులు ప్రమోషన్‌లు రీవార్డుల ప్లాట్‌ఫారమ్ ఫుల్ ఫిల్‌మెంట్ స్పీడ్ ఇనిషియేటివ్‌లు గైడెన్స్ అసిస్టెన్స్‌తో సహా కొత్త ఫీచర్ లద్వారా మెరుగైన స్పష్టత నియంత్రణ పారదర్శకతతో శక్తివంతం చేయడం ఫ్లిపార్డ్ లక్ష్యమని చెప్పారు.

## కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



గరుగుబిల్లి, జూలై 24 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, పథకాలలో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జెఏసి పార్వతీపురం మన్యం జిల్లా నాయకులు బి.వి.రమణ, బి ఈశ్వరరావు తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2014 జూన్ 2 నాటికి ఐదు సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసిన కాంట్రాక్ట్ ఉద్యోగులను మాత్రమే రెగ్యులరైజ్ చేస్తూ నిర్ణయించడం వల్ల అతికొద్ది మంది మాత్రమే రెగ్యులరైజ్ అవుతారని, కాబట్టి2022 డిసెంబర్ 31 నాటికి పని చేస్తున్న కాంట్రాక్ట్ఔట్‌సోర్సిగ్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలు, విద్యుత్, ఆర్టీసీ,టూరిజం, హౌసింగ్ వంటి 26 ప్రభుత్వ రంగ సంస్థలు, మున్సిపల్, పంచాయతీ వంటి స్థానిక సంస్థలు, ప్రభుత్వ సొసైటీలు, సమగ్రశిక్ష, నేషనల్ హెల్త్‌మిషన్, ఉపాధిహామీ, వెలుగు తదతర ప్రభుత్వ పథకాలు, యూనివర్సిటీలు, టిటిడి వంటి దార్మిక సంస్థలలో మూడు లక్షలకు పైగా ఉద్యోగులకు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిన అనేక సంవత్సరాలుగా పని చేస్తున్నారు. వీరేకాక పై శాఖలు, సంస్థలలో మూడు దశాబ్దాల నుంచి ఎన్ఎంఆర్, డైలీవస్, కంటింజెంట్, టైంస్కేల్ ఉద్యోగులు పని చేస్తున్నారు. వీరంతా ఏ నాటికైనా తాము రెగ్యులర్ అవుతామన్న ఆశతో అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారు. కాబట్టి గత ఎన్నికల సందర ంగా వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని లేనిచో ఉద్యోగులను ఐక్యం చేసి రాష్ట్రట జెసీసీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు ఈ రోజు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాలు ఎదుట కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ డైలీ వేజ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు కార్మికులు నిరసన చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్మంలో జెఏసి నాయకులు, బి.ఈశ్వరరావు, నరసిహులు, ఎం.శాంతలక్ష్మి, పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకున్న ఆపద్బాంధవుడు బేబినాయన



రామభద్రపురం, జూలై 24 ప్రభాతవార్త

ప్రతీఒక్కరి కన్నీటిని తుడిచి ఆర్థిక సహాయం చేసిన మహానుబావుడు బేబినాయన ప్రజలు కొనియాడారు. మండలంలోని ఆరికతోట గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో హరిత రాయబారిగా పని చేస్తున్నసరిగ్గాఅంతక మనస్తాపానికి గురై ఇటీవల ఆత్మహత్యకు పాల్పడటం జరిగిందని తెలుసుకుని సోమవారం వారి కుటుంబ సభ్యులు కలిసి పరామర్శిస్తూ వారికి ధైర్యం చెబుతూ ఆర్థిక సాయం చేశారు. అదేవిధంగా ఇదే గ్రామంలో సర్పంచ్ జి.జోగినాయుడు కుమారుడు జి.పైడిరాజు గతకొద్ది రోజుల కిందట పని చేస్తుండగా విద్యుత్ ప్రమాదానికి గురై స్వర్గస్థులవ్వడం జరిగింది. అలాగే జోగినాయుడు బావమరి లగుడు వెంకటరావు కూడా ఇటీవల మరణించడని తెలుసుకుని వీరిద్దరు కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. అదేవిధంగా పాతరేగ్రామంలో వద్దిరి అప్పలనాయుడు మరణించారని తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, మండల స్థాయి నాయకులు మడక శిర తిరుపతిరావు, పార్టీ మండల అధ్యక్షులు కరణం విజయభాస్కరరావు పాల్గొన్నారు.

## వాలంటీర్ల జీతాల చెల్లింపులలో టెక్నికల్ సమస్య ఏర్పడింది



శృంగవరపుకోట, జూలై 24 ప్రభాతవార్త

మండలంలోని మూలబొడ్డవర సచివాలయం వాలంటీర్ల జీతాలు చెల్లింపులలో టెక్నికల్ సమస్య ఏర్పడిందని పంచాయతీ సర్పంచ్ దేవాపురపు మీనా, ఎంపిటిసి లగుడు లక్ష్మీ తెలిపారు. ఈ నెల 22వ తేదీన బొడ్డవరవాలంటీర్ల ఒక నెల జీతం కట్ అనే వీర్షికను వార్తలో ప్రచురితమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సర్పంచ్ మీనా, ఎంపిటిసి లగుడు లక్ష్మి స్పందించి ఖండన తెలిపారు. ఈ సందర ్భంగా సోమవారం బొడ్డవర సచివాలయంలో వారు 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ సచివాలయంలోని స్టేషన్‌లో టెక్నికల్ సమస్య ఏర్పడిందని అందువల్ల మే నెలలో వాలంటీర్ల జీతాలు చెల్లింపులలో సమస్య వచ్చిందన్నారు. వాలంటీర్ల జీతాలు చెల్లింపులలో ఎటువంటి ఒత్తిళ్లు లేవని వారు సక్రమంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారని వచ్చే ఆగస్టు నెలలో మే నెలకు సంబంధించి వాలంటీర్ల జీతాలు చెల్లింపులు జరుగుతాయని వారు తెలిపారు.

### ఒక నెల వాలంటీర్ల జీతాలు చెల్లిస్తాను ఎమ్మెల్సీ రఘురాజు

బొడ్డవర సచివాలయం వాలంటీర్ల ఒక నెల జీతాలు స్వయంగా నేనే చెల్లిస్తానని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. వాలంటీర్ల ఒక నెల జీతాలు నిలిపివేసినట్లు ఈ విషయం నాదష్టికి వచ్చిందని అయితే దీనిపై ఆరా తీయగా సిస్టమ్‌లో టెక్నికల్ సమస్య వచ్చిందని అందువల్ల మే నెలకు సంబంధించిన వాలంటీర్లు జీతాలు చెల్లింపుల్లో జాప్యం జరుగుతున్నట్లు తెలిపారు. వాలంటీర్ల మే నెలకు సంబందించి వచ్చే నెల ఆగస్టులో జీతాలు చెల్లింపుల్లో మళ్ళీ జాప్యం చేస్తే స్వయంగా వాలంటీర్లకు అందాల్సిన ఒక నెల జీతాలు నేనే చెల్లిస్తానని ఎమ్మెల్సీ రఘురాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ ఆదారి అప్పారావు, వైసిపి నాయకులు బుద్ధరాజు మురళీ మోహన్‌రాజు, దేవాపురపు దేముడు, ఇన్‌చార్జి కార్యదర్శి బంగారునాయుడు, కార్యదర్శి రవిశంకర్ పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం అర్జీలకు సంతృప్తికర పరిష్కారం



పార్వతీపురం, జూలై 24 ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో తమ సమస్యలను తెలియజేసే అర్జీదారులకు సంతృప్తి కర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జగన్నకు చెబుదాం కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆర్.గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి.వెంకటరావుతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన అర్జీల పరిష్కారం నిమిత్తం సంబందిత జిల్లా అదికారులతో నేరుగాను, మండల అధికారులతో నేరుగాను వీడియో ద్వారా మాట్లాడి సమస్యలు పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.సామాజిక వ్యక్తిగత సమస్యలపై అర్జీలు అందజేసిన ప్రజలతో అధికారులు నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని,పరిష్కారం అర్జీదారు సంతృప్తి చెందే విధంగా ఉండాలని, సమస్యల పరిష్కారంలో నాణ్యత ఉండాలని తెలిపారు. ప్రజలు సామాజిక వ్యక్తిగత సమస్యలపై 106 అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ పి.కిరణ్‌కుమార్, జిల్లావైద్య ఆరోగ్యశాఖాదికారి బి.జగన్నాథరావు, జిల్లా ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ దేవుళ్ల నాయక్, జిల్లా సప్లయి అధికారి సూర్యారావు జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్ తదతరులు పాల్గొన్నారు.

## మహాశక్తి కార్యక్రమంతోనే మహిళల భవిష్యత్తుకు గ్యారంటీ



నెల్లిమర్ల, జూలై 24 ప్రభాతవార్త

టిడిపి రూపొందించిన మహాశక్తి కార్యక్రమంతో మహిళల భవిష్యత్తుకు గ్యారంటీ లభించనున్నదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగా ్రరాజు , పార్టీ మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జిల్లా టిడిపి మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి ఆధ్వర్యంలో నియోజక వర్గ మహిళా కమిటీ సభ్యులతో సోమవారం చర్చా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజుతో పాటు జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. వైసిపి హయాంలో మహిళలకు రక్షణ కరువయిందని, దాడులు , హత్యాలు, అత్యాచారాలు పెచ్చుమీరిపోయాయని అన్నారు. ఈ ప్రభుత్వం మహిళా సంక్షేమం గురించి పట్టించుకున్నదాఖలాలు లేవని వారు ఆరోపించారు. టిడిపి రూపొందించిన మహాశక్తి కార్యక్రమం మహిళలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. తల్లికి వందనం పేరుతో చదువుతున్న ప్రతి బిడ్డకు ఏడాదికి 15 వేలు, ఆడబిడ్డ నిధి పేరిట ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయిలు,దీపం పేరిట ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు,మహిళలకు ఆర్‌టిసి బస్సులో ఉచిత ప్రయాణం తదితర సదుపాయాలు కల్పించనున్నట్లు చెప్పారు. ఈ విషయాలను ప్రతి మహిళకు చేర్చాల్సిన బాధ్యత టిడిపి మహిళా కమిటీల ప్రతినిధులపైనే ఉందని బంగార్రాజు, వనజాక్షి వివరించారు. మహిళా కమిటీల ప్రతినిధులు చురుగ్గా కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. గ్రామ పర్యటనలకు సమాయత్తం కావలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, నియోజకవర్గ కమిటి అధ్యక్షురాలు చిల్ల పద్మ, జిల్లా కార్యదర్శి లెంక హైమావతి, జిల్లా అధికార ప్రతినిధి కింతాడ కళావతి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బొంతు ఉమా, ప్రధాన కార్యదర్శి కోట్ల సునీత, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార యదర్శి చీకటి సుహాసిని, నగర పంచాయితీ మహిళా అధ్యక్షురాలు రెడ్డి సంతోషి కుమారి, కౌన్సిలర్‌లు నరవ రామలక్ష్మి, ముడిమంచి లక్ష్మి, మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల లక్ష్మి, పొడుగు కృష్ణవేణి, మద్దు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు చోరీకి యత్నం



పార్వతీపురం, జూలై 24 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో గల సెంట్రల్ బ్యాంకులో చోరికి యత్నించిన దుండగులు గ్యాస్ కట్టర సాయంతో కిటికిను తొలగించి లోపలికి చొరబడిన దుండగులు బ్యాంకు లాకర్‌ను తొలగించేందుకు ప్రయత్నం విఫలమవ్వడంతో దుండుగులు పరారీ అయ్యారు. ఈ మేరకు ఈమేరకు పార్వతీపురం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర ప్రజల సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యం

### ఎంఎల్ఏ బడ్డుకొండ, ఎంఎల్సి డాక్టర్ సురేష్‌బాబు



నెల్లిమర్ల, జూలై 24 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజల సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంఎల్సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు), అన్నారు. మండలంలోని వల్లూరు, బొడ్డపేట, పెదతరిమిల్లో సోమవారం వైసిపి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఎంఎల్ఎ, ఎంఎల్సి, పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరించారు ప్రతి ఇంటికి వైసిపి ప్రభుత్వం నుంచి ఎంత లబ్ధిపొందారో వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తిరిగి జగన్మోహనరెడ్డి సిఎం అయ్యేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని బడ్డుకొండ , సురేష్‌బాబు సూచించారు.సంక్షేమ కార్యక్రమాలు అమలులో ఆంధ్రప్రదేశ్ ముందుందని అన్నారు. వలంటీర్ వ్యవస్థను మిగిలిన రాష్ట్రాల వారు కూడా ఆదర్శంగా తీసుకుని అమలు చేసేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలు మండల స్థాయి కార్యాలయ వరకు వెళ్లాల్సిన పని లేకుండా పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి,జేడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, వైస్ ఎంపీపీలు సారికి వైకుంఠనాయుడు, పతివాడ సత్యనారాయణ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్‌డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పంచాది శ్రీరాములునాయుడు, కంది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్య, వైద్యం సీఎం జగన్‌కు రెండు కళ్లు : ఎంపి ఎంవివి సత్యనారాయణ



శృంగవరపుకోట, జూలై 24 ప్రభాతవార్త

విద్య,వైద్యం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌కు రెండు కళ్లు లాంటివని విశాఖ ఎం.పి ఎంవివి సత్యనారాయణ తెలిపారు. సోమవారం ఎస్.కోటలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి సంబంధించిన 50 పడకలు నుంచి వంద పడకలు ఆసుపత్రిగా అభివృద్ధి, ఆధునీకరణలో భాగంగా నూతన భవనం మొదటి అంతస్తులో ఏర్పాటు చసిన రక్త నిల్వ కేంద్రం, ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎం.పి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంద్భంగా ఏర్పాటు ఏసిన సమావేశంలో ఎంపి మాట్లాడుతూ సామాన్య ప్రజానీకానికి వైద్యసేవలు విస్తృతస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడమే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ దృఢ సంకల్పమని ఆయన తెలిపారు.రాష్ట్రం రంగంలో వైద్య రంగంలో సీఎం జగన్ అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. ఈ రోజు విద్య, వైద్య రంగానికి సీఎం జగన్ ప్రతీ యేటా బడ్జెట్లో వేలాది కోట్ల రూపాయలను కేటాయిస్తున్నారని తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఈ రోజు ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల యంత్రాంగాలను ఏర్పాటు చేశారని తెలిపారు. రాష్ట్రంలో ఈ రోజు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను సీఎం జగన్ ఎంతో అభివృద్ధి, ఆధునీకరణ చేపట్టారని ఆయన కొనియాడారు. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్.కోటలోని ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఎస్.కోట నియోజకవర్గంతో పాటు ఎస్.కోటసమీపంలో ఉన్న అల్లూరి సీతారామరాజు (పాడేరు) జిల్లాలోని అరకు, అనంతగిరి ఏజెన్సీ మండలాల గిరిజన ప్రజలకు కూడా ఎంతో ఉపయోగంగా మారిందన్నారు. ఇక ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు ఉన్నారని ఆసుపత్రికి వచ్చే రోగులందరికీ తగిన వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ నాబార్డు నిధులతో ఏరియా ఆసుపత్రిని వంద పడకలుగా మార్చేందుకు పాత భవనాలు ఆధునీకరణ కొత్త భవనాలు నిర్మానం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, వైసీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, జిల్లా ఆరోగ్యసేవలు సమన్వయకర్త గౌరీశంకర్, రాష్ట్రఫోక్ డైరెక్టర్ వాకాడా రాంబాబు, ఎంపిపి సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపిలు సుధారాజు, వెంకటరమణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ లీలావతి, ఎస్.కోట సర్పంచ్ జి.సంతోషికుమారి, పలువురు సర్పంచ్, ఎంపిటిసలు, ఆసుపత్రి వైద్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే గడపగడప కార్యక్రమం



దత్తిరాజేరు, జూలై 24 ప్రభాతవార్త

ఇంటింటికి వెళ్ళి సమస్యలు తెలుసుకుని పరిష్కారం దిశగా చర్యలు చేపట్టడమే గడపగడప కార్యక్రమం ప్రదాన ఉద్దేశమని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. మండలంలో సోమవారం పెదకాద గ్రామంలో గ్రామ ఉప సర్పంచ్ సామి రెడ్డి ఈశ్వరరావు ఆధ్వర్యంలో గడపగడప కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను పత్రాల ద్వారా అందించి సమస్యలను తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఉంటే నేరుగా నాదష్టికి తీసుకొస్తే పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గడపగడపకు కార్యక్రమాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని పార్టీలకు కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని లబ్ధిపొందిన ప్రజలందరూ గుర్తించుకుని మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని దీవించాలన్నారు. ఏ రాష్ట్రంలో అనిన సంక్షేమ పథకాలు ఏ ముఖ్యమంత్రి పెట్టలేదని మన ముఖ్యమంత్రి జగనో ్మహన్‌రెడ్డి దీవించాలన్నారు. ఏ రాష్ట్రంలో ఇనిన సంక్షేమ పథకాఉ ఏ ముఖ్యమంత్రి పెట్టలేదని మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల కోసం ఎన్నో కొత్త సంక్షేమ పథకాలు తీసుకొచ్చి నేరుగా ఇంటి వద్దకే అందించాలని పిల్లల చదువుల కోసం నాడు-నేడు కింద కార్పొరేషన్ దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేసే పాఠ్యపుస్తఆలు ఇంగ్లీషు సిలబస్‌లో విద్యనందిస్తునానరన్నారు. పిల్లల చదువుల కోసం అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన వంటివి పెట్టి తల్లులు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నారన్నారు. అన్ని గ్రామాలకు తారు రోడ్డు సదుపాయం కల్పించానని మహిళలలకు జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటి కొళాయిలు వేశామని మండలానికి ఒక జూనియర్ కళాశాల మోడల్ స్కూల్ కేజీవిఇ హై స్కూల్ గురుకుల పాఠశాల అన్ని నేనే తెచ్చానని మండలాన్ని అన్ని రంగాలుగా అభివృద్ధి చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపిపిలు అప్పలనాయుడు, రమేస్‌నాయుడు, ఎంపిటిసి సత్యం, మాజీ జడ్పీటీసీ మంత్రి అప్పలనాయుడు, కుమార్‌నాయుడు, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ గురుమూర్తి, డిప్యూటీ తహశీల్దార్ రమేష్ అధికారులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల మిల్లెట్ ప్లాంట్‌ను సందర్శించిన జె.సి మయూరి అశోక్



లక్కవరపుకోట, జూలై 24 ప్రభాతవార్త

మండలంలోని కళ్లేపల్లి గ్రామంలో హార్టికల్చర్ డిపార్ట్ మెంట్ ద్వారా సబల సంస్థ ఆధ్వర్యంలో ఆర్.క.విపై పథకం ద్వారా 4.6 కోట్లుతో నిర్మించి మంగళవారం ప్రారంభించేందుకు సిద్దంగా ఉన్నా చిరుధాన్యాల మిల్లెట్ ప్లాంట్‌ను విజయనగరం జె.సి మయూరి అశోక్ సందర్శించారు. ఈ సందర ్భంగా ప్లాంట్ నిర్మాణం ముఖ్య ఉద్దేశాన్ని ప్లాంట్ నిర్మాణ సరళిని ఆయన పరిశీలించారు. అలాగే ఈ ప్లాంట్ ద్వారా చిరు ధాన్యాల చెల్లెమ్మలు భవిష్యత్‌లో చిరుధాన్యాల ద్వారా ఉత్పత్తి చేయబోయేుత్పత్తుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ జిల్లా అదికారి జమదగ్ని ఎంపిడి జ్ఞానేశ్వరరావు సబలసంస్థ కార్యదర్శి సరస్వతి ఏఒ స్వాతికుమారి సభల కోఆర్డినేటర్ ఈశ్వరరావు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ ప్లాంట్ మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించనున్నారు.


## నాటుసారా అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని పట్టుకున్న పోలీసులు



పాచిపెంట, జూలై 24 ప్రభాతవార్త

ఒడిసా నుంచి ఈ రోజు తెల్లవారుజామున మూడు గంటల సమయంలో ద్విచక్ర వాహనంలో 1500 నాటుసారా ప్యాకెట్లను అక్రమ రవాణా చేస్తుండగా పాచిపెంట పోలీసులు పట్టుకున్నట్లు స్థానిక ఎస.ఐ పకృద్దీన్ విలేకర్లకు తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారం మండల కేంద్రమైన పాచిపెంట గ్రామానికి చెందిన వై.సన్యాసి అనే వ్యక్తి 1500 ప్యాకెట్లను అక్రమంగా తరలిస్తుండగా సమాచారం మేరకు వలపన్ని నాటుసారాను ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు ఎస్.ఐ తెలిపారు. మత్తు పదార్థాలు ఖైనీ, గుట్కా, గంజాయి నాటు సారా, మద్యం అక్రమ రవాణాకి పాల్పడితే వారిని విడిచి పెట్టేది లేదని చట్టరీత్యా వారిపై చర్యలు తప్పవని అన్నారు.

## మోడల్ స్కూల్ హిందీ మాస్టర్ సస్పెండ్




మెంటాడ, జూలై 24 ప్రభాతవార్త

మండలంలోని పెదమేడపల్లిలోని మోడల్ స్కూల్ నుందు హిందీ టీచర్‌గా పని చేసుత్న్న వి.రామానంద సాగర్‌ను జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి ససె ్పండ్ చేశారు. ఈ నెల ఒకటో తేదీన బొబ్బిలి డిప్యూటీ డిఇఒ పి.బ్రహ్మజీరావు పాఠశాల విచారణకి వెళ్లగా విద్యార్థినీలు ఫిర్యాదు చేశారు. అమ్మాయిలు కొందరు డిఇఒ, డిప్యుటీ డిఇఒ నేరుగా పోన్ చేసి పిర్యాదు చేస్తూ ఏడ్చారు. కాబట్టి వారిపై క్రమశిక్షణా చర్యల్లో భాగంగా డిఇఒ సస్పెండ్ చేసినట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జి.వేణుగోపాలం తెలిపారు.

## ఐటిఐలో ప్రవేశాలకు కౌన్సిలింగ్

సీతంపేట,జూలై 24 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ ఐటిఐలో ప్రవేశాలకు 2023సెషన్స్‌కు సంబంధించి మిగిలిన సీట్లకు రెండవ విడత లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎం గోపాలక్రిష్ణ తెలిపారు.ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో 31వతేదిలోగా దరఖాస్తు చేసుకున్న వెంటనే మీ దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఐటిఐ నందు వచ్చే నెల 1వతేదిలోపల దరఖాస్తు సమయంలో సూచించిన వివరాల మేరకు అన్ని ఒరిజినల్ సర్టిఫికె ట్స్‌వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు.వెరిఫికేషన్ చేయించుకున్న అభ్యర్థులు మాత్రమే అడ్మిషన్‌ల కౌన్సిలింగ్‌కు వచ్చేనెల 3న తమ అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్లతో స్థానిక ఐటిఐ కేంద్రానికి హాజరుకావాలని కోరారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## చెముడు గ్రామంలో మహాశక్తి ప్రచారం



మక్కువ, జూలై 24 ప్రభాతవార్త

చెముడుగ్రామంలో సోమవారం మహాశక్తి కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు వెంట తిరుపతిరావు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హిమరక ప్రసాద్ మహాశక్తి ప్రచారంలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలంతా పార్టీని మళ్ళీ గెలిపించే విధంగా కష్టపడి పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒక్క తెలుగుదేశం పార్టీ వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖ్యాన రాము, మూడడ్ల బలరాం,కరణం రామినాయుడు, బొంగు బాస్కరరావు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 28 నుంచి హింసపై పోరుయాత్ర



గజపతినగరం, జూలై 24 ప్రభాతవార్త

ఈ నెల 28 నుంచి ఆగస్టు 9 వరకు రాష్ట్ర వ్యాప్తంగా హింసపై పోరుయాత్ర పేరిట బస్సుజాత నిర్వహించనున్నట్లు ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు వి.లక్ష్మి తెలిపారు. సోమవారం మండలంలోని బంగారమ్మపేట గ్రామంలో ఐద్వా ఆధ్వర్యంలో హింసపై పోరు యాత్ర కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర ్భంగా మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో చిన్నారులు, మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని ఐద్వా ఆధ్వర్యంలో జూలై 28 నుంచి ఆగస్టు 9 క్విట్ ఇండియా దే వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగు బస్సుజాతా వేదడుతున్నామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ జాత 30వతేదీన సాయంత్రం ఐదు గంటలకు గజపతినగరం మెంటాడ రోడ్డు జంక్షన్ వద్దకు వస్తుందన్నారు. ఈ జాతాలో గజపతినగరం నియోజకవర్గంలో ఉన్న మహిళలందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. దేశంలో మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలపై రోజురోజుకు అత్యాచారాలు పెరుగుతున్నాయన్నారు. ఢిల్లీలో శ్రద్ధ వాకర్, బొంబాయిలో సరస్వతి వైద్యనిపై చెరుకుపల్లిలో అమర్నాథ్‌ను అతి క్రూరంగా జరిగిన హత్యలు దేశానికి, సమాజానికి అవమానం తీసుకొచ్చాయన్నారు. దేశంలో ఏదో ఒక మూల ప్రతి నిమిషానికి ఒక అఘాయిత్యం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, మహిళలకు రక్షణ కల్పించాలని, ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి వెంటనే బాధ్యులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ నాయకులు అచ్చియమ్మ, రజక, శుభ, సన్యాసమ్మ, నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ముసురుతో రైతుల్లో హుషారు



గరివిడి, జూలై 24 ప్రభాతవార్త

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. సాధారణ ప్రజానీకం గ్రీష్మతాపం నుండి విముక్తి లభించిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆలస్యంగా రుతుపవనాలు కురిసినా వాతావరణంలో చల్లదనం, పొలాల్లో నీరు చేరే పరిస్థితి ఏర్పడటం ముదావహం. రైతులు ఇప్పటికే నారు పోశారు. నారుకి జీవం పోసే పరిస్థితి వర్షాలతో రాగా, చల్లదనం ఆహ్లాదంతో ప్రజానీకంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఇంతకాలం చినుకు చుక్కకోసం పరితపించే రైతులకు వరుణుడు కరుణించడంతో వారిలో ఆనందం తొంగిచూస్తోంది. రైతుల మోముల్లో దరహాసం వెల్లివిరిస్తోంది. ప్రకృతి కరుణపైనే వ్యవసాయం చేసే రైతన్నలకు గత రెండు రోజులుగా కురిసే వర్షాలు మురిపిస్తున్నాయి. ముసురు మున్ముందు కూడా కొనసాగాలని, తమ పొలాల్లోను, చెరువుల్లోను నీటి నిల్వ పెరగాలని అన్నదాతలు ఆశిస్తున్నారు. ప్రకృతిని నమ్మి పంటలు పండించే కర్షక బిడ్డలకు వరుణుడు కరుణే శ్రీరామరక్ష ముసురుతో రైతుల్లో హుషారుగా సాగు సేద్యానికి సన్నద్ధమయ్యారు.

## 30 ఏళ్ల తరువాత ఆత్మీయ కలయిక



కురుపాం, జూలై 24 ప్రభాతవార్త

కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకునే 30 ఏళ్ళ తరువాత కలుసుకున్న విద్యార్థులు ఆనందానికి అంతులేకుండా పోయింది. ఆదివారం విద్యార్థులంతా పార్వతీపురంలో ఒక కల్యాణ్ మండపంలో కలుసుకున్నారు. స్నేహితులు సన్నిహితులు సమావేశం ముందుగా 10 గంటలకు జ్యోతి ప్రజ్వలన మహిళా స్నేహితురాలితో ప్రారంభించారు. తదుపరి ఫారాన్‌లో ఉన్న బి.పైడిరాజు, సతీష్ మాట్లాడుతూ అందరూ 30 సంవత్సరాలు తరువాత కలవడం చాలా ఆనందంగా ఉందని తరువాత మాట్లాడుతూ ఒకటో తరగతి నుంచి వారి వారి స్వీట్‌మెమరీస్‌లను గుర్తు చేసుకున్నారు. ఎవరు ఎవరి కష్టాలు సుఖాలు తెలియజేసే వారికి సహాయం చేయాలని నిర్ణయించారు. పాటలతో, అదేవిధంగా పాడి జ్యోతి డాన్స్‌లతో సందడి చేశారు. ఈ వంద మంది బ్యాంచ్ పాల్గొనగా ఆనందంగా ఆహ్లాదకరంగా అంబరాన్ని అంటిన సంబరంగా జరిగింది. ఆఖరుకు అల్లువాడ మాధవి భర్త దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తన ఉద్యోగానికి కారణం తన మిత్రుడు గోపి సహకారం అని చెప్పడం తుది మెరుపుగా జరిగింది.

## పాఠశాల భవనాలు త్వరగా పూర్తి చేయాలి



మక్కువ, జూలై 24 ప్రభాతవార్త

పాఠశాల భవనాలు త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్‌దండే ఆదేంచారు. సోమవారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన మక్కుం మండలంలో అనసభద్రలో నిర్మాణంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల భవనాలు పరిశీలించారు. నిర్మాణాల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. భవన నిర్మాణాలు వేగవంతం చేయాలని గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆగస్టు నెలలో ఒకటి, అక్టోబర్ నెలలో ఒకటి, మిగిలినవి మరో రెండు నెలల్లో పూర్తి చేస్తామని ఇంజనీరింగ్ అదికారులు తెలిపారు. విధులు కేటాయింపులో చర్యలు తీసుకుంటామని ముఖ్య కార్యదర్శి చెప్పారు. విద్యార్థులకు వసతి సౌకర్యాలు అవసరమని ఆయన అన్నారు. ప్రతీ భవనం ఉత్తమంగా ఉండాలని, ఆధునిక వ్యవస్థకు అనుగునంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల బోధన, ఆహారం పట్ల ప్రత్యేక దృష్టి చూపాలన్నారు. విద్యార్థులకు ఉన్నత ఉపాధి, విద్యావకాశాలు స్పష్టంగా తెలియజేసి మార్గదర్శకత్వం ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున ఖర్చు చేస్తుందని వాటి ఫలితాలు విద్యార్థులు పొందాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి పి.విష్ణుచరణ్, గిరిజన సంక్షేమ శాఖ చీఫ్ ఇంజనీరు శ్రీనివాస్, కార్యనిర్వాహక ఇంజనీరు జె.శాంతీశ్వరరావు, జిల్లా గిరిజన సంక్షేమ సాధికారిత అధికారి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## స్పందనలో పలు సమస్యలు పరిష్కారం

తెర్లాం, జూలై 24 ప్రభాతవార్త




మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శంబంగి రామకృష్ణ ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ సమస్య పరిష్కారమే ధ్యేయంగా ఈ జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించబడుతుందని నేటి కార్యక్రమంలో సుందరాడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అద్దంకి వెంకటరావు, 16 గురు మహిళలు జగనన్న లేఅవుట్ నుందు నీటి సదుపాయం లేకపోవట వల్ల కడుతున్న ఇళ్లకు నీళ్ల తడపడం కష్టంగా ఉందని ఎలక్ట్రికల్ స్తంఆలు వేసి విద్యుత్ అందించాలని కోరారు. దీనికి ఎంపిడిఒ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీరు ఎలక్ట్రికల్ వారికి మండలంఓల ఉన్న ఎలక్ట్రిక్ సమస్యలు, మండలంలో మొత్తంలో జగనన్న లేఅవుట్లలో తక్షణమే విద్యుత్ కల్పించాలని చరవాని ద్వారా కోరగా ఎస్ఈ సానుకూలంగా స్పందించారు. అరసబలగ గ్రామ యువత, గ్రామంలో ప్రదాన కాలువలు,రోడ్లు, నీటి పైపులు పాడయ్యాయని వర్షం పడనప్పుడు రోడ్లపై వర్షపు నీరు, మురికి నీరు మంచినీటి పైపులలో కలపడం వల్ల ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలపగా గత శుక్రవారం గ్రామంలో ఎంపిపి, ఎంపిడిఒ పర్యటనపై పేర్కొన్న విషయం పరిశీలన చేయడం జరిగిందని మరమ్మతులకు గ్రామీణ నీటి పౌరుదల శాఖ ఏఈ వారికి పరిష్కారం కోసం ఎస్టిమేషన్ వేసి పంపాల్సిందిగా కోరామని తెలిపారు.

# సమస్యలు పరిష్కరించండి

సీతంపేట, జూలై 24 ప్రభాతవార్త



తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని గిరిజనులు స్పందనలో ఐటిడిఎ పీవో కల్పనకుమారిని కోరారు.సోమవారం స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో ఐటిడిఎ పీవో కల్పనకుమారి ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు.ఈ స్పందనకు మొత్తంగా 151వినతులు వచ్చాయి.వీటిలో నడిమిగూడ గ్రామంలో చెక్‌డ్యాం నిర్మించాలని సవర అశ్విని కోరారు.అంగన్‌వాడీ హెల్పర్ పోస్టు ఇప్పించాలని కొడిపిల్లగూడకు చెందిన సవర సుస్మిత కోరగా అటవీహక్కు పట్టా ఇప్పించాలని కుద్దపల్లికి చెందిన సవ కూర్మారావు కోరారు.ఆశా కార్యకర్త పోస్టు ఇప్పించాలని కొత్తబాలేరుకి చెందిన సవర చిన్నారి పీవోను కోరారు.హౌసింగ్ బిల్లు ఇప్పించాలని కె స్వర్ణకుమారి,కమ్యూనిటీ పట్టా ఇప్పించాలని ఎగవ ద్వారబందంకి చెందిన సవర వెంకయ్య,మొగదారగూడ గ్రామానికి సిసి రహదారి నిర్మించాలని సవర బంగారు కోరారు.ఇలా అనేక సమస్యలు పరిష్కారం కోరుతు పెద్దఎత్తున స్పందనకు వినతులు వచ్చాయి.స్పందనలో పీవోతో పాటు ఏపీవో రోస్‌రెడ్డి,డిడి శ్రీనివాసరావు,డిప్యూటి డిఇఓ లిల్లీరాణి పలుశాఖలకు చెందిన ఉమ్మడి జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

# ఓట్ల పరిశీలనలో అప్రమత్తంగా ఉండండి

## తెదేపా ఇన్‌చార్జ్ జయక్రిష్ణ



సీతంపేట,జూలై 24 ప్రభాతవార్త

ఃఓట్ల పరిశీలన,కొత్త ఓట్లు చేర్పులు,మరణాల ఓట్లు తొలగింపు,తప్పుడు ఓట్లు ధృవీకరించడం పట ్ల తెలుగుదేశం పార్టీ బిఎల్‌ఓలు అప్రమత్తంగా ఉండాలని పాలకొండ తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్ ్జ నిమ్మక జయక్రిష్ణ సూచించారు.సోమవారం స్థానిక మండల కేంద్రం సీతంపేటలోని పార్టీ కార్యాలయంలో మండల నాయకులు,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జయక్రిష్ణ మాట్లాడుతు ఇంటింటికి వెళ్లి ఓట్లను పరిశీలిస్తున్న ప్రతీ ఒక్క బూత్ బిఎల్‌ఓలతో తెదేపా పార్టీ బిఎల్‌ఓలు కలిసి పనిచేయాలన్నారు.ప్రతీ ఒక్క ఓటు విలువైనదని,దొంగ ఓట్లు గుర్తిస్తే వెంటనే అప్రమత్తమవ్వాలన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి బి చంద్రరావు,మండల పార్టీ కన్వీనర్ సవరతోట మొఖలింగం,సీనియర్ నాయకులు ఎన్ నాగేశ్వరరావు,సర్పంచ్ బి నీలయ్య,నాయకులు,పార్టీ బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో మహాశక్తి యాత్ర

సీతంపేట,జూలై 24 ప్రభాతవార్త



మండలంలోని పలు గిరిజన గ్రామాల్లో తెదేపా పార్టీ ప్రవేశపెట్టిన భవిష్యత్తుకు గ్యారంటీ మహాశక్తియాత్ర నిర్వహిస్తున్నారు.పాలకొండ నియోజకవర్గ బాధ్యులు నిమ్మక జయక్రిష్ణ ఆదేశాల మేరకు చినబగ్గ పంచాయతీ పరిధిలోని గిరిజన గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.టిడిపి మేనిఫెస్టో ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లడానికి ప్రతీ కార్యకర్త కృషిచేయాలని మహాశక్తి ప్రచారకర్త తోయక సంధ్యారాణి అన్నారు.ఈ సందర్భంగా ప్రతీ ఇంటి గడపకు వెళ్లి తెదేపా మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాల పై ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటీసి ఆరిక సువర్ణ,ఎన్ రోజా,ఎన్ దమయంతి,బుచ్చమ్మ ,సరస్వతి,ఐటిడిపి బి రామారావు,ఎస్సీ సెల్ గంటా సుధాకర్,టిఎన్ఎస్ఎఫ్ నిమ ్మక దుర్గారావు,బి ఉమాకాంత్,పి శంకర్,మిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్‌హెచ్‌పిలు ప్రధాన కేంద్రాల్లో ఉండాలి... లేదంటే చర్యలు తప్పవు

## జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి జగన్నాధరావు



వీరఘట్టం, జూలై 24 ప్రభాతవార్త

వైఎస్సార్ హెల్త్ క్లీనిక్ ఎం.ఎల్.హెచ్.పిలు స్థానికంగానే నివాసం ఉండాలని లేదంటే చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బగాది జగన్నాధరావు హెచ్చరించారు. మండలంలోని వండవ గ్రామంలో వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌ను సోమవారం తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడారు. ఎంఎల్‌హెచ్‌పిలు స్థానికంగానే నివాసం ఉండే విధంగా సంబంధిత వైద్య అధికారులు పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. స్థానికంగా నివాసం లేకపోతే సంబంధిత వైద్య అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. హెల్త్ క్లీనిక్‌లకు సరఫరా చేసిన పరికరాలు, మందులు సక్రమంగా వినియోగించాలని ఆయన పేర్కొన్నారు. శాశ్వత భవనాలు అందుబాటులో లేని గ్రామాల్లో అద్దె భవనాల్లో ఉండేందుకు అవకాశం కల్పించామని ఆయన అన్నారు. రానున్న మూడు నెలలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాకాలంలో ప్రబలే వ్యాధులు, తీసుకోవల్సిన ముందు జాగ్రత్తలపై ప్రజలలో అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో జ్వరాల సర్వే నిర్వహించి జ్వరాలు ఉన్నవారికి మాత్రలు అందించాలని, వైద్యసేవల పట్ల నమ్మకం పెంపొందించాలని హితవు పలికారు. గర్భిణీల సమాచారం విధిగా ఉండాలని, అందులో హైరిస్క్ గర్భిణీల వివరాలు స్పష్టంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. సమయానుసారంగా వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ప్రసవ తేదీలను తెలియజేసి ముందుగానే ఆసుపత్రిలో చేర్పించాలని ఆయన పేర్కొన్నారు. ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు ఇతరమందులు అందించాలని, పౌష్టిక ఆహారం కిట్లు పొందుతున్నది లేనిది ఆరా తీయాలని ఆయన చెప్పారు. సిబ్బంది స్థానికంగా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.

# రైతులు సద్వినియోగం చేసుకోండి

## ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్

వీరఘట్టం, జూలై 24 ప్రభాతవార్త



ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌లు అన్నారు. మండలంలోని యు.వెంకంపేట గ్రామ పంచాయతీ పరిధిలో 15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఉద్యానవన పంటల సమీకరణ కేంద్రం మరియు సోలార్ శీతల గిడ్డంగి కేంద్రాలను ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడారు. ఇది రైతుల ప్రభుత్వమని, రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ఏకైక ప్రభుత్వమని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, వైస్ ఎంపీపీ పర్రి విజయలక్ష్మి, కర్రి లీలాప్రసాద్, సొంటేన సింహాచలం, దమలపాటి ఉమామహేశ్వరరావు, గొర్రెల బలరాంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ధర్నా జయప్రదం చేయండి



బలిజిపేట, జూలై 24 ప్రభాతవార్త

బలిజిపేట ప్రజా సంఘాల కార్యాలయంలో జూలై 24వ తేదీన మద్యాహ ్నం భోజన కార్మికుల సమావేశం ఆ సంఘనాయకులు భవాని అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఆ సంఘ నాయకురాలు లక్ష్మి మాట్లాడుతూ మధ్యాహ్న బోజన పథకం గత 20 సంవత్సరాలుగా నుంచి నిర్వహిస్తున్న మాకు ఏ ప్రభుత్వం వచ్చిన మా సమస్యలు పట్టించుకోవడం లేదని చాలీచాలని జీతంతో వెట్టిచాకిరి చేస్తున్నామని పెరుగుతున్న ధరలకు అనుకూలంగా మెనుచారీజలు పెంచాలని జీతాలు పెంచాలని స్కూళ్ళలో మౌళిక సదుపాయాలు వంట షెడ్డు సబ్సిడీ గ్యాస్ యూనిపాం గుర్తింపు కార్డులు ఇవ్వాలని గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని రాజకీయ వేదింపులు ఆపాలి 20 సంవత్సరాలు నుంచి పని చేస్తున్న తట్టుకోటి గుణమ్మను తిరిగి విధుల్లోకి తీసుకురావాలని జగన్మోహన్‌రెడ్డి అధికారులకు వస్తే మా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశతో ఎదురు చూశామని ఇప్పటికైనా మా ఆశలు మా సమస్యలు పరిష్కారం చేయాని అన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రం మండల విద్యాశాఖాధికారి సామల సింహచలానికి తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి గౌరమ్మ, రూప, సంతు, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# విజయగణపతికి పంచామృతాభిషేకాలు

విజయనగరం టౌన్, జూలై 24 ప్రభాతవార్త



ప్రముఖ ఆద్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో సోమవారం ఉదయం విజయగణపతికి ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయం అర్చనలు చాణక్య, శ్రీహర్షల ఆధ్వర్యంలో హస్తా నక్షత్రాన్ని పురస్కరించుకుని విజయగణపతికి స్నపనం, పంచామృతా భిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు చేశారు.ఈ ఉత్సవాల్లో ఎన్‌సిఎస్ ట్రస్టు సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజపల్లి దంపతులు, శ్రీనివాసరాజు, ఎన్.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ మారణహోమాన్ని ఆపాలి

## ఆర్‌ఆర్‌ఎస్ కార్యకర్తలను శిక్షించాలి

సీతంపేట, జూలై 24 ప్రభాతవార్త



మహిళల్ని నగ్నంగా ఊరేగించిన ఆర్‌ఆర్‌ఎస్ కార్యకర్తలను కఠినంగా శిక్షించి,మహిళలకు రక్షణ కల్పించాలని గిరిజనసంఘం నాయకులు అప్పారావు,భాస్కరరావులుడిమాండ్ చేసారు. మణిపూర్‌లో జరిగిన ఘటనను ముక్తకంఠంతో అందరూ ఖండించాలన్నారు. సోమవారం మణిపూర్ ఘర్షణలను నిరసిస్తూ ఆదివాసీ గిరిజనసంఘం ఆధ్వర్యంలో గిరిజనసంఘం కార్యాలయం నుండి ఐటిడిఎ వరకు నిరసనర్యాలీ చేపట్టారు.ఈ నిరసన కార్యక్రమంలో గిరిజనసంఘం జిల్లా అధ్యక్షులు ఎం లక్ష్మణరావు, తిరుపతిరావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణలో అద్భుతమైన ఫలితాలు సాధించాలి



పార్వతీపురం, జూలై 24 ప్రభాతవార్త

జిల్లాను స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అద్భుతమైన ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కమార్ తెలిపారు. సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం అనంతరం స్వచ్ఛ సర్వేక్షణ్ గోడ పత్రికను విడుదల చేశారు.స్వచ్ఛ సర్వేక్షణ్, ప్రపంచం లోని అతిపెద్ద పట్టణ పారిశుద్ధ్య, పరిశుభ్రత సర్వే అని, పట్టణాలు నగరాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని పెంపొందించడంలో, పౌరులకు వారి సేవలు మెరుగుపరచడానికి పరిశుభ్రమైన నగరాలను రూపొందించడంలో ఇది కీలకమైందన్నారు.

## బహిరంగ మలవిసర్జన వద్దు

మరుగుదొడ్డిలో కాకుండా బహిరంగ వాతావరణంలో మలవిసర్జన చేయడం మానుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బహిరంగ మలవిసర్జన అనే వ్యాధులకు, అంటురోగాలకు గురవుతారని ఆయన పేర్కొన్నారు. బహిరంగ మల విసర్జన రహితంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. మన వ్యర్థాల నిర్వహణ, మల వ్యర్థాల నిర్వహణ, మలిన వ్యర్థాల నీటి నిర్వహణ, ప్రజలకు అవగాహన, నైపుణ్యత పెంపుపై దృష్టి సారించి సంపూర్ణ స్వచ్ఛత వైపు అడుగు వేద్దామని మన గ్రామాన్ని, జిల్లాను బహిరంగ మల విసర్జన రహితంగా మార్చుకుందామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూవివాదంలో వి.ఆర్.అగ్రహారం సర్పంచ్‌పై దాడి

రాజాం, జూలై 24 ప్రభాతవార్త



మండల కేంద్రం విఆర్.అగ్రహారం గ్రామంలో భూ వివాదంలో తమ వర్గీయులు ఆదివారం రాత్రి మద్యం మత్తులో ఇంటి లోపలికి వచ్చి తనపై, తన బంధువులపై కర్రలతో దాడికి పాల్పడ్డారని, అసభ్య పదజాలంతో దుర్భాషలాడారని గ్రామ సర్పంచ్ డబ్బాడ ఆదిలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మధ్యకాలంలో ఉద్దవోలు కృష్ణ మాస్టర్ హత్య మరువక ముందే ఇలాంటి దాడులు, దౌర్జన్యాలు జరుగుతుండడంతో స్థానికంగా కలవరం రేగుతుంది. తక్షణమే పోలీసులు స్పందించి తమపైన, నా బంధువులపైన దాడులకు పాల్పడిన సత్యంనాయుడు, చంద్రనాయుడు, దాలినాయుడుపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ సర్పంచ్ ఆదిలక్ష్మి, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# సక్రమంగా ఓటరు సర్వే కార్యక్రమం



శృంగవరపుకోట, జూలై 24 ప్రభాతవార్త :

ఎస్.కోట మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి ఆగస్టు 21 ఆగస్టు వరకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ లెవెల్ ఆఫీసర్ ఇంటింటికి వెళ్ళి ఓటరు సర్వేలో వారితో పాటు ప్రతిపక్షపార్టీలు నియమించుకున్న బూత్ లెవెల్ ఏజెంట్‌లు కూడా పాల్గొని ఆయా గ్రామాలలో ఉన్నత బూత్‌లు ప్రకారంగా సర్వే చేయాలని కేంద్ర,రాష్ట్ర ఎన్నికల సంఘాలు ఆదేవాలు ఇచ్చాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోటమండల పార్టీ అధ్యఓఉడు జి.ఎస్.నాయుడు, రాష్ట్ర ఐటీడిపి కార్యదర్శి చెక్కా కిరణ్‌కుమార్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, వార్డు మెంబర్ సరిపల్లి రామకృష్ణ, యువత పెదగాడ రాజు,తదితరులు పాల్గొన్నారు.

# అసంతృప్తికర వినతులపై ప్రత్యేక దృష్టి : జిల్లా కలెక్టర్

విజయనగరం, జూలై 24 ప్రభాతవార్త



జగనన్నకు చెబుదాంలో వచ్చిన వినతులు పరిష్కరించిన తీరుపై ఆయా అర్జీదారులు సంతృప్తి చెందినట్లయితే ఆయా వినతులను మళ్లీ పరిశీలించి సంతృప్తికర రీతిలో పరిష్కారా నికి చర్యలు చేపట్టా లని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఎస్.జిల్లా అధికారులను ఆదేశించారు. ఇటువంటి వినతుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాల న్నారు. దీంతో పాటు స్పందనకు కొనిన సమస్యలపై పదేపదే వస్తున్న వినతుల పరిష్కారానికి అధికారులు సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. గత వారంలో అసంతృప్తి వ్యక్తమైన వినతుల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సోమవారం జిల్లా అధికారులతో సమీక్షించారు. పశు సంవర్థక, గృహ నిర్మాణం, విద్యుత్, రోడ్లు భవనాలు పంచాయతీరాజ్, పౌరసరఫరాలు, సాంఘిక సంక్షేమ గురుకులాలు తదితర శాఖలకు సంబంధించి 96 వినతుల పరిష్కారంపై అర్జీదారుల నుంచి అసంతృప్తి వ్యక్తమైందని పేర్కొంటూ ఆయా వినతుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలపై శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు. మినీ గోకులం బిల్లులకు సంబంధించి డుమా, పశుసంవర్ధక శాఖాధికారులు సంయుక్తంగా సమస్యను పరిష్కరించాలని సూచించారు. గ్రీవెన్స్‌కు 223 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్,డిఆర్ఓ గణపతిరావు, ఆర్డీఓ ఎం.వి సూర్యకళ, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌లు సూర్యనారాయణ, సుదర్శన దొర, పద్మలత తదితరులు వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అదికారులు సూచనలు చేశారు.



# నాటుసారా ధ్వంసం

సీతంపేట, జూలై 24 ప్రభాతవార్త

పలు దాడుల్లో పట్టుబడ్డ నాటుసారాను పోలీసులు ధ్వంసం చేసారు.సోమవారం పాలకొండ డిఎస్పీ వివి క్రిష్ణారావు ఆధ్వర్యంలో 173.5లీటర్ల నాటుసారాను నాశనం చేసారు.ఈ సారా గతంతలో 13కేసులలో పట్టుబడినదిగా సీతంపేట ఎస్సై నీలకంఠరావు తెలిపారు.డిఎస్పీతో పాటు పాలకొండ,సీతంపేట ఎస్సై ్సలు,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# దివ్యాంగులకు స్వచ్ఛంద సంస్థలు చేయూత అందించాలి



విజయనగరం టౌన్, జూలై 24 ప్రభాతవార్త

దివ్యాంగులకు స్వచ్ఛంద సంస్థలు చేయూత అందించాలని రోటరీ సెంట్రల్ క్లబ్ అధ్యక్షుడు వి.వి.రాజేష్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని కంటోన్మెంట్ సాలిపేటలో ఉన్న సారధి వెల్ఫేర్ అసోసియేషన్ వికలాంగ కేంద్రంలో ఉన్న 30 మంది అంధ మహిళా డిగ్రీ విద్యార్థినులకు రోటరీ సెంట్రల్ క్లబ్ ఆధ్వర్యంలో దుస్తులు అందజేశారు. 25 వేల రూపాయలు నగదు అందజేశారు. కిరణ్ సామాగ్రి కోసం ప్రతి నెల పదివేల రూపాయలు అందజేస్తామన్నారు. మూగ విద్యార్థి రాజేశ్వరి పుట్టినరోజు వేడుక నిర్వహించారు. ఈ కార్యమ్రానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజేష్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా ఈ ఏడాది నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో వికలాంగులకు వీటిని అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు డాక్టర్ సునీత, డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, గ్రంధి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు

విజయనగరం 24ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు మెరుగైన వైద్యసేవలు అందాంచాలన్న ఉద్దేశంతో50నుంచి వంద పడకల ఆసుపత్రిగా రూపొందించామని ఎంపి ఎంవి సత్యనారాయణ, ఎమ్మెల్యే కదుబండి శ్రీనివాసరావు, ఎంఎల్సీ ఇందికూరి రఘురాజు, ఎలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు ,వైఎస్ఆర్‌సిపి రాష్ట్రకార్యదర్శి రొంగలిజగన్నాథం అన్నారు. మొదటి అంతస్తులో రక్తనిల్వ కేంద్రం ,నవజాత శిసు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేసామని అన్నారు. గర్భినీలు ప్రసవాలకు , ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని చూచించారు.ప్రభుత్వం ఆసుపత్రులను బలోపేతం చేసి అన్నిరకాల వైద్యసేవలు అందించగడమే లక్ష్యంగా సౌకర్యాలు సమకూర్చుతుందని అన్నారు. ప్రతీ ఎటా మందులకోసం లక్షలాది రూపాయులు వెచ్చిస్తుందన్నారు. ఆదునిక వైద్యం అందించిడానికి నైపుణ్యం కలిగిన వైద్యులను నియమిస్తున్నామని అన్నారు. ఈత్యవసర వైద్యసేవలు కూడా అందించడానికి సకల సౌకర్యాలు , ఆధలునిక పరికరాలు ఏర్పాటు చేసామన్నారు. ఈకార్యక్రమంలో అసుపత్రి సిబ్బంది , ప్రజా ప్రతినిధులు , ఎంపిపి సండి సోమేశ్వరరావు,తదిరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో తన సొంత ఖర్చులతో డ్రైనేజీలను శుభ్రం చేయిస్తున్న మాధవి



భోగాపురం, జూలై 24 ప్రభాతవార్త

పూసపాటిరేగ మండలంలోని కొళాయివలస గ్రామంలో గత సంవత్సరం కాలం నుంచి పారిశుద్ధ్యం బాగోలేదని ప్రభుత్వం వారు కాలువలు తీయలేదని ఆ గ్రామస్తులు లోకం మాధవి దృష్టికి తీసుకుని రాగా, వెంటనే స్పందించి మాధవి కాలువలను తన సొంత ఖర్చుతో శుభ్రం చేయించారు.

# సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ఆదర్శం : తిలక్



నందిగాం, జూలై 24 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పాలన వల్ల మన రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. సోమవారం దేవలభద్ర గ్రామంలో సర్పంచ్ ప్రతినిధి చింతాడ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యమ్రంలో తిలక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా అవినీతి రహితంగా సంక్షేమ పథకాలు అమలు చేయడం వల్ల పేద ప్రజలకు ఎంతో జరుగుతుందన్నదని అన్నారు. మహిళా సంక్షేమమే లక్ష్యంగా పథకాలన్నీ నేరుగా మహిళల పేర్లు ఇవ్వడం నూతన ఒరవడికి జగన్మోహన్‌రెడ్డి నాంది పలికారని అన్నారు. నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా మారిందని ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని కోరారు. అనంతరం తిలక్, ప్రజాప్రతినిధులు, అధికారులు లబ్ధిదారులకు 11 రకాల సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, సర్లాన బైరాగి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావుయాదవ్, జెసిఎస్ మండల కన్వీనర్ జద్యాడ జయరాం, ఎంపీటీసీ సభ్యులు సర్లాన విలాసరాణి, నడుపూరు పాపారావు, అంబోడి విష్ణు, ఎంపీడీఓ శివప్రసాద్, మండల సర్పంచ్‌లు పొందల లచ్చయ్య, బొమ్మాళి గున్నయ్య, పల్ల అప్పారావు, బొంగి మోహనరావు, పేరాడ యుగంధర్, డిప్యూటీ తహశీల్దార్ భాగ్యలక్ష్మి, పలువురు మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మండలంలో పలు సమస్యలపై స్పందనలో ఫిర్యాదు



మెళియాపుట్టి, జూలై 24 ప్రభాతవార్త

మెళియాపుట్టి మండలంలో పలు సమస్యలపై సోమవారం స్పందనలో జనసేనపార్టీ ఫిర్యాదు చేయడం జరిగింది. ముఖ్యంగా మెళియాపుట్టి మండల కేంద్రంలో ఎక్కడబడితే అక్కడ చెత్త ఉందని వీధిలైట్లు లేవని, కొసమాల గ్రామంలో ఇటీవల వర్షంవల్ల హరిజన వీధి పూర్తిగా మునిగిపోయిందని కొన్ని దశాబ్దపు కాలం నుంచి చందనగిరి, అనంతగిరి, కేరాసింగి గ్రామాల్లో సమస్యలపై జనసేన పార్టీ స్పందనలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కంచరాన సాయిప్రతాప్, ఎం.శ్రీను, వెంకటరావు, రాకేష్, రాము పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో జె.ఎల్.ఎం.కు గాయాలు



వీరఘట్టం, జూలై 24 ప్రభాతవార్త

మండలంలోని కొట్టుగుమ్మాడ గ్రామానికి చెందిన జూనియర్ లైన్‌మెన్ గురాన శ్రీనివాసరావు సోమవారం విధి నిర్వహణలో విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాల పాలయ్యాడు. ఈయన రేగులపాడు సచివాలయంలో జెఎల్‌ఎంగా పనిచేస్తూ కిమ్మి సచివాలయంలో ఇన్‌చార్జ్‌గా పని చేస్తున్నాడు. విద్యుత్ అంతరాయం వచ్చిందంటూ వచ్చిన సమాచారం మేరకు వెళ్లిన ఈయనకు ఈ దుర్ఘటన సంభవించింది. స్తంభం ఎక్కేముందు ఎల్‌సి తీసుకున్నానని భావించి స్తంభం ఎక్కాడు. అయితే కమ్యూనికేషన్ గ్యాప్ కారణంగా తొందరపడడంతో ఈ విపత్తు సంభవించినట్లు వారు చెబుతున్నారు. జెఎల్‌ఎంను వైద్య చికిత్సల కోసం విద్యుత్‌శాఖ అధికారులు శ్రీకాకుళం తరలించారు. అక్కడ నుంచి విశాఖపట్నంలోని మెడికోవర్ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం విద్యుత్‌శాఖాధికారులు తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉంది.

# డిస్ట్రిక్ తైక్వాండో బ్లాక్ బెల్ట్ టెస్ట్‌లో అర్హత పొందిన విద్యార్థులకు అభినందనల

విజయనగరం టౌన్, జూలై 24 ప్రభాతవార్త

డిస్ట్రిక్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన బ్లాక్ బెల్ట్ టెస్ట్‌లో 8 మంది విద్యార్థులు అర్హత పొందిన వారు పి.పునీత్, వి.కుశాల్, కె.సాహిత్య, సంకీర్తన, ఎస్.సాత్విక్, ముఖేష్, రిషి, లికిత్ వీరుపష్టవాన్ బ్లాక్ బెల్ట్ అర్హత పొందిన వారు. వీరిని జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గురాన అయ్యలు సి.హెచ్ వేణుగోపాలరావు, కోచ్ యశస్విని, గగన్,రాజు, చైతన్య వీరికి అభినందనలు తెలిపారు.



25-7 Pg 9cheli :Layout 1 1/1/02 6:23 AM Page 1



# మా కృషిని ప్రధాని మెచ్చుకున్నారు !



హైపర్‌లూప్.. ప్రస్తుతానికి మనదేశంలో పెద్దగా వినిపించని పేరు. కానీ 2026 కల్లా మన రవాణా వ్యవస్థలో పెనుమార్పులని తీసుకొచ్చే సునామి. అమెరికాలాంటి అగ్రరాజ్యాలతో పోటీపడుతూ మనదేశంలోనూ హైపర్‌లూప్ నిర్మాణం కోసం పరిశోధనలు సాగుతున్న క్రమంలో తెలుగమ్మాయి మేధా కొమ్మాజొస్యుల వాటిలో కీలకపాత్ర పోషిస్తోంది. ఈ అద్భుత సాంకేతిక ప్రయోగం గురించి తెలుసుకుందాం.

పొడవాటి ఖాళీ ట్యూబ్‌లో ఒక గోళీ వదిలారనుకోండి. అందుకో గోళీ చాలా వేగంగా దొర్లుతుంది కదా! హైపర్‌టూప్ సాంకేతిక పరిజ్ఞానం కూడా అలాంటిదే. దీంట్లో కూడా టన్నెల్, పాడ్ ఉంటాయి. ఈ పాడ్‌లోని మనం ప్రయాణిస్తాం. సుమారు గంటకు 1000-12000 కి.మీ. వేగంతో విమాన వేగంతో. తక్కువ ఖర్చులో అత్యంత వేగంగా దూసుకుపోవడమే ఈ రవాణా వ్యవస్థ ప్రత్యేకత. అయితే ఇది చెప్పినంత సులభం కాదు. అగ్రదేశాల్లోనే ఇంకా అందుబాటులోకి రాలేదు. అలాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో నాయకత్వ హోదాలో ఉన్నందుకు తెలుగమ్మాయిగా గర్వపడుతున్నా.

**తొలి అవకాశం అందుకున్నా...** మాది హైదరాబాద్. నాన్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, యూఎస్, ముంబయి, హైదరాబాద్‌ల్లో నా చదువు సాగింది. 2020లో ఐఐటి మద్రాస్‌లో సీటు సాధించా. ఆటోమోటివ్ ఇంజినీరింగ్ మూడో ఏడాది చదువుతున్నా. కార్లు, ఇతర వాహనాల్లో ఆధునాతన సాంకేతికత తీసుకురావాలన్నది చిన్ననాటి కల. అందుకే హైపర్‌లూప్ ఆలోచన నన్ను ఎక్కువగా ఆకట్టుకుంది. ఇప్పటికే దీనికోసం 'ఆవిష్కార్' పేరుతో ఓ విద్యార్థి పరిశోధక బృందం పనిచేస్తోంది. నా పనితీరు, ఆలోచనలు నచ్చడంతో దానికి టీమ్ లీడర్‌ని చేశారు. మొత్తం ముగ్గురు లీడర్లుంటారు. కానీ ఒక అమ్మాయికి ఈ అవకాశం దక్కడం ఇదే తొలిసారి. ప్రయాణికులు కూర్చునే 'పాడ్'ని రూపొందించడానికి ఒక లీడర్, వాక్యూమ్ ట్యూబ్‌తో పాటు ఇతర మౌలిక వసతుల కల్పనకు మరో లీడర్ ఉన్నారు. ఈ మొత్తం సాంకేతికతను ఎలా సౌకర్యవంతంగా తయారు చేయాలి, వాణిజ్యపరంగా ఎలా మలచాలి. ఇందుకోసం ఇతర కంపెనీలు, ప్రభుత్వాలతో సంప్రదింపుల బాధ్యతలను నేను చూస్తున్నా.

**అయ్యే పనికాదన్నారు...** మా బృందంలో 50 మంది ఉన్నాం. ఈ ప్రాజెక్టుని వాస్తవ రూపంలోకి తీసుకురావడానికి పగలూ, రాత్రి కష్టపడుతున్నాం. ఓ చిన్న పాడ్‌ను తయారుచేసి 30 మీ ట్రాక్‌పై ట్రయల్ చేసి విజయం సాధించాం. దీన్ని మరింత వృద్ధి చేసేందుకు చాలా సంస్థల్ని సంప్రదించాం. మనదేశంలో దీన్ని తీసుకురావడం అసాధ్యం అన్నారు చాలామంది. మా సాంకేతికత పరిజ్ఞానంపై నమ్మకంతో కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాం. స్వదేశీ హైపర్‌లూప్‌లో దమ్ముందని నిరూపించేందుకు మాకు ఆర్నెల్లు పట్టింది. కేంద్ర రైల్వేమంత్రి అశ్వనీ వైష్ణవ్ మా క్యాంపస్‌కు వచ్చి ఈప్రాజెక్టు కోసం రూ.8.34 కోట్లు ప్రకటించారు. భారతీయ రైల్వే, భారత్ బెంజ్, ఎల్అండ్ టీ, టిఐఐ లాంటి దిగ్గజ కంపెనీలతో కలిసి పనిచేస్తున్నాం. ఇదో గొప్ప విజయం మాకు. ఐదో ప్రొటోటైప్ పాడ్‌ను తయారు చేశాం. దీన్ని 400మీ పొడవైన వాక్యూమ్ ట్యూబ్‌లో ప్రయోగించబోతున్నాం. ఇందులోనూ విజయం సాధిస్తే ఇక నిజమైన ప్రాజెక్టు ట్రయల్స్‌కు వెళ్లడమే.

**నగరాల్ని కలిపేలా...** లూప్ సామర్థ్యాన్ని పెంచేందుకు ఎలక్ట్రో మాగ్నటిక్ సాంకేతికత. బ్రేకింగ్ మెకానిజం. వాక్యూమ్ ట్యూబ్ అంతా మా బృందం సొంతంగా చేసుకున్నవే. మా సత్తాను నిరూపించుకునేందుకు అంతర్జాతీయ పోటీల్లోనూ పాల్గొన్నాం. 2021లో యూరోపియన్ హైపర్‌లూప్ వీక్‌లో మోస్ట్ స్కేలబుల్



డిజైన్ అవార్డు దక్కింది. మాకు. 2022 నెదర్లాండ్స్‌లో జరిగిన పోటీల్లో గ్లోబల్ టాప్-5లో స్థానం సాధించాం. ఈ పోటీలతో ప్రపంచస్థాయి కంపెనీలు, వారి ఆలోచనలు తెలుసుకోగలిగాం. త్వరలో చెన్నై, బెంళూరు మధ్య అరగంట ప్రయాణం సాధ్యం చేయాలనే లక్ష్యంతో ఉన్నాం. ఇలా దేశవ్యాప్తంగా ప్రముఖ నగరాల్ని కలిపేలా హైపర్‌లూప్ తేవాలనేది ప్రభుత్వ ఆలోచన. మా కృషిని చూసి ప్రధాని మోదీ చెన్నై వచ్చి మమ్మల్ని మెచ్చుకున్నారు. మీమీద దేశం ఎన్నో ఆశలు పెట్టుకుందని అన్నారు. ఆడపిల్లగా టీమ్‌ను లీడ్ చేస్తున్నందుకు నన్నెంతో గౌరవించారాయన. ఆ క్షణాలు మర్చిపోలేను. నాతో పాటు మరో 7గురు అమ్మాయిలున్నారు బృందంలో. ఈ తరహా పరిశోధనల్లో అమ్మాయిలకు మంచి అవకాశాలున్నాయి. ఎంత కష్టపడితే అన్ని అవకాశాలు. ❑




# పనిలో ఉన్నతంగా ఎదగాలని..

చేసే పనిలో ఉన్నతంగా ఎదగాలని ఎవరికి మాత్రం ఉండదు. అయితే, చాలామంది అమ్మాయిలు చేరిన కొత్తల్లో చూపిన ఉత్సాహం తర్వాత కొనసాగించలేరు. కారణాలు ఏవైనా.. అవాంతరాలు దాటుకుని నాయకత్వ బాధ్యతలు తీసుకునే స్థాయికి ఎదగాలంటారు. కెరియర్ నిపుణులు. అందు కోసమే ఈ సూచనలు చేస్తున్నారు.

- మొదట ఉద్యోగంలో ఉత్సాహంగానే చేరతాం. కానీ, క్రమంగా ఆ ఆసక్తి సన్నగిల్లుతుంది. ఎప్పటికప్పుడు ఉత్సాహంగా ముందు కెళ్లాలంటే కొత్త విషయాలు నేర్చుకోవాలి. మీ రంగంలో అత్యున్నత హోదా ఏదో గమనించుకుని మీ లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలి. ఒక్కో మెట్టూ ఎలా ఎక్కాలో తెలుసుకుంటూ ప్రణాళికలు వేసుకుంటే కొత్త విషయాలు నేర్చుకోవాలన్న ఆసక్తి పెరుగుతుంది. మీదైన ప్రణాళికతో ముందుకు సాగగలుగుతారు. ఆ అడుగులే మిమ్మల్ని విజయం వైపు నడిపిస్తాయి.
- ఒక్క రోజులో ఎవరికీ విజయం వచ్చేయదు. దానికి స్వల్ప, దీర్ఘకాలిక ప్రణాళిక ఉండాలి. వాటిని కచ్చితంగా పూర్తి చేయాలన్న పట్టుదల కావాలి. అంతేకాదు. మారే పరిస్థితుల్ని అంచనా వేసుకోగల సమయస్ఫూర్తి, చొరవని అలవరుచుకోవాలి. అప్పుడు ఎవరి తోడూ అవసరం లేకుండానే ముందడుగు వేయగలరు.
- సహోద్యోగుల మధ్య పోటీ వాతావరణం ఉంటుంది. అప్పుడప్పుడూ అసూయ కూడా తొంగిచూస్తుంది. అయినంత మాత్రాన అందరినీ ప్రతికూలంగా చూడటం, చిన్న చిన్న విషయాలకు వాదులాడటం వంటివి వద్దు. ఏదయినా సమస్య ఉంటే దాన్ని వ్యక్తం చేసేటప్పుడు కాస్త సౌమ్యంగా చెప్పగలగాలి. ఎప్పుడూ అవతలివారిలో లోపాలు ఎత్తి చూపడమే కాదు..మంచినీ మెచ్చుకోండి అప్పుడే మీ బంధం బలపడుతుంది.
- మహిళలు సవాళ్లు తీసుకునేందుకు భయపడతారనే అభిప్రాయం చాలామందికి ఉంటుంది. ఆ పరిస్థితిని అధిగమించడానికి మీరే ముందడుగు వేయండి. చొరవ తీసుకోండి. కొత్త విషయాలు తెలుసుకునేందుకు ప్రయత్నించండి. మీకు పనిచేయాలనే ఉత్సాహం పెరుగుతుంది. మీ మార్గంలో మీకెదురైన సమస్యల్ని మెంటార్ సాయంతో సులువుగా అధిగమించొచ్చు. ❑

# ఇన్ఫెక్షన్లతో జాగ్రత్త ...

ఈ కాలం మేనిని తాకే చల్లగాలి.. శరీరాన్ని సేదతీర్చే చినుకులకే కాదు. ఆనారోగ్యాలకీ నెలవే ముఖ్యంగా మనకి వెజైనల్ ఇన్ఫెక్షన్ల బెడద ఎక్కువ. అందుకే.. ఈ జాగ్రత్తలు తప్పనిసరి.



- జననాంగాల శుభ్రతకు సబ్బు వాడొద్దు. ఇంటిమేట్ వాష్‌లని దొరుకుతున్నాయి. వాటిని తరచూ వాడండి. ఇది చర్మంలోని పిహెచ్ స్థాయులను సమన్వయం చేసి, ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. కాటన్ లోదుస్తులనే వాడండి. సింథటిక్ రకాలు తేమను పీల్చుకోవు. దీంతో ఇన్ఫెక్షన్లకి అవకాశం ఉంటుంది. కాటన్‌వి గాలిప్రసరణ బాగా జరిగేలా చేయడమేకాదు. తేమనీ త్వరగా పీల్చుకుంటాయి.
- నెలసరి సమయంలోనూ జాగ్రత్తగా ఉండాలి. శానిటరీ ప్యాడ్లను ప్రతి 4-5 గంటకోసారి మార్చుకోవడంతోపాటు తరచూ శుభ్రపరచుకోవాలి. అయితే ముందుగా చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవడం తప్పనిసరి. అప్పుడే బ్యాక్టీరియా వ్యాప్తిని అపొచ్చు.
- ఈ కాలం వర్షాలు ఎప్పుడు పలకరిస్తాయో తెలియదు. తడిస్తే.. వెంటనే దుస్తులు మార్చేసుకోండి. ఉబ్బకి చెమటలు పోసినా ఇదే సూత్రం వర్తిస్తుంది. ఎక్కువసేపు తడితోఉన్న వస్త్రాలూ బ్యాక్టీరియా, వైరస్‌లకు నెలవే. స్నానం చేశాక హడావుడిగా దుస్తులు చుట్టేసుకోక పూర్తిగా తడిపోయేలా తుడుచుకోండి. లేదంటే తేమ దుస్తులను అలాగే పట్టి ఉండి, సూక్ష్మజీవులకు అవాసంగా మారగలవు.
- చినుకుల వేళ త్వరగా దప్పికేయదు. అలాగన ఇనీటిని తాగకుండా ఉండొద్దు. తగినత నీరు తీసుకుంటేనే శరీరంలోని మలినాలు బయటకు వెళ్లిపోతాయి. అప్పుడిక యూరిన్ ఇన్ఫెక్షన్ల బెడదా ఉండదు. ❑

# ఓట్స్ ఊతప్పం



కావసలినవి : .. ఓట్స్- అరకప్పు, బియ్యప్పిండి- పావుకప్పు, పెరుగు-రెండు టేబుల్ స్పూన్లు, ఉప్పు-రుచికి సరిపడా, ఉల్లిపాయ ముక్కలు-రెండు టేబుల్ స్పూన్లు, క్యారట్ ముక్కలు- రెండు టేబుల్ స్పూన్లు, టొమాటో తరుగు- రెండు టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి తరుగు, కొత్తిమీర తరుగు-రెండేసి టేబుల్ స్పూన్లు.

**తయారీ :** ముందుగా ఓట్స్‌ను మిక్సిజార్‌లో వేసి పొడి చేసుకోవాలి. 2. ఓట్స్ పొడిలో ఉప్పు, పెరుగు, కొద్దిగా నీళ్ల పోసి గరిటజారుగా కలుపు కోవాలి.,3 పాన్‌పై నూనె వేసి పిండిని మరీ పలుచగా కాకుండా, మందంగా కాకుండా మీడియం దోసెలా వేసుకోవాలి. 4. ఇప్పుడు క్యారట్, పిచ్చిమిర్చి, ఉల్లిపాయ, టొమాటో ముక్కలు, కొత్తిమీర తరుగుని ఒకగిన్నెలో వేసి కలిపి పక్కన పెట్టుకోవాలి. 5. ఊతప్పం ఒకవైపు కాలిన తరువాత క్యారట్ ముక్కల మిశ్రమాన్ని ఊతప్పం మిఒత్తం చల్లుకుని రెండో వైపు కూడా చక్కగా కాల్చుకోవాలి. 6. పిండిమొత్తాన్ని ఇదే విధంగా వేసుకుని ఏదైనా చట్నీతో సర్వ్‌తత చేసుకోవాలి.❑

# మర్యాద ఇచ్చిపుచ్చుకోవాలి..

**దంపతుల మధ్య మర్యాద ఇచ్చిపుచ్చుకొనేవిధానాన్ని మొదట్నుంచే అలవరుచుకోవాలంటున్నారు నిపుణులు. ఎదుటివారి కోసం వ్యక్తిగతమైన కొన్ని విషయాలను మాత్రం ఇరువురూ వదులు కోకూడదంటున్నారు.**

వైవాహిక బంధంలో భార్యాభర్తలు పరిస్థితులకు తగ్గట్లు సమస్యలను ఆరోగ్యకరమైన విధానంలో సమన్వయం చేసుకోగలగాలి. సమస్య ఏదైనా కొన్నిసార్లు కారణాన్ని ఎదుటివారిపై మరొకరు నెట్టివేస్తుంటారు. సమస్య పెద్దదవుతుందనే భయంతో తమ పొరపాటు లేకపోయినా అవతలివారు దాన్ని స్వీకరిస్తారు. ఇది సరైన విధానం కాదు. ఇలాంటప్పుడు సమస్యను మాత్రమే చూడకూడదు. భాగస్వామి తన వల్ల జరిగిన పొరపాటును ఎదుటివారిపై వేసే ప్రయత్నం వెనుక కారణాన్ని గుర్తించాలి.



దాన్ని ప్రోత్సహించకుండా మృదువుగా ఆ పొరపాటు తమది కాదని అవతలివారికి చెప్పగలగాలి. లేదంటే ఇదే పునరావృతమవుతుంది. అవతలివారు వేసే అర్థరహితమైన నిందలను భరించకుండా ఉండాలంటే మొదట్లోనే మృదువుగా ఖండించి, వాస్తవాన్ని అవతలివారితో ఒప్పించగలగాలి. అప్పుడే దాంపత్యంలో ఒకరికొకరిపై మర్యాద ఉంటుంది.

**త్యాగం...** ఆరోగ్యకరమైన బంధంలో ఇరువురూ ఒకరికోసం మరొకరు త్యాగం చేసే స్థాయిలో ఉంటారు. అయితే కొందరు మాత్రం ఏ విషయనికైనా ఎదుటివారే త్యాగం చేయాలని ఎదురుచూస్తారు. ఇది సరైనది కాదు. ఎంతో ముఖ్యమైన విషయమైతే తప్ప, చిన్నచిన్నవాటికి తమని తాము త్యాగం చేయడానికి ఎదుటివారు సిద్ధపడకూడదు. అలాగే దంపతులు తమ వ్యక్తిగత లక్ష్యాలు, ఆకాంక్షలను వదిలేయకూడదు. ఒకరికొకరు ప్రోత్సహించుకుంటేనే కలకాలం సంతోషంగా ఉండొచ్చు. ❑

# అందానికి బొప్పాయి..



కాలం ఏదయినా చర్మం జిడ్డుగానే కనిపిస్తుంటుంది కొందరికి.. ఇలాంటి వారి మోము మెరిసిపోయేలా చేయడంలో బొప్పాయి ఎంతో కీలకంగా పనిచేస్తుంది. అదెలాగంటే..

- జిడ్డు చర్మతత్వం ఉన్నావారు బొప్పాయి గుజ్జులో రెండు చుక్కల నిమ్మరసం కలిపి ముఖానికి రాసుకుంటే సరి. చర్మంపై మురికి, టాన్ వంటివి తొలగి పోతాయి. ముఖం నిగారిస్తుంది. 2. విటమిన్ సి, ఎతో పాటు మరెన్నో పోషకాలు పుష్కలంగా దొరికే వాటిల్లో బొప్పాయి ఒకటి. జిడ్డు చర్మతత్వం ఉన్నవారు బొప్పాయి ముక్కల్ని కాసేపు ఫ్రిజ్‌లో పెట్టి ఆపై దాంతో సున్నితంగా మర్దన చేస్తే సరి. కాలుష్యం, ఎండ తదితర కారణాలతో కాంతిని కోల్పయిన చర్మం పునరుత్తేజితమవుతుంది.
- బొప్పాయి గుజ్జులో కొద్దిగా తేనెకలిపి ముఖానికి పూతలా వేసుకుని అరగంటయ్యాక కడిగేస్తే చాలు. జిడ్డు తొలగిపోతుంది. మొటిమలూ తగ్గుతాయి. ❑

# గోరింటాకు ఆరోగ్యానికీ మంచిదే..



'గోరింట పూసింది కొమ్మ లేకుండా.. మురిపాల అరచేత మొగ్గ తొడిగి.. 'అన్న చందంగా మహిళల చేతుల్లో గోరింటాకు విరబూస్తుంది. పండుగలు, వేడుకల్లో అతివల చేతులు, కాళ్ల గోరింటాకుతో నిండిపోయి, పండిపోతాయి. ఇంక ఆషాడ మాసంలో చాలామంది తమ చేతులకు, పాదాలకు గోరింటాకు పెట్టుకోవడం తరతరాలుగా వస్తున్న సంప్రదాయం. ఆషాఢంలో వచ్చే వాతావరణ మార్పుల ప్రభావం శరీరంపై పడకుండా ఉండి.. ఎలాంటి చర్మ వ్యాధులు రాకుండా చేసేందుకు గోరింటాకు ఎంతగానో ఉపకరిస్తుంది. అంతేకాదు.. దీనిలో పలు ఆరోగ్య రహస్యాలు సైతం దాగున్నాయకని చెబుతున్నారు నిపుణులు.

**ఈ సమస్యలకు చెక్...**

- కాలేయ సంబంధిత సమస్యల్ని నివారించడానికి, కామెర్ల వ్యాధి చికిత్సకు గోరింటాకు చెట్టు బెరడును ఉపయోగిస్తారు.
- చర్మంపై వచ్చే అలర్జీలను తొలగించడానికి గోరింటాకు ఉపయోగపడుతుంది. ఇలాంటి ఇన్ఫెక్షన్లను దూరం చేయడానికి గోరింటాకు బాగా ఉపయోగపడుతుంది.
- గాయలైనప్పుడు, ఆటలమ్మ వ్యాధి సోకినప్పుడు శరీరంపై మచ్చలు ఏర్పడతాయి. వీటిని పోగొట్టడానికి కూడా గోరింటాకు మంచి ఔషధంగా పని చేస్తుంది.
- పూర్వకాలంలో గోరింటాకును వివిధ ఆరోగ్య సమస్యలకు ఔషధంగా వాడేవారు. ఉదాహరణకి.. తలనొప్పి, కడుపునొప్పి, కాలిగాయాలు.. ఇలా ఏ సమస్య అయినా సరే. ఆ పదేశంలో గోరింటాకుపేస్ట్‌ను రాసేవారు. దీంతో క్రమంగా నొప్పి క్షీణించి సమస్య తగ్గిపోయేది. ఇది సహజసిద్ధమైంది కాబట్టి ఎలాంటి దుష్ప్రభావాలు కూడా ఉండవు.
- గోరింటాకు చేతులకు పెట్టుకోవడం వల్ల.. ఇది శరీరంలో ఉండే అధిక ఉష్ణోగ్రతను గ్రహిస్తుంది. ఫలితంగా శరీర ఉష్ణోగ్రత అదుపులో ఉంటుంది.
- కొంతమంది చేతులు నీళ్లలో ఎక్కువగా నానడం వల్ల గోళ్లలో పుండ్లలా తయారవుతుంటాయి.
- శరీరంలో ఏర్పడే వేడి గడ్డలను తగ్గించడంలోనూ గోరింటాకు తోడ్పడుతుంది.



## గోరింట ఎర్రగా పండాలంటే..

- గోరింటాకుని రుబ్బేటప్పుడు కొంచెం చక్కెర, రెండు లవంగాలు వేయాలి. రుబ్బిన తర్వాత ఆ మిశ్రమానికి నాలుగైదు చుక్కల యూకలిప్టస్ ఎసెన్షియల్ ఆయిల్ కలిపి పక్కన పెట్టాలి. ఓ అరగంట అయ్యాక గోరింటాకు పెట్టుకుంటే ఎర్రగా పండుతుంది.
- అలాగే పెట్టుకున్న గోరింటాకు ఆరిపోయిన తర్వాత చక్కెర నిమ్మరసం కలిపిన మిశ్రమంలో ముంచి దూదితో చేతిపైన అద్దాలి. అదేవిధంగా పెనంపై కొద్దిగా ఇంగువ వేడి చేసి, ఆ పొగను చేతలకు తగలనిచ్చినా గోరింటాకు ఎర్రగా పండుతుంది.
- ఇక గోరింటాకు తీసేశాక లవంగ నూనెను చేతికి రాసుకోవడం వల్ల కూడా

## చెలి చిట్కా

వంటింటిని శుభ్రపరచడానికి రసాయనాలతో కూడిన క్లీనర్లే అవసరం లేదు. కాస్త వైట్ వెనిగర్ చల్లి శుభ్రమైన వస్త్రంతో తుడిచినా మురికి, సూక్ష్మక్రిములు దూరమవుతాయి. ❑



## ఆధ్యాత్మికం

# సజ్జనులను రక్షించుటకు..

ధర్మము క్షీణించినపుడు, అధర్మము వృద్ధి చెందినప్పుడు, సజ్జనులను రక్షించుటకు, దుర్మార్గులను వినాశమొనర్చుట కొరకు ప్రతి యుగములో నేను అవతరిస్తాను అని శ్రీకృష్ణపరమాత్ముడు చెప్పినట్లు భగవద్గీత 4వ ఆధ్యాయనం 7,8 శ్లోకాల ద్వారా తెలుస్తుంది. ప్రతి యుగంలో లక్షల సంవత్సరాలుంటా యని మన పురాణాలు చెబుతాయి. ప్రపంచంలో లక్షల ఊర్లుండటం నిజం. ప్రతి గ్రామంలో ప్రతి సమయంలో ఏదీ ఒక దుర్మార్గుడుండటం, ప్రజలను పీడించటం నిత్యమూ చూస్తూనే ఉన్నాము. అంటే ఒక యుగంలో లక్షలమంది కాదు, కోట్ల మంది దుష్ట జనులు పుట్టి, ధర్మాన్ని మంటగలిపి, జనాన్ని పీడించి నూరేండ్లు జీవించి ఆ తర్వాత చస్తున్నారన్నమాట. మొత్తం యుగంలో ఎక్కడో ఒక్కచోట ఒక్క దుర్మార్గుడుంటే ఆ ప్రత్యేక సమయంలో ఆ దుర్మార్గుడిని సంహారించి సాధుజనులను సంరక్షించటానికి భగవంతుడు నరుని రూపంలో నరసింహుని రూపంలోనే అవతరిస్తే సరిపోతుంది. మరి ఇప్పుడు పల్లె పల్లెలో, దిన దినమూ దుర్మార్గుడు రెచ్చిపోతుంటే భగవంతుడు అలా అవతరించి అంతమొందించటం సాధ్యమా? అట్లని భగవద్గీతను తప్పని అనగలమా? మనిషి రూపంలోనే ఆయన అవతరించాల్సిన పని లేదు. రోగాల రూపంలో, ప్రమాదాల రూపంలో, ప్రకృతి వైపరీత్యాల రూపంలో, కరువు కాటకాల రూపంలో ఆయన తన పనిని తాను నిత్యమూ, వేలమందిని అంతమొందిస్తూనే ఉన్నాడన్నది ప్రత్యక్షముకదా. చేసుకొన్నవానికి చేసుకొన్నంత అన్నట్టు ఆయన నిష్పక్షపాతంగా కర్మఫలాన్ని అందిస్తూనే ఉన్నాడు. కర్మఫల రూపంలో ప్రత్యక్షమై ఎప్పటికప్పుడూ, ఎక్కడికక్కడ సజ్జనులకు సత్ఫలితాన్ని, దుష్టులకు దుష్ఫలితాన్ని ఇవ్వటం జరుగుతూనే ఉన్నది. ఆ దేవుడు ఎప్పుడో అవతరిస్తాడట. అంతదాక మనముంటేగా! అని దుర్మార్గులు విర్రవీగరాదు సజ్జనులు నిరాశ చెందరాదు. అందరూ జాగరూకత కలిగి జీవించాలి.

**- రాచమడుగు శ్రీనివాసులు.**

## ఒరిస్సా సరిహద్దు గ్రామంలో రక్తదాన శిబిరం



ఇచ్ఛాపురం, జూలై 24, ప్రభాతవార్త

జనసేనపార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిప్పన దుర్యోధనరెడ్డి ఆధ్వర్యంలో ఒరిస్సా సరిహద్దు చీకటి బ్లాక్ రొంప బొరడాలో రక్తదాన శిబిరం నిర్వహించారు. యూత్ ఆర్గనైజేషన్ సౌజన్యంతో నిర్వహించిన శిబిరంలో 46 మంది రక్తదానం చేశారు. బరంపురం మెడికల్ కళాశాల బ్లడ్‌బ్యాంక్ సాయంతో తలసేమియా వ్యాధితో బాధ పడే పిల్లల కోసం ఈ శిబిరం నిర్వహించారు.

## క్రైస్తవ సంస్థల పరిరక్షణకు కృషి



ఇచ్ఛాపురం, జూలై 24, ప్రభాతవార్త

రాష్ట్రంలో క్రైస్తవ సంస్థల పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు క్రైస్తవ మైనార్టీ వ్యవహారాలు సంక్షేమ శాఖ సలహాదారు ఎం.బాలస్వామి అన్నారు. ఆయన రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావుతో మర్యాద పూర్వకంగా కలిశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్‌తో కలిసి క్రైస్తవ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



ఇచ్ఛాపురం, జూలై 24, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, సర్పంచ్‌లు సంతోష్ మండలో, కారంగి త్రినాథ్‌రెడ్డి, లోపింటి దీనబందురెడ్డి, ఉద్దవ బెహరా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో ఘనంగా హరిత భారత్




నందిగాం, జూలై 24, ప్రభాతవార్త

పచ్చదనం, పరిశుభ్రతతోనే ఈ ప్రపంచం ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండగలదని వృక్ష సంరక్షణ మన తక్షణ కర్తవ్యం అని శ్రీచైతన్య ప్రాంతీయ పరిరక్షణ అధికారి రామనాయుడు, కోఆర్డినేటర్ బాలరాజు అన్నారు. స్థానిక పలాస శ్రీచైతన్య పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వై.రామకృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. బయాలజీ ఉపాధ్యాయ వర్గం విద్యార్థుల చేత మొక్కలను పాఠశాల ఆవరణలో నాటించడం జరిగింది. శ్రీచైతన్య సంస్థ ప్రతినెల నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగాజరిగిన హరిత భారత్ కార్యక్రమం ప్రత్యేకతను కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రాము, డీన్‌లు కోటేశ్వరరావు, షన్ముఖరావు, జోగారావు, స్వాగతిక, నీలవేణి, జైబాబు, మనోజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో అయ్యంకి జయంతి వేడుకలు



సంతబొమ్మాళి, జూలై 24, ప్రభాతవార్త

గ్రంథాలయ ఉద్యమకారుడు అయ్యంకి వెంకటరమణయ్య 133వ జయంతిని సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయంలో సోమవారం జరిపారు. ముందుగా అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భవిత స్కూల్ ఉపాధ్యాయులు భాస్కరరావు, లైబ్రేరియన్ రామకృష్ణ, రీడర్స్ నారాయణ, సుజాత, హెల్పర్ బాబూరావు, పాల్గొన్నారు.

## 31న కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలి

### మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు సిఐటియు పిలుపు



పలాస, జూలై 24, ప్రభాతవార్త

మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం జూలై 31న కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పి.భూదేవి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఎన్‌జిఓ హోం ఆవరణలో ధర్నా కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని, ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని, ఉపాధి భద్రత కల్పించాలని,ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, గుర్తింపు కార్డులు జారీ చేయాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని,యూనిఫాం ఇవ్వాలని కోరుతూ ఈ ధర్నా చేపడుతున్నామని అన్నారు. జగనన్న గోరుముద్ద పేరుతో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలులో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలిపారు. వంట పాత్రలు సరఫరా చేసి చాలా కాలమైందని కొత్త పాత్రలు కార్మికులే కొనుక్కోవల్సి వస్తుందని అన్నారు. ఈ సమస్యలన్నింటిపై ధర్నా చేపడుతున్నామని అన్నారు. మండలంలోని మధ్యాహ్న భోజ పథకం కార్మికులందరూ ఈ ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో బి.శశిరేఖ, బసంతి, పి.కమల, సరస్వతి, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన శిరీష



మందస, జూలై 24, ప్రభాతవార్త

మందసమండలం సాబకోట గ్రామ పంచాయతీ బుడంబో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థినులను గౌతు శిరీష పరామర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో ఒక్కరంటే ఒక్కరు కూడా రెగ్యులర్ ఉపాధ్యాయులు లేరని అందరూ కాంట్రాక్ట్ ఉపాధ్యాయులమేనని తెలిపారు. అలాగే ఈ పాఠశాలలో ఉన్న విద్యార్థినులు అందరికీ పండ్లు పంపిణీ చేశారు. అనంతరం 2016లో కోటి రూపాయల నిధులతో కట్టించిన గౌతు శివాజీ ప్రారంభోత్సవం చేసిన భవనాన్ని సందర్శించారు. అభివృద్ధి చేయలేదని పదేపదే చెబుతున్న మంత్రి అప్పలరాజుకు ఇలాంటి బిల్డింగ్‌లే నిదర్శనమని పేర్కొన్నారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు ఈమండలంలో గాని, ఈ నియోజకవర్గంలో గాని చాలానే ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటుమండల అధ్యక్షులు బానవ దుర్యోధన, అధికార ప్రతినిధి దాసరి తాతారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, ప్రధానకార్యదర్శి లబ్బ రుద్రయ్య, తెలుగు యువత అధ్యక్షుడు నవీన్‌కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జ్ తమిరి భాస్కరరావు, దొంకూరు తిరుపతి, ముంజేటి చంద్రశేఖర్, గార కృష్ణారావు, నానిబాబు, శ్యామల, దేబాసిస్ పండా, ఐటిడిపీ తలగాన రాజశేఖర్, మంగలపాత్రో, సవర జగన్, దొలాయి ఢిల్లీశ్వరరావు, మజ్జి తులసీదాస్, మెట్ట మహేష్, బొత్స ప్రకాష్, ప్రకాష్ పాణిగ్రాహి, బూరగాపు శంకర్, బురద పురుషోత్తం పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో సమస్యలకు పరిష్కారం



ఆముదాలవలస, జూలై 24, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు మార్గంగా నిలుస్తుందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. మండలంలో నెల్లిపర్తి గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ పరిధిలో 11 రకాల సేవలను ఉచితంగా అందించే వెసులుబాటు కల్పించినట్లు పేర్కొన్నారు. పేద ప్రజలకు ఉచితంగా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు వరంలా మారుతుందని అన్నారు. జగనన్నసురక్ష ప్రజలకు రక్షగా ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, సర్పంచ్ మానుకొండ రాజేశ్వరి, వైస్ ఎంపీపీ మానుకొండ ధనలక్ష్మి, పిఏసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, సచివాలయాల మండల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, తహాశీల్దార్ గణపతిరావు, ఏఓ మెట్ట మోహనరావు, ఎపిఓ లక్ష్మీనరసమ్మ, ఎపిఎం కూర్మారావు, పార్టీ నాయకులు మానుకొండ రమణ, మామిడి ఢిల్లేశ్వరరావు, రామారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయం ప్రగతిలో కీలక భూమిక వహించాలి

### ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకారంలో సభాపతి తమ్మినేని



ఆముదాలవలస, జూలై 24, ప్రభాతవార్త

దేవాలయాల ప్రగతి బాట పట్టించడంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు కీలకంగా పని చేయాలని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. సోమవారం స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ఈఓ కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో కొలువై ఉన్న వెంకటేశ్వరస్వామి దేవాలయంకు విశిష్టమైన చరిత్ర ఉందన్నారు. ఈ ప్రాంత ప్రజానీకానికి స్వామి వారి పట్ల అపారమైన నమ్మకం ఉందన్నారు. నిత్యం భక్తులు యొక్క దర్శనాలతో దేవాలయం అభివృద్ధికి నూతన కార్యవర్గం ఇతోదికంగా కృషి చేయాలని కోరారు. దేవాదాయశాఖ అధికారుల విలువైన సలహాలు, సూచనలతో వెంకటేశ్వర స్వామి ఆలయం యొక్క విశిష్టతను కాపాడాలన్నారు. భక్తుల యొక్క విశ్వాసాలకు తగ్గట్టుగా ఆలయంలో మరిన్ని సేవలు పెంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దుంపల శ్యామల రావు, చిరంజీవి, పొన్నాడ చిన్నారావు, సంపదరావు రామారావు, సిల్ల మల్లికార్జునరావు పాల్గొన్నారు.

## జనసైనికుడి మృతికి న్యాయం జరగాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఇన్‌చార్జ్ రామ్మోహన్



ఆముదాలవలస, జూలై 24, ప్రభాతవార్త

విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతో జనసేన నాయకుడు గొర్లె వసంతకమార్ చనిపోయిన సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ ప్రమాదానికి కారకులైన విద్యుత్ అధికారులపైన తక్షణమే చర్యలు తీసుకోవాలని జనసేనపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. అలాగే ఆ కుటుంబానికి జరిగిన నష్టానికి పరిహారంగా 50లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ వెంటనే ఈ సంఘటనపై దర్యాప్తు చేయడం జరిగింది. ఈ సంఘటనకు కారణమైన అధికారులను సస్పెండ్ చేయాలని రామ్మోహన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు యలకల రమణ, పైడి మురళీమోహన్, కొత్తకోట నాగేంద్ర, నియోజకవర్గ నాయకులు కొంచాడ సూర్య, మురిపాక రాజశేఖర్, ఎచ్చర్ల కిషోర్‌కుమార్, జనసైనికులు పాల్గొన్నారు.

## చేప వ్యర్థాలతో పంటలను ఆశించే చీడపీడల నివారణపై రైతులకు అవగాహన



కొత్తూరు, జూలై 24, ప్రభాతవార్త

కొత్తూరు మండలం పారాపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో ఎన్‌పిఎం షాప్ వద్ద చేప వ్యర్థాలు నల్లబెల్లంతో ద్రావణం తయారీ గురించి అలాగే వాటి ఉపయోగంపై మండల ప్రకృతి వ్యవసాయాధికారి జగన్ ప్రకృతి వ్యవసాయ రైతులకు అవగాహన కల్పించినట్లు స్థానిక సర్పంచ్ కుంచాల రత్నం విలేకర్లకు వెల్లడించారు. రసాయన పురుగు మందులకు బదులుగా సేంద్రీయ పద్ధతుల్లో ద్రావణాలను తయారు చేసి పంటలకు ఉపయోగించడం వల్ల పర్యావరణంతో పాటు ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆయన రైతులకు వివరించారు. వీటితో పాటు ప్రకృతి వ్యవసాయం వలన రైతులకు కలిగే మేలు గురించి పూర్తిస్థాయి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంచాల రత్నం, వెలుగు విఓఎ చిన్నమ్ముడు, జెడిఎన్‌ఎఫ్ ఐసిఆర్‌పి భూదేవి, ముఖలింగం, గోవింద్, బాలకృష్ణలతో పాటు పలువురు ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

### ఆత్మహత్యకు పాల్పడ్డ జీడి రైతు

## సింహాచలం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### గౌతు శిరీష డిమాండ్



పలాస, జూలై 24, ప్రభాతవార్త

మండలం మాకన్నపల్లి గ్రామానికి చెందిన జీడిరైతు సింహాచలం ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలుసుకుని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పలాస నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌతు శిరీష కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. బాధిత కుటుంబంతో మాట్లాడి సంఘటనకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం హాయంలో రైతులకు భరోసా లేకుండా పోయిందని పేర్కొన్నారు. అధికారం చేపట్టిన నాటి నుంచి జీడి మద్ధతు ధరపై దాగుడుమూతలు ఆడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీడికి మద్ధతు ధర లేక పెట్టుబడులతో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిన రైతు కుటుంబానికి తక్షణమే ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇటువంటి ఆర్థిక ఇబ్బందులతో మరణాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఇప్పటికీ చాలా మంది రైతుల వద్ద జీడిపిక్కలు ఉన్నాయని, ప్రభుత్వం నిర్ణయంకై చూస్తున్నారని వాటిని గిట్టుబాటు మద్ధతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి విఠల్‌రావు, సన్న నవీన్, ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు తమ్మినాన ధనుంజయ, పోలాకి పాపారావు, కూర్మారావు పాల్గొన్నారు.

## అదనపు పరిహారం చెల్లించాలంటూ కలెక్టర్‌ను కోరిన సర్పంచ్ సాధుబాబు



కొత్తూరు, జూలై 24, ప్రభాతవార్త

వంశధార నిర్వాసితుల అదనపు పరిహారం తక్షణమే చెల్లించాలంటూ కొత్తూరు మండలం గూనభద్ర ఆర్‌అండ్ ఆర్ ఆపోజిట్ కాలనీ సర్పంచ్ పెదకోట సాధుబాబు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాట్కర్ దృష్టికి తీసుకెళ్లినట్లు స్థానిక విలే కర్లకు తెలియజేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేం ద్రంలో జరిగిన స్పందన కార్యక్రమానికి పలువురు నిర్వా సిత లబ్ధిదారులతో కలిసి అదనపు పరిహారం (డెత్ ప్యా కేజీ అండ్‌భూముల పరిహారం) గురించి కలెక్టర్ శ్రీకేష్ లాట్కర్‌కు వివరించారు. అనంతరం నిర్వాసిత లబ్ధి దారులతో కలిసి సర్పంచ్ సాధుబాబు ఆయనకు వినతిపత్రాన్ని అందించినట్లు తెలిపారు. వంశధార నిర్వా సిత లబ్ధిదారుల సమస్యలపై సర్పంచ్ సాధుబాబు ఇచ్చిన వినతిపత్రంపైకలెక్టర్ శ్రీకేష్ లాట్కర్ సానుకూ లంగా స్పందిస్తూ త్వరలో సమస్యను పరిష్కరిస్తానని తెలిపారని గూనభద్ర సర్పంచ్ సాధుబాబు తెలిపారు.

## నా భూమి నాకు ఇప్పించండి

### టెక్కలి సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బాధితురాలు

సంతబొమ్మాళి, జూలై 24, ప్రభాతవార్త



బంధువు అని తన భూమి అప్పగిస్తే తిరిగి ఇవ్వడానికి దౌర్జన్యం చేస్తున్నాడని సంతబొమ్మాళి ఎంపీపీ భర్త మేరు గుఅప్పారావుపై టెక్కలి సబ్‌కలెక్టర్ బాధితురాలు సోమ వారం ఫిర్యాదు చేసింది. ఫిర్యాదులో పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి. సంతబొమ్మాళి మండల ఎంపీపీ భర్త సొంత బంధువైన వరుసకు వదిన మూగి లక్ష్మీదేవి భర్త అప్పలస్వామి ఆస్తిని రాజకీయ బలంతో కాజేయడానికి ప్రయత్నిస్తున్నారని సోమవారం టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డికి ఆమె ఫిర్యాదు అందించారు. సర్వే నెంబర్ 104/2లో 57 సెంట్లు విస్తీర్ణం గల భూమి కొనుగోలు చేసి మూగి లక్ష్మి అనుభంలో ఉన్నప్పటికీ ఆమె పేరుపై 1-బి పాస్ బుక్‌లు రాకుండా రాజకీయ బలంతో డ్రోన్ సర్వే జరపకుండా అడ్డుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారం ఉండడంతో మా భూమిని కైవసం చేసుకునే ప్రయత్నాన్ని ఆపి తమ భూమిని తమకు సర్వే చేసి ఇప్పించాలని మూగి లక్ష్మి సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు ద్వారా కోరారు.

## అర్హులకు లబ్ధి చేకూర్చడమే జగనన్న సురక్ష

కోటబొమ్మాళి, జూలై 24, ప్రభాతవార్త

అర్హులకు మరింత లబ్ధి చేకూర్చడమే జగనన్న సురక్ష ముఖ్య ఉద్దేశ్యమని టెక్కలి నియోజక వర్గం వైసీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. సోమవారం మండలం పెద్దబమ్మిడి గ్రామ సచివాలయం వద్ద కార్యక్రమం చేపట్టా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువగా వారి కష్టాలు తీర్చేందుకు సచివాలయ వ్యవస్థ ప్రవేశపెట్టి వందకి 95 శాతం సమస్యలు పరిష్కారమవుతున్నప్పటికి బడుగు, బలహీనవర్గాలకు సంక్షేమపథకాలు, ధృవపత్రాలు అందనివారికి మరింత మంచిని చేయాలనే లక్ష్యంతో సచివాలయాల్లో లబ్ధిదారులు వారి సమస్యలు చెప్పుకోలేని వారు ఇంకా ఉన్నారేమోనని గ్రహించి ప్రజలకు మరింత లబ్ధి చేయాలన్న ధ్యేయంతో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ధృవపత్రాలు అందజేశారు. ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సర్పంచ్ ప్రతినిధి మెండ తాతయ్య, మండల ఉపాధ్యక్షులు దుక్కరోజా రామకృష్ణారెడ్డి, మండల విప్ బొడ్డు అప్పన్న, ఎంపిడిఓ కె.ఫణేంద్రకుమార్, ఉపతహశీల్దార్ ఆర్.మధు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, లబ్ధిదారులు, గ్రామపెద్దలు పాల్గొన్నవారిలో ఉన్నారు.



# శ్రీకాకుళం వార్త

25 Glorious years



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శన



కోటబొమ్మాళి, జూలై 24, ప్రభాతవార్త

మండలం చిన్నబమ్మిడి పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న నిమ్మాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, మండల విప్ బొడ్డు అప్పన్నలు సోమవారం సందర్శించారు. వీరితో పాటు స్థానిక నాయకులు వాన అసిరినాయుడు, తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కోటబొమ్మాళి, జూలై 24, ప్రభాతవార్త



మండలం హరిశ్చంద్ర పురం గ్రామ సమీపం ఎర్ర చెరువు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే పోలాకి మండలం వనవిష్ణుపురం గ్రామానికి చెందిన గొల్ల రామకృష్ణ (42) ద్విచక్ర వాహనంపై తనభార్య లక్ష్మితో కలిసి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న వ్యాన్ బలంగా ఢీకొనడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య లక్ష్మి స్వల్ప గాయాలయ్యాయి. వీరికి ఇరువురు కుమారులు ఉన్నారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్సై మన్మథరావు తెలిపారు.

## బైదలాపురం స్కూల్ టాపర్‌కు రామరాజు విద్యాపురస్కారం ప్రదానం



పాతపట్నం, జూలై 24, ప్రభాతవార్త

2022-23 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల బైదలాపురం స్కూల్ టాపర్ గాడు చందు 473/600కి రామరాజు విద్యా పురస్కారం గౌరవ ముఖ్య అతిథులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఐటీడీఏ సీతంపేట రిటైర్డ్ ఉప విద్యాశాఖ అధికారి వల్లభ మల్లయ్య, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మొర్రి లోకేశ్వరరావు, బైదలాపురం పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ గణపతి సదాశివ చేతుల మీదుగా రామరాజు విద్యాపురస్కారం ప్రదానం చేయడమైనది. విద్యార్థికి ట్రస్ట్ తరపున 1000 రూపాయల నగదు పురస్కారం బహుకరించడమైనది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు సానుకూల దృక్పదంతో ఇష్టపడి చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశానికి మంచిపేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. 100శాతం ఫలితాలు సాధించిన సందర్భంగా హెచ్‌ఎం పాలకొండ గవిరేసుకు సన్మానం చేశారు. విద్యార్థి తల్లిదండ్రులకు సన్మానం చేశారు.

### గుఱ్ఱం జాషువ 52వ వర్ధంతి...

కవితా విశారద, కవి కోకిల, నవయుగ కవిచక్రవర్తి, రచయిత, సాహితీకారుడు గుఱ్ఱం జాషువ 52వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆధునిక తెలుగు కవులలో స్థానం పొందిన కవి గుఱ్ఱం జాషువా అని, కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని మూఢాచారాలపై తిరగబడ్డారని, ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎ.పార్వతి, విద్యాకమిటీ చైర్మన్ ఎస్.జ్యోతి, పాఠశాల శ్రేయోభిలాషి బి.ధర్మారావు, ఉపాధ్యాయులు ఎస్.సన్యాసి, పి.భాగ్యారావు,సింహాచలం, ఎం.శ్రీనివాసరావు, పి.నరసింహారావు, ఎ.సింహాచలం, ఎల్.వెంకటరమణ, టి.సింహాచలం, కె.ఎర్రయ్య, ఎ.పాపారావు, జి.దండాసి, కె.వరప్రసాద్, బి.జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన సిరిపురం తేజేశ్వరరావు



పాతపట్నం, జూలై 24, ప్రభాతవార్త

మండలం బోరుభద్ర గ్రామ సర్పంచ్ ప్రతినిధి సవిరిగాన శ్రీనివాసరావు చిన్నా న్న సవిరిగాన సింహాద్రినాయుడు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు సోమవారం ఆ కుటుంబాన్ని పరామర్శిం చి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయనతో పాటు సవిరిగాన సంపతిరావు, సవిరిగాన విజయ్‌కుమార్, సవిరిగాన చిన్న అప్పలస్వామి, బుజ్జినాయుడు, సరాలి సర్పంచ్ పడాల షన్ముఖరావు, పడాల తిరుపతిరావు,మిత్రబృంద సభ్యులు ఉన్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన అందవరపు మాణిక్యరావు ఇటీవల మరణించగా ఆయన కుటుంబ సభ్యులను ఎస్‌టిఆర్ పరామర్శించారు.

## అన్నా క్యాంటీన్ ద్వారా ప్రత్యేక భోజనం అందజేత



కోటబొమ్మాళి, జూలై 24, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కోటబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ జన్మదినం సందర్భంగా స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయ ఆవరణలో అన్నా క్యాంటీన్ ద్వారా రుచికరమైన ప్రత్యేక భోజనం ఏర్పాటు చేశారు. ఆయన సొంత ఖర్చులతో ఈ కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు పార్టీ కార్యాలయంలో కేక్‌ను కోసి అందరికీ పంచిపెట్టారు. కేడర్ అంతా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆయన సోదరుడు బోయిన గోవిందరాజులు, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, యువనాయకులు మెండ దాసునాయుడు, కర్రి అప్పారావు, చల్ల సింహాచలం తదితరులు ఉన్నారు.


25-7Pg10:Layout 1 1/1/02 6:22 AM Page 1



ఆట

# హార్మన్‌ప్రీత్ మ్యాచ్ ఫీజులో 75% కోత

## అంపైర్లను విమర్శించిన భారత్ మహిళా కెప్టెన్‌పై కఠిన చర్యలు తీసుకున్న ఐసిసి



**ముంబయి, జులై 24:** బంగ్లాదేశ్ మూడో వన్డేలో తనను ఎల్‌బిడబ్ల్యుగా ఔటిచ్చిన అంపైర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బ్యాట్‌తో స్టంప్స్‌ను కొట్టిన భారత మహిళల జట్టు కెప్టెన్ హార్మన్‌ప్రీత్ కౌర్‌పై ఐసిసి కఠిన చర్యలు తీసుకుంది. ఆ మ్యాచ్‌లో అంపైరింగ్ చెత్తగా ఉందంటూ బహిరంగంగా మాట్లాడటాన్ని తీవ్రంగా పరిగణించింది. హార్మన్ మ్యాచ్ ఫీజులో 75 శాతం కోత విధించింది. క్రమశిక్షణ ఉల్లంఘన కింద మూడు డీమెరిట్ పాయింట్లను భారత కెప్టెన్ ఖాతాలో జమచేస్తున్నట్లు ఐసిసి ప్రకటించింది. దాంతో ఆమెపై నిషేధం కత్తి వేలాడుతోంది. రాబోయే 24 నెలల్లో మరో డీమెరిట్ పాయింట్ హార్మన్ ఖాతాలో చేరితే ఒక టెస్టు మ్యాచ్ లేదా రెండు పరిమిత ఓవర్ల మ్యాచ్‌లు ఆడకుండా ఆమెపై నిషేధం వేటు పడుతుంది. ఇరు జట్ల మధ్య జరిగిన ఈ మ్యాచ్ టై అయింది. దాంతో మూడు వన్డేల సిరీస్‌ను ఇరు జట్లు పంచుకున్నాయి. అయితే అంపైరింగ్ నాసిరకంగా ఉందని మ్యాచ్ తర్వాత జరిగిన ప్రెజెంటేషన్ సెర్మనీలో హార్మన్ చెప్పడం చర్చనీయాంశమయింది. అలాగే ఇరు జట్ల క్రికెటర్లు ట్రోఫీతో ఫొటోలు దిగుతుండగా అంపైర్లను కూడా పిలవండి. వాళ్లు కూడా మీ జట్టులో భాగమే అంటూ బంగ్లాదేశ్ కెప్టెన్ నిగర్ సుల్తానాతో అనడం విమర్శలకు తావిచ్చింది. హార్మన్ మాటలకు నొచ్చుకున్న నిగర్ అసహనంతో తమ క్రికెటర్లను డ్రెస్సింగ్ రూమ్‌కి తీసుకెళ్లింది.

# 146 యేళ్ల టెస్ట్ చరిత్రలో ఒకే ఒక్కడు

## రోహిత్ అరుదైన ఘనత!



**న్యూఢిల్లీ:** భారత కెప్టెన్ రోహిత్ శర్మ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. విండీస్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో అదరగొట్టాడు. మొదటి టెస్టులో సెంచరీ, ఇప్పుడు రెండో టెస్టులోని రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ హాఫ్ సెంచరీలు బాదాడు. ఈ క్రమంలో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. వరుసగా 30 ఇన్నింగ్స్‌ల్లో డబుల్ స్కోరు చేసిన తొలి బ్యాటర్గా రికార్డు సృష్టించాడు. ఇప్పటి వరకు ఈ జాబితాలో శ్రీలంక మాజీ కెప్టెన్ మహేల జయవర్ధనె ఉండేవాడు. అతడు వరుసగా 29 ఇన్నింగ్స్‌ల్లో రెండంకెల స్కోరు నమోదు చేశాడు. ఇప్పుడా రికార్డును రోహిత్ అధిగమించాడు.

విండీస్‌తో టెస్టు సిరీస్‌కు ముందు రోహిత్ శర్మ డబ్ల్యుటిసి ఫైనల్, ఆసీస్‌తో బోర్డర్, గవాస్కర్ ట్రోఫీ ఇలా వరుసగా టెస్టులు ఆడాడు. గత 30 టెస్టు ఇన్నింగ్స్‌ల్లో అతడి స్కోర్లు 12, 161, 26, 66, 25, 49, 34, 30, 36, 12, 83, 21, 19, 59, 11, 127, 29, 15, 46, 120, 32, 12, 35, 15, 43, 103, 80 57 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు, అయిదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్‌తో కలిసి అద్భుతమైన భాగస్వామ్యాలను నిర్మిస్తున్నాడు. వీరిద్దరూ కలిసి విండీస్‌పై 466 పరుగులను జోడించారు. అంతర్జాతీయంగా ఇది మూడో అత్యధిక ఓపెనింగ్ పార్టనర్‌షిప్ కావడం విశేషం. దక్షిణాఫ్రికా ఆటగాళ్ల గ్రేమస్మిత్, నీల్ మెకంజీ 2008లో బంగ్లాపై 479 పరుగులు జోడించారు. అత్యుత్తమ సగటుతో పరుగులు సాధిస్తున్న అయిదో ఓపెనర్‌గానూ రోహిత్ శర్మ నిలిచాడు.

టెస్టుల్లో కనీసం 1000కి పైగా పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో ఆసీస్ బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా టాపర్ కావడం గమనార్హం. వెస్టిండీస్‌తో రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో భారత్ కేవలం 24 ఓవర్లలోనే 181, 2 స్కోరు సాధించి డిక్లేర్డ్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో భారత్ కూడా బజ్‌బాల్ క్రికెట్ బాటలోకి వచ్చిందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడగా అభిమానులు మాత్రం అది బజ్‌బాల్‌కాదు ద్రవ్‌బాల్‌గా అభివర్ణించారు. కోచ్ మెకల్లమ్ మార్గనిర్దేశంలో ఇంగ్లాండ్ దూకుడుగా ఆడటంతో దానికి బజ్‌బాల్ క్రికెట్‌గా పేరొచ్చింది. అయితే భారత్ జట్టుకు ప్రధాన కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ ఉండటంతో విండీస్‌పై దూకుడైన ఇన్నింగ్స్‌ను అభిమానులు ద్రవ్‌బాల్‌గా పేర్కొంటో సోషల్ మీడియాలో కామెంట్లు పెట్టారు.

# సిఎస్‌కె తదుపరి కెప్టెన్ అతనే

## -అంబటిరాయుడు



**న్యూఢిల్లీ:** చెన్నై సూపర్‌కింగ్స్ తదుపరి కెప్టెన్ రుతురాజ్‌గైక్వాడ్ అని ఆ జట్టు మాజీ ప్లేయర్, తెలుగు తేజం అంబటిరాయుడు అన్నాడు. ప్రస్తుత చెన్నై జట్టులో ధోనీ వారసుడిగా జట్టును నడిపించే సత్తా అతనికే ఉందని చెప్పాడు. అయితే ధోనీ మరో సీజన్ ఆడే అవకాశం ఉందని, ఆ తర్వాతనే రుతురాజ్ గైక్వాడ్‌కు సారథ్య బాధ్యతలు దక్కే అవకాశం ఉందని అభిప్రాయపడ్డాడు. తాజాగా ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాయుడు సిఎస్‌కెకు సంబంధించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. నాకు తెలిసి ధోనీ భాయ్ మరో సీజన్ ఆడుతాడు. కాబట్టిచెన్నై సూపర్‌కింగ్స్ భవిష్యత్తు సారథి ఎవరు? అనే చర్చ అనవసరం. కానీ ఫ్యూచర్‌లో చెన్నై సారథ్య పగ్గాలను రుతురాజ్ గైక్వాడ్ అందుకోవచ్చు. ఇప్పటికే ధోనీ కెప్టెన్సీలో అతను నాలుగు సీజన్లు ఆడాడు. దేశవాళీ టోర్నీల్లోను కెప్టెన్‌గా సత్తా చాటుతున్నాడు. అతనిలో అసాధారణమైన టాలెంట్ ఉంది. నాకు తెలిసి సిఎస్‌కెను మరో పదేళ్లపాటు నడిపించగల సత్తా రుతురాజ్ గైక్వాడ్‌కు మాత్రమే ఉంది. త్వరలోనే రుతురాజ్ గైక్వాడ్ టీమిండియా మూడు ఫార్మాట్ల ప్లేయర్‌గా ఎదుగుతాడు. రుతురాజ్ గైక్వాడ్‌లో నాయకత్వ లక్షణాలు ఉన్నాయని బిసిసిఐ కూడా గుర్తించింది. ఆసియా క్రీడల్లో రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్‌గా సక్సెస్ అయితే, సిఎస్‌కె ఫ్యూచర్ కెప్టెన్ రేసులో మిగిలిన అందరినీ అతను దాటేస్తాడు అని రాయుడు అభిప్రాయపడ్డాడు. వెస్టిండీస్ పర్యటనకు ఎంపికైన రుతురాజ్ గైక్వాడ్ తుది జట్టులో మాత్రం చోటు దక్కించుకోలేకపోయాడు. బ్యాకప్ ప్లేయర్‌గా బెంచ్‌కే పరిమితమమయ్యాడు. పరిమిత ఓవర్ల సిరీస్‌లో అతనికి చోటు దక్కలేదు. అయితే ఆసియా గేమ్స్‌లో పాల్గొనే భారత జట్టుకు రుతురాజ్‌ను బిసిసిఐ కెప్టెన్‌గా ఎంపిక చేసింది. ఈ టోర్నీలో రుతురాజ్ సత్తా చాటితే ఐపిఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్సీ కూడా అందుకోనున్నాడు. భారత జట్టులో కూడా చోటు దక్కించుకోనున్నాడు. కుడిచేతి వాటం బ్యాటర్ కావడంతోనే రుతురాజ్ వెస్టిండీస్‌తో టీమిండియా తుది జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు. ధోనీకి బ్యాకప్ కెప్టెన్‌గా తీర్చిదిద్దాలని బెన్ స్టోక్స్‌ను కొనుగులో చేసినా ఐపిఎల్ 2023 సీజన్‌లో అతను అట్టర్‌ఫ్లాప్ అయ్యాడు. ఐపిఎల్ 2022 సీజన్‌లో రవీంద్రజడేజా కెప్టెన్సీ ఒత్తిడిని తట్టుకోలేకపోయాడు. ఈ క్రమంలోనే రుతురాజ్ గైక్వాడ్ తదుపరి కెప్టెన్ అవుతాడనే ప్రచారం జరుగుతోంది.



# ఫ్లాట్ పిచ్‌పై 5 వికెట్లు తీయడం పట్ల సిరాజ్ స్పందన

**ట్రినిడాడ్:** వెస్టిండీస్‌తో రెండో టెస్టులో టీమిండియా పేసర్ మహ్మద్ సిరాజ్ 5 వికెట్లు తీయడం తెలిసిందే. ఒకప్పుడు వెస్టిండీస్‌లో పిచ్‌లు బౌలర్లకు స్వర్గధామం అనదగ్గ విధంగా ఉండేవి. ప్రస్తుతం కరీబియన్ దీవుల్లోని పిచ్‌లు జీవంలేక నిస్సారంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం రెండో టెస్టుకు వేదికగా నిలుస్తున్న ట్రినిడాడ్ పిచ్ కూడా ఆ కోవలోకే వస్తుంది. అలాంటి ఫ్లాట్ పిచ్‌పై నిప్పులు చెరిగే బౌలింగ్ చేసిన హైదరాబాదీ ఫాస్ట్ బౌలర్ సిరాజ్ విండీస్ లోయరార్డర్‌ను హడలెత్తించాడు. తన ప్రదర్శనపై సిరాజ్ సంతృప్తి వ్యక్తం చేశాడు. నాలుగో రోజు ఆట ముగిసిన అనంతరం సిరాజ్ మాట్లాడుతూ ఫ్లాట్‌గా ఉన్న పిచ్‌పై 5 వికెట్లు తీయడం చాలా కష్టం అని, అయితే తాను ఫిట్‌గా ఉండటంతో మరింత మెరుగ్గా బౌలింగ్ చేయగలిగానని వివరించాడు. తాను ఇంత ఫిట్‌గా ఉండటానికి కారణం ఫిట్‌నెస్ ట్రైనర్ సోహెమ్ దేశాయ్ అని తెలిపాడు. తాను మ్యాచ్‌కు తగిన విధంగా ఫిట్‌గా ఉండేలా చూసుకునే బాధ్యత దేశాయ్‌దేనని సిరాజ్ పేర్కొన్నాడు. తాను విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీయడం వెనుక అతడి శ్రమ కూడా ఉందని తెలిపాడు. బౌలర్లకు సహకరించని పిచ్‌లపై బౌలింగ్ చేయడాన్ని తాను సవాల్‌గా భావిస్తానని, విండీస్‌పై వికెట్ టు వికెట్ బౌలింగ్ చేశానని, అది సత్ఫలితాలను ఇచ్చిందని సిరాజ్ వెల్లడించారు.

# రిషబ్ పంత్ ఫిట్‌నెస్‌పై ఇషాంత్ కీలక వ్యాఖ్యలు!



**డొమినికా:** గతేడాది రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన రిషబ్ పంత్ వేగంగా కోలుకుంటున్నాడు. మోకాలికి శస్త్రచికిత్స అనంతరం సొంతంగా బరువులు ఎత్తడం, స్టిక్ అవసరం లేకుండా నడవడం చేస్తున్నాడు. ఈ వీడియోలను తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో త్వరలోనే భారత జట్టులోకి పంత్ వస్తాడని అభిమానులు భావిస్తున్నారు. ఇలాంటి సమయంలో టీమిండియా సీనియర్ ఆటగాడు, ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్ ఇషాంత్ శర్మ కీలక వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇచ్చే ఐపిఎల్ సీజన్ నాటికి పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధించి ఆడటం కష్టమేనని వ్యాఖ్యానించాడు. రిషబ్ పంత్ వచ్చే ఐపిఎల్ సీజన్‌లో బరిలోకి దిగడం కష్టమే. ఎందుకంటే అతడికేమీ చిన్న గాయం కాలేదు. అదొక భారీ ప్రమాదం. అతడు కోలుకుని బ్యాటింగ్, వికెట్ కీపింగ్, పరుగెత్తడం అంతేలికేంకాదు. అయితే పంత్ రెండో సర్జరీకి వెళ్లకపోవడం మంచిదైంది. అలా జరిగి ఉంటే మరింత కాలం క్రికెట్‌కు దూరంగా ఉండాల్సి వచ్చేది. ఇప్పుడు కొద్దికొద్దిగా కోలుకుంటున్న పంత్ ప్రపంచకప్‌లో ఆడటం కష్టమే. వచ్చే ఏడాది జరగనున్న ఐపిఎల్ నాటికి ఫిట్‌నెస్ సాధిస్తే అద్భుతమే అవుతుంది అని ఇషాంత్ తెలిపాడు. రిషబ్‌పంత్ గాయపడటంతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను డేవిడ్ వార్నర్ నడిపించాడు. వార్నర్ ఫర్వాలేదనిపించినా ఆ జట్టు పేలవ ప్రదర్శనతో విమర్శలపాలైంది. దీంతో పాయింట్ల పట్టికలో ఢిల్లీ 9వ స్థానంతో సరిపెట్టుకుంది. దీంతో వచ్చే ఏడాది కూడా పంత్ అందుబాటులోకి రాకపోతే ఢిల్లీకి కష్టాలు తప్పవు అంటూ అభిప్రాయడ్డాడు.

# ఇపిఎఫ్ఒ వడ్డీరేటు 8.15%

**న్యూఢిల్లీ, జులై 24:** ఉద్యోగుల నిధి ఖాతాల్లో ఉండే సొమ్ముపై ఇచ్చే వడ్డీరేటు ఖరారైంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి 8.15శాతం వడ్డీ ఇవ్వాలని సెంట్రల్ బోర్డ్ ట్రస్టీ (సిబిటి) తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు ఇపిఎఫ్ఒ సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీచేసింది. 2022-2023 ఆర్థిక సంవత్సరానికి గానూ 8.15 శాతం వడ్డీ ఇవ్వాలని ఈ యేడాది మార్చిలో ఇపిఎఫ్ఒ సెంట్రల్ బోర్డ్ ట్రస్టీ నిర్ణయం తీసుకుంది. 2021-22లో ఇచ్చిన 8.10శాతంతో పోలిస్తే ఇది 0.05శాతం అధికం. ఈ నిర్ణయాన్ని సిబిటి కేంద్ర ఆర్థిక శాఖకు పంపించింది. తాజాగా ఆర్థికశాఖ కూడా ఇందుకు అనుమతించడంతో వడ్డీరేటుపై ఇపిఎఫ్ఒ ప్రకటన చేసింది. కేంద్రం నుంచి ఆమోదం లభించడంతో ఇపిఎఫ్ఒ ఫీల్డ్ అధికారులు త్వరలోనే ఈ వడ్డీ మొత్తాన్ని కోట్ల మంది చందాదారుల ఖాతాల్లో జమ చేయనున్నారు. 2022 మార్చిలో ఇపిఎఫ్‌పై వడ్డీరేటును నాలుగు దశాబ్దాల కనిష్టస్థాయికి తగ్గించిన విషయం విదితమే. 8.5శాతంగా ఉన్న వడ్డీరేటును 2021-22 యేడాదికి 8.1శాతానికి తగ్గించాఇంది. 1977-78 ఆర్థిక సంవత్సరంలో 8శాతం వడ్డీ ఇవ్వగా, ఆ తర్వాత 2021-22 యేడాదిదే అత్యంత తక్కువ వడ్డీరేటు. 2015-16 ఆర్థిక సంవత్సరానికి ఇపిఎఫ్ వడ్డీరేటు 8.8శాతం ఉండగా, అప్పటి నుంచి ఒక్క యేడాది మినహా వడ్డీరేటు క్రమంగా తగ్గించారు. తాజాగా 2022-23 ఆర్థిక సంవత్సరానికి వడ్డీరేటును స్వల్పంగా పెంచడం విశేషం.



# రుణ వసూళ్లలో సున్నితత్వం అవసరం: నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ, జులై 24:** రుణాలు తిరిగి వసూలుచేసే విషయంలో రుణ గ్రహీతల పట్ల సున్నితంగా వ్యవహరించాలని బ్యాంకులకు సూచించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకులతో పాటు, ప్రైవేట్ రంగ బ్యాంకులకూ ఈ నిబంధన వర్తిస్తుందన్నారు. పార్లమెంట్‌లో శూన్య గంటలో ఓ సభ్యుడు లేవనెత్తిన ప్రశ్నకు ఈ మేరకు నిర్మలా సీతారామన్ సమాధానం ఇచ్చారు. చిన్న మొత్తంలో రుణాలు తీసుకుని చెల్లించని వారి విషయంలో బ్యాంకులు కఠినంగా వ్యవహరిస్తున్నాయంటూ శివసేన ఎంపి ధైర్యశీల్ శంబాజీరావు లోక్‌సభలో ఈ అంశాన్ని లేవనెత్తారు. దీనిపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుందో సమాధానం చెప్పాలన్నారు. దీనిపై మంత్రి కలగజేసుకుని ఇది చాలా సున్నితమైన అంశం. కొన్ని బ్యాంకులు రుణ వసూళ్ల విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అందుకే ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులకు అలా వ్యవహరించొద్దని చెప్పాం. రుణాన్ని తిరిగి వసూలు చేసే విషయంలో మానవత్వంతో సున్నితంగా వ్యవహరించాలని సూచించాం' అని నిర్మలా సీతారామన్ అన్నారు. ఎంపి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి భగవంత్ ఖరాడ్ సమాధానం ఇచ్చారు. రుణాలకు ఏ వడ్డీ విధించాలన్నది బ్యాంకు బోర్డులు నిర్ణయిస్తాయని పేర్కొన్నారు. అందులో ప్రభుత్వం జోక్యం చేసుకోబోదని చెప్పారు. పేదలు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా పిఎం స్వనిధి యోజక పథకం కేంద్రం అమలుచేస్తోందని గుర్తు చేశారు.


# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జులై 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు, వడ్డీరేట్ల నిర్ణయంపై అంతర్జాతీయంగా కేంద్ర బ్యాంకులు ఈ వారంలోనే సమావేశం కానుండడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. ముఖ్యంగా మన మార్కెట్లో ఐటిసి, రిలయన్స్, బ్యాంకు షేర్లలో అమ్మకాలు జోరందుకోవడంతో కూడా సూచీలు నష్టపోయాయి. చివరికి సెన్సెక్స్ 299.48 పాయింట్లు క్షీణించి 66,384.78 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 72.65 పాయింట్లు క్షీణించి 19,672.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.82గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రాఅండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టెక్‌మహీంద్రా, రిలయన్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ప్రముఖ వ్యాపార సంస్థ ఐటిసి తన హోటల్ వ్యాపారాన్ని వేరు చేస్తూ కొత్తగా ఐటిసి హోటల్స్ సంస్థను నెలకొల్పింది. ఈ మేరకు జులై 24 సోమవారం బోర్డు డైరెక్టర్ల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. హోటళ్లు, హాస్పిటాలిటీ వ్యాపారాన్ని ఇకపై ఐటిసి హోటల్స్ లిమిటెడ్ పేరిట నిర్వహించనున్నారు. ఈ సంస్థకు దేశవ్యాప్తంగా 70కిపైగా ప్రాంతాల్లో 120 హోటళ్లు ఉన్నాయి. వ్యాపార విభజన నేపథ్యంలో ఐటిసి షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది.

# పెరగనున్న నందిని పాల ధరలు

**బెంగళూరు, జులై 24:** కర్ణాటకలో పాల ధరలు ఆగస్టు 1 నుంచి పెరగనున్నాయి. కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (కెఎంఎఫ్) బృందం అండ్ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మధ్య జరిగిన సమావేశం తర్వాత ప్రముఖ పాల బ్రాండ్ నందిని ధరలు లీటరుకు రూ.3 పెంచాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఉత్పత్తి వ్యయం పెరుగుతున్న కారణంగా పాల ధరలను పెంచాల్సి వచ్చినట్లు కెఎంఎఫ్ ప్రతినిధి తెలిపారు. కెఎంఎఫ్ చైర్మన్ భీమా నాయక్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ప్రభుత్వానికి చేసిన అభ్యర్థనను ఆమోదించింది. కావున కొత్త ధరలు ఆగస్టు 1, 2023 నుంచి అమల్లోకి రానున్నాయి. ధరల పెరుగుదల కేవలం పాలకు మాత్రమే వర్తిస్తుందని, పెరుగు, ఇతర పాల పదార్థాలకు వర్తించే అవకాశం లేదని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో నందిని టోన్డ్ మిల్క్ ధర రూ.39గా ఉండగా, ఆగస్టునుంచి ఇది రూ.42కి చేరుతుంది. పాలపొడి ధరలు కూడా పెంచాలన్న బృందం విజ్ఞప్తిని ప్రభుత్వం తిరస్కరించినట్లు తెలిసింది. ధరల పెరుగుదల వల్ల పాడి పరిశ్రమ కూడా అదనపు ఆదాయాన్ని పొందుతుందని ప్రభుత్వం భావిస్తోంది. కాగా ఇది ప్రజలమీద ఎలాంటి ప్రభావం చూపిస్తుందనేది తెలియాల్సి ఉంది.



# దివాలా కేసు ఎదుర్కొంటున్న కాఫీ డే

**బెంగళూరు, జులై 24:** బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ కాఫీ రిటైల్ చైన్ కేఫ్ కాఫీడే ఇబ్బందులు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. తాజాగా సిద్ధార్థ కంపెనీ మరో చిక్కుల్లో పడింది. కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ పరిస్థితి 2019 నుంచి దిగజారింది. కేఫ్ కాఫీ డే చైన్ ఆపరేటర్ అయిన కాఫీ డే గ్లోబల్ కార్పొరేట్ దివాలా తీసినట్లుగా గత వారం అంగీకరించింది. ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం ఇండస్ ఇండ్ బ్యాంకు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో పిటిషన్ దాఖలు చేయడంతో ఇది జరిగినట్లు ఒక నివేదిక వెల్లడించింది. జనవరిలో సెబి నిధుల మళ్లింపుపై రూ.26 కోట్ల భారీ పెనాల్టీ విధించిన విషయం విదితమే. దివాలాకోర్టు బెంగళూరు బెంచ్ కార్పొరేట్ దివాలాకోసం కంపెనీని అంగీకరించింది. రెండు వారాల క్రితం కంపెనీ తన ఆర్థిక పరిస్థితి గురించి స్టాక్ మార్కెట్లకునివేదించింది. బ్యాంకులు, ఇతర రుణదాతలకు రూ.220,.48 కోట్లు బకాయిలు ఉన్నాయని పేర్కొంది. ఇందులో కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ రూ.189.70 కోట్లు చెల్లించడంలో విఫలం కాగా, ఇదే సమయంలో కంపెనీ ఇప్పటి వరకు రూ.5.78 కోట్ల వడ్డీని చెల్లించలేకపోయింది. 2019లో దాని వ్యవస్థాపకుడు విజి సిద్ధార్థ మరణించినప్పటి నుంచి కంపెనీ ఇబ్బందుల్లో వ్యాపారాన్ని ముందుకు తీసుకెళుతోంది. అయినప్పటికీ కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఇప్పటికీ డిఫాల్ట్ నుంచి కోలుకోలేక పోయింది. తమ ఆస్తుల్లో కొన్నింటిని విక్రయించి రానున్న రోజుల్లో చెల్లింపులు చేస్తామని, బాకీ ఉన్న రుణాన్ని తగ్గించుకుంటామని కంపెనీ చెబుతోంది. అయితే దివాలాకు సంబంధించి ఇప్పటి వరకు కంపెనీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.



# వాణిజ్యం

## జిఎంఆర్‌కు రూ.7,593కోట్ల స్మార్ట్‌మీటర్ ప్రాజెక్ట్

**న్యూఢిల్లీ,జులై 24:** జిఎంఆర్ గ్రూప్‌నకు ఉత్తర ప్రదేశ్ నుంచి కీలక స్మార్ట్‌మీటర్ల ప్రాజెక్ట్ దక్కింది. జిఎంఆర్ పవర్ అండ్ అర్బన్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ అనుబంధ సంస్థ జిఎంఆర్ స్మార్ట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ రూ.7,593 కోట్ల విలువైన ఈ స్మార్ట్‌మీటర్ ప్రాజెక్ట్‌ను దక్కించుకుంది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన విద్యుత్ పంపిణీ సంస్థల పునర్వ్యవస్థీకరణకార్యక్రమం కింద (ఆర్‌డిఎస్‌ఎస్) ఈ ప్రాజెక్ట్ లభించింది. ఇందులో భాగంగా మొత్తం 75.69 లక్షల ప్రీపెయిడ్ మీటర్లను జిఎంఆర్ గ్రూప్ అమర్చాల్సి ఉంటుంది. యుపిలోని దక్షిణాంచల్ విద్యుత్ వితరణ్ నిగమ్ లిమిటెడ్, పూర్వాంచల్ విద్యుత్ వితరణ్ నిగమ్ లిమిటెడ్ డిస్కమ్‌ల పరిధిలో స్మార్ట్‌మీటర్ల ఏర్పాటుకు జిఎంఆర్‌కు కాంట్రాక్టు దక్కింది. డిఎఫ్‌ఒఒటి (డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఓన్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్) ప్రాతిపాదికన ఈ ప్రాజెక్ట్ కింద వినియోగదారుల ఇళ్లకు ప్రీపెయిడ్ స్మార్ట్‌మీటర్లను అమర్చడంతో పాటు వాటి నిర్వహణ బాధ్యతలు జిఎంఆర్ చూడాల్సి ఉంటుంది. ఈ రెండు డిస్కమ్‌ల పరిధిలో 22 జిల్లాలున్నాయి. అందులో వారణాసి, ప్రయగ్‌రాజ్, ఆగ్రా, మధుర, అలీగఢ్ వంటి కీలక ప్రదేశాలు ఉన్నాయి.

## మరో బ్యాంకు లైసెన్స్ రద్దు

**న్యూఢిల్లీ, జులై 24:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవల మహారాష్ట్ర, కర్ణాటక బ్యాంకుల బ్యాంకింగ్ లైసెన్సులను రద్దు చేసినట్లు అధికారికంగా ప్రకటించిన విషయం విదితమే. అయితే ఇప్పుడు తాజాగా ఉత్తరప్రదేశ్ కేంద్రంగా పనిచేస్తున్న 'యునైటెడ్ ఇండియా కోఆపరేటివ్ బ్యాంకు' లిమిటెడ్ బిజ్నోర్ లైసెన్స్ క్యాన్సిల్ చేసినట్లు తెలిసింది. నివేదిక ప్రకారం, 'యునైటెడ్ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ బిజ్నోర్' వద్ద తగినంత మూలధనం లేని కారణంగా లైసెన్స్ క్యాన్సిల్ చేసినట్లు ప్రకటించింది. బ్యాంకు ప్రస్తుతం డిపాజిటర్లకు డబ్బు ఇచ్చే పరిస్థితిలో లేదని ఆర్‌బిఐ తెలిపింది. ఈ సమయంలో కస్టమర్లుతప్పకుండా ఆందోళన చెందే అవకాశం ఉంటుంది. కావున బ్యాంకింగ్ కార్యకలాపాలకు అనుమతిస్తే కస్టమర్ల మీద ప్రభావం చూపే అవకాశం లేదని సంబంధిత సంస్థ నివేదించింది. కాగా ఆర్‌బిఐ ఈ బ్యాంకులో ఎవరూ డిపాజిట్ చేయకూడదని సూచించింది. బ్యాంకు అందించిన డేటా ప్రకారం, ఇప్పటికి 99.98 శాతం మంది కస్టమర్లు డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ (డిఐసిజిఐ) నుంచి తమ పూర్తి మొత్తం తీసుకునే అవకాశం ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.